# మధురమైన ఓటమి

బలభద్రపాత్రుని రమణి



# బలభద్రపాత్రుని రమణి
## ఇతర రచనలు

అనూహ్య
ఖజురహో
ఏదీ నిన్నటి స్వప్నం
ప్రేమించాక ఏమైందంటే
నీకూ నాకూ మధ్య....
లీడర్

## ముందుగా....

ఈ నవలలో సెక్స్, హారర్, వయొలెన్స్, క్రైమ్, సస్పెన్స్ ఏమీలేవు! వాటి స్థానంలో స్నేహం, ప్రేమ, త్యాగం, మానవ సంబంధాల పట్ల ఆవేదన, అపార్థాలు, మనోవిశ్లేషణలూ, పరిస్థితులతో పోరాటం.... అన్నీ వున్నాయి.

ఒక ఆడపిల్లని వేధించి, హింసించి, బలాత్కారం చేస్తే ఎంత వేదన అనుభవిస్తుందో....అంతే వేదన అనుభవిస్తుంది, ఆమె సున్నితమైన ఫీలింగ్స్‌ని గాయపరిస్తే కూడా!

ఇందులో— "అజ్ఞానం చాలా ఆనందదాయకం, పరిణితి చాలా బాధాకరం" అన్న నిశ్చయానికి వచ్చిన ధృతి–, "నీ అభిప్రాయాల్ని అర్థంచేసుకుని గౌరవిస్తాను. నమ్మటం, నమ్మకపోవడం నా ఇష్టం!" అనే స్నేహితుడు నవీన్. అగర్భ శ్రీమంతుడూ, ప్రతి నిమిషం జీవితాన్ని ఆనందించాలి అనే ప్రేమ్–, అందుకు పూర్తి వ్యతిరేక ఆర్థికస్థితి కలిగి కూడా, కష్టాలన్నీ చిరునవ్వు మాటున దాచి ప్రతిక్షణం ఆనందంగా గడిపే లీలా- మెటీరియలిజం జలతారు బురఖా మాటున తన స్పందనల్ని దాచలేకపోయిన ధర్మానందరావూ యింకా గాయత్రీదేవీ, దయామణీ, సుభద్రా, సీతారామయ్యా ఎందరో.... మన చుట్టూ వున్న పాత్రలే! వీరందరూ మీకు కొత్తకాదు....పరిచితులే!

చివరిగా....

ఈ నవలనిండా అపరిపక్వతా, అమాయకత్వం, అజ్ఞానం వుంటే వుండవచ్చునుగాక కానీ, ఒక మధ్యతరగతి ఆడపిల్ల స్వచ్ఛమైన మనో భావాలు వెల్లడి చెయ్యాలనే సిన్సియర్ ఫీలింగ్ వాటికన్నా ఎక్కువ మోతాదులో వుంది. కాదంటారా?

చదివి మీ అమూల్యమైన అభిప్రాయం తెలియజేస్తారు కదూ!

—రమణి.

# మధురమైన ఓటమి

ధృతి బస్‌దిగి పడివడిగా నడవసాగింది.

ఆమె మొహంలో త్వరగావెళ్ళాలన్న ఆతృత కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది.

రోడ్డు దాటడానికి ముందు ఓ క్షణం ఆగి అటూ ఇటూ చూసింది.

ఏవీ దగ్గర్లో లేవని నిర్ధారించుకుని అడుగు వేయబోతుండగా జరిగిపోయిందా సంఘటన!

ఓ పదేళ్ళ కుర్రాడు పేపర్లు పట్టుకుని రోడ్డుకి అడ్డంపడి పరిగెత్తు కొచ్చేస్తూ, అటునుంచి స్పీడుగా వస్తున్న కారుని చూసుకోలేదు. కారు సడెన్‌బ్రేక్‌తో కీచుగా చప్పుడు చేస్తూ ఆగిపోయింది. కానీ అప్పటికే ఆలస్యం జరిగిపోయినట్లుగా పిల్లవాడు క్రింద పడిపోయి, లేవలేనట్లు బాధతో ఏడుస్తున్నాడు. కాలు పట్టుకుని మెలికలు తిరిగిపోతున్నాడు.

ధృతి ఒక్క అంగలో అతని దగ్గరకు చేరుకుంది. పిల్లవాడిని చూడ గానే పరిస్థితి అర్థమయిపోయింది. దెబ్బలు గట్టిగానే తగిలాయి. నుదుటి నుంచి రక్తం కూడా కారుతోంది. అప్పటికే చాలామంది జనం మూగారు. పిల్లవాడ్ని లేవనెత్తుతూ, కారు వ్యక్తిని ఉద్దేశించి తిడుతున్నారు.

ధృతి కారు దగ్గరకు వెళ్ళి లోపలికి తొంగిచూస్తూ అడిగింది– "మీ పొరపాటువల్ల పిల్లవాడికి ఏక్సిడెంట్ జరిగింది. త్వరగా తలుపుతీసి పిల్ల వాడిని ఎక్కించుకుని హాస్పిటల్‌కి తీసుకెళ్ళండి" అని.

డ్రైవర్ ముందుసీట్లోంచి అద్దందింపుతూ అన్నాడు. "ఆ అబ్బాయి సడెన్‌గా వచ్చేశాడమ్మా. అప్పటికీ బ్రేక్ వెంటనే వేశాను."

"జరిగినదాని గురించి తర్కించడం అనవసరం. త్వరగా జరగవల సింది చూడండి" ధృతి అదుర్దాగా అంది.

డ్రైవర్ మళ్ళీ ఏదో చెప్పబోతుండగా, వెనకనుంచి "డ్రైవర్! ఈ వంద తీసుకుని అబ్బాయిని హాస్పిటల్‌కి తీసుకెళ్ళమని చెప్పు. త్వరగా కానీ, మనకి ఆలస్యం అవుతోంది" అన్న మగకంఠం వినిపించింది.

ధృతి వెనకాల కిటికీ దగ్గరకు దూకుడుగా వచ్చి "ఈ వందా పుచ్చు కుని, ఆటోకోసం ఎదురుచూసి, అందులో ఎక్కించుకుని హాస్పిటల్‌కి తీసుకువెళ్ళేలోపల ప్రమాదం ముదిరిపోతే అందుకు ఎవరు బాధ్యులు? మీరే. ఈ కారులో అతన్ని తీసుకెళ్ళండి" అంది.

ఆయన కంఠం కొంచెం కటువుగా, అసహనంగా వినిపించింది– "నాకు ప్రతి నిమిషం చాలా విలువైనది. పరిస్థితి అంత ప్రమాదకరంగా కూడా అనిపించడంలేదు. అందుకని ఆ పని ఏదో మీరే చెయ్యండి. కావా లంటే ఇంకో యాభై తీసుకోండి."

ధృతి ఆవేశంగా "మీరు ఏం పనిమీద వెళుతున్నారో అందుకు ఆలస్యమయితే ఏం నష్టమో నాకు తెలీదు. కానీ నేను మాత్రం చాలా అవ



సరమైన పనిమీద వెళుతున్నాను. నాకు ఆలస్యం అయితే నాకూ, నా కుటుంబానికి జీవనాధారమైన ఉద్యోగం నేను పోగొట్టుకోవలసి రావచ్చు. ఇక్కడ జరుగుతున్న యీ వ్యర్థ ప్రసంగం వలన నేను నష్టపోతున్నదే ఎక్కువ. ఫరవాలేదు. నేనూ, నా కుటుంబంలోని వారూ తిండిలేక మాడినా ఒక ప్రాణం రక్షింపబడితే అంతే చాలు. మీరు ఇంకో రెండు వందలు యిచ్చినా సరే, నేను ఒప్పుకోను. మీరే యీ పిల్లవాడిని హాస్పిటల్‌కి తీసు కెళ్ళాలి. మీ విలువైన సమయం ఒక ప్రాణంకంటే ఎక్కువ కాదు. కేవలం డబ్బు పారేసి అవతలివాళ్ళ నోళ్ళు మూయించాలనే ప్రయత్నం మీలాంటి వాళ్ళు మానుకుంటే మంచిది" అంది.

అప్పటికే చాలామంది ఆమె వెనకాల చేరి "అవును! లేకపోతే వూరుకోము. కారు అద్దాలు పగలకొడ్తాము, విరగ్గొడతాము" అంటూ ఇష్టం వచ్చినట్లు అరవసాగారు. వారి కళ్ళల్లో పిల్లవాడిని గురించిన ఆందోళన కన్నా, కారు వ్యక్తిని హింసించాలనే తపన ఎక్కువగా వుంది.

ఇంతలో కారు డోర్ తీసుకుని ఆ వ్యక్తి క్రిందికి దిగి, ధృతిని ఆపాదమస్తకం పరీక్షగా చూశాడు.

ఆమె కూడా ఆయన్ని సూటిగా చూసింది. వయసు యాభై పైనే వుంటుంది. బట్టతలా, గోల్డ్‌ఫ్రేమ్ కళ్ళద్దాలూ, భారీ విగ్రహం. చూడగానే గౌరవం కలిగేటట్లున్నాడు.

"డ్రైవర్! నువ్వా పని చూడు. నేను ఆటోలో వెళ్తాను" అంటూ డ్రైవర్‌కి కొంత డబ్బిచ్చి ఆయన ఆటోస్టాండ్‌వైపు వేగంగా వెళ్ళి పోయాడు.

ఆయన వెళుతూంటే ఎవరూ నోరెత్తి ఏమీ అనలేకపోయారు. కొంత మంది మొహాల్లో సమస్య ఇంత తేలిగ్గా పరిష్కారమైపోయినందుకు అంతు లేని నిరాశ కనిపించింది.

ధృతి, డ్రైవర్ కలిసి పిల్లవాడిని కార్లో ఎక్కించారు. ఇంతలో ఆ పిల్లవాడి తల్లి ఏడుస్తూ రావడంతోటి, ధృతి ఆమెని కూడా కార్లో ఎక్కించి, డ్రైవర్‌కి ఏ హాస్పిటల్‌కి తీసుకువెళ్ళాలో వివరంగా చెప్పి, తన పనిమీద తను బయలుదేరింది.

ఆమె ముఖంలో యిప్పుడు ఇందాక వున్న తొందరా, ఆత్రుతా

లేదు. వాటి స్థానంలో తృప్తి, ఆత్మవిశ్వాసం చోటుచేసుకున్నాయి. సాధించాలనే తపన వుంటే సాధించలేనిది ఏదీ వుండదు. మనిషి ఒకసారి ధైర్యాన్ని కోల్పోతే, ఇక కోల్పోవడానికి ఏమీ వుండదు. సర్వం కోల్పోయి నట్లే!

* * * *

ధృతికి పెద్ద కంగారేంలేదు. ఆమెకి ఇంటర్వ్యూలు కొత్త కాదు. చుట్టూ వున్న అమ్మాయిల్ని, అబ్బాయిల్నీ పరికించి చూసింది. అందరిలో ఏదో ఆందోళనా, ఉద్వేగం. అది దాచటానికి ఒకరితో ఒకరు గుసగుసగా ఏదో మాట్లాడుకుంటున్నారు. మొదటిసారి ఇంటర్వ్యూ కొచ్చిన వాళ్ళ మొహాలు మరీ తెలిసిపోతున్నాయి. చేతులు, కాళ్ళూ వణుకుతుంటే బిగించుకుని కూర్చున్నారు. కొంతమంది గొంతుదగ్గర తడుముకుని దండం పెట్టుకుంటున్నారు.

ధృతి పెదవుల మీదకి చిరునవ్వు చేరింది. తనూ అంతే! మొదటిసారి ఎంతో కాన్ఫిడెన్స్‌తో, ఎంతోమంది దేవుళ్ళకి మొక్కుకుని ఇంటర్వ్యూకి వచ్చింది. ఇల్లుచేరిన మరుక్షణం నుండీ వాళ్ళు పంపే ఎపాయింట్‌మెంట్ ఆర్డర్ కోసం ఎదురుచూస్తూ గడిపింది. తర్వాత.... తర్వాత అనుభవం మీద తెలిసింది. ఉద్యోగాలు దొరకడం అంత సులభం కాదని.

అనుకోకుండా 'ధర్మా ఎలక్ట్రానిక్స్' నుండి ప్రిలిమినరీ ఇంటర్వ్యూలో సెలక్టయినట్లూ, ఫైనల్ ఇంటర్వ్యూకి రమ్మని లెటర్ రావడంతో ఇంట్లో అందరికీ కొత్త ఆశ కలిగింది– ధృతికి తప్ప! ఎన్ని చూడలేదు కనుకా....అనిపిస్తోంది.

"ధృతీ! ధృతీ!"

తన పేరు గట్టిగా వినిపించడంతో లేచి నిలబడింది.

ప్యూన్ లోపలికి వెళ్ళమని సంజ్ఞ చేశాడు.

లోపలికి వెళ్ళి "నమస్తే" అని చేతులు జోడిస్తూనే ఆమె ప్రూన్పడిపోయింది. కారణం....అక్కడ కూర్చున్న వ్యక్తి ఇందాక కారులోంచి దిగిన వ్యక్తి కావడమే!

ఆయన కూడా కొద్దిపాటి ఆశ్చర్యంతో ఆమెని చూసి, అంతలోనే సర్దుకుని "ప్లీజ్! సిట్ డౌన్" అన్నాడు.



ఆమె "థాంక్స్" చెప్పి ఎదురుగా కుర్చీలో కూర్చుంది.

ఆయన గొంతు సవరించుకున్నాడు.

ఆమె వూపిరి బిగబట్టి యిందాక సంఘటన గురించి ఏమైనా అంటాడేమో అని ఎదురుచూడసాగింది.

ఇంతలో ఆయన గొంతు ఖంగుమని ప్రోగుతూ వినిపించింది.... "నీకో చిన్న పరీక్ష పెడుతున్నాను. నా పర్సనల్ అసిస్టెంట్ ఉద్యోగం అంటే చాలా చురుకుగా వుండేవాళ్ళు మాత్రమే చేయతగ్గది కాబట్టి నువ్వు వెంటనే పేపర్, పెన్ తీసుకుని నీ ఎదురుగుండా కనిపిస్తున్న వస్తువుల గురించి నువ్వు గమనించినది ఆగకుండా రెండు నిమిషాలపాటు వ్రాయాలి. సరిగ్గా రెండు నిముషాలు అవగానే ఆపేయాలి. నేను స్టాప్ అంటాను."

ధృతి వెంటనే పేపర్, పెన్ అందుకుని వ్రాయడం ప్రారంభించింది.

ఆయన ఆమె చేతివేళ్ళ వేగాన్ని గమనించసాగాడు.

ఆమె ఆలోచించటానికి కూడా ఆగకుండా ఎంతో చకచకా వ్రాయసాగింది.

"స్టాప్" అని వినిపించగానే ఆపేసింది.

ఆయన ఆమె చేతిలోంచి పేపర్ అందుకుని చదవసాగాడు.

ఆయన చదువుతుంటే ధృతి పెదవులు చిన్న చిరునవ్వుతో విచ్చుకున్నాయి. అందులో ఇలా వ్రాసింది.

"ఈయన నాకు ఉద్యోగమిస్తాడో, ఇవ్వడో ఆ దేవుడికే తెలియాలి, చాలా లోతయిన మనిషని కళ్ళుచూస్తే తెలిసిపోతోంది. మనిషి మాత్రం కుర్చీలో నిండుగా, హుందాగా, నీడపట్టున కూర్చోడంవల్ల వచ్చినరంగుతో బాగున్నాడు. చూడగానే ఇటువంటి మామగారో, తాతాగారో వుంటే బావుండును అనిపించేటట్లుగా వున్నాడు. బహుశా అలా అనిపించడానికి కారణం ఆయన చెవులలోంచి బయటికి కనపడుతున్న వెంట్రుకలేనేమో! అసలు ఈయన నవ్వు అనే మాటని మరిచిపోయాడేమో పాపం! నాకు కనుక ఉద్యోగమిస్తే తప్పకుండా ఈయనకి నవ్వడం నేర్పిస్తాను. ఈయన నన్ను గుచ్చి గుచ్చి చూడటం చూస్తుంటే ఈయన చాలా తెలివయినవాడనీ.... వయసులో వున్నప్పుడు బహుశా ఈయన చాలా...." అని ఆపేసింది.

లేదు. వాటి స్థానంలో తృప్తి, ఆత్మవిశ్వాసం చోటుచేసుకున్నాయి. సాధించాలనే తపన వుంటే సాధించలేనిది ఏదీ వుండదు. మనిషి ఒకసారి ధైర్యాన్ని కోల్పోతే, ఇక కోల్పోవడానికి ఏమీ వుండదు. సర్వం కోల్పోయినట్లే!

* * * *

ధృతికి పెద్ద కంగారేంలేదు. ఆమెకి ఇంటర్వ్యూలు కొత్త కాదు. చుట్టూ వున్న అమ్మాయిల్ని, అబ్బాయిల్ని పరికించి చూసింది. అందరిలో ఏదో ఆందోళనా, ఉద్వేగం. అది దాచటానికి ఒకరితో ఒకరు గుసగుసగా ఏదో మాట్లాడుకుంటున్నారు. మొదటిసారి ఇంటర్వ్యూ కొచ్చిన వాళ్ళ మొహాలు మరీ తెలిసిపోతున్నాయి. చేతులు, కాళ్ళు వణుకుతుంటే బిగించుకుని కూర్చున్నారు. కొంతమంది గొంతుదగ్గర తడుముకుని దండం పెట్టుకుంటున్నారు.

ధృతి పెదవుల మీదకి చిరునవ్వు చేరింది. తనూ అంతే! మొదటిసారి ఎంతో కాన్ఫిడెన్స్‌తో, ఎంతోమంది దేవుళ్ళకి మొక్కుకుని ఇంటర్వ్యూకి వచ్చింది. ఇల్లుచేరిన మరుక్షణం నుండీ వాళ్ళు పంపే ఎపాయింట్‌మెంట్ ఆర్డర్ కోసం ఎదురుచూస్తూ గడిపింది. తర్వాత.... తర్వాత అనుభవం మీద తెలిసింది. ఉద్యోగాలు దొరకడం అంత సులభం కాదని.

అనుకోకుండా 'ధర్మా ఎలక్ట్రానిక్స్' నుండి ప్రిలిమినరీ ఇంటర్వ్యూలో సెలక్టయినట్లూ, ఫైనల్ ఇంటర్వ్యూకి రమ్మని లెటర్ రావడంతో ఇంట్లో అందరికీ కొత్త ఆశ కలిగింది– ధృతికి తప్ప! ఎన్ని చూడలేదు కనుకా....అనిపిస్తోంది.

"ధృతీ! ధృతీ!"

తన పేరు గట్టిగా వినిపించడంతో లేచి నిలబడింది.

ప్యూన్ లోపలికి వెళ్ళమని సంజ్ఞ చేశాడు.

లోపలికి వెళ్ళి "నమస్తే" అని చేతులు జోడిస్తూనే ఆమె మ్రాన్పడిపోయింది. కారణం....అక్కడ కూర్చున్న వ్యక్తి ఇందాక కారులోంచి దిగిన వ్యక్తి కావడమే!

ఆయన కూడా కొద్దిపాటి ఆశ్చర్యంతో ఆమెని చూసి, అంతలోనే సర్దుకుని "ప్లీజ్! సిట్‌డౌన్" అన్నాడు.



ఆమె "థాంక్స్" చెప్పి ఎదురుగా కుర్చీలో కూర్చుంది.

ఆయన గొంతు సవరించుకున్నాడు.

ఆమె వూపిరి బిగబట్టి యిందాక సంఘటన గురించి ఏమైనా అంటాడేమో అని ఎదురుచూడసాగింది.

ఇంతలో ఆయన గొంతు ఖంగుమని మ్రోగుతూ వినిపించింది....

"నీకో చిన్న పరీక్ష పెడుతున్నాను. నా పర్సనల్ అసిస్టెంట్ ఉద్యోగం అంటే చాలా చురుకుగా వుండేవాళ్ళు మాత్రమే చేయతగ్గది కాబట్టి నువ్వు వెంటనే పేపర్, పెన్ తీసుకుని నీ ఎదురుగుండా కనిపిస్తున్న వస్తువుల గురించి నువ్వు గమనించినది ఆగకుండా రెండు నిమిషాలపాటు వ్రాయాలి. సరిగ్గా రెండు నిముషాలు అవగానే ఆపేయాలి. నేను స్టాప్ అంటాను."

ధృతి వెంటనే పేపర్, పెన్ అందుకుని వ్రాయడం ప్రారంభించింది.

ఆయన ఆమె చేతివేళ్ళ వేగాన్ని గమనించసాగాడు.

ఆమె ఆలోచించటానికి కూడా ఆగకుండా ఎంతో చకచకా వ్రాయసాగింది.

"స్టాప్" అని వినిపించగానే ఆపేసింది.

ఆయన ఆమె చేతిలోంచి పేపర్ అందుకుని చదవసాగాడు.

ఆయన చదువుతుంటే ధృతి పెదవులు చిన్న చిరునవ్వుతో విచ్చుకున్నాయి. అందులో ఇలా వ్రాసింది.

"ఈయన నాకు ఉద్యోగమిస్తాడో, ఇవ్వడో ఆ దేవుడికే తెలియాలి, చాలా లోతయిన మనిషని కళ్ళుచూస్తే తెలిసిపోతోంది. మనిషి మాత్రం కుర్చీలో నిండుగా, హుందాగా, నీదపట్టున కూర్చోడంవల్ల వచ్చినరంగుతో బాగున్నాడు. చూడగానే ఇటువంటి మామగారో, తాతాగారో వుంటే బావుండును అనిపించేటట్లుగా వున్నాడు. బహుశా అలా అనిపించడానికి కారణం ఆయన చెవులలోంచి బయటికి కనపడుతున్న వెంట్రుకలేనేమో! అసలు ఈయన నవ్వు అనే మాటని మరిచిపోయాడేమో పాపం! నాకు కనుక ఉద్యోగమిస్తే తప్పకుండా ఈయనకి నవ్వడం నేర్పిస్తాను. ఈయన నన్ను గుచ్చి గుచ్చి చూడటం చూస్తుంటే ఈయన చాలా తెలివయినవాడనీ.... వయసులో వున్నప్పుడు బహుశా ఈయన చాలా...." అని ఆపేసింది.

అది చదువుతున్నప్పుడు కూడా ఆయన మొహంలో ఏ భావమూ కనిపించలేదు. పేపర్ మడిచి పెట్టేస్తూ "నేను వస్తువుల గురించి అడిగితే-నువ్వు నా గురించి వ్రాశావేంటి?" అని అడిగాడు.

ధృతి చిన్నగా నవ్వుతూ "నిజం చెప్పాలంటే నా ఎదురుగుండా ముభావంగా కూర్చున్న మిమ్మల్ని చూస్తుంటే నాకూ...." అంటూ పూర్తి చేయకుండా నవ్వేసి అంతలోనే "సారీ" అంటూ ఆపేసింది.

"నేను నీకు వస్తువులా కనిపించానంటావు-అంతే" అభావంగా అడిగాడు ఆయన.

ఆమె నవ్వు బిగబట్టి తలూపింది.

"చూడమ్మా! మనకి అర్జెంటుగా అందవలసిన గూడ్స్ ఎందుచేతనో అందలేదు. అవి వెంటనే కావాలన్న తీవ్రత ధ్వనింపచేస్తూ ఒకే వాక్యములో ఫోనులో చెప్పాలి. ఏం చెప్తావూ?" అడిగాడు గంభీరంగా.

"మాకు ఆ గూడ్స్ 'నిన్న' కావాలి అంటాను" అంది ఇంగ్లీషులో.

ఆయన మెచ్చుకోలుగా తల పంకించి "నీ జీవితం ఎలా వుంటే బాగుంటుందని నువ్వనుకుంటున్నావు?" అని అడిగాడు.

ఆమె సీరియస్‌గా చెప్పింది. "నా వాళ్ళందరూ సంతృప్తిగా, ఆర్థికంగా లోటు లేకుండా, హాయిగా కాలం వెళ్ళబుచ్చగలిగేటట్లు నేను చేయగలిగితే అదే చాలనుకుంటున్నాను."

"ఆర్థిక ఇబ్బందులు తప్ప మరే ఇతర యిబ్బందులూ లేవా నీకు?"

"లేవు. నేను చాలా అదృష్టవంతురాలిని. నేనంటే ప్రాణం పెట్టే కుటుంబ సభ్యులతో కూడిన ప్రేమపూరితమయిన గృహ వాతావరణం నాకు వుంది. డబ్బు నా కుటుంబ అవసరాలు తీర్చగలిగేటంత దొరికితే చాలు."

"నీ కుటుంబ అవసరాలు తీర్చగలిగేటంత డబ్బు నీకు దొరికే పక్షములో నీ కుటుంబానికి దూరంగా వుంటావా?"

ఆమె ఆయన మాటలు అర్థంకానట్లు చూసింది.

ఆయన కంఠంలో స్థిరత్వం తప్ప తీవ్రత లేదు. "నీ వాళ్ళ అవసరాలు తీర్చటం కోసం నీ వాళ్ళ సమక్షాన్ని నువ్వు త్యాగం చేయగలవా?" అన్నాడు.



ఆమె వెంటనే అందుకుంటూ "అందుకు వాళ్ళు కూడా ఒప్పుకోవాలిగా? డబ్బుకోసం నాకు దూరంగా వుండడానికి వాళ్ళు ఒప్పుకోరు" అంది.

ఆయన నెమ్మదిగా అయినా ఒత్తిపలుకుతూ "నేను అడుగుతున్నది నువ్వు సిద్ధమేనా? అని" అన్నాడు.

"నా వాళ్ళ శ్రేయస్సు తప్ప నాకు ఏదీ ఆనందాన్నివ్వదు. వాళ్ళు బాధపడకుండా ఒప్పుకునేటట్లయితే నేనందుకు సిద్ధమే. కానీ వాళ్ళు నన్ను వదిలి వుండడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోరు" అంది అదోలాంటి గర్వంతో.

"పూర్తిగా వదిలిపెట్టేయక్కరలేదు. వారానికి ఒక్కసారి ఇంటికి వెళ్ళిరావచ్చు" అన్నాడాయన తాపీగా.

ధృతి కొద్దిగా కనుబొమలు చిట్లించి "నా ఉద్యోగానికీ, కుటుంబం నుండి విడిగా వుండడానికీ సంబంధం ఏమిటీ?" అంది.

ఆయన ఈసారి కాస్త తీవ్రంగా "నీకు నీ కుటుంబ వ్యక్తులమీద ఉన్న ప్రేమా, మమతానురాగాలూ వాళ్ళకు నీ పట్ల వున్నాయో లేక నీవు సంపాదించే డబ్బుమీద మాత్రమే వున్నాయో నీకు తెలియచేయడానికి...." అన్నాడు.

ధృతికి ఆవేశం ముంచుకొచ్చింది. "మీకేం తెలుసని ఈ విధంగా నా కుటుంబ వ్యక్తుల్ని విమర్శిస్తున్నారూ? డబ్బు లేకపోయినా మాకు ఒకరంటే ఒకరికి ఎనలేని ప్రేమ వుంది. ఆ ఆప్యాయతానుబంధాల వలనే ఒకరిని విడిచి ఒకరం వుండలేము" అంది.

"ఒకరిని విడిచి ఒకరు వుండలేకపోవడమే ఆప్యాయతలకి కొలమానమా?" కాస్త హేళనగా అడిగాడు.

"కాదు! ఒకరి కోసం ఒకరం ఏదయినా చేసి అవతలివారిని ఆనందపరచాలన్న ఆరాటం, నా వాళ్ళు సుఖంగా లేనప్పుడు నాకు ఎన్ని సుఖాలున్నా వ్యర్థం అనుకోవడం ఇవన్నీ ఆప్యాయతలకి రుజువులు. అంతే కానీ. ఆప్యాయతల్ని కొలవడం ఎవరి తరం కాదు" ఉక్రోషంగా అంది.

"అలాంటప్పుడు విడిగా వుండి, నీ కుటుంబానికి సాయపడటంలో నీకు అభ్యంతరం ఏమిటీ? అలాగా డబ్బు యొక్క ప్రాముఖ్యత యీ

కుటుంబ సంబంధాలలో ఎంతవరకూ వుంటుందో నీకూ అర్థమవుతుంది" స్పష్టంగా వుంది ఆయన కంఠం.

"డబ్బుకోసం మేము ఎప్పుడూ మారిపోము. ఉన్ననాడు, లేని నాడూ ఒకే రకమయిన ప్రేమ మా మధ్యన వుంటుంది" అంది రోషంగా.

ఆయన కొంచెం ముందుకి వంగి కళ్ళద్దాలు సవరించుకుంటూ "నీ మాటల్లో నిజం మాటెలా వున్నా నాకు ఇంకో కారణం కూడా వుంది...." అన్నాడు.

ఆమె ఏమిటి అన్నట్లు చూసింది.

"కుటుంబం అన్నాక రకరకాల ప్రాబ్లెమ్స్ వుంటాయి. వాటి తాలూకు ప్రభావం నీ మీదపడి, నువ్వు నీ కర్తవ్యాన్ని జాగ్రత్తగా నిర్వర్తించలేకపోవచ్చు. అందువలన నేను నీకిచ్చే జీతంలో ఒక్క రూపాయి నష్టం వచ్చినా నేను భరించలేను. నేను పక్కా మెటీరియలిస్టుని" ఆయన వెనక్కి వాలుతూ అన్నాడు.

ధృతి ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవిచేసి "ఆర్ యు సీరియస్?" అని అడిగింది.

"ఎస్, అఫ్‌కోర్స్!"

ఆమె లేచి నిలబడి "ఎంతోమంది కుటుంబంతో కలిసి వుండకుండా విడిగా వుంటూ ఉద్యోగాలు చేసుకుంటున్నారు. కానీ మీరు చెప్పిన కారణం వల్ల మాత్రంకాదు! మనసు సంతోషంగా, ఆహ్లాదంగా వుండేందుకు కుటుంబ వాతావరణం ఎంతగానో తోడ్పడుతుంది. నా స్వంతవాళ్ళవల్ల నాకు మనశ్శాంతి వుండదు అనుకునే పక్షంలో, అసలు వాళ్ళు 'నా వాళ్ళు' అని ఎలా చెప్పుకుంటాను?" అంది ఆవేశంగా.

ఆయన అంతా విని "ముందు కూర్చో" అన్నాడు ప్రశాంతంగా.

ఆమె మళ్ళీ కూర్చుని కొంగుతో ముఖం తుడుచుకుంది.

ఆయన శాంతగంభీరస్వరంతో "నీతో వాదించటానికీ, నిన్ను ఒప్పించటానికీ నాకు అంత టైమ్ కానీ, అవసరం కానీ నిజానికి లేవు. నువ్వు ఇంటర్వ్యూలో మార్క్స్ బాగా స్కోర్ చేసినందువలనా, నీ ప్రవర్తన నాకు ఆసక్తికరంగా వున్నందువలనా నీతో ఇలా ఓపిగ్గా మాట్లాడుతున్నాను. నీ కుటుంబ సభ్యులతో యీ విషయం సంప్రదించు. వాళ్ళ ఉద్దే



శ్యము ఇలాగే వుండాలనే రూలేం లేదుకదా!" అన్నాడు.

ధృతికి ఆ మాట సూటిగా వెళ్ళి హృదయంలో గుచ్చుకుంది.

"అంటే మీ ఉద్దేశ్యంలో డబ్బు తప్ప మనుషుల మధ్య మరే బంధంలేదా? డబ్బుకోసం ఏమైనా త్యాగం చేసేస్తారా? డబ్బు ఓ అమ్మనీ, నాన్ననీ, చెల్లెల్నీ, తమ్ముడ్నీ బంధించగలదా? కుటుంబంలో అంతర్లీనంగా ప్రవహించే ఆప్యాయతానుబంధాలు ఎంత గొప్పవో అనుభవిస్తే కానీ తెలియదు. బహుశా ఆ రుచి మీకు తెలియదనుకుంటాను" అంది అనాలోచితంగా సన్నగా కంపిస్తూ.

ఆ చివరి మాటకు ఆయన ప్రతిస్పందిస్తూ, "అవును! నేను వాటిని అనుభవించలేదు. బహుశా తెలివైన వారెవరూ అనుభవించలేరు. లాభం లేకుండా ఎవరూ యీ ప్రపంచంలో మరో మనిషి మీద నువ్వు చెపుతున్న ప్రేమా, ఆప్యాయతా, అభిమానం లాంటివి గుమ్మరించరు. తల్లిదండ్రులు పిల్లల్ని పెంచి, పెద్దచేసిన తర్వాత వారికి తెలియకుండానే ఆ పిల్లలద్వారా సుఖాలూ, ఆనందాలూ పొందాలన్న స్వార్థం మొదలవుతుంది. దానికి వారు కష్టపడి పెంచాము అన్న రీజనింగ్ యిస్తారు. భార్యాభర్తల మధ్య కూడా అంతా బార్టర్ సిస్టమే! నేను నీకు ఇది యిస్తాను, నువ్వు నాకు ఏమిస్తావ్? అనే పంథాలో సాగుతుంది. ఇక అన్నాచెల్లెళ్ళూ, అక్కా తమ్ముళ్ళూ లాంటి సంబంధాలు కేవలం ఎవరి జీవితం వారికి ఏర్పడేవరకే! ఆ తరువాత ఒకరి గురించి ఒకరు ఆలోచించటానికి కూడా అంత ఇంట్రెస్టు వుండదు."

"మీరు చెపుతున్నదానికి నేను అంగీకరించను...." అంటూ ఆమె అడ్డుకోబోయింది.

ఆయన అరచెయ్యి చూపించి వారిస్తూ "నేనూ అంగీకరించేవాడిని కాదు నీ వయసులో. అంటే ఇరవై రెండేళ్ళ అమాయకత్వంలో వున్నప్పుడు. ఆ వయసులో లోకమంతా స్వచ్ఛంగా కనిపిస్తుంది. మనం నవ్వితే నవ్వుతున్నట్లూ, మనం బాధపడితే బాధపడుతున్నట్లూ కనిపిస్తుందిగానీ, అది ఎప్పుడూ మనల్ని చూసి నవ్వుతూనే వుంటుంది. ఆనందంగా కాదు, హేళనగా! దాని నోరు మూయించేది కేవలం డబ్బు మాత్రమే....! అది నువ్వు పుష్కలంగా సంపాదిస్తే, నీ తప్పులు కూడా ఒప్పులుగానే కని

పిస్తాయి అందరికీ. అది లేనినాడు నువ్వు చెప్పే బంధాలూ, అప్యాయతలూ ఏమీ వుండవు. దూరంగా పారిపోతాయి."

"బహుశా మీ జీవితంలో ఏవో గట్టి ఎదురుదెబ్బలు తగిలివుంటాయేమో! అందుకే ఇలా స్వంత మనుషుల మధ్యన వుండే అనుబంధాలూ, అనురాగాలను విమర్శిస్తున్నారు" ఆమె ముక్కుపుటాలు రోషంతో ఎర్రబడ్డాయి.

అయన ముఖంమీద మొదటిసారిగా లీలగా నవ్వు పొడచూపింది. "నీకు అనుభవం లేకపోవడం వలనా, అజ్ఞానంవలనా, ఇలా వాదిస్తున్నావు. ఇవే మాటలు మరో ఇరవై ఏళ్ళు గడిచాక అనవు. అసలు నిన్ను చూస్తుంటే నాకు ఎందుకో నువ్వు నమ్ముతున్న సిద్ధాంతాలన్నీ 'ట్రాష్' అనీ, డబ్బు తప్ప మరేదీ యీ ప్రపంచంలో మనిషినీ మనిషినీ కట్టి వుంచలేదనీ రుజువు చెయ్యాలనిపిస్తోంది" అన్నాడు.

ఆమె ఆలస్యం చెయ్యకుండా "ఒకవేళ నేనే మీచేత నన్ను నమ్ముతున్న సిద్ధాంతాలన్నీ నిజమనీ, ఆప్యాయతానుబంధాలు లేని డబ్బువల్ల ఆనందంలేదని ఒప్పించగలిగితే?" అంది.

ఆయన ముఖంలో నవ్వు చెరిగిపోయింది. కనుబొమలు ముడిచి చూశాడు. "నాతో పోటీపడగలవా?" అన్నాడు దర్పంగా. ఆ అడగటంలో నేను ఎవరో తెలుసా?" అన్న గర్వం వుంది.

ధృతి చిన్నగా నవ్వుతూ "పోటీలంటే నాకు ఇష్టం. అందులోనూ నా ఈ పోటీవల్ల ఒక మనిషి తన జీవితంలో ఎంత విలువైనవి కోల్పోయాడో తెలుసుకోగలిగితే అంతకన్నా కావాల్సిందేముందీ....?" అని అడిగింది.

"పందెమేమిటీ?" అడిగాడు సీరియస్‌గా.

"నేను ఇవ్వగలిగింది ఏదైనాసరే" ఆమె ఆ విషయంలో డబ్బు గురించే ఆలోచించి అలా అంది.

"సరే....! నువ్వు ఓడిపోయినప్పుడే, నువ్వు ఇవ్వగలిగింది నేను అడుగుతాను. ఒకవేళ నేను...." ఆయన ఆ మాట పూర్తిచేయలేనట్లు కాస్సేపు ఆగి "నా ఆస్తి మొత్తం నీకు రాసి యిచ్చేస్తాను...." అని పూర్తి చేశాడు.



మిన్ను విరిగి మీద పడినంత ఆశ్చర్యంగా చూసిందామె. ఈ ముసలాయనకి మతిస్థిమితంగా వుందా? లేదా? అన్న అనుమానం కూడా కలిగింది.

"ఈ క్షణంనుండే మన పోటీ ప్రారంభం అయిందనుకో! రేపే వచ్చి నీ కుటుంబ సభ్యులేమన్నారో నాతో చెప్పు" అంటూ ఇక నువ్వు వెళ్ళవచ్చు అన్నట్లు చూశాడు.

ధృతి లేచి నమస్కరించి వెనుతిరుగుతుంటే—

"నా ఆస్తీ, ఐశ్వర్యం గురించి తెలుసుకుని కలలు కనకు....! ఈ ధర్మానందరావుకి ఓటమి అంటే ఏమిటో తెలియదు" అని గర్వంగా వినిపించింది.

ఆమె సన్నగా నవ్వుకుంటూ బైటకి నడిచింది.

• • • •

"కొంప ముంచేశావ్! ధర్మానందరావుగారి గురించి అసలు తెలుసా నీకు?" అన్నాడు నవీన్.

"ఇప్పుడే తెలిసింది?" అంది ధృతి నెమ్మదిగా.

"నీ మొహం తెలిసింది. ఆయనకి ఎంత పవర్ వుందో ఏమిటో తెలుసుకోకుండానే పొట్టేలు కొండని ఢీకొన్నట్లు ఆయనతో పోటీపెట్టుకున్నావా? ఆయన చాలా గొప్పవాడు. కొన్ని కోట్లకు యజమాని...." అన్నాడు చిరాగ్గా నవీన్.

"ఆయనే నన్ను రెచ్చగొట్టాడు. నీకు తెలుసుకదా నేను అనవసరంగా ఒకరి జోలికి వెళ్ళననీ" అంది తాపీగా.

ధృతి అతన్ని చూసి నవ్వేసింది.

జీన్స్‌ప్యాంట్, టీ షర్ట్ వేసుకుని నిర్లక్ష్యంగా పెంచిన గడ్డంతో మోటుగా కనిపిస్తాడు నవీన్. కాని అతని మనసు నవనీతం.

"ఏమిటా ఆలోచన?" అడిగాడు నవీన్.

"నీ గురించే."

"ఏమని?"

"ధర్మానందరావుగారు అన్ని రకాల బంధాలనీ విశ్లేషించారు. కానీ

'స్నేహం' గురించి ఏ అభిప్రాయం వ్యక్తం చెయ్యలేదు. ఎందుకని?"

"అటువంటి స్నేహమే ఆయనకి దొరికి వుంటే గనుక అసలిలాంటి పిచ్చిపిచ్చి ఆలోచనలతో టైంవేస్ట్ చేసేవారు కాదు...." ధృతిని అపురూపంగా చూసుకుంటూ అన్నాడు నవీన్.

గట్టిగా జడ అల్లుకున్నా ముంగురులు చిలిపిగా ఆమెని అల్లరిపెడుతూనే వున్నాయి. కనుబొమల మధ్య పెట్టుకున్న చిన్న బొట్టు తప్ప ఆమె ముఖంలో మరే ఇతర అలంకరణా వుండదు. ఆమెని అలా చూస్తుంటే ఎవరికైనా ఒకే భావం వస్తుందేమో! ఎవరో రాజకుమార్తె మారువేషంలో సాదా సీదా బట్టలతో మామూలుగా తిరుగుతున్నట్లు, ఆ కళ్ళల్లో, పెదవి విరుపులో అంతటి రాజసం!

"నవీన్...." నిశ్శబ్దాన్ని భంగం చేస్తూ ఆమె మంద్రంగా పిలిచింది.

యూనివర్శిటీ రోడ్డు పగలంతా అల్లరిచేసి, చేసి అలసినట్లు ప్రశాంతంగా వుంది. అక్కడ అక్కడ జంటలు తప్ప పెద్దగా రద్దీలేదు.

నవీన్ తలతిప్పి ఆమెవైపు చూశాడు.

"అమ్మకెలా వుందీ?" బాధ ఆమె గొంతులో ధ్వనిస్తోంది.

అతను నిర్లిప్తంగా "ఆపరేషన్ అవసరము లేకుండా మందులు వాడమన్నారు. చూద్దాం. ఏమౌతుందో" అన్నాడు.

ఆ తరువాత ఇద్దరూ మౌనంగా నడవసాగారు. చాలా జంటలు చిలిపిగా మాట్లాడుకుంటూ, గట్టిగా నవ్వుకుంటూ వాళ్ళకి ఎదురొచ్చారు.

సమస్యలు ఎప్పుడూ మనిషిని వయసుకి మించి ఎదిగేటట్లు చేస్తాయి.

ధృతిని ఇంటిదాకా వచ్చి దింపాడు నవీన్.

"రేపు కలుస్తావా?" అడిగింది ధృతి.

"రేపు అమ్మని చర్చికి తీసుకెళ్ళాలి. సాయంత్రం కలుస్తాను" చెప్పాడు నవీన్.

"ఓ....ఆదివారంకదూ?" అప్పుడే గుర్తుకొచ్చినట్లు అందామె.

ధృతి చెల్లెలు కృతి పుస్తకాలు చేతిలో పట్టుకుని వస్తున్నదల్లా అక్కని చూసి "అమ్మా! అక్క వచ్చింది" అంటూ ఆ వార్తని చెప్ప



డానికి మళ్ళీ లోపలికి వెళ్ళింది.

ఈ మాటవిని లోపలి నుంచి వచ్చిన ధృతి తండ్రి సీతారామయ్య "అమ్మా! ఇంటర్వ్యూ బాగా చేశావా....? అదే....నవీన్ లోపలికి రాకుండా నిలబడిపోయావేం?" అంటూ ప్రశ్నలు వేశాడు.

"గుడీవినింగ్ అంకుల్" అంటూ నవీన్ వరండా మెట్లెక్కి "మీ అమ్మాయి ఇంటర్వ్యూలో అదరగొట్టేసిందట" అన్నాడు నవ్వుతూ.

ధృతి ఏం చెప్పవద్దన్నట్లు కళ్ళతో సైగ చేసింది.

కృతి గ్లాసులతో మంచినీళ్ళు తెచ్చి ఇద్దరికీ అందించింది.

"థ్యాంక్యూ" అంటూ అందుకుని ట్యూషన్‌కి వెళుతున్నావా?" అడిగాడు నవీన్.

"అవును. అక్కా ట్యూషన్ ఫీజు...." అంది కృతి వెంటనే!

ధృతి చెల్లెలు భుజం మీద చెయ్యి వేసి "రేపు ఇచ్చేద్దాంలే. ఇంకా ఆ డాక్టర్‌గారి పిల్లలకి ట్యూషన్ చెప్పిన తాలూకు డబ్బు నాకు ఇవ్వలేదు" అంది.

నవీన్ అప్పటికే జేబులోంచి డబ్బు తీసి "ఈ రోజు ఫీజు ఇచ్చెయ్. మీ అక్క దగ్గర తరువాత నేను వసూలు చేసుకుంటానులే" అంటూ కృతి చేతిలో పెట్టాడు.

"ఎందుకు బాబూ! అలా మాటిమాటికీ మమ్మల్ని ఋణపడేట్లు చేస్తున్నావ్?" అన్నాడు సీతారామయ్య.

నవీన్ తేలిగ్గా "అందులో ఋణపడే ప్రసక్తేలేదు. ధృతికి ఉద్యోగం రాగానే మొత్తం ముక్కుపిండి వసూలు చేస్తాను" అన్నాడు.

"ధృతీ!" అని ఆమె తల్లి లోపల్నుంచి పిలిచింది.

"నే వెళ్ళొస్తాను ధృతీ!" అంటూ నవీన్ వెళ్ళిపోయాడు.

ధృతి లోపలికి వెళ్ళగానే "అతను కూడా ఇంటర్వ్యూకి వచ్చాడా?" ఆరాగా అడిగింది సుభద్ర.

"లేదమ్మా! నన్ను తీసుకురావడానికి వచ్చాడు" అంది ధృతి కాళ్ళు కడుక్కుంటూ.

సుభద్ర ఇంకేమీ మాట్లాడలేదు. కానీ ఆమె మౌనంలో ధృతికి ఎన్నో భావాలు గోచరించాయి. 'చదువుకున్నదానివి నీకు అహంకారం. నీ

మొండితనం నీదే కానీ ఏం చెప్పినా వినిపించుకోవు. ఆ క్రిస్టియన్ పిల్లాడితో నీకేమిటి స్నేహం?' అన్నట్లున్నాయి ఆ చూపులు. కానీ ధృతి అంటే ఉన్న కాస్త భయంవల్లా, వాళ్ళ ఆర్థికపరిస్థితివల్లా ఆమె ఆ భావాలుకళ్ళల్లో మాత్రమే చూపిస్తుంది

"ప్రొద్దుటనగా రెండు మెతుకులు తిన్నావు అన్నానికి రా" అంటూ కంచం పెట్టింది సుభద్ర.

ధృతి అన్నం గిన్నెల మూతలు తీసి చూసింది. అన్నం, చారూ, అరటికాయ వేపుడు ముక్కలూ వున్నాయి.

కూరముక్కలు తమ్ముడికి వుంచు" అంటూ చారూ, మజ్జిగతోటే భోజనం పూర్తి చేసింది ధృతి.

రాత్రి....ధృతికి చెరోవైపూ తమ్ముడూ, చెల్లెలూ పడుకున్నారు. చిన్నప్పటినుంచీ అదే అలవాటు. కృతి అక్క పొట్టమీద ఓ చెయ్యివేసి, మెడ వంపులో తలదాచుకుని కబుర్లు చెపుతోంది. తనకారోజు క్లాస్‌టెస్ట్‌లో మంచి మార్కులు వచ్చాయనీ, మెరిట్ రావచ్చని ట్యూషన్ సార్ అన్నారు" ఆనందంగా చెపుతోంది.

ఇంతలో...."అయ్యో అక్కా!" అంటూ నుదురు కొట్టుకుంటూ లేచి కూర్చున్నాడు రవి.

"ఏమైందిరా?" అడిగింది ధృతి.

వచ్చేటప్పుడు నీ కోసం శేఖర్ వాళ్ళింటి నుండి జామకాయలుకోసి తెచ్చాను. ఇవ్వడం మరిచిపోయాను" అన్నాడు బాధగా.

"ఫరవాలేదు! ప్రొద్దుట తినచ్చు. చేసే రాచకార్యం ఏముంది కనుకా?" అంది ధృతి.

రవి అసంతృప్తిగానే పడుకున్నాడు.

సీతారామయ్య కూతురి తల దగ్గరగా నేల మీద కూర్చుని ప్రధాన మంత్రి అమెరికా పర్యటన గురించీ, గ్యాస్ సిలిండర్ ధర మళ్ళీ పెరగడము గురించీ మాట్లాడుతున్నాడు.

"అబ్బ! దాన్ని పడుకోనివ్వండీ! బిడ్డ అలిసిపోయి వచ్చింది" అంటోంది సుభద్ర.

ధృతికి కళ్ళు మూసుకుంటే ధర్మానందరావుగారూ, ఆయనతో జరి



గిన వాదనా గుర్తురాసాగింది.

నిద్రలో తనకి మరింతగా దగ్గరగా జరుగుతున్న చెల్లెల్ని తను జామకాయలు తినలేదన్న బాధలో అటు తిరిగి బాధపడుతూ పడుకున్న తమ్ముడ్నీ, తను ఎంతో తెలివైనదన్న నమ్మకంతో ప్రతి విషయం తనతో చర్చించే తండ్రినీ, అనుక్షణం తన బాగోగులు చూసుకునే తల్లినీ వదిలి తను వెళ్ళగలదా? అసలు ఆయన మాట్లాడిన విషయం చెప్తే వీళ్ళు ఏమంటారో? ఆ ధర్మారావుగారిని తిడతారేమో అనుకుంటే ఆమె పెదవుల మీదకి చిరునవ్వు చేరింది. అంతలోనే ఆయన మీద జాలి కూడా కలిగింది. ఆ రోజు మామూలుగా దేవుడికి దండం పెట్టుకునేటప్పుడు "ధర్మానందరావుగారికి ప్రేమాభిమానాలు విలువ తెలిసేటట్లు చెయ్యి స్వామీ" అని కూడా మొక్కుకుని పడుకుంది.

* * * *

ధృతి పెరట్లో మామిడి చెట్టు క్రింద మంచం వాల్చుకుని పడుకుంది. కాస్త దూరంలో సుభద్ర రోట్లో పచ్చడి రుబ్బుతోంది. 'రిథమిక్'గా వినిపిస్తున్న పొత్రం చప్పుడు వింటూ నిన్నటి ఇంటర్వ్యూ సంగతి ఎలా చెప్పాలా? ఎవరితో చెప్పాలా? అని ఆలోచిస్తోంది ధృతి.

"ఏమ్మా! ఇవాళ ప్రైవేట్లు చెప్పడానికి వెళ్ళవా?" అన్నాడు లోపలనించి వచ్చిన తండ్రి.

"ఒంట్లో బాగాలేదేమో, పడుకోనివ్వండి!" అంది సుభద్ర.

"సరే అయితే" అంటూ ఆయన వెళ్ళిపోబోయాడు.

ఉపయోగపడని ప్రశాంతత కంటే ఉపయోగపడే సంఘర్షణే మేలు అన్న నిశ్చయానికొచ్చిన ధృతి లేచి కూర్చుంటూ "నాన్నా" అని పిలిచింది.

ఆయన ప్రశ్నార్థకంగా చూస్తూ దగ్గరకొచ్చారు.

"నిన్న ఇంటర్వ్యూలో...."

"పోనీలే అమ్మా! ఇది కాకపోతే మరొకటీ...." అనునయంగా అన్నాడాయన.

"అదికాదు నాన్నా! అసలు ఏమైందంటే...." అంటూ మొత్తం పూసగుచ్చినట్లు చెప్పింది. కానీ తమ మధ్య జరిగిన పందెం ప్రసక్తి దాచి

పెట్టింది.

సుభద్ర కొంగుకి చేతులు తుడుచుకుంటూ వచ్చి "ఏమిటీ! వయసులో వున్న పిల్ల, ఒంటరిగా వుండడమా?" అంది.

"మరి నువ్వేం నిర్ణయించుకున్నావు?" అడిగాడు సీతారామయ్య.

"మీతో సంప్రదించి చెపుతానన్నాను" అంది ధృతి.

"ఏమిటే సంప్రదించేది నీ మొహం! తల్లీ, తండ్రి ఇంకా బ్రతికే వున్నాము. నీ సంపాదనకి ఆశపడి అలా ఒంటరిగా వదిలిపెట్టేస్తాం అనుకున్నావా?" అంటూ గయ్యిమంది తల్లి.

ఈ గొడవకి కృతీ, రవీ కూడా మంచం మీద కూర్చుని అక్క చెప్పేది వినసాగారు.

"జీతం పదహారు వందలిస్తామన్నారు...." అంటూ తల్లిదండ్రుల మొహాల్లోకి చూసింది ధృతి.

తండ్రి మధ్యలోనే అందుకుంటూ "ఎంతయినా మనకి అనవసరం. అలా ఆడపిల్లని ఒంటరిగా వదలలేమమ్మా! ఈ ఉద్యోగం మనకి సరిపోయేదికాదు, ఒద్దని చెప్పిరా" అన్నాడు.

కృతీ, రవీ కూడా "అక్కా! నువ్వు లేకుండా మేము ఉండలేము. నువ్వు మాత్రం వుండగలవా?" అన్నారు బిక్కమొహాలతో.

ధృతికి ఆ నిమిషంలో చాలా తృప్తిగా పోటీలో మొదటి మెట్టు గెలిచినంత ఉత్సాహంగా అనిపించింది. ఈ విషయం ఇప్పటికిప్పుడే అయనకి తెలియజేయాలన్నంత కోరిక కలిగింది. పదహారొందలంటే వారి స్థితికి చిన్న మొత్తం కాదు.

"సరే! ఇంట్లో ఒప్పుకోవడంలేదని ధర్మానందరావుకి చెప్పేస్తాను" అంది సంతోషంగా. అయినా సణుగుతూనే వున్న తల్లిని చూసి నవ్వుకుంది.

* * * *

"ఆంటీ! మళ్ళీ మిషన్ కుట్టడం మొదలుపెట్టారా?" అంటూ లోపలికి అడుగుపెట్టింది ధృతి.

దయామణి తలెత్తి చూసి "రామ్మా రా! ఇప్పుడే....ఈ జాకెట్టు అర్జెంటు అంటేనూ...." అంది కాస్త తడబడుతూ.



"మళ్ళీ ఇలా శ్రమపడితే గుండెల్లో నొప్పొస్తోంది. మీకు నొప్పి వచ్చిన ప్రతిసారీ నవీన్ ఎంత గిలగిలలాడిపోతాడో తెలుసుగా" అంది నిష్ఠూరంగా.

దయామణి నవ్వేసి "అలాగే, ఇప్పటినుంచీ ఎవరు బట్టలు తెచ్చినా మా ధృతి కుట్టడానికి వీల్లేదంటోందీ అని చెప్తాను. సరా" అంది.

ధృతి కూడా నవ్వేసి "చీకటి పడుతోంది, కాండిల్స్ వెలిగించలేదేం?" అంటూ ఏసుప్రభు ఫోటో ముందున్న కొవ్వొత్తుల స్టాండ్‌లో వున్న కొవ్వొత్తిని పక్కనే వున్న అగ్గిపెట్టె తీసి వెలిగించింది.

ధృతి చేసే ఆ పనిని దయామణి అపురూపంగా చూస్తూ నిలబడింది.

క్యాండిల్ వెలిగించాక ధృతి కళ్ళు మూసుకుని, చెంపలు వేసుకుని నమస్కరించింది.

దయామణి తలమీదుగా కొంగు కప్పుకుని, క్రాస్ చేసుకుని, మోకాళ్ళమీద కూర్చుని ప్రార్థన చేసుకోసాగింది.

ఈలవేస్తూ లోపలికి వచ్చిన నవీన్ ఆ దృశ్యం చూసి కదలకుండా తలుపు దగ్గరే నిలబడిపోయాడు.

ధృతి కళ్ళు తెరిచి నవీన్‌ని చూసి "నీతో అర్జెంటుగా ఓ విషయం చెప్పాలి. బయటికిరా" అంది.

"ఏమిటీ ఉద్యోగంలో చేరబోతున్నావా?" కొంటెగా అడిగాడు.

"లేదు, ఆ విషయమే...." అంటూ ఇంట్లో జరిగినదంతా యధాతధంగా చెప్పేసింది.

దయామణి లేచి టీ పెట్టడానికి లోపలికి వెళ్ళింది.

నవీన్ వెలిగిపోతున్న ధృతి మొహం చూస్తూ "ఇప్పుడేం చేస్తావు??" అని అడిగాడు.

"రేపు ప్రొద్దుటే వెళ్ళి మా వాళ్ళు అన్న విషయం చెప్పేస్తాను" అంది ఆనందంగా.

దయామణి తెచ్చిన టీ తాగి కాసేపు కబుర్లు చెప్పుకున్నాక "పద నిన్ను ఇంటిదాకా దింపుతాను" అంటూ లేచాడు నవీన్.

ధృతి దారిపొడుగునా ఏదో ఒకటి మాట్లాడుతూనే వుంది. నవీన్ కాస్త ముభావంగా వుండటం గమనించి "ఏమిటలా వున్నావు?" అని అడి

గింది.

అతను ఎప్పటిలా నవ్వేసి "ఏమీలేదే" అన్నాడు.

ఆమె నిలబడిపోయి "లేదు ఏదో వుంది. నా దగ్గర కూడా దాచాలి కాలా?" అని తీవ్రంగా అడిగింది.

అతను ఆమె భుజంమీద తట్టి "పద" అని నడుస్తూ "ఇందాకా వామనమూర్తి... అదే ఆ కార్ల గారేజీ ఓనర్ కలిశాడు" అన్నాడు.

"ఆ....ఏమన్నాడూ?" అడిగింది.

"రవి ఆయన దగ్గరకు వెళ్ళి చదువు ఆపేస్తాను, పని నేర్పించండీ అన్నాడట" అని ధృతివంక చూశాడు.

ధృతి మాట్లాడకుండా నడక వేగం పెంచింది.

నవీన్ ఆమెని పలకరించే ప్రయత్నం చెయ్యలేదు. అతనికి ఆమె మనస్తత్వం బాగా తెలుసు, బాగా బాధలో వున్నప్పుడు ఎవరైనా ఓదార్పు మాటలు చెప్తే ఆమెకి ఏడుపొచ్చేస్తుంది. కానీ ఏడవటాన్ని ఆమె అసహ్యించుకుంటుంది. ఆ పరిస్థితి తెచ్చినవారిని కోపగించుకుంటుంది. అందుకే అతను ఆమెని పలకరించే ప్రయత్నం చేయలేదు. ఆమె మనసులో తమ్ముడు చేసిన పనికి ఎంత బాధపడుతుందో గుప్పెట బిగించి నడవటంలోనే తెలుస్తోంది. తనేమీ చెయ్యలేకపోతోంది. తమ్ముడు చదువు ఆపేసి చిన్నతనంలో మోటు పనులు చేయబోతున్నాడు అన్న ఆలోచన ఆమెని నిలువునా దహించివేస్తోంది. ఇందులో వాడి తప్పు కూడా ఏమీలేదు. రవి చాలా తెలివైన విద్యార్థి. చదువుమీద ఇష్టంలేక ఆ పని చేస్తాననడంలేదు తండ్రీ, అక్కా ఇల్లు నడపడానికి పడుతున్న అవస్థ చూడలేక ఈ నిర్ణయానికొచ్చాడు. అలా అనుకోగానే తమ్ముడుమీద జాలితో మనసంతా భారమయిపోయింది.

ఆమె ఇల్లు దగ్గరపడుతుండగా చెప్పాడు నవీన్. "వాడిని ఏమీ అనకు."

ధృతి బుద్ధిమంతురాల్లా తల వూపింది. ఆమె నవీన్ మాటకి చాలా విలువనిస్తుంది. సాధారణంగా తోసిపారెయ్యదు.

గుమ్మందాక వచ్చి "గుడ్‌నైట్" చెప్పి వెళ్ళిపోయాడతను.

ధృతి కూడా "గుడ్‌నైట్" చెప్పి లోపలికి నడిచింది.



"త్వరగా కాళ్ళు కడుక్కురండిరా! అందరూ నీ కోసమే అన్నాలు తినకుండా కూర్చున్నారు" అంది తల్లి.

అందరూ అలా కలిసి భోజనాలు చేస్తుంటే, ఆ దృశ్యం చాలా మనోహరంగా వుంటుంది ధృతికి. తినేది చారు అన్నం అయినా అందరూ కలిసి కబుర్లు చెప్పుకుంటూ తింటుంటే చాలా తృప్తిగా వుంటుంది.

"అక్కా! నాకు సైన్స్‌లో నైన్టీ పర్సెంట్ ఖాయమట. మా ట్యూషన్ సార్ అన్నారు. కోచింగ్ తీసుకుంటే మెడిసిన్ సీట్ రావచ్చు కదక్కా!" కళ్ళు మిలమిలా మెరుస్తుండగా కృతి అడిగింది.

రవి చిరాగ్గా చూస్తూ "ముందు అన్నం తిను. తరువాత తీరిగ్గా కలలు కనచ్చు" అన్నాడు.

కృతి ఉడుక్కుంటూ "అలా అంటావెందుకూ? అక్కకి మంచి ఉద్యోగమొస్తే నన్ను చదివించదా?" అంది

ధృతి మనసంతా చేదుగా అనిపించింది. ఏమీ తెలియని అమాయకపు వయసు. లోకమంతా ఎంత అందంగా కనిపిస్తుందో కదా! తనకి ఉద్యోగం రావడం, కృతిని డాక్టర్ని చేయడం! అహో! ఎంత అందమైన ఊహ!

రవి లేచి కంచం ఎత్తుకుని వెళుతూంటే, ఇందాక నవీన్ చెప్పిన విషయం గుర్తొచ్చి మనసంతా కలచివేసినట్లయింది.

"ఎంత తెలివైనవాడూ! చిన్నప్పటినుంచీ ఇంజనీర్ అవుతాననేవాడు. ఇంటర్లో చదువాపేసి కారు షెడ్లో, మాసిన బట్టలతో, బుగ్గలమీద ఆయిల్ మరకలతో, కారుకింద పడుకునీ...."

"లే, లే....లేచి చేయి కడుక్కుని తీరిగ్గా ఆలోచించు" అంటూ తల్లి విసుక్కోవడంతో ఈ లోకంలోకి వచ్చింది ధృతి.

* * * *

"పడయిపోతోంది. వెళ్ళాలి" పదోసారి అనుకుంది జడ అల్లుకుంటూ ధృతి. ఆ రోజు తల్లికి మళ్ళీ ఆయాసం తిరగబెట్టడంతో వంట పనీ, ఇంటిపనీ అంతా ధృతి మీదే పడింది. మనసు త్వరగా ధర్మానందరావు దగ్గరికి వెళ్ళి, ఇంట్లో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తన వాళ్ళు తనని వదిలి వుండడానికి ఒప్పుకోవడం లేదని గర్వంగా చెప్పెయ్య

మంటోంది.

చెప్పులు తొడుక్కుని బయటికి రాబోతుండగా తల్లి మూలుగులు వినిపించి మళ్ళీ లోపలికి వెళ్ళింది. సుభద్ర కనుగుడ్లు తేలేసి, ఊపిరి అందక నానా తిప్పలూ పడుతోంది. కృతి తల్లి గుండెలమీద చేత్తో రాస్తూ ఏడ్చేస్తోంది. తండ్రి డాక్టర్ని తీసుకురావడానికి వెళ్ళాడు. డాక్టర్ వచ్చి ఇంజెక్షన్ చేస్తే, ఆవిడ కాస్త నిద్రలోకి జారుకుంటుంది.

ధృతికి ఏం చేయాలో పాలుపోక అటూ ఇటూ తిరుగుతోంది. చలికాలం తల్లికి ఇది మామూలే. చిన్నప్పటినుంచీ చూస్తున్నదే అయినా ఒక మనిషి మరణవేదన పడుతూంటే చూస్తూ భరించడానికి మించిన శిక్షలేదు. ఆ బాధని తగ్గించలేం, పంచుకోలేం! ఛీ! ఏం జన్మ! అనుకుంది బాధగా.

ఇంతలో తండ్రి వచ్చాడు. ఒక్కడే! ధృతి ఆశగా ఆయన వెనకాల వెతికి, "నాన్నా డాక్టర్‌గారూ...." అంది.

ఆయనొకసారి ధృతివైపు నిస్సహాయంగా చూసి, లోపలికి నడిచాడు. వెళ్ళి భార్య పక్కన కూర్చుని, రెండు చేతులమధ్యా తలపెట్టుకుని లోలోన దుఃఖిస్తూ వుండిపోయాడు. అంతకన్నా ఏం చేయగలడు? ఆమెకి డాక్టర్ రాకపోవడానికి గల అసలు కారణం తెలిసింది. ఇప్పటికిది ఎన్నోసారో! తండ్రి ఆయన్ని బతిమాలి తీసుకువచ్చి డబ్బులివ్వకుండా ఒట్టి చేతులతో పంపించేయడం.

ఆమె ఆలస్యం చేయలేదు. నవీన్ కోసం బయలుదేరింది. అదృష్టవశాత్తూ నవీన్ ఇంకా ఇంట్లోనే వున్నాడు. సంగతి వినగానే హుటాహుటీ డాక్టర్ కోసం పరిగెత్తాడు.

డాక్టర్ వచ్చి ఇంజక్షన్ చేశాక సుభద్ర బాధ కాస్త ఉపశమించింది.

డాక్టర్ని సాగనంపి "చిన్నవాడివైనా నీకు చేతులెత్తి దణ్ణం పెట్టాలయ్యా! అంతకంటే ఏం చేయడానికి చేతకానివాడ్ని" అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు సీతారామయ్య.

"అంతంత మాటలెందుకండీ?" అన్నాడు నవీన్ ఆయన్ని వారిస్తూ.

ధృతి చెప్పులు వేసుకుంటూ "పద.... వెళ్దాం" అంది.

కొంచెం దూరం నడిచేవరకూ ఇద్దరూ ఒకరితో ఒకరు ఏమీ



మాట్లాడుకోలేదు.

"టైం ఎంతయిందీ?" అడిగాడు నవీన్.

"పదకొండున్నర.... అదేమిటీ నీ వాచీ ఏదీ?" అడిగింది ఆమె అతని చేతివంక చూస్తూ.

"అమ్మేశాను" తాపీగా చెప్పాడు.

"ఎప్పుడూ?" ఆశ్చర్యంగా అడిగింది.

"ఇందాకే....డాక్టర్‌గార్ని తీసుకొచ్చేటప్పుడు."

ఆమెకి అర్థమైంది. తను వెళ్ళి "డాక్టర్ని తీసుకురావాలి" అని చెప్పింది. ఆ తీసుకురావడానికి ఏం కావాలో తెలిసినా ఆ నిమిషంలో ఆలోచించలేదు. అందుకు అతను తన వాచీ అమ్మెయ్యాల్సొచ్చింది. పదోక్లాసు ఫస్ట్‌క్లాసులో పాసయినందుకు అతని తల్లి కొనిచ్చిన బహుమానం. అదంటే అతనికి ప్రాణం.

"ఎంతకి అమ్మావు?"

"ఎభై రూపాయలకి."

"అదేమిటి? కేవలం యాభైకా!"

"ఏం చేయనూ? తాకట్టుపెడితే ఇరవై ఇస్తానన్నాడు. అది డాక్టరుగారి ఫీజుకే సరిపోదు. ఇక మందులెలా కొనాలి?"

"అయినా అంత తక్కువకి...."

ఆమె మాట పూర్తిచేయకుండానే అతను "పిచ్చిగా మాట్లాడకు! అవసరం ఆ మార్వాడీది కాదు, మనది. నువ్వు మమ్మల్ని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నావు అని గొడవపెట్టుకుని కూర్చుంటే నష్టం అతనిది కాదు, మనది" కాస్త గట్టిగా అన్నాడు.

ఆమె జవాబు చెప్పలేనట్లు చూసింది. నిజమే! అతను చాలా ప్రాక్టికల్‌గా ఆలోచించే మనిషి. ఆ సమయంలో అంతకన్నా వేరే మార్గంలేదు. ధృతే మొదటగా తేరుకుంటూ "ఇలా ఎన్నాళ్ళు నీకు భారంగా? నావల్ల నువ్వు పొందుతున్న ఆనందం ఏమీలేదు. కానీ, కష్టాలు మాత్రం బోలెడు" అంది రుద్ధమవుతున్న గొంతుతో.

"ఏయ్ పిచ్చీ! ఇవో కష్టాలా?" అతను తేలిగ్గా నవ్వేస్తూ అడిగాడు.

పక్కనే వున్న గుడిసెల్లో వుండే పిల్లలు కామోసు రోడ్డుమీద

కొచ్చి గోళీకాయలు ఆడుతున్నారు. వంటిమీద ఒక్కడికి కూడా సరిగ్గా బట్టలు లేవు. కడుపులు వెన్నుకి అంటుకుపోయి అన్నంతిని ఏనాడయిందో అన్నట్లుగా వున్నారు. దుర్భరమైన పరిసరాల్లో వున్నా వారి కళ్ళల్లో అంతులేని ఆనందం ఎగిరి గంతులేస్తూ, పరమ ఉత్సాహంగా, అసలు ప్రపంచంలో కష్టాలు ఎలా వుంటాయో తెలియనంతటి సంతోషంగా ఆడుకుంటున్నారు. తనంతటి అదృష్టవంతుడు ప్రపంచంలో లేడు అన్నట్లుగా మెరుస్తున్నాయి ఆటలో గెలుస్తున్నవాడి కళ్ళు.

బస్‌స్టాప్‌లో నిలబడి వారినే కాసేపు గమనించిన ధృతి, నవీన్ ఒకరివైపు ఒకరు చూసుకుని అర్థవంతంగా నవ్వుకున్నారు.

* * * *

"ఆయన మద్రాస్ వెళ్ళారు రేపు ఉదయం వస్తారు" తియ్యని గొంతుతో చెప్పింది ధర్మా ఎలక్ట్రానిక్స్‌లో రిసెప్షనిస్ట్.

ధృతి నిరుత్సాహపడిపోతూ నవీన్‌వైపు చూసింది.

అతను వెంటనే "మెసేజ్ ఇచ్చేసి వెళదాం. మళ్ళీ ఇంత దూరం రానవసరంలేదు" అన్నాడు.

ఆమె వెంటనే ఉత్సాహంగా రిసెప్షనిస్టుని అడిగి పేపర్, పెన్ తీసుకుని వ్రాయడానికి ఉపక్రమించింది.

నవీన్ అక్కడ మేగజైన్ ఏదో వుంటే చూస్తూ కూర్చున్నాడు.

ధృతి రెండు నిమిషాలు ఆలోచించి, చకచకా వ్రాయడం ప్రారంభించింది.

నమస్కారం!

మీరు నాతో పందెం వేసినప్పుడు మీకు నా కుటుంబ పరిస్థితులు చెప్పాలనిపించలేదు. కానీ ఈరోజు నేను సగర్వంగా నా కుటుంబ ఆర్థిక దుస్థితి గురించి అయినా డబ్బుకోసం నన్ను విడిచి వుండడానికి సుముఖత చూపించని నా కుటుంబ సభ్యుల గురించీ తెలియజేయాలనుకుంటున్నాను.

బడిపంతులు ఉద్యోగంచేసి రిటైరయిపోయి చాలీచాలని తన పెన్షన్ డబ్బులతో ఇల్లు గడపడానికి నానా కష్టాలూ పడుతుంటారు మా నాన్నగారు. మా అమ్మగారు ఆస్తమా పేషెంట్! వారంలో ఒకటి రెండుసార్లు



పైదాకా వెళ్ళి మళ్ళీ 'క్రింద'కి వస్తుంటారు. ఆమెకి సరైన వైద్యం చేయించే స్తోమత మాకు లేక అలా ఆమె బాధని చూస్తూ కూర్చోవడం అలవాటు చేసుకున్నాం. మెరిట్ స్టూడెంట్ అయిన నా తమ్ముడు ఇంటి పరిస్థితి చూసి చదువు మానేసి కూలిపనికి సిద్ధమవుతున్నాడు. ఇంకా లోకం తెలియని మా చిన్నారి చెల్లి - నేను ఉద్యోగం చేసి, బాగా సంపాదించి, తనని డాక్టర్ని చేస్తానని కలలుకంటూ వుంటుంది, ఇదీ మా పరిస్థితి!

ఇన్ని కష్టాలు అనుభవిస్తున్నప్పటికీ పువ్వుల్లా నవ్వులు కురిపిస్తూ మేము తృప్తిగా వుండటానికి కారణం ఆప్యాయత అనే సన్నని దారం మమ్మల్ని అందరినీ 'సంసారం' అనే 'సుమహారం'లో బంధించి వుండటమే!

'నా'వాళ్ళు ఎవరూ నేను వారికి దూరమై ఈ ఉద్యోగం చెయ్యడానికి అంగీకరించలేదు. డబ్బు పాశంకన్నా ప్రేమపాశం గొప్పదని తెలుసుకుంటే సంతోషిస్తాను.

ధృతి.

ఉత్తరం మడతపెట్టి రిసెప్షనిస్టు చేతికి ఇచ్చి "తప్పకుండా అందజెయ్యండి ప్లీజ్...." అంది.

వచ్చేటప్పుడు "ఏం వ్రాశావ్?" అని నవీన్ అడుగుతాడేమోనని కాసేపు ఎదురుచూసింది. అతను ఏం పట్టనట్లు సినిమా వాల్‌పోస్టర్స్ చూస్తూ నడుస్తున్నాడు.

ఆమె ఇంక ఆపుకోలేక "ఉత్తరంలో ఏం వ్రాశానో తెలుసా?" అని అడిగింది.

అతను తెలియదన్నట్లు తల అడ్డంగా వూపాడు.

ఆమె అక్షరం పొల్లుపోకుండా చెప్పి, మెరుస్తున్న కళ్ళతో—

"బావుందా?" అని అడిగింది.

నవీన్ ఓ నిమిషం ఆమెని గమనించి "అలా ఇంటి పరిస్థితులన్నీ వివరంగా వ్రాయకుండా వుండాల్సింది" అన్నాడు.

"ఏం? ఆర్థిక అవసరాలు మనుషుల్ని దేనికైనా ఒప్పిస్తాయి అనుకునే ఆయన అభిప్రాయం తప్పు అని ఆయనకి తెలియజెప్పాలి కదా...." అంది కాస్త దర్పంగా.

కొత్త బొమ్మ కొనుక్కున్నప్పుడు మిగతా పిల్లలకి త్వరగా చూపించాలని ఆరాటపడే చిన్నపిల్ల పరిస్థితిలా వుంది ఆమె స్థితి!

నవీన్ ఇంక తర్కించలేదు. సన్నగా ఈలవేస్తూ నడవసాగాడు.

* * * *

"వరవీణా మృదుపాణీ.... వరరుహలోచను రాణీ...." అని పాఠం చెబుతోందే కానీ, ధృతి మనసు ఇంటిమీదే వుంది. ప్రొద్దుట బియ్యం లేక అన్నం వండలేదు. తమ్ముడు, చెల్లెలూ ఖాళీ కడుపులతోటే వెళ్ళిపోయారు. డాక్టర్‌గారి భార్య నవ్వుతూ మాట్లాడుతుందే కానీ జీతం సంగతి ఎత్తడం లేదు. ఇంక తప్పదు! ఈరోజు ధైర్యంచేసి అడిగేసెయ్యాలి అనుకుంది. నెలంతా పాఠంచెప్పి నెల చివర డబ్బులు అడగాలంటే ఎంతో ఇబ్బందిగా వుంటుంది. ఆ అవసరం కలగకుండా వారంతట వారు ఇచ్చేస్తే ఎంత బాగుంటుందీ అనుకుంది.

"వెళ్ళొస్తానండీ" అంది ధృతి ఆవిడతో.

"మంచిదమ్మా" అంది ఆవిడ పూలు గుచ్చుతూ.

"ఈ నెల జీతం ఇస్తే...." అంది శరీరంలోని శక్తులన్నీ కూడదీసుకుంటూ.

"ఓ....ఇవ్వనేలేదు కదూ...." అంటూ ఆవిడ లోపలికి నడిచింది.

ఆమె 'హమ్మయ్య' అనుకుంది.

ఆవిడ డబ్బు తెచ్చి ఇస్తూ "ఈ నెల మా పిల్లలు పదిరోజులు ఊరికి వెళ్ళారుగా, ఆ డబ్బులు కట్‌చేసి యివ్వమన్నారు మావారు...." అంది.

ధృతి గుండెల్లో రాయి పడింది. నెలంతా కష్టపడితే వచ్చేది అరవై రూపాయలు! అందులో ఇరవై తగ్గించేసింది. కనీసం ధృతి ట్యూషన్ ఫీజ్‌కి వస్తాయి అనుకుంది. అయినా వాళ్ళ పిల్లలు ఊరు వెళితే తన తప్పేమిటి? ఇదే లాజిక్ పనిమనిషితో ఉపయోగిస్తే తెలిసొస్తుంది ఈవిడకి....! ఛీ ఛీ వెధవ మధ్యతరగతి బ్రతుకులు! ఏమిచ్చినా, ఇవ్వకపోయినా పనికిరాని అభిమానం మాత్రం దండిగా యిస్తాడు భగవంతుడు. వారానికి పాతిక రూపాయలు కుక్కబిస్కెట్ల మీద ఖర్చుపెట్టే ధర్మాత్మురాలావిడ! ధృతిఇంటి



పరిస్థితులు తెలిసి కూడా ఈ విధంగా చెయ్యడంలో ఏదో శాడిజం కనిపించింది ఆమెకి. పైగా "మావారు అన్నారూ...." అంటూ సాగదీయటము కూడానూ! ఆయనగారికి ఇటువంటి విషయాల మీద మహా అరా అన్నట్లూ ఈవిడగారు ఆయనకి మహా ఒదిగిపోతున్నట్లూ నటన అనుకుంది కసిగా. అసలు ఆ డబ్బులు తిరగ్గొట్టి 'రేపట్నించీ మీ పిల్లలకి పాఠం చెప్పను. అని అరవాలనిపించింది. అంతలోనే పేదవాడి కోపం పెదవికి చేటు' అని గుర్తొచ్చింది. తను మానేస్తే ఆవిడకేం నష్టం లేదు....తనకి మాత్రం నష్టమే! స్వభావ విరుద్ధమైన పనులు చెయ్యటం మనసుకి అగ్ని పరీక్ష పెట్టడం లాంటిదే అయినా, ఆ అవసరం అప్పుడప్పుడూ కలుగుతూనే వుంటుంది. మనుషుల వ్యక్తిత్వాలు తెలిపేది వారి హోదా కాదు. వారి ప్రవర్తన.

చాలా విసుగ్గా ఇంట్లోకి కాలు పెట్టిన ఆమెకి, ఇంటి వాతావరణం అంతకంటే చిరాగ్గా అనిపించింది.

"ఎన్నిసార్లు తిప్పిస్తావయ్యా! పిల్లలు కలవాడవని వూరుకొంటున్న కొద్దీ అలుసైపోయానే! రెండొందలూ మూడొందలూ కాదు, రెండు వేలై కూర్చుంది బాకీ. యాభై రూపాయలు నెలకోసారి నా మొహాన కొట్టి, ఇదిగో తీరుస్తా, అదిగో తీరుస్తా, ఇంకేముందీ మా అమ్మాయికి ఉద్యోగం వచ్చేస్తోంది అంటూ అబద్దాలు చెబుతావు. ఇంక నీ మాట నమ్మేది లేదు. బాకీ తీరిస్తేనే నేను గుమ్మం కదిలేది" అంటూ శివాలెత్తి, చిందులేస్తున్నాడు కిరాణా షాప్ ఓనర్.

ధృతి తల ఎత్తకుండా లోపలికి వెళ్ళిపోయింది.

"ఈసారి నిజంగానే చెపుతున్నానయ్యా! అమ్మాయికి మంచి ఉద్యోగము వచ్చింది. నెలకి మూడువేలు జీతం. ఒట్టు! నీ మొత్తం బాకీ ఒకేసారి తీర్చేస్తాను. రెండు మూడు రోజులు ఆగిరా...." అంటూ బ్రతిమాలుతున్నాడు తండ్రి.

అతను నమ్మినట్టు లేదు. "ఇదే ఆఖరిసారి....ఈసారి తీర్చకపోతే వూరుకునేది లేదు" అంటూ వెళ్ళిపోయాడు.

అతని తప్పు మాత్రం ఏముందీ? చిన్న కిరాణా షాప్ పెట్టుకుని నడుపుకుంటున్నాడు. ఇంకో రెండు యిలాంటి బేరాలు దొరికితే దివాలా

ఆస్తి మొత్తం నీ పేర రాసేస్తాడు" అన్నాడు సీరియస్‌గా.

ధృతి ఉక్రోషంగా "నీకు నా పరిస్థితి నవ్వులాటగా వుందా?" అని అడిగింది.

"అదొక పద్ధతి! లేదా ముసలాయన పంతానికిపోయి రెట్టింపు జీతం యిస్తానంటున్నాడు. ఇదే మంచి ఛాన్సు అని చేరిపోయి నువ్వు సుఖంగా వుండటం, నీ వాళ్ళని సుఖపెట్టడం...." తేలిగ్గా చెప్పేశాడు నవీన్.

ఆమె ఆలోచనగా అంది. "కానీ ఆయన ముందుకి వెళ్ళి ఉద్యోగానికి ఒప్పుకుంటున్నట్లు ఎలా చెప్పను? 'చూశావా నీ వాళ్ళకి నీ డబ్బే ముఖ్యం' అన్నట్లు హేళనగా చూసినా కూడా భరించలేనే!"

నవీన్ ఆమె కళ్ళలోకి కొంచెం ఆశ్చర్యంగా చూస్తూ- "అంటే ఉద్యోగం చెయ్యడానికి మానసికంగా సిద్ధమయిపోయావన్నమాట!" అన్నాడు.

ఆమె తప్పుచేసినట్లు తల వంచుకుని– "తమ్ముడూ, చెల్లెలి భవిష్యత్తు, అమ్మ ఆరోగ్యం, నాన్నగారి అశక్తతా అన్నీ తెలిసీ, ఇలాంటి అవకాశం వదులుకుని వాళ్ళని కష్టపెట్టి, నేను సాధించేదేమైనా వుందా? వాళ్ళకోసం నా పంతాన్ని...." అంటూ వుండగానే ఆమె కళ్ళలోంచి కన్నీళ్ళు జలజలా కారిపోయాయి.

నవీన్ కర్చీఫ్‌తో ఆమె కళ్ళు అద్ది "సమస్యలు రావడం కూడా మంచిదే! అవి మనసుని ఆలోచింపచేస్తాయి చూశావా?" అన్నాడు.

ఆమె అతని చేతిని అలాగే పట్టుకుని "నవీన్" అంది ఆర్తిగా.

నవీన్ ఆమె తలమీద తన చేతిని వుంచి నిమిరాడు.

విరుద్ధమైన భావాలున్నా ఫరవాలేదు. ఒకేలా స్పందించే హృదయముంటే చాలు, మంచి స్నేహితులవుతారు.

* * * *

"నాకు చాలా సంతోషంగా వుంది" అన్నాడు నవ్వుతూ ధర్మానందరావు.

ధృతి మాట్లాడకుండా సూటిగా ఆయన కళ్ళలోకి చూసింది.

"నువ్వు ఉద్యోగంలో చేరుతున్నావని కాదు నా సంతోషం. నువ్వు



వ్రాసిన 'సుమహారం'లో పువ్వుకీ పువ్వుకీ మధ్య డబ్బు అనే ముడివుందని నువ్వు తెలుసుకున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది...." అన్నాడు వ్యంగ్యంగా.

ధృతి స్థిరంగా పలికే కంఠంతో "పొరపాటుపడుతున్నారు! పువ్వుల మధ్యన అనురాగ బంధనాలు వుంటాయి. అవి డబ్బు ముడులుగా పొరపాటు పడుతున్నారు" అంది.

ఆయన తీవ్రంగా "అయితే డబ్బుకోసం కాదా.... నీ కుటుంబం నిన్ను విడిచి వుండటానికి ఒప్పుకున్నదీ...." అన్నాడు.

"డబ్బు కోసమే! కానీ వాళ్ళు పంపలేదు. "నేనే వచ్చాను. ఈ డబ్బుతో నావారి అవసరాలన్నీ తీరుతాయి. అలాంటప్పుడు నేను వాళ్ళని వదిలివుండడం అనే త్యాగం చేస్తేనేం అనిపించింది. అందుకే వచ్చాను. ఇలా దూరంగా వుండడంవల్ల మా మధ్యన అనురాగం మరింతగా గట్టిపడుతుంది కానీ తెగిపోదు" అంది ఆవేశంగా.

ఆమె ఆపగానే ఆయన చిరునవ్వు నవ్వి "క్రిందపడ్డా, మీదదాననే నీ పంతం నాకు నచ్చింది. చూద్దాం ఏం అవుతుందో ఇట్స్ ఆల్ ఇన్ ద గేమ్" అన్నాడు.

ఆమె నవ్వి "డబ్బుకన్నా ప్రేమా, ఆప్యాయతా ముఖ్యమని నిరూపించాలి అంటే నేను మీకు సమీపంలో వుండాలిగా! అందుకే నేనీ ఉద్యోగానికి ఒప్పుకుంటున్నాను" అంది.

ఆయన ముఖం గంభీరంగా మారిపోయింది. "మేనేజర్‌గారు అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇస్తారు తీసుకో! ఈ వేళ్టినుంచీ నువ్వు ఆదివారం తప్ప మిగతా రోజుల్లో నీ కుటుంబానికి దూరంగా అంటే మా అవుట్‌హౌస్‌లో వుండాలి. పని విషయంలో నాకు తృప్తికరంగా లేకపోతే నిన్ను టెర్మినేట్ చేసేస్తాను. నేను ప్రతి పైసకీ లెక్కకట్టి పెట్టుబడికి తగ్గ ప్రతిఫలం వస్తోందా లేదా అని చూసుకునే మనిషిని. నా గురించి తెలిసిన వారందరూ నన్ను పరమ మెటీరియలిస్ట్ అంటారు" అన్నాడు.

ఆమె లేచి నిలబడి నవ్వుతూ "మనుషులు తమకి అతి తక్కువగా తెలిసింది నమ్మినంతగా మరింక దేన్నీ నమ్మరు" అంది.

ధృతి వెళ్ళిపోయిన తర్వాత కూడా ఆయన ఆ అమ్మాయి మాటలు

ఒకటికి రెండుసార్లు మననం చేసుకుంటూ వుండిపోయాడు.

* * * *

పెద్ద కోటగోడ లాంటి ప్రహరీకి ఎత్తయిన ఇనపగేటు. గొప్ప వాళ్ళు తమకోసం తామే 'జైళ్ళు' నిర్మించుకుంటారులా వుంది అని నవ్వుకుంది ధృతి.

"దిగమంటావా?" అన్నాడు సీతారామయ్య ఆలోచించి తల బయటకు పెట్టి.

"వద్దు! నే వచ్చేదాకా అందులోనే కూర్చోండి" అంటూ గేటువైపు నడిచింది. గేటు తోయగానే తెరుచుకుంది. లోపలికి అడుగు పెడుతుంటే ఒక్కసారిగా ఆమె గుండె కొట్టుకునే వేగం హెచ్చినట్లనిపించింది. అటూ ఇటూ చూస్తూ ఆ భవంతిలాంటి ఇంట్లోకి అడుగుపెట్టింది. ఎంతో ధైర్యస్తురాలిని అనుకునే ధృతికి ఆ నిమిషం భయమో, సంకోచమో తెలీని ఫీలింగుతో వణుకు పుట్టింది.

"భగవాన్! నేను వేసే ఈ అడుగు నన్ను మంచి వైపు నడిపించాలి" అని దేవుడ్ని వేడుకుంది.

విశాలమైన హాలు, క్రింద ఆకుపచ్చరంగు తివాచీ, గోడలకి అందమైన తైలవర్ణ చిత్రాలూ, పైన షాండ్లియర్–ఒక అద్భుతమైన ప్రపంచంలోకి అడుగుపెట్టినట్లుగా అనిపించిందామెకి.

"అయిబాబో! ఎవరు కావాలండమ్మా?" అన్న ప్రశ్నకి తల తిప్పి చూసింది.

"పనతను కాబోలు...." కంగారుగా ధృతి వైపు పరుగులాంటి నడకతో వస్తూ కనిపించాడు.

"ధర్మానందరావుగారవీ...." అంటూ ఆగిపోయింది.

"అయ్! మీ పేరండీ?" అన్నాడు తూర్పుగోదావరి యాసలో సాగదీస్తూ.

"ధృతి"

"కేకేస్తాను. మీరు కూర్చోండమ్మా" అంటూ వచ్చినంత హడావుడిగానూ లోపలికి పరుగుదీశాడు.

ఆమె సోఫాలో కూర్చుని ఇంటిని పరికించి చూస్తూ 'ఇంత ఇంట్లో



ఒక్కరూ వుంటారో, లేక ఫ్యామిలీ వుంటుందో? అయినా భయం వేయదూ?' అనుకుంది.

"గుడ్ మార్నింగ్."

ఆమె ఆ మాటకి తలెత్తి చూసేలోగా ఆయన ఆమె ఎదురుగా కూర్చోవడం కూడా జరిగిపోయింది.

ఆమె గబుక్కున లేచి నిలబడింది.

"కూర్చో! ఇల్లు కనుక్కోవటం కష్టం కాలేదుగా?" ఎంతో ప్రశాంతంగా వుంది ఆయన మొహం. వైట్ సూట్‌లో చాలా క్యాజువల్‌గా. హాయిగా కనిపించారు.

"లేదు"

"వాచ్‌మెన్‌కి ఏం చెప్పావు? స్లిప్ పంపించలేదేం?" మామూలుగా అడిగేశాడు.

ధృతి అయోమయంగా చూస్తూ "వాచ్‌మెన్ ఎవరూ నాకు గేటు దగ్గర కనిపించలేదండీ!" అంది.

ఆయన మొహంలో ప్రశాంతత ఎవరో వూదేసినట్లుగా ఎగిరిపోయింది.

"సుబ్బరాజూ!" అని పిలిచారు.

ఇందాక ధృతిని ప్రశ్నించిన పనతను మళ్ళీ అంత హడావుడిగానూ పరుగెత్తుకొచ్చాడు.

ఆయన గంభీరంగా "వాచ్‌మెన్ గేటు దగ్గర వుంటే పిలుచుకురా" అన్నాడు.

"అయ్" అంటూ అతను బయటికెళ్ళాడు.

ధర్మానందరావు ఆమె వైపు తిరిగి "ఒక్కదానివే వచ్చావా?" అని అడిగాడు.

"మా నాన్నగారూ....బయట ఆటో దగ్గర వున్నారు" అంది నెమ్మదయిన స్వరంతో. ఆయన ముందు ఆమెకి గొంతు పెగలటంలేదు. మొదటి రోజు ఇంటర్వ్యూలో అంత ధాటిగా మాట్లాడింది నేనేనా అన్న అనుమానం ఆమెకి కలిగింది.

ఇంతలో సుబ్బరాజుతోబాటు మరో వ్యక్తి వాచ్‌మెన్ యూని

ఫాంలో లోపలికి వచ్చాడు.

"ఈ అమ్మాయి రావడం చూశావా?" అని ఆ వచ్చిన వ్యక్తిని అడిగాడు ధర్మానందరావు.

"లేదండీ! గేటు దగ్గర ఓ ముసలాయన మాత్రం పెట్టె పట్టుకుని నిలబడ్డాడు" అంటూ భయంగా జవాబిచ్చాడతను.

ఆయన తాపీగా వెనక్కి వాలి "అయిదు నిముషాల క్రితం నువ్వేం చేస్తున్నావు?" అనడిగాడు.

ఆ వ్యక్తి సమాధానం చెప్పడానికి జంకుతూ నుదుటికి పట్టిన చెమట తుడుచుకున్నాడు.

"నా కొడుకు వచ్చి మా అమ్మకి ఒంట్లో బాలేదనీ, ఆస్పత్రికి తీసుకెళ్ళడానికి డబ్బులు కావాలనీ అడిగాడు. వాడికి డబ్బులిచ్చి, వాడితో నాలు గడుగులు వేసి వెనక్కొచ్చాను. అంతే సార్" అతను దాదాపు ఏడుపు స్వరంతో చెప్పాడు.

"మరప్పుడు గేటుకి తాళం వేయడం కానీ, ఎవరికయినా అప్పచెప్పడము కానీ చేశావా?" ఆయన చాలా నెమ్మదిగానే అడిగాడు.

"లే....దు" అతను నిలువునా నీరయినట్లుగా వణుకుతూ చెప్పాడు.

"ఆ అయిదు నిముషాల్లో ఎవరయినా ఇంట్లో ఏ అడ్డూ ఆపూ లేకుండా ప్రవేశించవచ్చు కదా?" అంతే శాంతంగా అడిగాడు ఆయన.

'అవును' అన్నట్లు తలూపాడు వాచ్‌మెన్.

ధృతి సోఫా అంచుకి జరిగి కూర్చుని గుప్పెళ్ళు బిగబట్టింది. ఆమెకి ఊపిరాడనట్లుగా అనిపిస్తోందా ప్రదేశంలో.

"నీ అశ్రద్ధకి ఫలితంగా నిన్ను ఈ పూటనుండే ఉద్యోగంలోంచి తీసేస్తున్నాను. రావలసిన జీతం ఆఫీసుకొచ్చి తీసుకో" అంటూ ఆయన ధృతివైపు చూసి "మీ నాన్నగార్ని తీసుకుని అవుట్‌హౌస్‌కి వెళ్ళు" అన్నాడు.

వాచ్‌మెన్ అమాంతం ఆయన కాళ్ళదగ్గర కూలబడుతూ "ఈ ఒక్కసారికీ క్షమించండి సార్....పిల్లలు కలవాడిని...." అంటూ ఏవో చెప్పబోయాడు



ఆయన చిరాగ్గా నుదురు చిట్లించి "సుబ్బరాజూ! అవుట్‌హౌస్ తాళాలు తీసుకెళ్ళి ఈ అమ్మాయిని దింపిరా" అని లోపలికి వెళ్ళిపోయాడు.

వాచ్‌మెన్ లేచి కళ్ళు తుడుచుకున్నాడు.

సుబ్బరాజు తాళాలు తీసుకొచ్చి "పదండి" అన్నాడామెతో.

ఆమెకి వెళుతున్న వాచ్‌మెన్‌ని చూస్తుంటే మనసంతా కలచివేసినట్లయింది. 'అతని దృష్టిలో అతను చేసింది చాలా చిన్న పొరపాటు. ఆయన కోణంనుండి చూస్తే ఆ పొరపాటువల్ల పెద్ద ప్రమాదం సంభవించవచ్చు. ముల్లు వుందని తెలిస్తే చెట్టుని నరికేసే మనిషిలా వున్నాడు' అనుకుంది.

ధృతిని చూస్తూనే పెద్దెతో ఎదురొచ్చాడు సీతారామయ్య. "మీ ఆఫీసర్‌గారు ఎక్కడున్నారూ?" అని అడిగాడు.

తండ్రి చేతిలోంచి పెట్టె అందుకుంటూ "బిజీగా వున్నారు" అంది తన భావాలు కన్పించనీకుండా.

అవుట్‌హౌస్ చాలా ముచ్చటగా వుంది. చిన్నవి రెండు గదులూ, వంటిల్లుతో వున్న పోర్షన్ అది. ఎంతో శుభ్రంగా కర్టెన్లతోసహా అమర్చి వున్నాయి. వాడకంలో లేనిదానిలా లేదు. ధృతివాళ్ళు ప్రస్తుతం వుండే ఇల్లుకంటే పెద్దదే! ఆమె తనతోబాటు తెచ్చిన బుట్టలోంచి సీసాలూ, డబ్బాలూ, స్టౌలాంటివి తీసి వంటింటిలో సర్దుకోసాగింది.

ఈలోగా సీతారామయ్య సుబ్బరాజుని నానా విధమైన ప్రశ్నలూ వేస్తున్నాడు.

"అయ్యగారికి భార్యా పిల్లలూ వున్నారా?"

"లేరండి."

"అదేం? పెళ్ళి కాలేదా?"

"ఒక్కరే వుంటారండి" అన్నాడతను అందుకు సమాధానంగా.

"అమ్మాయిని వదిలి ఎప్పుడూ వుండలేదు-అందుకే నాకు భయం."

"మీకా భయం అక్కర్లేదండి-అమ్మాయిగారికి ఇక్కడేమీ భయం లేదు."

"ఆ....అమ్మాయి చెప్పిందిలే. ఆయన చాలా పెద్దమనిషి. నీకంటే కూడా వయసులో పెద్దేమోలే నాన్నా అంటేనే వప్పుకున్నాననుకో."

తండ్రి ఇంకా ఏమేమో మాట్లాడేస్తాడేమోనని ఆమెకి భయం వేసింది. నాన్నా! మీకు ఆలస్యమవుతుందేమో" అనేసింది.

"నా మొహం! నాకేం పనులున్నాయనీ" అన్నాడాయన వాప మీద మఠం వేసుకుని కూర్చుని.

"అది కాదు....అమ్మావాళ్ళు ఆత్రంగా ఎదురుచూస్తుంటారనీ...."

కూతురి భావం అర్థమైందతనికి. ఒక్క ఆదివారం తప్ప కుటుంబ సభ్యులెవరినీ ఆమె ఒట్టిరోజుల్లో కలుసుకోకూడదని ఆఫీసర్‌గారు కండిషన్ పెట్టారు అని ఆమె ముందే చెప్పింది.

"సరే నే వస్తా" అంటూ ఆయన లేచి, ధృతికి పదేపదే జాగ్రత్తలు చెప్పి, సుబ్బరాజుని కనిపెట్టి వుండమనిచెప్పి ఆయన బయల్దేరాడు.

సుబ్బరాజు గేటు తాళం తీసి ఆయన్ని పంపించి, తను బంగళాలోకి వెళ్ళిపోయాడు.

ధృతి దేవుడి పటానికి పూలదండ వేసి, దీపం పెట్టి, స్టౌమీద పాలు పొంగించింది. ఆ పూటకి భోజనం ఇంటినుండే తెచ్చుకుంది.

పది గంటలవుతుండగా కారు హారన్ వినిపించి బయటకు వచ్చి చూసింది.

సుబ్బరాజు గేటు తెరుస్తున్నాడు. ధర్మానందరావు కిటికీ అద్దం దింపి ధృతివైపు చూపించి ఏదో చెప్పడం కనిపించింది.

'బహుశా నన్ను కూడా ఆఫీసుకి రమ్మంటారేమో! ఇద్దరం వెళ్ళేది ఒక్కచోటుకే కదా!' అనుకుని గబగబా లోపలికి వెళ్ళి టిఫిన్ బాక్సు, తాళంకప్పా తీసుకుని బయటకు వచ్చింది. ఆమె వచ్చేసరికే కారు వెళ్ళిపోతూ కనిపించింది.

సుబ్బరాజు ధృతి దగ్గరకు వచ్చి, "మొదటిరోజు కదా! మీకు బస్‌స్టాండ్ చూపించి రమ్మన్నారు పదండమ్మా" అన్నాడు.

ధృతికి తన అమాయకత్వానికి తనకే నవ్వొచ్చింది. 'ఐదు నిమిషాల్లో పని సక్రమంగా నిర్వర్తించలేదనే ఉద్యోగంలోంచి తీసేసే మనిషి తనని కార్లో ఆఫీసుకు తీసుకువెళతాడని' ఎలా అనుకోగలిగింది? నవీన్ అందుకే 'నీకు ఎక్స్‌పోజర్ లేదు' అంటుంటాడు. ధర్మానందరావు గురించే ఆలోచిస్తూ సుబ్బరాజుతో కలిసి బస్టాండ్‌వైపు అడుగులు వేసింది ధృతి.



* * * *

మొదటిరోజు ఆఫీసులో పెద్ద పనేమీ చేసినట్లనిపించలేదు ధృతికి. కంగారులేకుండా చక్కగా టైప్ చేసింది. ఆయన మధ్యాహ్నం బయటికి వెళుతూ ఏవైనా ఇంపార్టెంట్ కాల్స్ వస్తే తెలియజెయ్యమని నెంబర్ ఇచ్చి వెళ్ళారు.

మధ్యాహ్నం లంచ్ టైంలో బాక్సు తీసి తల్లి యిచ్చిన చపాతీ తినబోతుండగా, ఒక వ్యక్తి హడావుడిగా ఎవరో తరుముకొస్తున్నట్లుగా ధృతి దగ్గరకొచ్చాడు. అతని బట్టలు బాగా నలిగిపోయి, మొహం చాలా అలసటగా వుంది. వయసు యాభై పైనే వుండచ్చు.

"అమ్మా! మా అమ్మాయి ఈ ఆఫీసులోనే పనిచేస్తుంది. పేరు లీల. అదీరోజు ఆఫీసుకి రాలేదులే...." అంటూ ఆగి ఓసారి చెమ్మగిల్లిన కళ్ళని తుడుచుకున్నాడు. "మా ఆవిడ కేన్సర్ పేషెంట్. ఇక్కడే రేడియం ట్రీట్ యిప్పిస్తున్నాను. ప్రతిరోజూ వందరూపాయలు ఇస్తారు. ఈ రోజు జేబుకి చిల్లుందన్న సంగతి చూసుకోలేదు. పర్సు ఎక్కడో జారిపోయింది. మా అమ్మాయి ఆఫీసుకి రాలేదు అని తెలిసినా, ఎవరో ఒకరు ఆదుకోకపోతారా అన్న ఆశతో వచ్చాను. ఓ రెండు వందలు అప్పిస్తే....రేపు అమ్మాయిద్వారా తీర్చేస్తాను" అంటూ మళ్ళీ కళ్ళు తుడుచుకున్నాడు.

ధృతికి వెంటనే తండ్రి గుర్తుకువచ్చాడు. పర్సులో వందరూపాయలున్నాయి. ఇంకా నెల గడవాలి. అయినా ఆలోచించలేదు. "వంద అయితే ఇవ్వగలనండి" అంటూ తీసి యిచ్చేసింది.

"నా బంగారుతల్లి! ఎంతో కొంత ఇవ్వమ్మా. రేపు పంపించేస్తానుగా" అంటూ ఆయన అవి అందుకుని కృతజ్ఞతతో కరిగిపోతూ నిష్క్రమించాడు.

ధృతికి టిఫిన్ తినబుద్ధి కాలేదు. మనుషులందరికీ అంతో యింతో కష్టం వుండడం తప్పదన్నమాట. పాపం ఆ లీల కష్టాలు పోల్చుకుంటే నావెంత? అనిపించింది. ఆ తర్వాత పనిలో పడిపోయింది.

సాయంత్రం ఇంటికి వచ్చేస్తుండగా వెనకాల ఎవరో లీలా! పొద్దుట ఆఫీసుకి రాలేదేమిటే?" అని అడగడం వినిపించి తక్కున తలతిప్పి చూసింది.

"అవునే మార్నింగ్‌షోకి వెళదామని మా అమ్మ ప్రాణం తీసేసింది అనుకో. కొత్తగా పిక్చర్ రిలీజ్ అయితే చాలు. ఆవిడకి చూసేదాకా అతవన తట్టుకోలేదు. అందుకే 'హాఫ్‌డే' లీవ్ పెట్టి, సినిమానుంచి యిటే వచ్చేశాను" అంటోంది ఓ పాతికేళ్ళ అమ్మాయి. నల్లగా, పొట్టిగా వున్న ఆ అమ్మాయిలో ఏదో చెప్పలేని ఆకర్షణ కనిపిస్తోంది.

"ధృతి అక్కడే ఆగిపోవటం చూసి– "ఏమ్మా! ఏం కావాలి?" అడిగాడు మేనేజర్.

"ఈ ఆఫీసులో ఎంతమంది లీలలు వున్నారండీ?" అడిగింది అనుమానంగా ధృతి.

"ఒక్కరేనమ్మా! అదిగో...." అంటూ- "ఈవిడ ధృతి. ఈరోజే ఎమ్.డీ.గారి పి.ఏ.గా జేరారు" అంటూ లీలకి పరిచయం చేసి, తన పని అయిపోయినట్లు వెళ్ళిపోయారు.

లీల గలగలా నవ్వి- "అమ్మో! యమధర్మరాజుగారి దగ్గర డైరెక్ట్‌గానే! మీకు చాలా గుండెధైర్యం కావాలి. అందుకు తాగాలీ రోజా కాంప్లాన్, ట్రింగ్, ట్రింగ్...." అంది.

ధృతి ఆశ్చర్యంలోంచి ఇంకా కోలుకోలేదు. "మీ నాన్నగారేనా ఉదయం వచ్చి...." అంటూ సంశయింగా ఆగిపోయింది.

ఆ అమ్మాయి మొహంలో నవ్వు ఎగిరిపోయింది. "మా నాన్న వచ్చి మిమ్మల్ని కాని కలిశాడా?" అని అడిగింది.

"ఔను! మీ అమ్మగారికి పాపం చాలా...."

"ఎంత?" ఆ అమ్మాయి గంభీరంగా అడిగింది.

"ఏమిటి ఎంత?" ధృతి అయోమయంగా అడిగింది.

"మీ దగ్గర ఎంత రాబట్టాడూ అని అడుగుతున్నాను" అంది కాస్త చిన్నగా నవ్వుతూ.

"మీ అమ్మగారికి ఏదో...."

"భయంకరమయిన జబ్బనీ.... అందుకు సాయం చెయ్యమనీ అడిగారు కదూ! మీరెంత యిచ్చారు?" ఆ అమ్మాయి ధృతి భుజంమీద తన చెయ్యివేసి నడుస్తూ అడిగింది.

"రెండు వందలు అడిగారు....కానీ నా దగ్గర వందే వుంటేనూ–"



"మంచి పని జరిగింది" అంటూ లీల తన పర్సులోంచి వందరూపాయల నోటుతీసి ధృతికి ఇచ్చేసింది. "ఇంకెప్పుడూ కొత్తవాళ్ళని అంత త్వరగా నమ్మకండి" హితబోధ చేస్తున్నట్లు చెప్పింది.

"మీ అమ్మగారికి నిజంగా...."

"ఏ రోగమూ లేదు. నిక్షేపంలా ఇప్పుడే సినిమా చూసి యింటికెళ్ళింది. ఈయనకే లాటరీ టికెట్లు కొని అమాంతంగా కోటీశ్వరులైపోవాలనే రోగం!" అంది కసిగా.

ఇద్దరూ కలిసి బస్‌స్టాప్‌కి వచ్చేలోపల ఆమె ధృతిని 'నువ్వు' అని సంబోధించే స్టేజ్‌కి వచ్చి, ధృతిని కూడా అలాగే పిలవమని ప్రాణం తీసింది.

ధృతికి ఆమె ఒక అద్భుతమైన ప్రాణిలా కనిపించింది. తండ్రి బలహీనత గురించి సిగ్గుపడకుండా అతి మామూలుగా చెప్పేసి, అంతలోనే మాట మార్చి, తను చూసిన సినిమా కథ గురించి చెప్పుకొస్తోంది. ఆ కాస్సేపటిలో ఎన్ని రకాల సంగతులు చెప్పిందో ఆమెకే గుర్తు వుండి వుండవు.

'ఇదే సమస్య నాకు వుండి వుంటే, నా తండ్రి ఈ రకంగా ప్రవర్తించి వుంటే, తను యింత మామూలుగా నవ్వేసి వూరుకోగలిగేదా! ఈ అమ్మాయి ఇలా ప్రవర్తించడం ఆమె వయసుకి తగ్గట్లు ఆమె ఎదగకపోవడమా, లేక వయసుకి మించి ఎదిగిపోవడమా? ఆమెకి అర్థంకాలేదు. ఏమయినా జీవించడం ఒక కళ!

కళ అంటే– పెద్దపెద్ద విషయాలని అతి మామూలుగా, అతి మామూలు విషయాలని అద్భుతంగా చూపించడం!

* * * *

ధృతికి ఆరోజు రాత్రికూడా ఏమీ తినాలని అనిపించలేదు. అమ్మా, నాన్నా, చెల్లెలూ, తమ్ముడూ, నవీన్ అందరూ గుర్తొచ్చారు. చాలా.... చాలా దిగులు, ప్రపంచం అంతా వెలివేసినట్లుగా; తను ఏకాకి అయిపోయినట్లుగా అనిపించింది. జీవితంలో మొదటిసారిగా ఒంటరిగా పడుకుంది. మార్పు మనిషికి జీవితం మీద భయాన్ని కలగచేస్తుంది. మార్పుకి భయపడి, జీవితంలో రాజీపడే వ్యక్తులు ఏదీ సాధించలేరు. ఒక ఒప్పందానికి

వద్దాం. సర్దుకుపోదాం అని అందరూ అనుకుని వుంటే చరిత్రలో యిన్ని విప్లవాలు వుండేవి కావేమో!

మరునటిరోజు ఇంకా త్వరగా బయలుదేరింది. ఆఫీస్ దగ్గర బస్ దిగి నడుస్తూ వుండగా, రోడ్డుకి అవతలివైపు నవీన్ నడుస్తూ కనిపించాడు. ధృతి సంతోషం పట్టలేకపోయింది. గబగబా రోడ్డు క్రాస్‌చేసి అతన్ని చేరుకోవాలని చూసింది. ఇంతలో ఓ బస్ వచ్చి అతనిముందు ఆగడం, అతను అది ఎక్కి వెళ్ళిపోవడం జరిగిపోయాయి. నిస్త్రాణగా వెనక్కి తిరిగింది. నవీన్ ఇక్కడికి ఏం పనిమీద వచ్చాడో, తనని చూడలేదా! చూస్తే అలా ఎందుకు చేస్తాడూ? అని రకరకాలుగా ఆలోచించుకుంటూ ఆఫీసు చేరింది. మెట్లు ఎక్కుతుంటే పరిచితమైన ముఖం కనిపించింది. ధర్మానందరావుగారు పనిలోంచి తీసేసిన వాచ్‌మెన్‌గా అతన్ని గుర్తించింది.

ధృతి అనుకున్నట్లుగానే ఆమెకి ధర్మానందరావుగారి నుంచి కబురు వచ్చింది.

ఆమె లోపలికి వెళ్ళగానే, ఆయన కనుబొమలు ముడిచి "వస్తూనే డబ్బు కావాలని అప్లికేషన్ పెట్టావు! అంత యిబ్బందిగా వుందా?" అని అడిగాడు.

"ఇబ్బందే! నాకు కాదు" నిస్సంకోచంగా అంది.

"ఎవరికి?" ఆయన విస్మయంగా చూశాడు.

"నిన్న మీరు ఉద్యోగంలోంచి తీసేసిన వాచ్‌మెన్‌కి. అతని తల్లి పోయిందట, ప్రొద్దుట దార్లో కలిసి చెప్పాడు. నిరాధారంగా వున్న అతనికి, పెద్దగా పరిచయంలేకపోయినా సాయపడటం నా విధి అనుకున్నాను" అని దృఢంగా పలుకుతూ, ఆయన మొహంలో భావాలకోసం చూసింది.

ఆయన ముఖం నిర్భావంగా ఎప్పటిలాగే వుంది!

"సరే! నువ్వెళ్ళు. మేనేజర్‌గారు డబ్బిస్తారు" అన్నాడు.

మధ్యాహ్నం వాచ్‌మెన్ ఆమె దగ్గరికి వచ్చి "ఇదిగో అమ్మా! ప్రొద్దుట మీరిచ్చిన డబ్బు. ఇక దీటి అవసరంలేదు. అయ్యగారు పిలిచి ఉద్యోగం ఇచ్చి, అడ్వాన్స్ కూడా యిచ్చారు. అనవసరంగా మా అమ్మ పోయిందనీ...." అంటూ నసిగాడు.



ఆమె ఆనందంతో పొంగిపోతూ "ఫరవాలేదు! ఒక అబద్ధం నీ సంసారాన్ని నిలబెడ్తే అది పాపం, నేరం అవదు. మనం అలా అబద్ధం ఆడబట్టే కదా ఆయనలోని మానవత నిద్రలేచి తిరిగి నీకు ఉద్యోగం ఇచ్చారు. నాకెంతో సంతోషంగా వుంది" అంది.

అతను ఏమీ మాట్లాడకుండా ఆమెకి ఓ నమస్కారంపెట్టి అక్కడ నుంచి వెళ్ళిపోయాడు.

ధృతికి చాలా సంతోషంగా అనిపించింది. ఈ విషయం నవీన్‌కి వెంటనే చెప్పేసి, ఆయనమీద తను సాధించిన మొదటి విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవాలనిపించింది.

"ధృతి! మీకు ఫోన్" మేనేజర్‌గారు అనగానే, తన క్యాబిన్‌వైపు నడిచింది.

"హలో!" ఆ గొంతు ఆమెకి చిన్ననాటి నుండీ పరిచితం.

ఆమెకి చిన్నపిల్లలా ఎగిరి గెంతులెయ్యాలనిపించింది– "ఏయ్....! పెద్దగొప్ప.... ప్రొద్దుటా నువ్వా...." అంటూ వుంటే, అతను అందుకున్నాడు.

"అవును! నీ కోసమే వచ్చాను. నిన్ను చూశాను, వెళ్ళాను" అన్నాడతను.

"ఎందుకలా చేశావ్? మాట్లాడొచ్చుగా" ఉక్రోషంగా అంది.

"మనం కలుసుకుంటే తప్పకుండా మా ఇంటి విషయాలో, లేక మీ ఇంటి విషయాలో మాట్లాడుకుంటాం. అది వద్దనేగా ఆయన నిన్ను విడిగా వుండమని రూల్ పెట్టిందీ" అన్నాడు.

"అయితే ఇలా ఫోన్‌కూడా చెయ్యకూడదు" చెప్పింది కోపంగా.

"నిజానికి ఇలా చెయ్యడం తప్పే!" నిజాయితీ ధ్వనించింది అతని గొంతులో. "కానీ సాయంత్రందాకా ఈ విషయమే ఆలోచించి మనసు పాడుచేసుకుంటావని చేశాను."

"కుటుంబ సభ్యులని కలుసుకోవద్దన్నారు కానీ, నిన్ను కలుసుకో వద్దనలేదే" అల్లరిగా అడిగింది.

"నువ్వు తెలివైనదానివి అనుకోవడంలో తప్పులేదు. కానీ అవతలివారు అవివేకులు అనుకుంటే మాత్రం చిక్కుల్లో పడతావు" కాస్త మంద

లింపుగా అన్నాడు.

"సరే! సరే! మాష్టారూ యింక పాఠాలు ఆపండి."

"ఆదివారందాకా శలవు! బై" అంటూ ఫోన్ పెట్టేశాడు.

ధృతి కూడా 'బై' అంది. కానీ తనకెంతో ప్రియమైన వస్తువులా ఆ రిసీవర్ని అలాగే ఓ నిమిషం చెంపకి ఆన్చుకుని నిలబడి, ఆ తరువాత పెట్టేసి, ఉత్సాహంగా తన సీట్ వైపు నడిచింది.

సీట్లో కూర్చోగానే ధర్మానందరావుగారి దగ్గర్నుంచి పిలుపొచ్చింది. లేచి బుక్, పెన్సిల్ తీసుకుని హుషారుగా లోపలికి నడిచింది.

"కూర్చో!" ఆయన ఆమెని నిశితంగా పరిశీలిస్తూ అన్నాడు.

ఆమె కూర్చోగానే "వాచ్‌మెన్‌కి ఉద్యోగం ఇచ్చినది, నీ అద్భుతమైన మానవత్వానికి ఆనందపడీ, అవాక్కయిపోయీ లేదా నీ తెలివితేటలకి బోల్తాపడిపోయీ కాదు" అన్నాడు.

ఆమె స్థాణువులా మారి చూస్తూ కూర్చుంది.

ఆయన పెదవులమీద సన్నని చిరునవ్వు మెరిసింది.... "నువ్వు అబద్ధం ఆడావనీ, అతని అమ్మ పోలేదనీ నాకు తెలుసు."

ఆమె మాటలురాని శిలాప్రతిమలా అయింది.

"నువ్వు అతనితో మాట్లాడినదంతా అతను యథాతథంగా నాకు నిన్ననే చెప్పేశాడు! అతను నాతో నిర్భయంగా 'కొత్త అమ్మాయిగారు యిలా చెప్పమన్నారండీ, నాకు మీతో అబద్ధం చెప్పడం అంటే ప్రాణం పోయినట్లుగా అనిపించి ఇలా పరిగెత్తుకు వచ్చానండీ!' అన్నాడు. నేను వెంటనే అతని నిజాయితీని మెచ్చుకుని ఉద్యోగం యిచ్చేశాను" అంటూ చిన్నగా నవ్వాడు.

ధృతికి చెంపదెబ్బ తిన్నట్లుగా అనిపిస్తోంది.

"అవసరంలో ఆదుకోవడానికి ఏమాత్రం పరిచయం లేకపోయినా ముందుకు వచ్చిన నీకు నిజాయితీగా వుండాల్సిందిపోయి, నాకు ఫెయిత్‌ఫుల్‌గా ఎందుకు మారాడని నీకు ఆశ్చర్యంగా వుందా?"

ఆమె "అవును" అన్నట్లు తల వూపింది.

"ఎందుకంటే.... తనలాగే పొట్టకూటి కోసం ఉద్యోగం చేసే నీకు లాయల్‌గా వుంటే అతనికి ఏం లాభం? అదే నిజాయితీ నా దగ్గర చూపించి,



నా అభిమానం కొట్టేస్తే, అతనికి ముందు ముందు కూడా నావల్ల లాభం! డబ్బు అనేది అందరినీ ఆడించే అదృశ్య శక్తి. దాని ముందర నిజాయితీలూ, మానవత్వాలూ అన్నీ బలాదూర్" అన్నాడు విజయదరహాసంతో.

ఆమెకి తల కొట్టేసినట్లుగా అన్పించింది. ఆయన తన నాటకాన్ని ఎంత చక్కగా తిప్పికొట్టాడూ? అనవసరంగా తనకి సంబంధంలేని విషయంలో వేలుపెట్టి తనెంతగా ఫూల్ చెయ్యబడిందీ? తల్చుకుంటూ వుంటే ఏడుపొచ్చింది.

"ఇందాక ఫోన్ ఎక్కడ్నుంచి, ఆయన గొంతు కఠినంగా వినపడింది.

అనుకోని ప్రశ్నకి ధృతి ఆశ్చర్యపోయి.... "నా ఫ్రెండ్ దగ్గర నుంచి" అంది.

"ఆడా....మగా?" ఆయన గొంతు అదోరకంగా ధ్వనించింది.

"స్నేహితుడు" రోషంగా అంది.

"ఉట్టి స్నేహితుడు మాత్రమేనా?" ఆయన గొంతులో హేళన లేదు, కానీ ఆరా వుంది.

"ఇప్పటిదాకా స్నేహితుడే...." ఆమెకి అభిమానంతో కళ్ళనీళ్ళు తిరుగుతున్నాయి.

"భవిష్యత్తులో ఏం జరగనుందో నీ చేతిలో లేదుకదా?" ఆయన రెచ్చకొట్టినట్లు అన్నాడు.

ధృతికి ఆ మాట అపశ్రుతిలా ధ్వనించింది.

"ఏమైనా అది నాకు అనవసరం. కానీ ఇలా ఆఫీసు ఫోన్లు పర్సనల్ పనులకి ఉపయోగించుకోవడం నాకు నచ్చదు. మరీ అర్జెంట్ అయితే తప్ప చెయ్యొద్దని చెప్పు నీ ఫ్రెండ్స్‌కీ, బంధువులకీ" అన్నాడు.

ఆయన అంత మాట అనేసరికి ఆమె జీర్ణం చేసుకోలేకపోయింది. చాలా సున్నితమైనచోట తగిలినట్లుగా అనిపించింది. క్రింది పెదవి పంటితో బిగబట్టి "సారీ" అంది.

"వెళ్ళు....వెళ్ళి పనిచూసుకో" అని ఫైల్లో తల దూర్చేశాడు.

ఆయన ఆ మాట అనడం ఆలస్యం ఆమె రయ్యమని ఆ గదిలోంచి బయటికి పరిగెత్తినట్లు వచ్చేసింది.

ఎదుటివారికి మనలో తప్పులే ఎక్కువగా కనిపిస్తుంటే వారితో తలపడేముందు 'మనం మార్గం తప్పుతున్నామేమో అన్న ఆత్మవిమర్శ చేసుకోవాలి' అన్న వివేకానందుడు గుర్తొచ్చాడు ఆ క్షణం.

* * * *

సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తల భారంగా, ఒళ్ళు నొప్పులుగా అనిపించింది. అయినా స్నానంచేసి టీ కలుపుకుందామని పాలు స్టవ్‌మీద పెట్టింది. ఆ రోజంతా ధర్మానందరావుగారి మాటలు ఆమెని చిత్రవధ చేస్తూనే వున్నాయి. 'అలా అనుండాల్సిందీ, ఇలా అనుండాల్సిందీ, ఛీ ఎందుకలా చాతకానట్లు మౌనంగా కూర్చుండిపోయానూ?' అని తనని తనే నిందించుకుంది. ఆ ఆలోచనలతోటి ఒళ్ళంతా అలిసిపోయినట్లుగా అయిపోయింది.

"లోపలికి రావచ్చా?" నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ గంభీరమైన గొంతు వినిపించింది.

ధృతి వంటింట్లోనుండి వచ్చేటప్పటికే ధర్మానందరావుగారు ముందు గదిలో నిలబడి కనిపించారు.

ఆమె ెంత ఆశ్చర్యానికి లోనయిందంటే "రండి" అనికూడా అనలేకపోయింది.

ఆయన పొందికగా సర్దుకున్న ఆ గదినీ, గదిలోని వస్తువులనీ నిశితంగా గమనించసాగారు.

"కూర్చోండి" అందామంటే అక్కడ ఆయన కూర్చోడానికి అనువుగా ఏమీ కనిపించలేదు. అందుకే ఆ ప్రయత్నమేమీ చేయకుండా నిలబడింది.

ఆయన గూట్లో పద్ధతిగా పేర్చి పెట్టిన పుస్తకాలని చూస్తూ "చూడచ్చా" అని అడిగాడు.

ఆమె తల వూపింది.

ఆయన చలం, కొడవటిగంటి, తిలక్, శరత్, గోపీచంద్‌ల పుస్తకాలని చూస్తూ "మంచి అభిరుచి వున్నట్లు వుందే" అన్నాడు.

ఆమెకి ఆనందంగా అనిపించింది.

"నేనూ మనుషులతోకంటే పుస్తకాలతోటే ఎక్కువగా స్నేహం



చేస్తాను. అందుకే అన్నారు ఒక గొప్ప పుస్తకం చదివినప్పుడు ఒక కొత్త స్నేహితుడు దొరికినంత సంబరం కలుగుతుంది. దానినే కొన్నాళ్ళ తరువాత మళ్ళీ చదివితే చిరకాల మిత్రుడ్ని కలిసినంతటి ఆనందంగా వుంటుంది" అన్నాడు.

ఆమెకి అంతా కలలోలాగా వుంది.

ఆయన ఆమెని తప్పుకుంటూ వంటింటివైపు నడిచి లోనికెళ్ళడం చూసి, ఆమెకూడా అటు నడిచింది. లోపల కనపడ్డ దృశ్యం చూసి ఆమె చిత్తరువే అయింది.

పక్కనేవున్న బట్టతో ఆయన పాలగిన్నె దింపి పక్కన పెట్టారు. అప్పటికే పాలు పొంగినట్లు గుర్తుగా పొయ్యిమీద పాలు కనిపిస్తున్నాయి.

"ఒక్క నిమిషం ఏమరుపాటుగా వున్నందువలన పాలు వేస్టయ్యాయి. ఒత్తులు తడిసిపోతే మళ్ళీ మార్పించుకోవాలి. చూశావా ఎంత నష్టమో. అందుకే శ్రద్ధగా చేయాలి ఏ పనైనా కూడా" అన్నాడామెతో.

ఆమె సిగ్గుపడినట్లు తల వంచుకుంది.

ఆయన ముందు గదిలోకి వెళ్ళి అక్కడ వున్న చాపమీద మఠం వేసుకుని కూర్చున్నాడు.

ఆయన ప్రవర్తన ఆమెకి జీర్ణం అవడంలేదు. ఎలా అర్థంచేసుకోవాలో కూడా అర్థంకావడంలేదు. తన ఎమ్.డి. ధర్మానందరావుగారేనా! ఆ కనిపించే ఇంద్రభవనంలాంటి బంగళా ఓనర్ ఈయనేనా అని ఆశ్చర్యముగా అనిపిస్తోంది. ఒకసారి గిచ్చి చూసుకోవాలనే కోరికని బలవంతంగా నిగ్రహించుకుంది. టీ కలిపి తీసుకొచ్చి ఆయన ముందర పెట్టింది.

ఆయన టీ తీసుకుని త్రాగి "బావుంది" అన్నాడు.

ధృతి థాంక్స్ చెప్పాలనే అనుకుంది. కానీ గొంతు సహకరించలేదు.

"ఇల్లు ఎలావుందీ? సుబ్బరాజు చేత అవసరమైనవి తెప్పించుకో" అన్నారు టీకప్పు క్రిందపెడుతూ.

ఆమె అన్నింటికీ తలవూపింది. 'నా ధైర్యం ఏమయిపోయింది? కొంపదీసి ఈ మనిషికి ఏవైనా మానవాతీకమైన శక్తులున్నాయా?' అను

తుంది.

"ఇలా ఒంటరిగా వుండడం నీకు అలవాటు లేదు కదూ! ఒంటరితనాన్ని జయించాలంటే విలువైన ఆలోచన చెయ్యాలి" అంటూ లేచారు. "వస్తాను" అని ఆయన పంచె కొద్దిగా ఎత్తిపట్టుకుని, హుందాగా తన బంగళావైపు సాగిపోతుంటే ఆమె అచేతనంగా చూస్తూ నిలబడింది.

ఆ రాత్రి డైరీలో ఇలా రాసుకుంది.... ప్రశాంతత పరిసరాల్ని బట్టి కాదు, మనస్థితిని బట్టి దొరుకుతుంది. ఒంటరితనంలో అలజడే ఎక్కువ. ఒంటరితనాన్ని కోరుకునేవారు మనుషులని ఇష్టపడనివారయి వుండరు. మనుషులంటే భయపడేవారయి వుంటారు."

* * * *

లీల వల్ల ఆఫీసులో ధృతికి బెరుకుపోయింది. గాలిదుమారంలా వచ్చి కబుర్లు చెప్పేసి వెళ్ళిపోతుంది. టిఫిన్ తెచ్చుకోలేదంటే ప్రాణం తీసైనా సరే తన బాక్సులోంచి కొంత పెడుతుంది. వారం ఎలా తిరిగొచ్చిందో తెలియదు.

శనివారం ధృతి హుషారుగా వుంది. ఆరోజు ప్రొద్దుటే ధర్మానంద రావుగారు "ద్రాక్షతోటలు చూడ్డానికి వెళుతున్నాను, నువ్వు త్వరగా ఇంటికి వెళ్ళిపో" అని చెప్పి వెళ్ళిపోయారు.

ధృతి పెందలాడే ఇంటికి వచ్చేసింది.

సుబ్బరాజు "కూరలేమైనా కావాలా అమ్మగారూ?" అంటూ వచ్చాడు.

"అక్కర్లేదు. రేపు ఇంటికి వెళుతున్నాగా" అంది మెరుస్తున్న కళ్ళతో.

సుబ్బరాజు కూడా నవ్వుతూ "అదేటి! అమ్మాయిగోరూ ఈరోజు వెలిగిపోతున్నారూ అనుకున్నాను. అదా సంగతి?" అన్నాడు.

ఆమె నవ్వి "పనయిపోయిందా?" అని అడిగింది.

అతను అదోరకంగా తిప్పుకుంటూ "ఆ.... మా అయ్యగారు ప్రొద్దుటనుంచీ ఫోంచెయ్యలేదు. ఎప్పుడొస్తారో ఫోను కూడా చెయ్యలేదు" అన్నాడు.

"అన్ని పనులూ నువ్వే చేస్తావా?" ధృతి అడిగింది.

"ఓ....వంటా, బట్టలు ఇస్త్రీ చెయ్యడం ఒళ్ళు బాగోపోతే సేవ



చెయ్యడం....అన్నీనూ" అన్నాడు.

"ఎవరూ దగ్గరవాళ్ళు లేరా పాపం?" ఆమె అడిగింది.

"ఏమోనండీ! భార్య పోయాక మళ్ళీ పెళ్ళి చేసుకోకుండా వుండి పోయారని మాత్రం విన్నాను" అన్నాడు.

ఆమె ఇక ఎక్కువగా సాగదియ్యలేదు సంభాషణ.

రాత్రి ఎనిమిది అవుతుండగా కారు చప్పుడైంది.

ధృతి తనకి తెలియకుండానే ఆయన కోసం ఎదురు చూస్తోంది.

ధర్మానందరావుగారు కారు దిగి ఇంట్లోకి వెళ్ళడం చూసి వంటింట్లోకి నడిచింది–ఉన్నదేదో తినేసి పడుకుందామని.

"అమ్మాయిగారూ!....అమ్మాయిగారూ!" అంటూ సుబ్బరాజు తలుపు కొట్టాడు.

"ఏమిటీ?" అంది తలుపు తీస్తూ.

"అయ్యగారు మిమ్మల్ని పిలుచుకు రమ్మన్నారు....ఏదో అర్జంటు పనట" అన్నాడు తొందర తొందరగా.

ఆమె వెంటనే తలుపు జారేసి అతనివెంట నడిచింది.

ధృతిని చూడగానే "ఇంపార్టెంట్ కాగితాలు కొన్ని టైప్ చెయ్యాలి. అదిగో మిషన్" అన్నాడు ధర్మానందరావు.

ఆయన పక్కన కూర్చుని డిక్టేట్ చేస్తుంటే ఆమె టైపుచేస్తోంది. పది గంటల వరకూ అలా చేస్తూనే వుంది.

ఆఖరి కాగితం పూర్తిచేశాక "భోజనం చేశావా?" అని అడిగారు.

ఆమె తల అడ్డంగా వూపింది.

"సుబ్బరాజూ! మా ఇద్దరికీ భోజనం వడ్డించు ..." అంటూ ఆయన పైకి దారితీశారు.

"వద్దండీ" అన్న ఆమె మాట ఆయన వినిపించుకోలేదు. సుబ్బరాజు వచ్చి రమ్మని పిలవటంతో ఆమెకి తప్పలేదు. అతని వెంట లోనికి నడిచింది. అక్కడున్న డైనింగ్ టేబుల్ చూడగానే ఆమె కళ్ళు తిరిగిపోయాయి. 'ఒక్క మనిషికి ఎందుకింత పెద్దది? ఇద్దరు మనుషులు హాయిగా కాళ్ళు చాపుకుని పడుకోవచ్చు' అనుకుని తన వూహకి తనే నవ్వుకుంది.

ఆయన నైట్ డ్రెస్‌లోకి మారి వచ్చి "కూర్చో" అన్నాడు.

సుబ్బరాజు రకరకాల కూరలు, పండ్లూ, స్వీట్లూ ఏవేవో తెచ్చి టేబుల్ మీద సర్దాడు ధృతి కళ్ళు విప్పార్చుకుని చూడసాగింది.

ఆమె అలాగే కూర్చోవడం చూసి, ఆయన తనే చకచకా వడ్డింప సాగాడు.

ఆమెకి చాలా మొహమాటంగా అనిపించింది.

"నేనే వడ్డించుకుంటాను" అంది.

ఆయన ఆ ప్రయత్నం మానేసి తినడం ప్రారంభించారు. ఆమె మాత్రం అన్నంలో వేళ్ళు పెట్టి కెలుకుతూ కూర్చుంది.

"ఏమీ తినటంలేదు. బాగాలేదా?" అడిగాడు.

"అహ! అదికాదు...."

"మరి?" రెట్టించాడు.

"మా తమ్ముడూ, చెల్లెలూ గుర్తొచ్చారు. వాళ్ళు అక్కడ...." పూర్తిచేయలేకపోయింది. ఏదో గొంతులో అడ్డుపడిన భావన!

ఆయన ఆమెవంక ఓ నిమిషం తీక్షణంగా చూసి, "రేపటి గురి చిన ఆలోచన మంచిదేగానీ, అది ఈ రోజుని రసహీనం చేయకూడదు అలాగే నిన్నటి విషయాలు తలుచుకుంటూ యీ రోజుని నిరర్థకం చేసుకో కూడదు. వాళ్ళని సుఖపెట్టాలీ, మంచి జీవితం ఇవ్వాలీ అనేగా నువ్వు యిక్కడ కొచ్చిందీ.... అందుకు ముందు నువ్వు బాగుండాలిగా....! మం పిల్లలా భోంచెయ్యి" అన్నాడు.

ఆమెకి ఆయన మాటలు ఊరటనిచ్చాయి. "నేను తమ్ముడ్నీ, చె లినీ పైకి తీసుకురావాలి. ప్రపంచంలోని సౌకర్యాలన్నీ రుచి చూపించా అనుకొంటూ ముద్ద నోట్లో పెట్టుకుంది.

* * * *

ఆమె చెప్పిందంతా విన్న తర్వాత చిన్నగా నవ్వి "మొదటి పా లోనే విజయం సాధించాను సుమా! అన్నట్టు చేశాడన్నమాట" అన్నా

ధృతి ఉడుక్కుంటూ "ఆయన అభిప్రాయం తప్పనీ, డబ్బు మించిన ఆనందాన్నిచ్చే బంధాలు వున్నాయనీ నిరూపిస్తాను" అంది.

నవీన్ సీరియస్‌గా అన్నాడు "ముందరే చెప్పాను పొ



కొండని ఢీకొన్నట్టు ఆయనతో తలపడ్డావని. ఆయన చెప్పేవన్నీ జీవిత సత్యాలు. జీవితం గురించి సుందర స్వప్నాలు కనే అమాయకత్వంలో వున్న నువ్వు అవి అరిగించుకోలేకపోతున్నావు. కానీ, నీలా ఆలోచించే వాళ్ళు చాలా కొద్దిమంది అని నిరూపించాలని ఆయన గట్టి ప్రయత్నంమీద వున్నట్లు దీన్నిబట్టి తెలుస్తోంది."

ఆమె అతని కళ్ళలోకి అంతే సీరియస్‌గా చూస్తూ "చూడబోతే నువ్వు కూడా ఆయనలాగే...." అంది.

"ఔను! ఆయన మాటల్ని అంగీకరిస్తాను" అన్నాడు.

ఆమెకి గొంతు పూడుకుపోతుండగా అడిగింది– "మానవ సంబంధా లన్నీ డబ్బుతోనే ముడిపడి వున్నాయని నువ్వూ నమ్ముతున్నావా నవీన్?"

ఆమె కంఠంలో ధ్వనించిన సన్నని బాధావీచిక అతన్ని కదిలించింది. ఆ మసక చీకటిలో ఆమె హారతి వెలుగులా వుంది. అతను జవాబు యివ్వకుండా ఆమె భుజం మీద చేయివేసి "పద పోదాం" అన్నాడు.

పార్కులో జనం అంతా ఇళ్ళకి చేరుకుంటున్నారు.

ధృతి రాను అన్నట్లు తల అడ్డంగా వూపుతూ, "నాకు జవాబు కావాలి" అంది హఠం చేస్తున్నట్లు.

నవీన్ నవ్వి "మనకొచ్చే సమస్యలూ, ఇళ్ళల్లో జరిగే తగాదాలూ అన్నీ డబ్బుతో ముడివేసుకున్నవేగా ధృతీ" అన్నాడు శాంతంగా.

"అయి వుండవచ్చు! కానీ డబ్బులేమి కారణంగా నువ్వు నీ జబ్బు తల్లిని వదిలివెయ్యాలని అనుకోవడంలేదే! నేను నా కుటుంబాన్ని వాళ్ళ దారిన వాళ్ళని వదిలేసి నా ఆనందాలు నేను వెతుక్కోటానికి సిద్ధంగాలేనే" అంది విసురుగా.

"సుఖపడటం కూడా అందరికీ రాదు ధృతీ" నవ్వుతూ చెప్పాడు.

అతని చేతిని పట్టుకుంటూ అందామె- "అదే నవీన్ అనుబంధం అంటే! మనం లక్షలిచ్చినా అలా చెయ్యలేము. ఆ అపేక్షలూ, అప్యాయతలూ రుచి తెలిసినవాళ్ళు. 'డబ్బే' ముఖ్యమని పరుగెత్తి, దానికోసం అర్రులుచాచి అలసిపోతారు. అలసిపోయిన వారికి రవ్వంత స్వాంతన అందించేవారు కరువై చివరికి పరితపిస్తారు."

అతను ఆమె కళ్ళలోని అమాయకత్వాన్ని, నుదుట జ్వలిస్తున్న

ఎర్రటి తిలకపు బొట్టునీ తదేకంగా చూస్తూ నవ్వుతున్నాడు. 'ఫస్టు తారీఖు నాడు బడ్జెట్ వేసుకొని చూసుకుని, చివరికి రూపాయి కూడా మిగలదని తెలిసి, తప్పదని రూపాయి మిగిల్చి పువ్వులు కొనుక్కొచ్చే భర్త కలిగిన భార్య, 'నిన్న నువ్వు షోరూమ్‌లో చూసి ముచ్చటపడిన చీర ఇదిగో....' అంటూ పాకెట్ అందించే భర్త కలిగిన భార్య ఒకేలాంటి తృప్తినీ, ఆనందాన్నీ పొంది భర్తలకు ఒకేలాంటి అనురాగాన్ని అందించగలరా? అనే సందేహం కలిగింది. అయినా అది బయటపెట్టి ఆమెని బాధపెట్ట దల్చుకోలేదతను.

అందరూ ధృతిలా వుండరు. కానీ ఆమెలాంటి వారు చాలామందే వుండచ్చు అనుకున్నాడు.

సరిగ్గా అదే సమయంలో ఆమె కూడా అతని గురించే ఆలోచిస్తూ.

'ఇతని ఆలోచనలు కూడా ఆయన పంథాలోనే సాగుతున్నాయి. ఈ చిన్న ధర్మానందరావుగారితో కలిసి నేను జీవనప్రయాణం చెయ్యగలనా?' అనుకుంటోంది.

"పద" అతను ఆమె చేతిని పట్టుకుని లేవదీశాడు. అతని చేతిని తాకగానే ఆమె సందేహాలన్నీ పటాపంచలయిపోయాయి. సృష్టిలో ఏది అసత్యమైనా, నిర్మలమైన స్నేహం మాత్రం అసత్యం కాదు అని ఆ యిద్దరి నమ్మకం! అది నిజమో కాదో కాలమే తెలియజెప్పాలి.

"రవీ, కృతీ నామీద చాలా బెంగపెట్టుకున్నారు పాపం! అమ్మ కూడా ప్రొద్దుట నన్ను పట్టుకుని ఏడ్చేసింది తెలుసా?" అంది అతని వంక చూస్తూ.

అతను ఎటో చూస్తూ అన్నాడు. "మొదట్లో అలాగే వుంటుంది. నెమ్మదిమీద అలవాటుపడతారు."

ఆమెకి ఎందుకనో ఆ మాటలు అంతగా రుచించలేదు. నేను లేక పోవడాన్ని నావాళ్ళు అంత తేలిగ్గా అలవాటుపడిపోతారా అనిపించింది.

సోమవారం ప్రొద్దుట తను బయల్దేరుతుంటే రవి, కృతీ ఎంతో మామూలుగా వీడ్కోలు చెప్పారు. తల్లీ తండ్రీ జాగ్రత్తలు చెప్పారు.

భారమైన మనసుతో ఆమె బయల్దేరింది. ఆమెకి మొట్టమొదటి సారిగా 'నేను ఓడిపోవడంలేదు కదా?' అన్న అనుమానం కలిగింది.



* * * *

డిక్టేషన్ చెపుతున్న ధర్మానందరావు ధృతి ఆగిపోవడం చూసి అడిగారు. "ఏమైంది?"

ఆమె బాధని అణచిపెడుతున్నట్లుగా మొహంపెట్టి చూపుడువేలు చూపించింది. దానికి కాలిన దెబ్బ వుంది. సరిగ్గా పెన్సిల్ ఆనేచోట.

"ప్రొద్దుట వంట చేస్తుంటే కాలింది" అంది.

ఆయన మొహం అప్రసన్నంగా మారింది. "అంత అజాగ్రత్తగా ఎలా వుంటావు? టైపోగ్రాఫర్‌కి వేళ్ళు ఎంత అవసరమో నీకు తెలీదా? మనుషులు తమ అజాగ్రత్తయొక్క పర్యవసానాలు ఇంకొకళ్ళని అనుభవించమనడం నాకు చిరాకును కలగజేస్తాయి."

ఆమె ఏం మాట్లాడలేదు. కంటనీరు గిర్రున తిరిగింది. కానీ బైటికి రానివ్వలేదు.

"ఈ రోజుకి లీవ్ తీసుకుని వెళ్ళిపో" విసుగ్గా చెప్పి మరో టైపోని పిలిపించుకున్నారు.

ఆమె ఆఫీస్ బైటికి వచ్చాక కొంచెంసేపు ఆలోచించింది. అమ్మా నాన్నల దగ్గరికి వెళ్ళిపోదామా అని. కానీ మళ్ళీ నా తప్పెందుకు వుంచుకోవాలి అనుకుంటూ ధర్మానందరావుగారింటి దగ్గరకు వెళ్ళే బస్ ఎక్కింది.

ఆమె టైం కాని టైంలో అలా ఇంటికి రావటం చూసి కొత్త వాచ్‌మెన్ అడిగాడు. "ఒంట్లో బాలేదా అమ్మా?" అని.

ఆ మాత్రం సాంత్వనకే ఆమె తట్టుకోలేకపోయింది. కళ్ళనిండా నీళ్ళు చేరి ఏ నిమిషానైనా బైటికి దూకటానికి సిద్ధమయ్యాయి. ఛటాల్న తల తిప్పుకుని, కాస్త తలనొప్పిగా అనిపిస్తోంది" అంటూ తన ఇంటివైపు నడిచింది. ఆమె మనసునిండా ఆలోచనలు ఈగల్లా ముసురుకొంటున్నాయి.

డబ్బుకోసం కక్కుర్తిపడి వచ్చానని ఆయన అనుకుంటున్నాడు కాబట్టే యిలా నోటికి వచ్చినట్టల్లా అనేస్తున్నాడు. ఛీ ఛీ....ఇలా ఎప్పుడూ అనిపించుకోలేదు. అసలు నా నోరెందుకు పెగలటంలేదూ? ఇంత సహనం ఎలా వచ్చింది? నా ఆవేశం అంతా ఏమైపోయిందీ? పరిస్థితులు నా ఆత్మాభి

మానాన్ని చంపెయ్యడంలేదు కదా! ఎవరితో పడని వ్యక్తులు, కలవలేని వ్యక్తులూ కారాగారంలో వుండతగ్గవారు అనుకుంది కసిగా.

లోపలికి వెళుతూనే చెప్పులు వదిలేసి, చాప వాల్చుకుని కూర్చుని. "బాలత్రిపుర సీకూ వంతమేలనే" అంటూ పాట అందుకుంది.

ఆ తరువాత ఇంకొకటి, మళ్ళీ ఇంకొకటీ, అలా తన మనసులోని బాధంతా తీరేటట్లు మనసంతా కేంద్రీకరించి చుట్టూ వున్న పరిసరాలని కాకుండా, తనని తనే మరిచిపోయి పాడసాగింది. ఆ గానం దిగంతాల వరకూ సాగుతున్నట్లుగా ...ఆ మధ్యాహ్నం నిర్మానుష్యంలో గాలిలో అలా....అలా....తేలి ప్రయాణిస్తోంది.

అలుపు వచ్చేదాకా పాడి ఆపేసి లేవబోతుంటే, వెనకనుంచి చప్పట్లు వినిపించాయి. తిరిగి చూసింది.

సన్నగా, పొడుగ్గా, తెల్లగా వున్న స్ఫురద్రూపి అయిన యువకుడు గుమ్మం దగ్గర నిలబడి చప్పట్లు చరుస్తున్నాడు. ధృతి అతనివైపు విస్మయంగా చూస్తుండిపోయింది.

"మార్వలెస్!" అన్నాడతను.

ఆమె చటుక్కున లేచి నిలబడి "మీరూ...." అంది.

"ఐయామ్ ప్రేమ్!" అన్నాడు పరిచయం చేసుకుంటూ. అం లోనే ఆమె కళ్ళలోని భయం, సంభ్రమం చూసి చిన్నగా నవ్వుతూ "ధర్మానందరావు అంకుల్, మా డాడీ క్లోజ్ ఫ్రెండ్స్. నేను స్టేట్స్నుం ఈ ఉదయమే వచ్చాను. అమెరికానుండి వచ్చిన నాకు, తెలుగుదనం గు శిస్తున్న వీనులవిందైన సంగీతంతో భలే స్వాగతం చెప్పారండీ. థాంక్స్! అన్నాడు కొద్దిగా స్టయిల్ గా పట్టిపట్టి మాట్లాడుతూ.

ధృతి అతని ఉచ్చారణకి చిన్నగా నవ్వింది.

"నిజంగా మీ పాట అమోఘం! అద్భుతం!" అన్నాడు కళ్ళు పె విగా చేస్తూ.

"మీకు తెలుగులో చాలా విశ్లేషణలొచ్చే!" అంది నవ్వేస్తూ.

అతను ఉత్సాహంగా ఇంకో రెండు అడుగులు ముందుకు వే "లుక్! నేను తెలుగులో 'పొయిట్రీ' ఐమీన్ కవిత్వం చెప్పగల తెలుసా!" అన్నాడు.



"అలాగా?" నిజంగానే ఆశ్చర్యపడింది ఆమె.

అతను కళ్ళు మూసుకుని "నీ నవ్వు చూసి తనని తాను వెన్నెల నిందించుకుంది.

తమని తాము మల్లెలు కించపరుచుకున్నాయి. "ఆహా! చూశారా అనుకోకుండా మనసులో భావాలు ఎలా బయటికి వచ్చేస్తున్నాయో! ఇదే కవిత్వమంటే" అన్నాడు ఎక్సైటయిపోతూ.

ఆమె రాగయుక్తంగా "పట్టి వేళ్ళ సురటీలు....మేల్నైనది కురిచీలు మా ఇంటలేవు...." అని పాడింది.

"ఓహో! ఏం స్వరమండీ మీది. నా ఉద్దేశం ప్రకారం సంగీతం గొంతులోంచి కాదు, హృదయంలోంచి రావాలి. అప్పుడే అది పరిపూర్ణమవుతుంది. ఇందాకా ఆవేశంగా మిమ్మల్ని మీరు మరిచి పాడారు చూడండీ...." అని అనగానే-

ఆమెకి తన ఆవేశం, ఉక్రోషం మళ్ళీ గుర్తుకువచ్చి ముఖం ఎర్రబడింది. "మీరు నన్ను మరీ పొగిడేస్తున్నారు...." అంది కొత్త మొహమాటంగా

"పొగడ్తని వాసనచూసి వదిలెయ్యమన్నాడో పెద్దమనిషి. తాగుతూ కూర్చోకండే...." అన్నాడు నాటకీయంగా.

ఆమె వెంటనే "కాఫీ తెస్తాను" అంటూ లోపలికి వెళ్ళబోయింది.

"ఆగండి, మీరు అలా వెనక్కి తిరుగుతుంటే నాకు మళ్ళీ ఊహొందుకుంది.

నీ చూపులో కవిత్వం జ్వాలాతోరణమైంది వెన్నెల!
నీ పలకరింపులో మధురోహలు గుబాళించాయి మల్లెలు!

"ఎలా వుంది?" అన్నాడు కళ్ళు తమాషాగా ఆర్పుతూ.

"చాలా బావుంది" మనస్ఫూర్తిగా చెప్పింది.

"మీ చేతి కాఫీ తాగాలనే వుంది కానీ, మీ కాఫీ కంటే కూడా మీ కంపెనీయే చాలా బావుందేమో అనిపిస్తోంది మిస్...." అంటూ అర్ధోక్తిగా ఆపేశాడు.

"ధృతి" పూర్తిచేసింది.

"వాట్ ఏ బ్యూటిఫుల్ నేమ్!"

"థాంక్స్!"

"మీరు ప్రొఫెషనల్ సింగరా? ప్రోగ్రామ్స్ అవీ ఇస్తుంటారా?"

"లేదండీ, ఏదో చిన్నప్పట్నించీ వీణ నేర్పించారు. మొన్నటిదాకా ఇదే నా జీవనాధారంగా వుండేది. ధర్మానందరావుగారి దగ్గర ఉద్యోగం వచ్చాక....మళ్ళీ చాలా రోజులకి ఈరోజే గొంతు విప్పాను.

"మిమ్మల్ని ముఖంమీద పొగడకూడదు కానీ, మీచేత కన్సర్ట్స్ ఇప్పిస్తే....అమెరికా లాంటి దేశాల్లో అదిరిపోతారు" అన్నాడు ఉద్వేగంగా.

"నన్ను ఎక్కువచేసి మాట్లాడుతున్నారు" కాస్త సిగ్గుగా అంది.

"మిమ్మల్ని మీరు పొగుడుకోకూడదు అని చెప్పి అలా అంటున్నారు బానే వుంది కానీ మిమ్మల్ని మీరు తక్కువ చేసుకోకండి. విన్న వాళ్ళు అదే నిజమనుకుంటారు" అన్నాడు నవ్వుతూ.

"బానండీ! అపరిచితులతో నేను ఎక్కువగా మాట్లాడుతుంటాను. ఎందుకు అని అడగరేం?"

"ఎందుకూ?"

"పరిచయస్థులు నేనేం చెప్పినా ఇదివరకే ఇవన్నీ చెప్పేశావు. మరిచిపోయావా? అని అంటుంటారు."

ఆమె అతని మొహంలో సీరియస్‌నెస్ చూసి నవ్వుతూ "అయితే అందరితో ఇవే మాటలు చెప్తారా?" అని అడిగింది.

"నో....నో....మారుస్తూ వుంటాను. చక్కగా కవిత్వం చదివిన అమ్మాయిని బాగా పాడావులే అనీ, బాగా పాడిన అమ్మాయిని అద్భుతంగా చదివావనీ అంటే గతంలో పెద్ద గొడవైపోయిందిలెండి" అని నవ్వేసి, "ధృతీ! మిమ్మల్ని మాత్రం నిజంగానే పొగిడాను, ఆ పొగడ్తలో అబద్ధం లేదు. ప్లీజ్ అండర్‌స్టాండ్ మై సిన్సియారిటీ!" అన్నాడు.

ఆమెకి నిజంగానే అతని మాటలో, కళ్ళలో సిన్సియారిటీ కనిపించింది.

సుబ్బరాజు ఆదరాబాదరా పరుగెత్తుకువచ్చి "ఇక్కడున్నారా బాబుగారూ! మీకు ఫోన్ వచ్చింది" అన్నాడు.

"ఓ... పద... ధృతీ మీట్ యూ ఎగైన్" అంటూ పరుగు



పెట్టాడు.

ఎంతో భారమైన మనసుతో ఇల్లు చేరిన ధృతికి మనసంతా తేలికైనట్లూ, హాయిగా మారినట్లూ అనిపించింది. ఆహ్లాదకరమైన స్నేహం బలమైన ఆహారంతో సమానం!

• • • •

సీరియస్‌గా డ్రైవ్ చేస్తున్న ధృతి దగ్గరకొచ్చి "పాపం కృష్ణమూర్తి" అంది లీల జాలిగా.

ధృతి తలెత్తి "ఏమైందీ?" అంది.

"అతని పాట్లు చూస్తుంటే నాకు చాలా జాలేస్తోంది" అంది ఎదురుగా కూర్చుంటూ లీల.

కృష్ణమూర్తికి బిడ్డు కృష్ణమూర్తని నిక్‌నేమ్ పెట్టి ఏడిపిస్తుంటుంది లీల. అతను అందర్నీ పట్టుకుంటే వదలకుండా, చెప్పిన విషయమే పదే పదే చెప్పి విసిగిస్తుంటాడు.

"ఏం అతని మీద అంత జాలి?" నవ్వుతూ అడిగింది ధృతి.

"నన్ను చూడగానే పీలైనంత ప్లెజెంట్‌గా మొహం పెట్టినవ్వడం, సమయం దొరికినప్పుడల్లా తన కుటుంబ ఆర్థిక పరిస్థితుల గురించి వాపోవడమూ, నన్ను అతిగా పొగడడం ఇవన్నీ చూస్తుంటే కొంపదీసి నా జీతాన్ని గాని ప్రేమిస్తున్నాడేమోనని అనుమానంగా వుంది" కళ్ళు పెద్దవి చేస్తూ అంది.

"మంచిదేగా! అయినా జీతాన్ని ప్రేమించడమేమిటీ?" అంది అప్పుడే అర్థమైనట్లు.

"అంతేగా! ఉద్యోగం చేసే అమ్మాయిల జీతాలే ప్రేమిస్తారు ఈ మగాళ్ళు. అప్పుడే పెళ్ళిదాకా వెళతారు" గొప్ప అనుభవం వున్నదానిలా చెప్పింది.

ధృతి నవ్వేసి పాపం మంచివాడిలాగే అనిపిస్తాడు. నీ గురించి బాగా తెలిసినవాడు. పైగా సంబంధాలు చూసే గొడవ మీ వాళ్ళకి తప్పుతుంది" అంది ఆమె.

లీల ఆశ్చర్యంగా "అయితే నువ్వు ఇవిమాత్రమే చూసుకుంటావా?" అని అడిగింది.

"ఇంకా ఏం చూసుకోవాలి?" కాయితాలు తీసి సర్దుతూ అంది ఆమె.

"భర్త గురించి నీకు ఏమీ ఆశలూ, అభిలాషలూ లేవా? నాకు మాత్రం చాలా ఆశలున్నాయి.

ధృతి చేస్తున్న పని ఆపి లీల చెప్పేది శ్రద్ధగా వినసాగింది.

లీల సీరియస్‌గా చెప్తోంది. "ముఖ్యంగా గోడు వినేవారు దొరికితే చాలు అనుకుంటూ సుత్తికొట్టే మగవాడంటే నాకు చిరాకు. నా జీతం డబ్బులు చూసి ఆశపడి వెంటపడేవాడంటే మరీ చిరాకు. ఒకవేళ అటువంటి ఆలోచనున్నా, ప్రేమలాంటి ముసుగులు లేకుండా డైరెక్ట్‌గా 'నా పరిస్థితి ఇదీ! మనం పెళ్ళిచేసుకుంటే ఇవీ ఎడ్వాంటేజెస్' అని ఫ్రాంక్‌గా చెప్పేస్తే కొంతవరకూ నయం. మళ్ళీ అందులో ఈ నాటకాలన్నీ ఎందుకూ? ప్రేమా, దోమా అంటూ...."

ధృతి ఆలోచనగా "నిజమే" అంది.

లీల ఉత్సాహంగా "తన భుజం మీద తలవాల్చే పురుషుడ్ని స్త్రీ భరించదు. తను అతని భుజంమీద తల వాల్చడాన్ని యిష్టపడుతుంది" అంది.

ధృతి తకీమని "ఇద్దరికీ ఒకరంటే ఒకరికి గాఢానురాగం వున్నప్పుడు ఒకరి కష్టాలు ఒకరు పంచుకోవడంలో ఎంతో తృప్తి లభిస్తుంది" అంది.

లీల సాలోచనగా "అంతగా స్పందింపజేసి తన కోసం మనం ఏమయినా చెయ్యగలిగేటట్లు చేసే మనిషి దొరకాలి కదా!" అంది.

ఆమె మళ్ళీ తన చూపుడువేలు ఆడిస్తూ "కానీ ఒక్క విషయం. శారీరకంగా, ఆర్థికంగా బలవంతుడు కాకపోయినా ఫరవాలేదు. కానీ మనో బలం లేకపోతే మాత్రం పురుషుడ్ని స్త్రీ యిష్టపడదు. నా ఉద్దేశం ప్రకారం మనోబలం వుంటే ఏదైనా సాధించవచ్చు! బహుశా అదే లేకపోతే టెన్ సింగ్ లార్కే ఎవరెస్టు ఎక్కి వుండేవాడు కాదేమో" అంది.

లీల నవ్వేసి "నువ్వు మాట్లాడితే వినడానికి చాలా బావుంటుంది ధృతీ" అంది.

ఆ రోజు లీల లంచ్ తెచ్చుకోకపోవడంతో ఇద్దరూ దగ్గర్లో వున్న



హోటల్‌కి వెళ్ళి లంచ్ తీసుకున్నారు.

"ధృతి! ఆర్ యూ ఇన్ లవ్?" లీల అడిగింది.

ఆమె ఆలోచనగా చూసింది "ప్రేమంటే?"

"ఒకరికోసం ఒకరు బ్రతకటం! అవతలి వాళ్ళకోసం ఏం చెయ్యడానికైనా వెనుకాడకపోవడం" అంది లీల.

"అయితే నీకు జవాబివ్వాల్సింది నేను కాదు."

"మరి!"

"కాలం. ఇప్పుడు నేను ప్రేమిస్తున్నాను అనుకున్నా ఒకవేళ నిజంగా అతని కోసం ఏమైనా చెయ్యాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు వెనక్కి వెళ్ళిపోతేనో! అందుకే నీ ప్రశ్నకి జవాబు చెప్పలేకపోతున్నాను" అంది స్థిరంగా.

లీల ఆమె కళ్ళలోని నిజాయితీని చూసి చలించిపోతూ "ఒకటి మాత్రం నిజం! నీ ప్రేమని పొందినవాడు అందరికన్నా అదృష్టవంతుడు" అంది.

"ఏమో?" నవ్వేసిందామె.

* * * *

ఆ సాయంత్రం ఆమె ఆఫీసునుంచి వచ్చేటప్పటికి వరండాలో ఒక పొడుగాటి పెట్టె కనిపించింది. ఆమె ఆశ్చర్యంగా ఇది ఎవరు తెచ్చారు?" అని వాచ్‌మెన్‌ని అడుగుతుంటే-

"ప్రేమ్ బాబుగారు ఇక్కడ పెట్టి రమ్మన్నారమ్మా" అంటూ సుబ్బరాజు వచ్చాడు.

ఆమె వెంటనే అది తెరిచి చూసింది. అందులో అందమైన ముఖమల్ బట్టమీద పెట్టిన బొబ్బిలి వీణ మెరిసిపోతోంది. దానికి కట్టిన ఎర్రని రిబ్బన్‌కి ఒక స్లిప్ గుచ్చబడి కనిపించింది దాన్లో.

"చూపు తీగ మీటి, హృదయవీణ సరిచేస్తే అనురాగ గీతం వినిపిస్తుంది. అది అందరూ వినలేరు. అందర్నీ రంజింపచెయ్యాలంటే యీ వీణ మ్రోగించాలి. అందుకే యీ చిన్న బహుమతి....ప్రేమ్" అని వ్రాసి వుంది.

ఆమెకి ఆ పంక్తుల వెనుక దాగిన భావం ఏమిటో అర్థం కాలేదు.

కానీ అంత ఖరీదైన బహుమతి నిన్న పరిచయమై ఈ వేళ ఇవ్వడం నిర్దాక్షిణ్యంగా అనిపించింది. అదతని అలవాటేమో! కానీ ఆమెకి ఎవరికి దగ్గరా తీసుకోవడం అలవాటు లేదు! ఒక్క వ్యక్తి దగ్గర తప్ప!

"సుబ్బరాజూ! ఈ వీణ తీసుకువెళ్ళి ఆ ఇంట్లోనే పెట్టి ప్రేమ్‌గారికి చెప్పు. ఆ అమ్మాయి తీసుకోవడానికి యిష్టపడడంలేదని" అంది.

సుబ్బరాజు తల గోక్కుంటూ "అయ్" అని ఆ పెట్టె తీసుకుని వెళ్ళిపోయాడు.

రాత్రి ఎనిమిది గంటలవేళ సుబ్బరాజువచ్చి తలుపు తట్టాడు. ఆమె ప్రేమ్ ఏమో అనుకుంది. కాదని తెలిశాక 'అమ్మయ్య' అనుకుంది.

"అయ్యగారు మిమ్మల్ని రమ్మన్నారు. ఏదో అర్జంట్ పనిట!" అన్నాడు.

ఆమె వెళ్ళేసరికే ధర్మానందరావుగారు ఒక్కరే సోఫాలో కూర్చుని వున్నారు. "ఒక డిక్టేషన్ తీసుకో అర్జంట్! మళ్ళీ ప్రొద్దుట మరిచిపోయినా మరిచిపోతాను" అని హడావిడి పెట్టేశారు. ధృతి అటూ ఇటూ చూస్తుంటే తన జేబులోంచి పెన్ తీసి అందించారు. టేబుల్ మీద వున్న బుక్ తీసుకుని ఆమె వ్రాయసాగింది.

డిక్టేషన్ చెప్పడం అయ్యాక "పెన్ బాగా వ్రాస్తోంది కదూ!" అన్నాడు.

ఎందుకు అడిగారో అర్థంకానట్లు చూస్తూ ఆమె పెన్ తిరిగి ఇచ్చేస్తూ "అవును" అంది.

ఆయన అందుకునే ప్రయత్నం చేయకుండా "ఉంచు" అన్నాడు. ఆమె సందేహంగా చూస్తుంటే తీసుకో అన్నట్లు కళ్ళతో సైగ చేశాడు.

ఆమె తన చేతిలో ముచ్చటగా వున్న చిన్న పెన్‌ని చూస్తూ "థాంక్స్" అంది.

"ఇవ్వగానే తీసేసుకుంటున్నావే?" ఆయన కంఠం కొంచెం గట్టిగా వినిపించింది.

ఆమె అప్రతిభురాలయి ఆయనవైపు చూసింది.

"నీకు తీసుకోవడం యిష్టం వుండదుగా! ఇందాకా ప్రేమ్ నీకు స్నేహంగా బహుమతి పంపిస్తే తిప్పి కొట్టావట" సీరియస్‌గా అడిగాడు.



ధృతికి అప్పుడర్థమయిందా డ్రామా.

"ఇవ్వగల వాళ్ళకి స్తోమత వున్నా, తీసుకునే వాళ్ళకి కూడా అంత అర్హతా, అనుబంధం వుండాలిగా!"

"మరి పెన్ ఎలా తీసుకున్నావు?"

"మూడు నాలుగువేలు ఖరీదుచేసే అంత విలువైన వస్తువు బహుమతిగా తీసుకోవడం, ఒక యాభై రూపాయలు ఖరీదుచేసే ఈ ఫ్లేర్ పెన్ తీసుకోవడం ఒకటే అవుతుందా?"

"వాటి విలువలూ, ధరలూ నీకు అనవసరం. మా సంగతికొస్తే ఈ పెన్‌కీ, ఆ వీణకీ పెద్ద తేడాలేదు. ఈ పెన్‌తో నాకు లెటర్స్ వ్రాసిపెట్టినట్లే ఆ వీణతో మనసు బాగాలేనప్పుడు పాటపాడి సంతోషపెడతావు. అంతే" సింపుల్‌గా తేల్చిపారేశాడు. మా ఆనందంకోసం ఏమైనా చేస్తాం అన్న దర్పం వుందా గొంతులో.

ధృతి గమనిస్తున్న విషయం ఆయన ఆడంబరం, అభిజాత్యం కాదు ఆయన లాజిక్! ఇది తీసుకున్నదానివి, అది ఎందుకు వద్దన్నావూ? అని అడగడానికి ఆయనప్పటికప్పుడు క్రియేట్ చేసిన సీన్‌ని చూస్తుంటే అహం పక్కనపెట్టి ఆయనని అభినందించాలనిపించింది. అంతలోనే ఆ అభినందనని ఆయన తన ఓటమిగా పొరబడతాడేమోనని నవ్వుతూ "మీ స్వభావాలూ, పద్ధతులూ నాకు ఇప్పుడిప్పుడేగా అర్థమవుతున్నాయి. వీణ ఇక్కడే వాయించుకో అంటే బావేవుంది. రేపు ఎప్పుడో ఇల్లు తుడుచుకునే క్లీనింగ్ మిషన్ లాంటిదిచ్చి ఇక్కడే వాడుకో అంటారేమోనని భయంగా వుంది" అంది.

ఆ అమ్మాయి యీ విషయాన్ని ఇంత తేలిగ్గా తీసుకుని నవ్వేస్తుందని వూహించనట్లుగా ఆయన ఓ క్షణమాశ్చర్యంగా చూసి తనూ చిన్నగా నవ్వి "తెలివైనదానివే" అన్నాడు.

"థాంక్స్" అంటూ ధృతి ఆ అభినందనని ఆనందంగా స్వీకరించింది. ఆ తరువాత ఆమె తన ఇంటివైపు నడుస్తూ చేతిలోవున్న పెన్‌ని మరోసారి చూసుకుంది మురిపెంగా.

* * * *

ప్రేమ్ ప్రతిరోజూ సాయంత్రం ధృతితో కబుర్లు చెప్తూనే వున్నాడు. అతను వీణ సంగతి పెద్దగా పట్టించుకున్నట్లులేదు, అతను తన తండ్రి బిజినెస్ వ్యవహారాలు చూసుకోవడానికి ఇండియా వచ్చినట్లు మాటల మధ్యలో చెప్పాడు. అతని సమక్షం హాయిగా వుంటుంది. ఎప్పుడూ సరదాగా, నవ్వుతూ, నవ్విస్తూ వుంటాడు. చీకూ, చింతాలేని జీవితం, కావలసినంత ఆస్తీ, చదువూ, అందం అన్నీ వున్నాయి. కొరతా, వెలితీ అనే పదాలకి బహుశా అర్థం తెలిసివుండదు. ఒక్కడే కొడుకట! బాగా ధనవంతుడు కాబట్టే అంత ఉత్సాహంగా, నిత్యం ఉల్లాసంగా వుండగలడు అనుకుని, అంతలోనే అరే నా ఆలోచనలు గాడి తప్పుతున్నట్లున్నాయే!' అనుకుంది. ఆమెకి ఎప్పుడూ లోతుగా ఆలోచిస్తున్నట్లు కనబడే నవీన్ గుర్తొచ్చాడు. తామిద్దరూ ఏ విషయం మాట్లాడుకున్నా చివరికి ఆర్థిక విషయాల్లోకే దిగతారు. ఇద్దరి సమస్యల్నీ కలబోసుకుని చర్చించుకోవడంలో ఎంతో ఆనందం వుంది.

ప్రేమ్ వచ్చాక ధర్మానందరావుగారు చాలా హుషారుగా కనిపించారు. పాతికేళ్ళ యువకుడితో సమంగా షటిల్ ఆడడం, ప్రొద్దుటే జాగింగ్ చేయడం, మ్యూజిక్ వినడం అన్నీ ఎంజాయ్ చేస్తున్నట్లు కనిపిస్తున్నారు. ధృతి అస్తమానం పిలిపించబడుతోంది. వాళ్ళతో కారమ్స్ ఆడడమూ, వీడియో చూడడం పరిపాటి అయిపోయింది. ఒక్కోసారి ధృతి తనే కాఫీ కలుపుతుంది. సుబ్బరాజుకి రాని వంటలు చేస్తుంది. ఆఫీసులో తను చూసే ధర్మానందరావుకీ, ఇంట్లో తను చూసే ధర్మానందరావుగారికీ పోలికే లేనట్లుగా వుంటుంది.

ఆదివారం ఆమె ఇంటికి వెళ్ళొచ్చేసరికి ప్రేమ్ గేట్లోనే పట్టుకుని "ఇండియాలో వున్న అత్యద్భుత సౌందర్యమంతా ఒక్కసారిగా మాయమయిపోయినట్లయింది తెలుసా?" అన్నాడు నిష్ఠూరంగా.

ఆమె నవ్వేసి "మీరేదో నా కోసమే వచ్చినట్లు మాట్లాడతారేంటి?" అనేసింది. అనేశాక అరె! అనకుండా వుండాల్సింది అనుకుంది.

కానీ అప్పటికే ఆలస్యం జరిగిపోయింది.

"మీకోసం రాకపోయినా వచ్చాక మీకోసం వుండిపోవాలనిపిస్తోంది ధృతీ" అన్నాడతను కళ్ళలోకి చూస్తూ.



ఆమెకి చాలా ఇబ్బందిగా అనిపించి "వస్తా...." అంటూ కదలబోయింది.

అతను కూడా ఆమెని అనుసరిస్తూ "అంకుల్ కూడా అనుకున్నారు ఈ అమ్మాయి లేకపోతే ఏమీ తోచటంలేదని" అన్నాడు.

ఆమె తక్కున వెనక్కి తిరిగి మెరిసే కళ్ళతో "నిజంగానా....?" అనడిగింది.

"ఆ....ఇకనించీ నెలకి ఒక ఆదివారం మాత్రమే పర్మిషనిస్తాను అని కూడా అన్నారు" అన్నాడు.

ఆమెకి చాలా సంతోషం కలిగింది, మొట్టమొదటిసారిగా ఆయనలో చిన్న స్పందన కలిగినందుకు.

ప్రేమ్ చాలాసేపు కబుర్లు చెప్పాడు. అతను మాట్లాడుతూ వుంటే ఆమె గమనించింది. ఎంతసేపూ తన గురించీ, తన స్నేహితుల గురించీ, తనవాళ్ళ గురించీ తప్ప- ధృతి గురించి కానీ, ఆమె కుటుంబం గురించి కానీ ఒక్కమాట కూడా అడగడు. అది అతని సంస్కారమా? లేక అహంభావమా? అన్న విషయం ఆమెకి అర్థంకాలేదు. ఇప్పటిదాకా తండ్రి తరువాత తను చాలా చనువుగా మాట్లాడే మగవాడు ఒక్క నవీన్ మాత్రమే. నవీన్‌తో తనకి అరమరికలు లేవు. నువ్వు వేరు, నేను వేరు అన్న భావమే లేదు. ప్రతి విషయం అతనితో చెప్పి, అతనితో చర్చించి తనెంత హాయిగా ఫీలవుతుందో, ఆమెతో కలిసి చర్చించటం వలన అతనూ అంతే సంతోషాన్ని పొందుతాడు. 'ఆనందాలు పంచుకోకపోయినా, విషాదాలు పంచుకోవడమే నిజమైన స్నేహం.'

"హలో! ఏమిటీ? ఎక్కడికెళ్ళిపోయారూ?" మొహం ముందు చిటికెలువేసి అడుగుతున్నాడు ప్రేమ్.

"ఏమీలేదు. ఏమిటీ అంటున్నారు?" ఈ లోకంలోకి వస్తూ అడిగింది.

"మీ హృదయద్వారాలు మూసివుంచినా మీ కనుల గవాక్షాలగుండా నేను మీ హృదయపు లోతుల్లోకి తొంగిచూస్తాను అనుకుంటున్నాను...." అన్నాడు.

ఆమెకి అది కవితో, అతని పరిస్థితో అర్థంకాలేదు.

"చాలా లేటయింది. 'గుడ్‌నైట్' ఇంకెప్పుడూ యిలా చెప్పకుండా చెక్కెయ్యకండే" అంటూ అతను వెళ్ళిపోయాడు.

ఆమె అలాగే కూర్చుని ఆలోచిస్తుండిపోయింది. ఒక యువకుడు కవిత్వం చెప్తూ, తనచుట్టూ తిరుగుతూ వుంటే, అతను తన ఆకర్షణలో పడ్డాడూ అని అర్థం చేసుకోలేనంతటి అమాయకురాలూ, లోకం తెలీనిదీ కాదామె. కానీ ఈ ఆకర్షణ రేపున్నది మించుతుందని తెలిసి కూడా 'ఈ రోజు' ఏమీ చేయలేని అశక్తత స్త్రీది! తొందరపడి 'మీ వరస నాకు నచ్చలేదూ!' అంటే 'ఇందులో తప్పుపట్టడానికి ఏముంది? స్వచ్ఛమైన స్నేహాన్ని అర్థం చేసుకోలేని కుసంస్కారం నీది' అనేయొచ్చు. అందుకే చూసీ చూడనట్లు వూరుకుంటే 'అప్పుడంతా వూరుకుంటే నీకిష్టమే అనుకున్నాను. నా తప్పేమీలేదు' అనేసి తప్పు ఆమె మీద తోసేసి తప్పించుకుంటాడు. కత్తికి రెండువైపులా పదునే! మగవాడితో చాలా జాగ్రత్తగా డీల్ చేయాలి. నవీన్‌కీ, ప్రేమ్‌కీ అసలు స్వభావాల్లో సామీప్యత లేదు. నవీన్ ముందు కూర్చుంటే తనెక్కువగా మాట్లాడుతుంది. అతను వింటూంటాడు. ప్రేమ్ ముందు కూర్చుంటే అతను మాట్లాడతాడూ తను వినాలి.

నవీన్ ఎప్పుడూ తన గురించీ, తనవాళ్ళ గురించీ అడుగుతుంటాడు. అతని గురించి చాలా తక్కువగా చెప్తాడు. ఏదయినా అడిగితే "నీకున్నవి నీకు చాలవా?" అన్నట్లు చూస్తాడు. అతనిలో ఆమెకి చాలా నచ్చేదీ, చాలా కోపం తెప్పించేదీ ఆ గుణమే.

ప్రేమ్ తనకి స్నేహం చేయడానికి సమవుజ్జీ మాత్రం కాదు. 'రేపు ప్రొద్దుట బస్‌కి చిల్లరుందా?' అని చూసుకునే తనకి 'రోల్స్‌రోయిస్' కార్ల గురించి ఏం తెలుస్తుంది? అమ్మని ఈ నెలనుంచి డాక్టర్‌కి చూపించాలి అని ఖర్చులు వేసుకునే తనతో 'మొన్న క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా గెలుస్తుందని బెట్ కట్టి అయిదువేల రూపాయలు వోడిపోయాను' అనే అతన్ని చూస్తే నవ్వు వస్తుంది.

నవీన్ ముందు తను "హిపోక్రెటిక్"గా వుండనవసరంలేదు. నటించాల్సిన అవసరం, ఏమైనా అనుకుంటాడేమోనన్న భయం ఎన్నడూ కలగదు. ఇంతకంటే ఏం కావాలి? ఒక మనిషిని మనస్ఫూర్తిగా యిష్టపడ



డానికీ, అతని సాహచర్యం ఆకాంక్షించడానికీ?

ప్రతిఫలాన్ని కోరకుండా మంచికి సాయపడే వ్యక్తి గొప్పవాడు. అతను నోరు తెరిచి అడగకపోయినా ఇవతలవారు అతని వశులైపోతారు. కృతజ్ఞులై పడివుంటారు. కృతజ్ఞత ఎప్పుడూ ఒకరిపట్ల చూపవలసిందేకాని ఆశిస్తే దొరకదు.

* * * *

"ఈ రోజు సాయంత్రం నాలుగింటికి ప్రేమ్ ఆఫీస్‌కి వస్తాడు. అతనికి కాస్త షాపింగ్‌లో సహాయం చెయ్యి" చాలా మామూలుగా చెప్పేశాడు ధర్మానందరావు.

ధృతికి కుదరదనీ, వెళ్ళననీ చెప్పాలనిపించింది. కానీ ఏ కారణం చేత అనడిగితే ఏం చెప్పాలో తోచలేదు.

ఆమె మౌనాన్ని ఆయన అంగీకారంగా తీసేసుకున్నాడు.

ఆమె చాలా అన్యమనస్కంగా పనిచేస్తోంది. మధ్యలో లీల వచ్చి ఏవో జోక్స్ చెప్పినా ఎంజాయ్ చేయలేకపోయింది. ధర్మానందరావుగారి ప్రమేయం లేకుండా ప్రేమ్ డైరెక్ట్‌గా అడిగుంటే ఆమె వొప్పుకునేది కాదు.

టంచన్‌గా నాలుగింటికి అతను వచ్చేశాడు. "హాయ్! కమాన్ లెట్స్‌గో!" అంటూ ఆమెని హడావుడి పెట్టేశాడు.

అతనితో కలిసి ఆమె నడుస్తుంటే అందరికళ్ళూ ఆమెని కుతూహలంగా గమనించడం ఆమెకి తెలుసు. నవీన్‌తో కలిసి తలెత్తుకుని నిర్భయంగా నడిచే ఆమె ఎందుకో సంకోచంతో కొద్దిగా తల వంచుకుని నడవసాగింది.

"ధృతీ! ఫ్రీగా ఫీలవడంలేదు మీరు. ఏదయినా మాట్లాడండీ" అన్నాడతను కార్లో.

"ఏ విషయం గురించి మాట్లాడను ప్రేమ్? మీకు తెలిసిన ప్రపంచము వేరు, నాకు తెలిసిన ప్రపంచం వేరు" అంది.

"మీకు తెలిసిన ప్రపంచం గురించి చెప్పండి" నవ్వుతూ అడిగాడు.

"మా ప్రపంచంలో బంధాలూ, బాధ్యతలూ, కష్టాలూ, కన్నీళ్ళూ, ప్రేమలూ, స్పందనలూ అన్నీ కలిసి కలగాపులగంగా మనసుని అతలా

ఖర్చు చేస్తుంటాయి. మీలాగా ఈ సమ్మర్ ఎక్కడ టూర్ చేద్దాం
వింటర్‌లో ఏ దేశం బావుంటుంది? అని ఆలోచించేవాళ్ళనీ, పందేలలో
లక్షలు ఓడేవాళ్ళనీ చూస్తుంటే మాకు ఆశ్చర్యంగా వుంటుంది. మీతో
విషయం గురించి నేను మాట్లాడగలను?" నిదానంగా అన్నా, ఆమె మా
లలో తీవ్రత ధ్వనించింది.

"థ్రిల్స్ అనేవి మీ జీవితాల్లో వుండవా ధృతి?" సీరియస్‌గానే అ
గాడు.

"జీవితాన్ని అనుభవించడానికి వ్యసనాలే అక్కర్లేదు. అల
థ్రిల్సన్నీ డబ్బుతో ముడిపడిలేవు. భగవంతుడు మనసుని సంతోష
దానికి చాలా చాలా యిచ్చాడు. సంగీతాన్ని, సాహిత్యాన్ని, పువ్వుల్ని
పిల్లల్ని, బంధువుల్ని, స్నేహితుల్ని కూడా యిచ్చాడు" అని అతనే
మాట్లాడకుండా మౌనంగా వుండటం చూసి "సారీ! నేను ఏదేదో మా
డేస్తున్నాను" అంది.

"వో.....వో..... క్వయిట్ ఇంట్రెస్టింగ్..... డబ్బు లేకపోయి
ఆనందకరంగా జీవించడం ఎలా? అన్న గ్రంథం రాసి క్యాష్ చేసు
వచ్చు" అన్నాడు.

"మీకు నవ్వులాటగా వుందికదూ?" అడిగింది.

అతను నవ్వేసి "బిజినెస్‌మేన్‌ని కదా, అందుకే అలా ఆ
చించాను. అయితే ధృతీ! మనిషికి ఆనందం కోసం డబ్బు ముఖ్యం కా
టారా?" అని అడిగాడు.

"కనీస అవసరాలు తీరే డబ్బుంటే చాలంటాను...." అని స్థిరం
చెప్పింది.

"నాకు ఫైవ్‌స్టార్ హోటల్లో వారానికి రెండుసార్లు డిన్నర్ చేయ
కనీస అవసరమైతే?"

అతని గొంతులో కవ్వింతకి ఆమెకి ఒళ్ళు మండింది.

"అందుకే బ్రిటన్ రాణీగారు అన్నం దొరక్కపోతే కేకులు తి
చ్చుగా అన్నట్లుంది" అంది వ్యంగ్యంగా.

ఆ మాటకి ప్రేమ్ పకపకా నవ్వేసి "మీరు చెప్పే ఆ బంధా
బాధ్యతలూ అన్నీ వినడానికి చాలా బావున్నాయి. అనుభవిస్తే కూడా అ



థ్రిల్లింగ్‌గా వుంటాయా?" అడిగాడు.

"ఏం మీకు అయినవాళ్ళతో అవన్నీ లేవా?" విస్మయంగా అడిగింది.

"ఉన్నాయేమో చూపించడానికి అవకాశం ఎక్కడిది? అమ్మ చాలా బిజీ. నాన్నగారు ఎప్పుడూ విమానాల్లోనే వుంటారు. నేనిలా" అన్నాడు స్వగతంగా.

"సమస్యలు వచ్చినప్పుడే ప్రేమలు తెలుస్తాయి" అంది వాతావరణాన్ని తేలికపరుస్తూ ధృతి.

"దిగండి" అని అతను అనగానే ఆమె దిగి తెల్లబోయి చూసింది. అదొక పెద్ద అధునాతనమైన హోటల్. ఫుల్ డ్రెస్‌లో వున్న గేటు కీపరే ఒక కింగ్‌లా వున్నాడు. ఎర్రని తివాచీమీద మెత్తగా నడుస్తుంటే గుండెలలో గుబులుగా అనిపించింది. ఎదురుపడే ప్రతివాళ్ళూ తనని విచిత్రంగా చూస్తున్నట్లు అనిపించింది. ధృతి తను కట్టుకున్న హాఫ్‌వాయిల్ చీరపైపూ రబ్బర్ స్లిప్పర్స్ వైపూ చూసుకుంది. ఇటువంటి చోట్లకి వచ్చే అర్హత నీకు లేదు అని పరిహసిస్తున్నట్లుగా అనిపించాయి. ప్రేమ్ మీద పీకల దాకా కోపం వచ్చింది. అతనితో కలిసి వేసే ప్రతి అడుగూ ముళ్ళమీద నడుస్తున్నట్లుగా వుంది. అదే నవీన్‌తో కలిసి పల్లీలు తింటూ నడుస్తుంటే తనో మహారాణిలాగా, మిగతా ప్రపంచమంతా తన పాదాక్రాంతం అయినట్లూ అనిపిస్తుంటుంది. నవీన్ గుర్తుకురాగానే ఆమెకి చాలా ధైర్యంగా అనిపించింది 'నా ధృతికి బెరుకా? భయమా? ఝాన్సీరాణి కదూ!' అని ఆట పట్టిస్తుంటాడు. అది గుర్తుకురాగానే ఆమె నిటారుగా, ధైర్యంగా నడవ సాగింది. ఆ తర్వాత ఆమెకి ఏమీ కొత్తగా, భయంగా అనిపించలేదు.

"ఏం తీసుకుంటారూ?" మెనూ కార్డు ఆమె ముందుకు తోస్తూ అడిగాడు ప్రేమ్.

ధృతి నవ్వి "నాకేం తెలియదు ప్రేమ్! వీటి పేర్లు కూడా నేనెప్పుడూ వినలేదు. ఈ హోటల్ పేరు పేపర్లో చూశాను. హోటల్ని దగ్గర్నుంచి ఇవాళ చూశాను" అంది ఎటువంటి అభిజాత్యం లేకుండా.

అతను నవ్వేసి తనే ఆర్డర్ చేశాడు.

ఇద్దరూ ఐస్‌క్రీమ్ తింటూ వుండగా ప్రేమ్ అన్నాడు "మనకి అందుబాటులో లేనివన్నీ చెడ్డవీ, మనకి విరుద్ధంగా ప్రవర్తించే వారందరూ

పెద్దవాళ్ళు అని అనుకోకూడదు."

"నిజమే" ఆమె ఒప్పుకుంది. "అలాగే మనకి అనుభవంలోకి రానివన్నీ అర్థరహితం అని కూడా అనుకోకూడదు" అంది.

ప్రేమ్ ఆ తర్వాత తన బట్టలూ, ఫ్యాన్సీ సామాన్లూ కొన్నాడు. బంగారం, వెండి, ముత్యాలూ అమ్మే షాప్‌కి తీసుకెళ్ళి "ఇవి చూడు బాగున్నాయా?" అంటూ అడగబోయాడు.

"నాకు వీటి గురించేమీ తెలియదు. సారీ" అంది కాస్త విసుగ్గా.

"అమ్మకి ఎన్ని వున్నా సరిపోవు. ఇంకా ఏవో కొత్త రకాలంటూ ప్రాణం తీస్తుంది. ఆవిడ్ని చూస్తుంటే పెళ్ళి అంటేనే దడ పుడుతుంది" అన్నాడు ప్రేమ్.

"అందరూ అలాగే వుండరు" అంది ధృతి.

"ఆ విషయం ఇప్పుడేగా తెలిసింది" అతను నవ్వాడు.

అలా అనకుండా వుండాల్సింది అని తనని తాను తిట్టుకుంది ధృతి. ఆమెకి తన తల్లి గుర్తొచ్చింది. స్తోమత లేక కానీ ఆమెకి కూడా వెండి, బంగారమంటే అపరిమితమైన మోజు. వాటి గురించి మాట్లాడడంలో కూడా అపరిమితమైన సంతోషాన్ని పొందుతుంటుంది. పాపం! ఒంట్లో ఎలా వుందో ఏమో! అనుకోగానే వెంటనే తల్లిని చూడాలనిపించింది.

ప్రేమ్ ఏదేదో చెప్తూ అవీ, ఇవీ కొంటున్నాడు. ధృతి మనసు మాత్రం అక్కడలేదు. అతని మాటలు ఆమె చెవులకి సోకటంలేదు. మధ్యతరగతి మనసులు చెప్పిన మాట వినవు. దేంట్లోనూ సంపూర్ణమైన ఆనందం లభించదు. అంతా మిధ్య అన్న వైరాగ్యం చాలా త్వరగా వచ్చేస్తుంది. అందుకు బహుశా పుట్టి పెరిగిన వాతావరణం కారణం కావచ్చు. సర్కస్‌కి వెళ్ళినప్పుడు అందరూ ఎంజాయ్ చేస్తుంటే ధృతి మనసు ఆ ఫీట్స్ చేసేవారిపట్ల జాలితో నిండిపోయేది. పొట్టకోసం కదా ఈ పాట్లు అన్న ఫీలింగ్ ఆ ఆనందాన్ని అనుభవించకుండా చేసేసేది. రోడ్డుమీద బొమ్మలేసేవాడి చిత్రకళలోని అందం, వాడి కళ వ్యర్థంగా రోడ్డుపాలై పోతోందే అనే బాధని నింపేది. వీధుల్లో ఏకతారా అమ్మేవాడి నైపుణ్యం చూసి ఇంత కళాకారుడు కడుపు నింపుకోలేకపోతున్నాడే అనీ, గుడి అరుగులమీద చిరుగుల గావంచాలో కూర్చుని వేద పారాయణం చేయించే



పండితుల్ని చూసినప్పుడు పాండిత్యానికి ఆదరణ లేదే అనీ ఆమె మనసు బాధతో సుళ్ళు తిరుగుతోంది. దేన్నీ పరిపూర్ణంగా అనుభవించలేకపోవడం ప్రతిదానికీ అతిగా స్పందించడం వల్లా? లేక స్పందించలేకపోవడం వల్లా అని ఆమెకి సందేహం కలిగింది. ఖరీదైన రెస్టారెంట్‌లో ఐస్‌క్రీమ్ కొనుక్కుని చీకట్లో ఓ మూల కూర్చుని తినడంకంటే, బండి దగ్గర ఐస్‌క్రీం కొనుక్కుని నడుస్తూ తినడం ఆమెకెంతో బావుంటుంది. బహుశా చిన్నప్పటి నుంచీ ఈ రెండోది అందుబాటులో వుండడంవల్ల ఇదే బావుందని మనసు గట్టిగా నమ్ముతోందేమో. ఇష్టాలూ, నమ్మకాలూ, అభిరుచులూ పరిస్థితులని బట్టి మారుతుంటాయేమో.

కార్లో ప్రేమ్ ఏదో వెస్టర్న్ మ్యూజిక్ పెట్టాడు. చాలా మంద్రంగా హాయిగా వినిపిస్తోంది. ధృతి అలాగే కళ్ళు మూసుకుని వెనక్కి వాలి కూర్చుంది. ఆమెకి తోడి రాగంలో 'మేఘమా.... మేఘమా....ఉరమకే ఈ క్షణం' అన్న పాట పెదవులమీద కదుల్తోంది.

తన భుజాన్ని ఎవరో గట్టిగా గుచ్చిపట్టి కదపడంతో ఆమె ఈ లోకంలోకి వచ్చింది. "ధృతీ! ఏ లోకాల్లోకి షికారు వెళ్ళారు?" ప్రేమ్ అడుగుతున్నాడు.

ఆమె సిగ్గుగా "లేదు కాస్త నిద్ర వచ్చింది" అంది.

అతను అలాగే ఆమె భుజాన్ని గుచ్చిపట్టుకుని తన దగ్గరకి తీసుకుంటూ "ముద్దు పెట్టుకోవచ్చా?" అని ఇంగ్లీషులో అడిగాడు.

ఆమె ఛర్నాకోలా దెబ్బతిన్నదానిలా ఉలిక్కిపడి చూసింది.

అతను మామూలుగానే డ్రైవ్ చేస్తున్నాడు

"యూ డోంట్ లైకిట్ ఐ బిలీవ్" అన్నాడు మళ్ళీ.

ఆమె మాటలు రాని శిలలా చూసింది. ఆ పరిస్థితిని ఎలా జీర్ణం చేసుకోవాలో ఆమెకి అర్థంకాలేదు. ఇటువంటి పరిస్థితి ఒకటి వస్తుందని కూడా తను వూహించలేదు. తనతో ఎంతో సరదాగా, స్నేహంగా కబుర్లు చెప్పే ప్రేమ్ యిలా అడగడం! రేపట్నించీ ఇతనితో తను ఫ్రీగా ఎలా వుండగలదూ? ఇతను ఇంత మామూలుగా ఎలా వుండగలుగుతున్నాడూ? ఆమె నెమ్మదిగా తన భుజంమీదున్న అతని చేతిని తొలగించింది.

అతను సన్నగా విజిల్ వేస్తూ డ్రైవ్ చేయసాగాడు.

ధృతి మొహం అంతా ఎర్రగా చేసుకుని కూర్చోవడం చూసి "అమెరికాలో ఆడపిల్లలు ఇంత సేపు కలిసున్నా కనీసం ఒక్కసారి కూడా ముద్దుపెట్టుకోకపోతే శంకిస్తారు తెలుసా?" అన్నాడు నవ్వుతూ

"ఇది అమెరికా కాదు" ఆమె వాడిగా అంది.

"ఔను! అక్కడికీ, ఇక్కడికీ తేడా ఫుడ్‌లోనే కాదు బెడ్‌లో కూడా వుంటుందని తెలిసింది" అన్నాడు సీరియస్‌గా.

ఆమె ఇంక మాట్లాడలేదు. అతను తన కాలేజ్ లైఫ్ గురించీ, ఫ్రెండ్స్ గురించీ ఏదో చెపుతూనే వున్నాడు. ఆమె వింటోందో లేదో పట్టించుకోవడంలేదు.

వారు ఇంటికి చేరేటప్పటికి చాలా ఆలస్యం అయింది.

• • • •

ధృతి మరునాడు ఆఫీసుకి చేరేటప్పటికి అక్కడ ఆమెకోసం నవీన్ ఎదురుచూస్తూ కనపడ్డాడు.

"హలో!" అంటూ ఆనందంగా దగ్గరకి వెళ్ళింది.

అతను ఆత్రుతగా "నిన్న సాయంత్రం మీ ఆఫీసుకి ఫోను చేశాను లేవన్నారు. ఇంటికెళ్ళాను—అక్కడా లేవు. మళ్ళీ రాత్రి తొమ్మిదింటికి చూడా ధర్మానందరావుగారింటికి ఫోను చేశాను. లేవన్నారు" అన్నాడు.

"ఏమైందీ?" ఆమె కంగారుగా అడిగింది.

"మీ నాన్నగారికి ఏక్సిడెంటయ్యింది. చాలా చిన్నదే అనుకో! పద, లోపలికి వెళ్ళి లీవ్ పెట్టిరా" అతను చాలా నిదానంగా అన్నా కళ్ళలో అదోలాంటి కంగారు కనిపిస్తోంది.

ఆటోలో వెళుతున్నంతసేపూ ధృతి అడుగుతూనే వుంది "అసలు ఎలా అయిందీ? ప్రమాదమేమైనా జరిగిందా?" అని.

"సైకిల్ మీద వెళుతూ వుంటే ఎవరిదో కారు డాష్ యిచ్చి వెళ్ళిపోయిందట. పెద్దగా భయపడవలసిందేమీ లేదు. కానీ కాలు ఫ్రాక్చర్ అయితే కష్టం. ఓల్డ్ ఏజ్ కదా! కార్లలో గర్ల్‌ఫ్రెండ్స్‌తో షికార్లు కొట్టే వాళ్ళకి కళ్ళు కనపడవులే" అన్నాడు కోపంగా.

ఆ చివరిమాట ఎందుకో ధృతికి తగిలినట్లు అనిపించింది. కాలు లేకుండా, చెక్క కాలుతో నడుస్తున్నట్లు తండ్రిని వూహించుకోగానే



దుఃఖం ముంచుకొచ్చేసింది. 'ఛీ! అలా కాకూడదు' అని భగవంతుడ్ని ప్రార్థించింది.

ఆస్పత్రిలో అడుగుపెట్టగానే తల్లీ, చెల్లెలూ, తమ్ముడూ వచ్చి పట్టుకుని ఏడ్చేశారు.

"రాత్రంతా నీ కోసం దిగులుపడిచచ్చామే. ఎక్కడికెళ్ళావూ? నవీన్ తొమ్మిదివరకూ చూసి వచ్చేశాడుట! అతనే లేకపోతే మేము ఏమైపోయే వాళ్ళమో" అంటూ ఏడ్చేసింది సుభద్ర.

పనిమీద బయటికి వెళ్ళానమ్మా!" అంటూ లోపల తండ్రి దగ్గరకి నడిచింది ధృతి.

సీతారామయ్య ఒక్కరోజుకే ఎంతో వార్థక్యం మీదపడిన వాడిలా అయిపోయాడు. కూతుర్ని చూడగానే చిన్నపిల్లాడిలా ఏడ్చేశాడు.

"ఏం జరగలేదు. ధైర్యంగా వుండండి" అంటూ ఆమె సముదాయించింది.

నవీన్ తనని ఎక్కడికెళ్ళావూ? అని అడుగుతాడేమోనని చూసింది. అతనికి ఆ ధ్యాస లేనట్లు వున్నాడు "ఒక వారంరోజులు ఆస్పత్రిలో వుండవలసి వస్తుందేమో, వీలుకాకపోతే ఈరోజు వుండి రాత్రికి వెళ్ళిపో. ఎలాగూ జనరల్ వార్డు కాబట్టి నేనుంటాను" అన్నాడు.

"నిన్న రాత్రంతా నువ్వు ఇక్కడే కూర్చున్నావా?"

"అవును."

అతని ఎర్రబడిన కళ్ళూ, అలసిపోయినట్లున్న ముఖం చూస్తుంటే ఆమెకి మనసంతా పిండేసినట్లయింది. నిన్న నేను ప్రేమ్‌తో వెళ్ళకపోయి వుండాల్సింది! నేను అక్కడ ఐస్‌క్రీమ్ తింటూ, కబుర్లు చెప్తుంటే, ఆ సమయంలో ఇతను ఇక్కడ నా తండ్రికోసం అవస్థపడుతూ.... ఆమెకి చాలా తప్పుచేసిన భావం కలిగింది.

"నిన్న....అసలూ....నేనూ...." ఆమె చెప్పబోయింది.

"పోనీలే! అయిపోయిందిగా. నీకు మాత్రం ఏం తెలుసు?"

"అదికాదు నవీన్! నేను చెప్పలేదూ ప్రేమ్ అనీ, ధర్మానందరావు గారి స్నేహితుడి కొడుకు...."

"అతనితో ఏదో షాపింగ్‌కి వెళ్ళావనీ, ఎప్పుడొస్తావో తెలీదని

ఇంటికి ఫోన్‌చేస్తే చెప్పారులే" అతని ముఖంలో ఏ భావం లేకుండా చె
కాదు.

"ఎవరు చెప్పారు?" అతని చెయ్యి పట్టుకుని వూపుతూ అడిగి
తొందరగా చెప్పమన్నట్లు.

"ఆయనే ధర్మానందరావుగారు చెప్పారు."

"మరి ఆయనకి ఈ ఏక్సిడెంట్ విషయం ఎందుకు చెప్పలేదు

"ఎవరు మాట్లాడుతున్నారూ? అని అడిగారాయన. ధృతి స్నే
తుర్నీ అనగానే ఈ ఒక్క వాక్యం చెప్పి, ఫోన్ పెట్టేశారు."

ఆమెకి కోపం, బాధ ఒకేసారి తన్నుకుంటూ వచ్చాయి— "కనీ
ఆఫీసుకి వచ్చేముందయినా, నువ్వు నాకు ఫోన్ చేసినట్లు సుబ్బరాజు
కబురు చేయొచ్చుకదా! ఆయన చెప్పిన పనిమీద నేను వెళ్ళినప్పుడు,
వాళ్ళు ఫోన్‌చేస్తే తెలియబరచాలన్న విషయం ఆయనకి తట్టలేదా?"

"పోనీలే! ఇప్పుడేమీ జరగలేదు కదా!"

"ఒకవేళ జరిగినా నాకు తెలిసుండేదికాదు" ఆమె గొంతులో ఎం
కసితో కూడిన ఆవేదన పలికింది.

"ఇంక ఆ విషయం వదిలెయ్" అతను తేలిగ్గా అన్నాడు.

"నీ అంత స్థితప్రజ్ఞత నాకు లేదు" ఆమె ఇంకా కోపంగా అం

"అయితే ఇప్పుడేం చేస్తావు? వెళ్ళి ఎందుకలా చేశారని అడు
తావా? టైమ్‌కాని టైమ్‌లో నాకు ఫోన్‌చేస్తే నేను ఎందుకు జవాబివ్వా
ఎదురుప్రశ్న వేసి తిడ్తే ఏం చేస్తావు?"

"అసలు అంత రాత్రి ఎందుకు చేశారో తెలుసుకునే కనీస బాధ్య
ఆయనకు...."

"ధృతీ! నువ్వు ఆయనక్రింద పనిచేసే ఉద్యోగినివి మాత్రమే
అతను కటువుగా అన్నాడు. "ఆ సంగతి నువ్వు మరిచిపోయినా, ఆయ
మర్చిపోడు. నిన్ను ప్రేమతో పంపించింది ఆ హక్కుతోనే. నువ్వేదో
ఫ్రెండ్లీగా హెల్ప్ చేస్తున్నానన్న ఫీలింగ్‌తో వున్నా.... నిజానికి ఆయ
భావం వేరు."

ఆమెకి అతని మాటలు చాలా నెమ్మదిగా జీర్ణమయ్యాయి. ఆవేశా
అణుచుకుంటూ, అర్థంచేసుకోవడానికి ప్రయత్నించింది. ఎలాగైనా నవీ



వున్న ఆలోచనాశక్తి, పరిణితీ నాకులేదు. ఎవరిని ఎక్కడుంచాలో ధర్మా
నందరావుగారికి బాగా తెలుసు! తనే ఈమధ్య తరచూ ఆయన ఇంట్లోకెళ్ళి,
అధికారపూర్వకంగా ఆయన చెప్పే పనులని 'చనువుగా' పొరపడింది.
సుబ్బరాజుకి జ్వరమొస్తే ఒకరోజు వంటచేసింది. మరొకరోజు ఆయనకి
ఒంట్లో బాగాలేకపోతే సూప్‌చేసి స్వయంగా తాగించింది. ఇవన్నీ ఆయన
జీతం ఇస్తున్నాను కాబట్టి చేస్తోంది అనే భావంతోనే చేయించుకుంటున్నా
రని అర్థంచేసుకోలేకపోయింది. ఛీ! ఛీ! ఆత్మాభిమానం చంపుకుని ఎందుకు
చెయ్యాలి? మానేస్తేనో! అనుకుంది. అంతలోనే ఆమెకి తన కుటుంబ
ప్రస్తుత పరిస్థితి గుర్తొచ్చింది. తనకి ఆయన ఇచ్చినదాంతో బాకీ తీర్చేసింది.
రవి నిశ్చింతగా కాలేజీకి వెళుతున్నాడు. కృతి తనని అక్క మెడిసిన్
చదివిస్తుందన్న ధీమాతో రాత్రింబగళ్ళు చదువుతోంది. తల్లీ తండ్రీ మన
శ్శాంతిగా వున్నారు. అందరూ భవిష్యత్తు కోసం ఆశగా ఎదురుచూస్తు
న్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తను ఉద్యోగం మానేస్తే, కుప్పకూలి
పోతారు! అంతగా తన వాళ్ళని బాధపెట్టగలదా? అయినవాళ్ళకోసం కొన్ని
సార్లు ఇష్టంలేని పనులు చెయ్యాల్సొస్తుంది. మన ఆనందం కంటే ఎక్కువ
విలువని అవతలివాళ్ళ సుఖానికీ, సంతోషానికీ ఇవ్వడమేనేమో ప్రేమంటే!

సీతారామయ్యకి కాలు ఆపరేషన్ చెయ్యాలన్నారు. నవీన్ బల
వంతం చేసినా, ధృతి ఆ మరునాడు కూడా ఆఫీసుకి వెళ్ళలేదు! కనీసం
ఫోన్ చెయ్యలేదు. మరునాడు పొద్దుటే తండ్రి దగ్గర తనుంటానని,
నవీన్‌ని ఇంటికి పంపించింది. అతను పీక్కుపోయిన కళ్ళతో, మాసిన
గెడ్డంతో ఇంటికి వెళుతుంటే ఆమె మనసంతా కృతజ్ఞతతో నిండిపోయింది.
సాయంత్రం రవి వచ్చాక ఇంటికి బయల్దేరింది.

ఇంటికి కాస్త దూరంలో ధర్మానందరావుగారి కారు ఆగి వుండడం
చూసి ఆమె ఆశ్చర్యపోయింది. బహుశా నవీన్ ఫోన్‌చేసి రేపు కూడా
రాదని చెప్పుంటాడు. తీసుకురమ్మని డ్రైవర్‌ని పంపాడులా వుంది, అను
కుంది. ఆమె ఇంట్లోకి అడుగుపెట్టి అక్కడ దృశ్యం చూసి చకితురాలై
పోయింది.

ప్రేమ్ కాఫీ తాగుతూ సుభద్రతో కబుర్లు చెపుతున్నాడు. కృతి
అక్కడికి కాస్త దూరంలో కూర్చుని గొప్ప శ్రద్ధగా కళ్ళు విప్పార్చి

వింటోంది.

ధృతిని చూడగానే సుభద్ర "రామ్మా! రా. ఆయన పాపం నీకోసం చాలాసేపట్నించీ ఎదురుచూస్తున్నారు" అంది. తల్లి ముఖంలో ఆపుకుందామన్నా ఆగని ఉద్వేగం, విపరీతమైన ఆనందం కొట్టవచ్చినట్లు కనబడ్డాయి ఆమెకి.

"హాయ్!" అంటూ ప్రేమ్ చనువుగా పలకరించాడు.

ఆమె జవాబుగా "హలో" అంది.

"పరిస్థితి యిదీ అని నాకు ఫోన్ చెయ్యొచ్చుగా?" అన్నాడు.

ఆప్యాయతో, నిష్ఠూరమో ఆమెకి తెలీలేదు.

"నాకు చాలా బోర్‌గా వుంది ధృతి! రేపట్నించీ ఆఫీసుకి వస్తున్నట్లేనా?" అడిగాడు.

"ఇంకా ఆలోచించలేదు" కాస్త విసుగ్గా చెప్పిందామె.

ధృతి అలా మాట్లాడటం సుభద్రకి నచ్చినట్లు లేదు. "వస్తుంది నాయనా! ఇప్పటికే రెండు రోజులైంది ఆఫీసు మానేసి. నేనూ, మా రో మార్చి, మార్చి ఆయన దగ్గర వుంటాములే" అనేసింది.

"వెరీగుడ్! వెళ్ళొస్తానండీ!" అంటూ అతను రెండు చేతులు జోడించి సుభద్రకి నమస్కారం పెట్టాడు.

సుభద్ర మొహం వెలిగిపోయింది.

అతన్ని వాకిలిదాకా సాగనంపడానికి వచ్చిన ధృతిని అడిగి, సీతారామయ్యగారున్న హాస్పిటల్ పేరూ, వార్డు నెంబరూ కనుక్కున్నాడు.

'పాపం నిజంగానే ఆదుర్దాపడి చూడ్డానికి వచ్చుంటాడు. అనవసరంగా పెడసరంగా మాట్లాడాను' అనుకుని- "థ్యాంక్స్! మీరు చాలా శ్రమ తీసుకున్నారు" అంది.

"మీకోసం చేసే ఏ పని నాకు శ్రమ అనిపించదు ధృతీ" అని వెళ్ళిపోయాడతను.

అతను వెళ్ళిపోయాక ధృతి అతని గురించి పెద్దగా ఆలోచించలేదు. కానీ సుభద్రా, కృతీ అతని గురించీ, అతని వినయం గురించీ, గొప్పతనం గురించీ అదేపనిగా పొగుడుతూనే వున్నారు. నవీన్ చేసే సహాయాలన్నిటినీ స్వీకరించడం తప్ప సుభద్ర ఎప్పుడూ అంతగా పొగడలేదు. అతన



ఒక్కసారి చూడటానికి రాగానే అంతగా పొంగిపోవడం ఎందుకో తెలియనంతటి అవివేకి కాదు ధృతి. గొప్పింటి పిల్లాడు కారేసుకుని, కూతురికోసం వచ్చాడన్న విషయం ఆ మధ్యతరగతి గృహిణికి చాలా ఊరటగా వుంది. కృతికి గొప్ప 'థ్రిల్'లా వుంది.

మరునాడు ధృతి హాస్పిటల్‌కి వెళ్ళేసరికే అనూహ్యమైన విషయాలు జరిగిపోయాయి. సీతారామయ్య ఆ వార్డులో లేడు. అక్కడి నర్సు స్పెషల్ రూంకి మార్చినట్లు చెప్పింది.

ధృతి వెళ్ళేసరికి ఆయన కులాసాగా కూర్చుని ప్రేమ్‌తో కబుర్లు చెప్తున్నాడు. ఆయన కూడా నిన్నటిలా బెంబేలుగా లేడు! చాలా ఉత్సాహంగా, ఒక్కసారిగా యవ్వనం వచ్చినవాడులా నవ్వుతూ కబుర్లు చెప్తున్నాడు. పక్కన టేబుల్‌మీద పండ్లూ, హార్లిక్స్, గ్లూకోజూ అన్నీ బుట్టనిండుగా వున్నాయి.

కూతుర్ని చూడగానే చేటంత మొహం చేసుకుని- "అమ్మాయ్! ఈయన నిజంగా దేవుడమ్మా. ఆ నరకంలాంటి జనరల్ వార్డులోంచి తెచ్చి ఇక్కడ పడేశారు. ప్రాణానికి హాయిగా వుంది" అన్నాడు.

ప్రేమ్ నవ్వి- "మీరు దేనికీ ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లూ చేశాను. స్పెషల్ నర్సుకి కూడా ఫోన్ చేశాను. మీ అమ్మాయి ఆపరేషన్ అవగానే ఉద్యోగానికి వెళ్ళిపోవాలిగదా!" అంటున్నాడు.

ధృతికి ఎందుకో అరికాలిమంట నెత్తికెక్కింది. "ఇవన్నీ ఎందుకు చేశారు ప్రేమ్?" అంది కటువుగా.

"ఎందుకంటే ఆ నరకంలో వుంటే ఆరోగ్యంగా వుండేవాళ్ళు కూడా నిమిషాల్లో జబ్బు పడిపోతారు కాబట్టి" అన్నాడు."

"నిజం చెప్పావు బాబూ!" అన్నాడు సీతారామయ్య.

ధృతి ఏమీ మాట్లాడకుండా తండ్రికి అన్నం తినిపించసాగింది.

"సాయంత్రం ఇంక నవీన్ రానవసరంలేదు. స్పెషల్ రూంకాబట్టి అమ్మ కూడా వుండచ్చు" అన్నాడాయన.

"నవీన్ ఎవరు?" అడిగాడు ప్రేమ్.

ధృతి చెప్పబోయింది. ఇంతలో సీతారామయ్య అందుకుని- "మాకు తెలిసినవాళ్ళ అబ్బాయి. చిన్నతనం నుంచీ మా ఇంట్లో చాలా చేరిక...."

అన్నాడు.

ప్రేమ్ తేలిగ్గా "ఓ....ఇంక రానవసరం లేదులెండి. నేను ఫోను చేస్తూనే వుంటాను. ఏమైనా కావలిస్తే నన్ను అడగండి" అన్నాడు.

ధృతి ఇంకా తండ్రి మాటలనుంచి తేరుకోలేదు. నవీన్ చిన్నతనం నుండి తమమీద ఆధారపడి, తమ ఇల్లు పట్టుకుని వేళ్ళాడుతున్నాడన్న భావం వచ్చేటట్లుగా వుంది ఆ చెప్పడం. అలా కాకుండా "మా అమ్మాయి స్నేహితుడు మాకు అన్నివిధాలా సాయంచేసే ఆప్తుడు" అని చెపితే బావుండేది అనుకుంది.

కష్టాల్లో వున్నప్పుడు అందరి మొహాలు జాలిగా, నిజాయితీగా కనిపిస్తాయి. కొత్త కష్టాల్లోంచి తేరుకుని, సుఖాలకి అలవాటు పడగానే పరదాలోంచి అసలు మొహాలు బయటపడతాయి. సూక్తి వుండనే వుంది. నిద్రలో అందరి మొహాలు నిజాయితీగానే వుంటాయి. మేల్కొన్నప్పుడే వాటిలోని అసలు గుణాలు బయటపడేది అని.

ప్రేమ్ సీతారామయ్యగారితో వినయంగా మాట్లాడి, ఆయన్ని విపరీతంగా సంతోషపెట్టి శలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

• • • •

ధృతి ఆలోచిస్తూ అడుగులు వేస్తోంది. తను బయల్దేరుతుంటే తల్లి "ఎక్కడికీ నవీన్ దగ్గరకేనా?" అని ముఖం చిట్లించుకుని అడిగింది. తను 'ఔను' అనగానే, 'ఆ అబ్బాయివస్తే ఏం చెప్పమంటావు?' అంది అదోలా ముఖం పెట్టుకుని. ధృతికి తిక్కగాఅనిపించింది. మాట్లాడకుండా ఇంట్లోంచి బయటికి వచ్చేసింది. ప్రేమ్ మీద వీళ్ళు ఆకస్మికంగా ఇంత అభిమానం ఎలా చూపిస్తున్నారూ! అదే అతనూ నవీన్‌లాంటి బీదవాడైతే ఇలా ప్రవర్తించేవారా? ప్రేమ్ చాలా ధనవంతుడు. అతను ఈ మాత్రం సహాయం చెయ్యడం అతని శక్తికి మించిన పనేంకాదు! కానీ నవీన్ మాత్రం చాలా సార్లు అతని శక్తికి మించినవి కూడా వీళ్ళకోసం కష్టపడి చేశాడు. తను బస్ పాస్ కొనుక్కోవడం మానేసి, కృతికి ట్యూషన్ ఫీజు కట్టాడు. తను పరీక్ష ఫీజు కట్టడం మానేసి ధృతి తల్లికి మందులు కొన్న సంఘటనలున్నాయి. అటువంటివాటి ముందు ప్రేమ్ చేసేవన్నీ గడ్డిపోచలతో సమానము. ప్రేమ్ హోదా, డబ్బు, ఇవన్నీ వీళ్ళకి కన్నులపండువుగా,



వున్నాయి. అతను తమ కూతురంటే ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాడనీ, ఇంకా ముందుకెళ్ళి పెళ్ళి కూడా చేసుకుంటాడనీ వీళ్ళ ఆశ! ప్రతి వాళ్ళూ కోరికలని పెంచుకునే ముందు అవి మనకి ఎంత దూరంలో వున్నాయి అని ఆలోచిస్తే ఎంత బావుంటుందీ? అయినవాళ్ళు చేస్తున్న తప్పులు గమనించి నిశ్శబ్దంగా ఊరుకోవడాన్ని మించిన శిక్షలేదు. నవీన్ అంటే తల్లి నిరసన చూపించడం కొత్తకాదు. కానీ ప్రేమ్ పరిచయం అయ్యాకా....మరీ.... రాజుని చూసిన కంటలా మారింది పరిస్థితి. ఈ ఆలోచనలతోనే ఆమె ఇల్లు చేరింది.

వాకిట్లో ఎదురయిన ఆ దృశ్యం ఆమెకి అతి కమనీయంగా తోచింది.

నవీన్‌కి అతని తల్లి అన్నం కలిపి నోట్లో పెడుతోంది. అతను నవ్వుతూ ఏదో అంటున్నాడు. ఆమెకి నచ్చేది అదే. ఎప్పుడూ ఆ తల్లీ, కొడుకులూ ఆనందంగా, అహ్లాదంగా వుంటారు. వాళ్ళకి కష్టాలు లేవని కావు. వాటిని తలచుకోవడానికి వాళ్ళు ఇష్టపడరు అంతే! ఎదుటి వాళ్ళకి కూడా తమ ఆనందాలు పంచుతారే తప్ప, విషాదాలు పంచాలనుకోరు.

"ఏమిటీ ఇంట్లోకి రాకుండా అక్కడే నిలబడిపోయావు?" అడిగాడు నవీన్ ధృతిని చూసి.

"ఏమిటి సంగతి! బాలకృష్ణుడిలా గోరుముద్దలు తింటున్నావు....?" అంటూ వచ్చి పక్కన కూర్చుంది ధృతి.

దయామణి ఖాళీ గిన్నె తీసుకుని లోపలికి వెళుతూ "రాత్రి ఎవరింట్లోనో ఎలక్ట్రిక్ పనిచేస్తుంటే షాక్ కొట్టిందమ్మా. నాకూ ఇప్పటిదాకా చెప్పలేదు. చూడు చేతులెలాకాలిపోయాయో" అంది.

ధృతి చప్పున ముందుకి వంగి అతని చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుంటూ—"నాకు చెప్పలేదే?" అంది. అతని వేళ్ళకి బేండేజ్ కట్టివుంది.

అతను చేతులు వెనక్కి తీసేసుకుంటూ "అంత మంచి విషయమా పరిగెత్తుకొచ్చి చెప్పడానికీ?" అన్నాడు.

"అవున్లే! నేనే పిచ్చిదాన్ని. ప్రతిదానికీ నీ దగ్గరికి పరిగెత్తుకుంటూ వచ్చి నీ సలహా తీసుకుంటాను" అంది ఉక్రోషంగా.

"ప్రేమ్ ఏమంటున్నాడు?" అతను కవ్వింతగా అడిగాడు.

ఆమెకి వెంటనే ఇంట్లో వాళ్ళ ప్రవర్తన గురించి నవీన్‌తో పు గుచ్చినట్లు చెప్పెయ్యాలనిపించింది. "ప్రేమ్ చాలా తెలివిగా అంద బుట్టలో వేసేశాడు. అమ్మా, నాన్నా పూర్తిగా అతని ప్రభావంలో వున్నారు. ప్రతిమాటకీ చివరా....ముందూ వెనకా....అతని పేరే...." అంది.

ప్రేమ్ చేస్తున్నదేం వుంది ఇందులో? అతనికి ఏం లాభం....? నవ్వుతూ అడిగాడు నవీన్.

ధృతి ఆవేశంగా ఏదో అనబోయి, కొంచెం ఆలోచించి సిగ్గుప "తెలీదు" అంది.

నవీన్ లేచి నిలబడుతూ—"ఇవన్నీ ఆ పెద్దాయన ఆడిస్తున్న ఆటలు" అన్నాడు.

ఆమె ఉలిక్కిపడి చూసింది.

"ధృతీ ....! ప్రపంచంలో తెలివిగా నెట్టుకురావడానికి రెండే రెండ మార్గాలు. స్వయంకృషీ, లేదా ఇతర్ల అవివేకం. రెండోది పుష్కలంగా దొరికింది మీ ఇంట్లో" అన్నాడు.

ధృతి అప్పుడే కళ్ళు తెరుస్తున్నట్లుగా అతనివైపు చూసింది.

"పందెం సంగతి నువ్వు మరిచిపోయినా, ఆయన మరిచిపోడు అఖండుడు! డబ్బు రుచి నీకు చూపించాడు ప్రేమ్‌ద్వారా. నువ్వు పడి పోయేసరికి నీ వాళ్ళకి ఎర వేస్తున్నాడు. వీళ్ళు టపీమని పడిపోతారు" అన్నాడు.

ఆమెకి అప్పటిదాకా జరిగిన సంఘటనలన్నీ క్రోడీకరించి చూసు కుంటుంటే నవీన్ చెప్పినట్లే అదంతా పథకం ప్రకారం జరుగుతున్న అద్భుతమైన నాటకంలా తోస్తోంది. తనేమో వెర్రిదానిలా ఆయన వ్యక్తి త్వానికీ....క్రమశిక్షణకీ మురిసిపోతూ....చెప్పినట్టల్లా ఆడుతోంది. ఆయన మాత్రం తన ప్రయత్నాల్లో తను బిజీగా వున్నాడు. మొదటి మెట్టుగా తల్లినీ, తండ్రినీ తనవైపు తిప్పేసుకున్నాడు. నో! జరగనివ్వకూడదు. అస్సలు జరగనివ్వకూడదు....నా వాళ్ళు డబ్బుకి మోజుపడి ఆయన చెప్పి నట్టల్లా ఆడరు అని ఆయనకి తెలియజెప్పాలి అనుకుంది.

"ఏమిటీ అలా అయిపోయావ్?" ఆమె కళ్ళముందు చిటికెలువేస్తూ



అడిగాడు నవీన్.

"ఏంలేదు. మళ్ళీ కలుస్తాను. నాకు చాలా పని వుంది నవీన్...." అంటూ ఆమె ఇంటికి బయల్దేరింది.

దయామణి ఆశ్చర్యంగా "అదేమిట్రా ధృతి అప్పుడే వెళ్ళిపో తోంది?" అంటూ వచ్చింది.

అతను చిన్నగా నవ్వి "ఏదో సలహాకోసం వచ్చిందమ్మా...." అన్నాడు.

"చెప్పావా?" అడిగింది.

"నేను చెప్పబోయేలోగా ఆమెకే ఏదో స్ఫురించినట్లుంది. వెళ్ళి పోయింది" చెప్పాడు.

దయామణి నవ్వి "పాలపొంగులాంటి వయసు ఇది! ఏదొచ్చినా పట్టలేరు" అంది.

* * * *

ధృతికి ఆరోజు ఆఫీస్‌లో ఎలాగైనా ధర్మానందరావుగారితో పోట్లాడాలనిపించింది. కానీ కారణం లేదు.

ఆయన పిలవగానే పెన్సిల్, బుక్ తీసుకుని లోపలికెళ్ళింది.

"మీ నాన్నగారికి ఎలావుంది?" చాలా కూల్‌గా అడిగాడాయన.

"మీ దయవల్ల బాగానే వుంది" వ్యంగ్యంగా అందామనుకుంది. కానీ గొంతు సహకరించలేదు. మామూలుగానే అంది.

"చాలా పని పెండింగులో పడిపోయింది. వెళ్ళి చూడు...." అన్న ఆయన ఆజ్ఞాపూరితమైన గొంతు వినగానే, ఆమె అప్రయత్నంగా వెనక్కి తిరిగి తన సీట్లోకి వచ్చి కూర్చుంది. ఏదైనా మాట్లాడాల్సింది, వాదించా ల్సింది అని చాలా అనిపించింది కానీ తనంత తానుగా వెళ్ళి ఏమీ అనలేని పరిస్థితి!

గొప్ప వ్యక్తుల కోపం క్షణికం! సాధారణ వ్యక్తి కోపం రెండు గంటలు! బొత్తిగా సంస్కారంలేని వ్యక్తి కోపం ఓ రోజు! పాపి కోపం తను చచ్చిపోయేదాకా అట! ఆమె సాధారణ అమ్మాయే పాపం!

సాయంత్రం ఇంటి దగ్గర ప్రేమ్ కలిస్తే ఆమె ముక్తసరిగా మాట్లా

డింది.

"మీ అమ్మా, నాన్నలు మీ వివాహ విషయంలో చాలా బెంగపెట్టుకున్నారు పాపం" అన్నాడు నాందీ ప్రస్తావనగా.

ఆమె ముఖం ఎర్రబడింది.

"మా తమ్ముడూ, చెల్లెలూ చదువులు పూర్తిచేసి ఒక దారిన పడే వరకూ నా వివాహ ప్రసక్తేలేదని వాళ్ళకి తెలుసులెండి" ఘాటుగా చెప్పేసింది.

అతను మాట తప్పించి కాసేపు ఏవో మాట్లాడి వెళ్ళిపోయాడు.

* * * *

ఆదివారం ఇంటికి వెళ్ళగానే తల్లి ఎదురొచ్చి అడిగింది- "ప్రేమ్ బాగున్నాడటే?" అని.

ధృతి చిరాగ్గా చూసి "ఒక్క వారంలోనే ఏమౌతాడూ?" అంది.

"పాపం! చాలా సహాయం చేశాడు. అతనేగాని లేకుంటే ఏమయ్యేదో అసలు" అంది సుభద్ర.

"ఏమయ్యేదీ.... స్పెషల్ రూమ్ వుండేదికాదు. నర్సు బదులు నీవే దగ్గరుండి సేవలు చేయాల్సివచ్చేది అంతేగా! అదే యాక్సిడెంట్ అయిన మరుక్షణం హాస్పిటల్‌లో చేర్పించి, మందులూ అవీ కొని, సహాయం చేసిన నవీన్ లేకపోతే ఏమయ్యేదో ఒక్కక్షణం ఆలోచించుకో" అని అనాలనిపించింది. కానీ పైకి అన్నా లాభంలేదు. ఆమె అర్థంచేసుకోలేదు. స్థాయీ భేదం అని వూరుకుంది.

సీతారామయ్య గదిలో పడుకుని అంతా వింటూనే వున్నాడులా వుంది- ఆయన కూడా వంతపాడుతూ, "ఆ అబ్బాయి రుణం తీర్చుకోలేమే. చాలా సహాయం చేశాడు" అన్నాడు.

'అంత తీర్చుకోలేమని తెలిసీ ఋణపడిపోవడం ఎందుకో? మధ్యతరగతి మనస్తత్వం.... రుణం దొరికితే చాలు పడిపోవడమే' అనుకుంది ఆమె కసిగా.

"రవిని అదేదో ఇన్‌స్టిట్యూట్‌లో చేర్పిస్తే కోచింగ్ బాగా యిస్తారుట. నేను చూస్తానులెండి, వాళ్ళు నాకు తెలిసినవాళ్ళే అన్నాడు ప్రేమ్. ఆ సంగతి ఏమైనా చెప్పాడుటే?" అడిగింది సుభద్ర.



"ఓహో! నాకు తెలియకుండా చాలానే జరుగుతున్నాయే?" ధృతి తీవ్రంగా అడిగింది.

సుభద్ర కాస్త తత్తరపాటుతో "ఏదో మాటవరసకి నేనంటేనూ" అంది.

"మాటవరసకి కాదు! వరసగా మాటల్లో మన ఇంటి పరిస్థితులన్నీ ఏకరువు పెట్టేసే వుంటావు. వినేవారుంటే చాలు చెప్పుకోడానికి నీకు ఎక్కడలేని సంగతులూ వస్తాయి" గొంతు హెచ్చించి అరిచింది ధృతి.

"ఏదో పెద్దవాన్ని అన్నానే అనుకో, ఇంతలా నామీద నోరుచేసుకోవాలటే? ఆ ఎదురింటి రామారావుగారి అబ్బాయి కోచింగ్ తీసుకుని, ఇంజనీరింగ్‌లో సీటు సంపాదించాడని విని కనుక్కోమన్నాను" అంటూ సాగదీసింది.

ధృతి గట్టిగా "అదే ఎందుకు? నిన్నగాక మొన్న పరిచయమయిన తను అంత ఆప్తుడయిపోయాడా? పరిచయమంతగా లేనివాళ్ళతో రహస్యాలు పంచుకుని, ఆప్తులయిపోయామని భ్రమపడితే తప్పు. మన గురించి వాళ్ళు తేలిగ్గా అనుకోడానికి అవకాశం ఇవ్వటం మాత్రమే అలా చెప్పడం వల్ల ఒరిగేది" అంది.

సుభద్ర వెంటనే ముఖం నల్లగా చేసుకొని, "నువ్వు మాత్రం ఆ నవీన్‌కి ఇంట్లో జరిగే ప్రతి విషయం చెప్పవూ? సాయం చేస్తున్నాడనేగదా! అలాగే ఈ అబ్బాయీ సాయంగా వున్నాడుగదాని అన్నానమ్మా! ఇంత తప్పని నాకు తెలియలేదు" నిష్ఠూరంగా అంది.

ధృతి సహించలేనట్లు "నవీన్‌తో ఎవరినీ పోల్చకమ్మా" అంది.

"ఏం అంత గొప్పవాడా?" ఆవిడ కూడా గొంతు పెంచింది.

"గుణానికి మనకంటే ఎక్కువవారితోనూ, ధనానికి మనకంటే తక్కువ వారితోనూ పోల్చుకోవాలి. ఏ విధంగా చూసినా నవీన్‌కంటే మనం తక్కువే" చెప్పి ఇంకక్కడ నిలబడలేనట్లు లోపలికి వెళ్ళిపోయిందామె.

ఆ రోజంతా ఇంటికి ఎందుకు వచ్చానా అన్నంత చిరాగ్గా గడిచింది ధృతికి. రవి, కృతికూడా ప్రేమ్ గురించి ప్రస్తావించి అతడిని పొగడటం ఆమెకి వింతనిపించింది. పేదవాడు చాలా కష్టపడి, తన శక్తికి మించిన

సహాయం చేసినా దొరకని గుర్తింపు, గొప్పవాళ్ళు చేసే చిన్న చిన్న చర్యలకి దొరుకుతుంది. వాటిని తలుచుకుని మురిసిపోతుంటారు.

సాయంత్రం ప్రేమ్ వచ్చాడు. అతని రాక ఎవరికీ ఆశ్చర్యంగా అనిపించలేదు. వస్తూనే అందర్నీ చాలా హడావుడి చేసేశాడు. "రవీ.... కృతీ! క్విక్‌గా తయారవ్వండి. మనమంతా ఎగ్జిబిషన్‌కి వెళుతున్నాం...." అన్నాడు.

వాళ్ళు ధృతికేసి చూశారు.

ఆమె కనుబొమలు ముడివడ్డాయి.

"వాట్ మేడమ్? మీకు ఆహ్వానం సరిపోలేదా?" నవ్వుతూ అడిగాడు ప్రేమ్.

"నాకు పెద్దగా ఇంట్రెస్టు లేదు. ఏం కొనుక్కోవాలని? చేతినిండా డబ్బువుంటే ప్రతి సెంటర్లోనూ యీ షాపులన్నీ వుంటాయి...." అంది విసుగ్గా.

"నేను అడిగినందుకయినా రావొచ్చుగా....?" అన్నాడు. అందులో అర్థింపులేదు.

కూతురు అంతగా బతిమాలించుకోవడం సుభద్రకీ, సీతారామయ్యకీ నచ్చలేదు. కానీ ఏం చెప్పడానికి వాళ్ళకి ధైర్యం చాలలేదు.

"పోనీ అక్కా వెళ్ళొద్దాం" అంది గునుస్తూ.

రవికి కూడా వెళ్ళాలనే వున్నట్లు అక్కవైపు ఆశగా చూశాడు.

వాళ్ళకోసమే కదా తను ఇన్నిపాట్లు పడ్తూంటే! వాళ్ళ ముఖాల్లో సంతోషం, ఆనందం చూడాలనేకదా తన తాపత్రయం. అది చేతులారా ఎలా పాడుచెయ్యడం? ప్రేమా- పాశం అనే బంధాలే ఏర్పరచుకోలేనివారు హాయిగా, స్వేచ్ఛగా కాలం గడపగలరు.

"పోనీ పిల్లలు ముచ్చటపడుతున్నారు కదమ్మా...." అన్నారు సీతారామయ్యగారు ధైర్యంచేసి.

"నాన్నగారు కూడా అడుగుతున్నారు ఇంక కాదనకూడదు...." అన్నాడు ప్రేమ్.

ధృతి తప్పేటట్లు లేదని లోపలికెళ్ళి చీర మార్చుకుని వచ్చింది. రవి, కృతీ కూడా ఉత్సాహంగా తయారయ్యారు.



బైట కారులో కూర్చుని వెయిట్ చేయసాగాడు ప్రేమ్.

"వెళ్ళొస్తానమ్మా" అని చెప్పి ధృతి మెట్లు దిగుతుండగా నవీన్ ఎదురొచ్చాడు సైకిల్ మీద.

అతను చాలా గాభరాపడుతున్నట్లు అతని ముఖం చూడగానే తెలిసిపోయిందామెకి.

"ఏమిటీ?" అడిగింది ఎదురెళ్ళి.

"అమ్మకి మళ్ళీ గుండెల్లో నెప్పొచ్చింది. తట్టుకోలేకపోతోంది. నేను డాక్టర్ దగ్గరికి వెళుతున్నాను. నువ్వు వెంటనే అమ్మ దగ్గరకు వెళ్ళు...." అని చెప్పి నిమిషం కూడా వృధా చేయకుండా అతను వెళ్ళిపోయాడు.

తమ్ముడూ, చెల్లెలూ అప్పటికే కారులో కూర్చుని వుత్సాహంగా ఆమెకోసం ఎదురుచూస్తున్నారు. మొదటిసారిగా కారెక్కిన సరదా వారి మొహాల్లో స్పష్టంగా కనపడిపోతోంది.

ధృతికి చాలా విషమ పరీక్షగా అనిపించింది. కానీ సమయం లేదు. చప్పున కారు దగ్గరకెళ్ళి "ప్రేమ్! నవీన్ వాళ్ళమ్మకి సీరియస్‌గా వుందట. నేను వెళ్ళాలి. మీరేమీ అనుకోకుండా వీళ్ళని తీసుకునివెళ్ళి వచ్చేయండి- ప్లీజ్...." అని అతను ఆ విషయం జీర్ణం చేసుకునేలోపలే పరుగులాంటి నడకతో నవీన్ ఇంటివైపు సాగిపోయింది.

• • • •

దయామణి పరిస్థితి ఏమీ బాగాలేదు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో పెట్టారు.

నవీన్ నుదురు చేత్తో రాసుకుంటూ బెంచి మీద కూర్చున్నాడు.

ధృతికి అతనికి దగ్గరగావెళ్ళి పలకరించడానికి జంకుగా వుంది. మనకి అత్యంత ఆప్తులు బాధపడుతుంటే ఓదార్చడాన్ని మించిన బాధ లేదు.

డాక్టర్ నవీన్ దగ్గరకొచ్చి చిన్నగా ఏదో అనటం, తను తలూపడము కనిపించింది. డాక్టర్ వెళ్ళిపోగానే ధృతి గబగబా అటుకేసి అడుగులేసి "ఏమంటున్నారూ?" అనడిగింది.

అతను జవాబు చెప్పలేదు. చేతిలో వున్న చీటీ గుప్పెటలో నలపసాగాడు.

అప్పుడు స్ఫురించిందామెకి సమస్యేమిటో? సూటిగా అతని కళ్ళల్లోకి చూసింది.

తన అశక్తత ఆమె పసికట్టకూడదన్నట్లు అతను తల తిప్పుకున్నాడు.

ఆమె ఆ చీటీ అతని చేతినుండి తీసుకుని బయటికి నడిచింది.

ధృతికి జీతం వచ్చి వారమే అయింది. కానీ ఆమె దగ్గర ఏమీ వుంచుకోలేదు. మొత్తం కలిపి ఓ వంద రూపాయలు వుండవచ్చు. తండ్రి ఏవో చిన్న చిన్న బాకీలు తీర్చేశానని చెప్పాడు. ఏం చేయాలా? అనే ప్రశ్న ఆమె మెదడుని తొలిచేయసాగింది. కానీ ఏదో చేయాలి. ఎన్నోసార్లు ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో తనని ఆదుకున్న మనిషికి ఒక్కసారి తను సాయపడగలిగితే ఎంత బావుంటుందీ? ఆమె తన ఆలోచనలలోనే ఇంట్లో కాలుపెట్టింది. అక్కడి పరిస్థితులు పట్టించుకునే స్థితిలో ఆమె లేదు.

"అయిందా సేవ?" కాస్త హేళనగా అడిగింది సుభద్ర.

తక్కున తలెత్తి చూసింది ధృతి.

ఆ కళ్ళల్లోని తీక్షణత భరించలేనట్లు సుభద్ర చూపులు తిప్పుకుంది.

"అక్కా! నువ్వు రాలేదని ఆయన నిరుత్సాహపడ్డారు. ఏమీ చూడలేదు. త్వరగా వచ్చేశాము" చెప్పాడు రవి.

ధృతి విసుగ్గా చూసింది. ఆమె మనసులో ఏం చేసి నవీన్‌కి డబ్బు సమకూర్చాలా? అనే ప్రశ్న గింగురుమంటోంది. ధర్మానందరావుగారిని అడుగుదామంటే మరీ జీతంవచ్చి వారమే అయింది. అసహ్యంగా వుంటుందేమో?

"అమ్మా! ఇంట్లో డబ్బు ఏమైనా వుందా?" అడిగింది తల్లిని.

"ఏభయ్ రూపాయలున్నాయి. కూరలకని వుంచాను. నువ్విచ్చినవి ఇచ్చినట్లే పంచేసారందరికీ మీ నాన్న" కూతురు తనని లెక్కలడుగుతోందని భావించి చెప్పింది సుభద్ర.

"అక్కా! నీకోసం ఇది కొన్నారు...." అంటూ ఓ బాక్సు తెచ్చి అందించింది కృతి.

అన్యమనస్కంగానే అందుకుని తెరిచింది ధృతి.



అందులో మెరుస్తున్న గోల్డ్‌చైన్‌తో 'రోలెక్స్ వాచ్' స్లిప్‌లో 'ప్రేమ్' అని వ్రాసి వుంది.

ఆమె కళ్ళు పెద్దగాచేసి తన చేతిలో వున్న వాచీని చూసింది. ఆ వాచీలో ఆమెకి నవీన్ కనిపించాడు.

"అవసరం మనది. ఆ షావుకారుది కాదు. అందుకే అమ్మేశాను" అంటూ ఎంత తేలిగ్గా అన్నాడూ! ఆలోచిస్తూ కూర్చోవడానికి వ్యవధి లేదు.

ఆ వాచీని పట్టుకుని వెళ్ళిపోతున్న కూతుర్ని "ఎక్కడికి?" అని అడిగే ధైర్యంలేక చూస్తుండిపోయింది సుభద్ర.

ఒక సమస్య పరిష్కరించుకుంటూ వుంటే మరో సమస్య ఉత్పన్నమవ్వచ్చు. ఫరవాలేదు! దానికీ తప్పకుండా పరిష్కారం వుండే వుంటుంది.

* * * *

"ప్రమాదం గడిచింది. ఇంక ఫర్వాలేదన్నారు డాక్టర్. నువ్వింటికి వెళ్ళి స్నానంచేసి, ఫోంచేసిరా!" అంది ధృతి నవీన్‌తో.

నవీన్ ఆమె కళ్ళలోకి సూటిగా చూశాడు. ఆ తర్వాత నెమ్మదిగా "ధృతి! డబ్బెక్కడిదీ?" అనడిగాడు.

ఆమె నవ్వి "ధనం నీరులాగా నిత్యం ప్రవహిస్తూ వుండాలి. ఒకే చోట వుంటే కంపొస్తుంది. అందుకే అప్పుడప్పుడూ తమాషాగా పారుతూ మన చేతుల్లోకి వస్తుంది. అవసరమైనప్పుడు తిరస్కరించకుండా వాడేసుకోవాలి" అంది.

"అప్పు చేశావా?" సీరియస్‌గా అడిగాడు.

"అలాంటిదే."

"అప్పు ఒకసారి జీవితంలోకి ప్రవేశిస్తే తిష్ట వేసుకుని కూర్చునే అతిథి. అసలు యజమానికన్నా అప్పులవాడికే ఎక్కువ భయపడాలి. ఎందుకంటే, యజమానికి మన శరీరంమీదే హక్కు. కానీ అప్పిచ్చిన వాడికి మన గౌరవం మీద కూడా హక్కుంటుంది" అన్నాడు.

ఆమె మొహంలో నవ్వు యిగిరిపోయింది.

* * * *

మరునాడు ప్రేమ్ కనిపించగానే ఆమెకి అతనితో వాచీ సంగతి

ఎలా ప్రస్తావించాలో అర్థంకాలేదు. అలాగనిచెప్పి దాచటం యిష్టంలేకపోయింది.

"నిన్న మీరు నన్ను డిసప్పాయింట్ చేశారు" అన్నాడు ప్రేమ్ బుంగమూతి పెట్టి.

ఆ నిమిషంలో అతను ఆమె కళ్ళకి చాలా చిన్నపిల్లవాడిలా కనిపించాడు. "సారీ! ఏం చేయనూ? నవీన్ తల్లికి చాలా ప్రమాదంగా వుంటేనూ...." అంది.

అతను మౌనంగా అయిపోయాడు.

ధృతి నెమ్మదిగా "ప్రేమ్! నేను మీకు చాలా కృతజ్ఞురాలినయిపోయాను" అంది.

అతను ఓ నిమిషంపాటు మెరిసే కళ్ళతో ఆమెవైపు చూశాడు. ఆ తరువాత ఏదో అర్థమయినట్లు అతని పెదవులమీదకి చిరునవ్వు చేరింది.

"బావుందా?" అడిగాడు చూపులతో ఆమె ముంజేతిని వెదుకుతూ.

"బాగా వుపయోగపడింది" చెప్పింది.

"టైమందరికీ వుపయోగమే."

"కానీ అది సరిగ్గా టైంకి వుపయోగపడింది "

అర్థంకానట్లు చూశాడు.

"మీరు ఇచ్చిన కానుక ఒక ప్రాణాన్ని కాపాడింది."

"అంటే?"

"ప్రేమ్! మీరు కొన్న వాచీ అమ్మేయాల్సొచ్చింది."

"ధృతీ!" అతను ఎర్రబడిన మొహంతో గట్టిగా అన్నాడు.

ఆమె ఈ పరిస్థితి ముందే వూహించడం వలన పెద్దగా కంగారుపడలేదు. "మీకు కోపం రావడం సహజమే! కానీ ఒక ప్రాణాన్ని నిలబెట్టడం కోసం నాకంతకంటే గత్యంతరం లేకపోయింది. నవీన్ వాళ్ళమ్మగారికి చాలా ప్రమాదం ముంచుకొస్తే...."

"శహభాష్! నీ స్నేహం యొక్క గొప్పతనం నిరూపించుకోవడానికి నా స్నేహం అమ్మేశావన్నమాట."

"అపార్థం చేసుకోవద్దు! నేను ఆ పని చేయడం వలన మన స్నేహం మరింత గట్టిపడిందని అనుకుంటున్నాను. ఎందుకంటే ఆ సమ



యంలో నా మనసులో ఒక మనిషి ప్రాణం ఎలా కాపాడాలా అనే తపన తప్ప, మరో ఆలోచన లేదు కాబట్టి. మీరు అర్థం చేసుకుంటే మాత్రం సంతోషిస్తాను."

ప్రేమ్ కాస్త మెత్తబడి "ఇట్సాల్‌రైట్" అన్నాడు.

"థాంక్యూ!" మనస్ఫూర్తిగా చెప్పిందామె.

అతను అక్కడనుండి ఏదో పని వున్నట్లుగా లేచి వెళ్ళిపోయాడు.

ధృతికి నవీన్ గుర్తొచ్చాడు. ప్రేమ్ ఇచ్చిన వాచీ తను అమ్మేసిందని తెలిస్తే ఏం అనేవాడో! ప్రతి విషయాన్ని లోతుగా ఆలోచించే విశ్లేషిస్తాడు. సహాయాలు చేసే స్నేహితులున్నవాళ్ళు అదృష్టవంతులు! అసలు సహాయాలు పొందే అవసరమే లేనివాళ్ళు మరీ అదృష్టవంతులు! అంటాదేమో. నిజమైన స్నేహం దుఃఖాన్ని భాగిస్తుందీ, ఆనందాన్ని హెచ్చిస్తుందీ ...అని ఎక్కడో చదివిన గుర్తు. నవీన్‌తో తన స్నేహం....చాలా గాఢమైనది. లేకపోతే అసలు ప్రేమ్ ఇచ్చిన బహుమతి తను తీసుకునేదే కాదు. ఇష్టమైనవాళ్ళ కోసం ఏదైనా, ఎలాగైనా చెయ్యాలని అనిపించడమేగా ప్రేమలంటే! ఆమెకి లీలతో జరిగిన సంభాషణ గుర్తొచ్చింది. ప్రేమిస్తే వాళ్ళకోసం ఏదైనా చెయ్యడానికి సిద్ధం అయిపోడమేనా?" అన్న ప్రశ్నకి జవాబు దొరికినట్లయింది.

• • • •

ధృతి ఆరోజు ఉదయమే లేచి త్వరత్వరగా పనులు ప్రారంభించింది. ఆరోజు కనీసం ఓ గంట ముందు బయల్దేరి నవీన్‌ని కలిసి అక్కడినుండి ఆఫీసుకి వెళ్ళాలని ఆమె ఆలోచన. ఆ రోజతడి పుట్టినరోజు. నవీన్‌కి యిష్టమని దయామణి ఎప్పుడూ మైసూర్‌పాక్ చేస్తుంది. 'ఆంటీ ఈసారి బహుశా చేసి వుండదు. ఒంట్లో బాలేదుగా' అన్న వూహ రావడం ఆలస్యం, మైసూర్‌పాక్ చెయ్యడం మొదలెట్టింది.

ప్లేట్లో పాకంపోసి ముక్కలు కోస్తుండగా తలుపు చప్పుడైంది. అదలాగే వదిలి బయటికి వెళ్ళి చూసింది. సుబ్బరాజు నిలబడి వున్నాడు.

"మిమ్మల్ని అయ్యగారు వెంటనే రమ్మన్నారండి!" అన్నాడు.

"అలాగే! వద" అంటూ లోపలికొచ్చింది. మిగతా పని పూర్తిచేసి ముక్కలు టిఫిన్ బాక్సులో సర్దుతుండగా నాలుగు ముక్కలు తీసుకెళ్ళి

ఆయనకి ఇవ్వాలన్న ఆలోచన కలిగింది. వెంటనే చిన్న గిన్నెలో నాల
ముక్కలు పెట్టుకొని ధర్మానందరావుగారింటికి బయల్దేరిందామె.

హాల్లో కూర్చుని పేపరు చదువుకుంటున్న ఆయన ఆరోజు చా
హుషారుగా, ఉత్సాహంగా కనిపించారు. తలంటు పోసుకున్నట్లున్నా
తెల్లని జుట్టు పట్టుకుచ్చులా గాలికి ఎగురుతోంది. తెల్లని లాల్చీ దోవతి
ప్రశాంతంగా, హుందాగా వున్నారు.

"హల్లో....గుడ్‌మార్నింగ్!" అన్నారు నవ్వుతూ.

"గుడ్‌మార్నింగ్ సర్" అంటూ ధృతి తనతో తెచ్చిన స్వీ
ఆయన ముందు పెట్టింది.

"ఇంత పొద్దుటే స్వీట్ తెచ్చావు, ఏమిటి విశేషం?" అన్నారు తీ
కుని నోట్లో వేసుకుంటూ.

"ఈరోజు నాకు చాలా ఇష్టమైన వ్యక్తి పుట్టినరోజు" అంది.

ఆయన వింటున్నవాడల్లా ఆగిపోయి ధృతివైపు ఆశ్చర్యం
చూశారు. అంతలోనే సర్దుకుని "అతనూలేక ఆమే చాలా అదృష్టవంతు
వాడిమీద అభిమానమంతా రంగరించి చేసినట్లున్నావు. చాలా బావుం
అన్నారు.

సుబ్బరాజు కాఫీ తీసుకొచ్చి ఇద్దరికీ ఇచ్చాడు. కాఫీ తాగగానే తన
ఓ గంట పర్మిషన్ కావాలని అడుగుదామనుకుందామె.

ఇంతలో "ధృతీ! నువ్వు నాతో ఇవాళ ఒకచోటికి రావాలి....ప
నిమిషాల్లో బయల్దేరుదాం" అన్నారు.

ధృతి నోరు తెరిచి ఏదో చెప్పబోయేలోగా...."సరిగ్గా పది ని
షాల్లో! ఒక్క నిమిషం కూడా ఆలస్యం కాకూడదు" అన్నారు.

ఇంక ఏం చెప్పడానికి ధైర్యంలేక తలాడించి వెనుతిరిగి వ
సింది. కొంతమంది స్వరంలో అధికారపూరితమైన ఆప్యాయత ఎల్లప్పుడు
ధ్వనిస్తూ వుంటుంది. ఆ స్వరానికి ఎదురుచెప్పలేకపోవడం అశక్తత
కాదు. ఆయనని అంతరాంతరాల్లో గౌరవించబట్టే ఆ నిమిషంలో ఎదు
చెప్పలేకపోయింది. నిరంతరం కష్టపడుతూ ప్రతి పనీ క్రమబద్ధంగా చేస్తు
తప్పు చేసిన వాళ్ళని దండిస్తూ అవసరమైనప్పుడు వారి బాగోగులు ప్ర
వుగా అడిగి తెలుసుకుంటూ తనదంటూ ఒక ప్రత్యేకత నిలబెట్టుకు



రాయన ఆమె దృష్టిలో.

ధృతి వచ్చేసరికి ఆయన తోటలో నిలబడి మాలిచేత గులాబీలు
కోయించి బుట్టలో వేయిస్తున్నారు. ఆమె పసుపురంగు నేత చీరలో రావ
డము చూసి ఓ పసుపు గులాబీ తీసి అందించారు.

ఆమె అందుకుని "థాంక్స్" చెప్పి తలలో పెట్టుకుంది.

"ఈరోజు నువ్వు చాలా అందంగా కనిపిస్తున్నావు" అన్నారు
నవ్వుతూ.

ధృతి నవ్వేసింది. ఆమెకి ఎక్కడో చదివిన వాక్యాలు గుర్తొ
చ్చాయి.

"ఏభై ఏళ్ళంటే యవ్వనానికి ముసలివయసూ, ముసలితనానికి
పడుచు వయసూ" అని.

కారు ఒక విశాలమైన ఆవరణలోకి ప్రవేశించింది. తన ఆలోచన
లలో తనుండి ఆమె ఎంత దూరం వచ్చిందో, ఎక్కడకు వచ్చిందో గమ
నించలేదు.

ఆయన "దిగు" అని తను దిగి గబగబా నడవసాగారు. వెనకగా
డ్రైవర్ పువ్వుల బుట్టా, పెద్ద ప్యాకెట్టూ తీసుకుని నడవసాగాడు.

ఎక్కడ చూసినా తల వంచుకుని తమ పని ఏదో తాము చూసు
కుంటున్న వృద్ధులు కనిపించారు. కొందరు అతిశ్రద్ధగా గడ్డి, కలుపు
మొక్కలూ పీకిపారేస్తున్నారు. ఇంకొందరు 'క్లీనింగ్ మెషిన్'తో వరండా
అంతా శుభ్రం చేస్తున్నారు. మరికొందరు ఏవో కుడుతూ, వైర్లు అల్లుతూ
చాలా బిజీగా కనిపించారు. అంతమంది వృద్ధుల్ని ఒకేచోట చూడటం
ఆమెకి చాలా వింతగా అనిపించింది. తలతిప్పి ధర్మానందరావుగారివైపు
చూసింది.

ఆయన నవ్వుతూ "చూశావా! యవ్వనమంతా ఒకేచోట పోగుపడ్డ
ట్లుగా వుందికదూ?" అన్నారు.

ధృతి కళ్ళు విప్పార్చి ఆయనకేసి చూస్తూ వుండగా—

"అవును! యవ్వనమంటే యిదే! యవ్వనమంటే ఉత్సాహం!
యవ్వనమంటే ఆత్మవిశ్వాసం! యవ్వనమంటే రేపటి భవిష్యత్తుకి ఈరోజు
పునాది వేసుకోవడం! యవ్వనమంటే సోమరితనం లేకుండా శ్రమపడటం!

కాదంటావా మైడియర్ యంగ్ గర్ల్?" అన్నారు.

ఆమె చిరునవ్వుతో తల వూపింది.

ఇంతలో ఒక నడివయసు వ్యక్తి హడావిడిపడ్తూ వచ్చి "రండి... రండి....డాక్టరుగారు వచ్చి మీకోసమే ఎదురుచూస్తున్నారు" అన్నాడు.

ఆయన ధృతిని చూపిస్తూ "ధృతి, నా పర్సనల్ అసిస్టెంట్" అన్నారు.

అతను నమస్కరించి ఇద్దర్నీ లోపలికి తీసుకెళ్ళాడు. అక్క ఒకాయన స్టెతస్కోప్‌తో కొంతమందిని పరీక్షిస్తూ ఏవో చెపుతున్నారు. వీళ్ళని చూడగానే "ఆనందూ! మిశ్రాకి ఆపరేషన్ వెంటనే చేసెయ్యా అన్నారు దగ్గరకొస్తూ.

"ఏర్పాట్లు చేయించు" అన్నాడు ధర్మానందరావు.

"ఆ కొడుకుకి ఉత్తరం రాయించాను...." అని డాక్టరుగారు అంట వుండగా-

వెనకనించి ఓ వృద్ధుడు "అక్కర్లేదు. మీరు ఎవరికీ అనవసరం ఉత్తరాలు రాయించవద్దు. అసలు నాకాపరేషన్ అవసరంలేదు అంటుం వినరేంటి?" అన్నాడు ఆయాసపడుతూ.

ధర్మానందరావు అటువైపు నడిచి "మిశ్రా! ఆవేశపడకు. ఆ రేషన్ చేసేముందు అయినవాళ్ళ అంగీకారం తీసుకురావాలి. అందుకే ఉ రము రాయించడం. ఆపరేషన్ చెయ్యనంత మాత్రాన నువ్వు వెంట చచ్చిపోవు. బతికినన్నాళ్ళూ కష్టపడుతూ,చూసేవాళ్ళనికూడా కష్టపెడుతూ బతుకుతావు" అన్నారు.

ఆ తర్కానికి తల వంచినట్లు అతను మరి మాట్లాడలేదు. మరో ముసలావిడ వచ్చి ధర్మానందరావుగారికి నమస్కరించి "బాబుగారి చూడటం కోసం దేవుడు మళ్ళీ కళ్ళిచ్చాడు" అంది.

ఆయన చిరునవ్వుతో "ఆపరేషనయ్యాక కళ్ళు బాగా కనిపి న్నాయా బాబమ్మా?" అన్నారు.

ఆమె ఆనందంగా తల నిలువునా వూపింది. ఆయన చాలాసే డాక్టరుగారితో కలిసి ఒక్కొక్కళ్ళ దగ్గరకే వెళ్ళి పలకరిస్తూ, యో క్షేమాలు విచారిస్తూ గడిపారు. డాక్టరుగారి పేరు 'రంగన్' అనుకుంట



ఆయన 'రంగన్' అంటూ మాటిమాటికీ పిలుస్తూ భుజంమీద చెయ్యివేసి ఏదో మాట్లాడుతున్నారు.

ధృతి ఆయననే గమనిస్తూ కూర్చుంది. ప్రతివారి మొహాల్లో ఆయనని చూడగానే ఎంతో అభిమానం, ఆప్యాయతా! ఎవరంటారు ఈ మనిషి ఒంటరివాడని! తన వాళ్ళమీద ప్రేమ చూపించడం గొప్పకాదు. తనకేమీ కానివారిమీద చూపించటమే గొప్ప! ఏమిటీ విశ్వజనీయమైన కారుణ్యం! "మెటీరియలిజం జలతారు ముసుగు, మీ మానవత్వపు వెలుగుల్ని దాచలేకపోతోంది" అనుకుంది. ఆమెకి తెలియకుండానే ఆమెకి కంటనీరు తిరిగింది. మనసుకి ఆనందం కలిగినా, బాధ కలిగినా వ్యక్తీకరించేవి కళ్ళేగా!

తమతో కూడా తెచ్చిన స్వీట్లూ, పువ్వులూ అందరికీ పంచే డ్యూటీ ధృతికి అప్పగించారు. తనకంటే ఎంతో పెద్దవాళ్ళయిన వాళ్ళు 'క్యూ'లో ఒక్కొక్కరే వచ్చి తన చేతిలోంచి స్వీట్లు తీసుకుని, బుగ్గలు పుణికీ, ఆశీర్వదించీ, చేతిమీద ముద్దుపెట్టి వెళుతుంటే ఆమెకి అనిర్వచనీయమైన అనుభూతి కలిగింది. అంతటి దివ్యానుభూతిని కలిగించిన ఆయనకు నేను చాలా ఋణపడిపోయాను అనుకుంది. ఆయనలో చూసి నేర్చుకోవలసింది ఎంతో వుంది అనుకుంది.

ఒక వృద్ధుడు ఎంతో ఓర్పుగా పలక మీద అక్షరాలు దిద్దుకుంటున్నాడు. ధృతి అతనిని ముచ్చటగా చూస్తూ దగ్గరకెళ్ళి నిలబడింది. ఇది చూసి ప్రక్కనే వున్న మరో వృద్ధుడు.... "చూడమ్మా! ఇప్పుడు చదువు నేర్చుకుని ఎవరికో ఉత్తరం రాయాలంట" నవ్వుతూ అన్నాడు.

దానికి అతనికి కోపం వచ్చినట్టుంది. కనుబొమలు చిట్లించి "అవును తప్పేముందీ? నువ్వు చెప్పమ్మా! ఇప్పుడు నాకు చదువు రాదా? అలా అని ఎక్కడన్నా వుందా?" అన్నాడు.

"లేదు విశ్వనాథం! అలా అని ఎక్కడా రాసి లేదు. ఏ పనైనా ఏ వయసులోనయినా ఆరంభించవచ్చు. కావలసిందల్లా 'ఆ పనిమీద అభిలాష మాత్రమే" అంటూ ధర్మానందరావుగారు వచ్చారు.

ఆయన్ని చూడగానే అతడు లేచి నిలబడి "మా లిటీకీ...."

"ఓ! తప్పకుండా. 'హెన్రీస్టైల్ మెన్' అనే వ్యక్తి తన అరవయ్యో ఏట సైన్సు అభ్యసించడం మొదలుపెట్టి పెద్ద శాస్త్రజ్ఞుడయ్యాడు. 'స్కాట్

తన నలభయ్యో ఏట సారస్వతం చదవటం మొదలుపెట్టాడుట. ఏదయి నేర్చుకోడానికి ప్రత్యేకమైన వయసంటూ లేదు" అని చెప్పినప్పు "లిజీ చాలా అందమైందనుకుంటాను" అన్నారు కన్నుగీటుతూ.

ఆ అరవై ఏళ్ళ వృద్ధుడు వెంటనే సిగ్గుపడుతూ "ఆ మాట నె దిగా అంటారా? చాలా అందమైంది" అని, అంతలోనే దిగులుపడు "ఆ మధ్య ఉత్తరం రాసింది కంటిచూపు ఆనడంలేదు. అద్దాలు మార్చు మంటే తన కొడుకులూ, కూతుళ్ళు పట్టించుకోవడం లేదని. పెళ్ళి పె కులు లేని నేనే తనకంటే చాలా ఆనందంగా వున్నాననిపిస్తుంది గ గారూ!" అన్నాడు కళ్ళు తుడుచుకుని.

ధర్మానందరావుగారు ఓదార్పుగా అతని భుజంమీద చెయ వేశారు.

భోజనాల సమయం అయినట్లుంది. గంటకొట్టారు. అందరితోబా క్రింద కూర్చుని, తన పక్కనే ధృతిని కూర్చోమని ఆయన సైగచేశా అలా వారితో కలిసి సరదాగా కబుర్లు చెప్తున్న ఆయన్ని చూస్తుం 'మనుషులందరూ ఒకేలాగ ప్రవర్తిస్తుంటారు, స్పందిస్తుంటారు. గొప్పవాళ్ళు మాత్రం తమ ప్రవర్తనద్వారా స్పందనని చూపెట్ట కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే బాహాటంగా చూపెడతారు' అ కుంది. తమ భోజనాలు అయ్యాక ఆయన స్వయంగా కొందరికి వడ్డించా సమయం ఎలా గడిచిపోయిందో అంతుచిక్కలేదు. సాయంత్రం నాల తుండగా ఆయన బయల్దేరారు. అందరూ కారు వరకూ సాగనంప కొందరు గుసగుసగా "ఆ అమ్మాయి ఎవరూ? ఎప్పుడూ ఎవర్నీ వెం బెట్టుకుని రాలేదే" అనడం, మరికొందరు లోగొంతుకతో "చాలా వాళ్ళమ్మాయి అయి వుంటుంది" అనడం వినిపించి చాలా గర్వంతో కూ ఆనందాన్ని అనుభవించింది ధృతి.

"లింగమూర్తీ! ఏమైనా అవసరం అయితే నాకు కబురుచేయి" ఆయన ఆశ్రమం పెద్ద దగ్గర వీడ్కోలు తీసుకున్నారు.

"అలాగేనండీ! మీరు ఇలాగే ఏటేటా జన్మదినోత్సవాలు చేసు లని, ఎంతోమందికి నూతన జీవితాలు అందించాలని మా ఆశ్రమం వా అందరూ కూడా ప్రతిరోజూ భగవంతుడ్ని కోరుకుంటారు" అ



తను.

ధృతి కార్లో కూర్చోబోతూ ఆ మాటలు విని చటుక్కున తలతిప్పి ఆయనవైపు చూసింది.

"నేను చేస్తుందేముందయ్యా! పుట్టిన ప్రతివాళ్ళు ఖాళీగా కూర్చోకుండా ఏదో చేయాలి కదా, అదేదో నలుగురికీ పనికొచ్చేది చేస్తే మంచిది అని నా వుద్దేశ్యం" అంటూ ఆయన కార్లోకి ఎక్కారు.

కారు 'ఆనందాశ్రమం' గేటులోంచి రోడ్డుమీదకి వచ్చాక "మీ పుట్టినరోజని నాకు ఇంతవరకూ తెలియదు. కొంత ఆలస్యమైనా పుట్టిన రోజు శుభాకాంక్షలు అందుకోండి" అంది ధృతి.

"ప్రొద్దుటే నాకు గుడ్‌మార్నింగ్ చెప్తూ నోరు తీపిచేశావు. అంతకంటే ఏం కావాలి. నాకీ రోజు చాలా ఆనందంగా అనిపించింది. జీవితంలో చాలా రోజుల తర్వాత ఇలాంటి అనుభూతి కలిగింది" అన్నారు ఆమె వైపు చూడకుండా విండోలోంచి చూస్తూ. "అంతలోకే పుట్టినరోజు పండుగ చేసుకొనే అంత గొప్ప విషయం అని నేను అనుకోవడంలేదు" అన్నారు.

నిరాడంబరంకన్నా గొప్పది లేదు. గొప్ప ఎప్పుడూ నిరాడంబరంగానే వుంటుంది అనిపించింది ఆమెకి.

"ప్రతిదీ నాకేం అవసరం? దీనివల్ల నాకేమిటి లాభం అని ఆలోచిస్తుంటారు. కానీ, చూశారా మీలో ఎంత ఆత్మీయతాభిమానాలు దాగున్నాయో. ఇందాక వాళ్ళతో మీరు మాట్లాడుతున్నప్పుడు మీరు ఎంత తృప్తినీ, ఆనందాన్ని పొందారో నేను గమనించాను. నిస్వార్థంగా వారి అవసరాలు తీరుస్తూ మీరు పొందే ఆనందాన్ని ఎలా నిర్వచిస్తారు? ఆత్మీయతలూ, అపేక్షలూ అనేవి అర్థంలేని పదాలని మీ ఉద్దేశ్యం కదా!" అంది.

ఆయన వెంటనే తలతిప్పి ఆమెని చూస్తూ "ఆత్మీయతలూ, అపేక్షలూ....నమ్ముతాను కానీ అసలు నేను బంధుత్వాలనే నమ్మను. ఇందాక చూశావుగా? ఆ మిత్రా కొడుకు పెద్ద బిజినెస్‌మెన్, చాలా ధనవంతుడు. కానీ తండ్రి ముసలితనంలో హృద్రోగంతో మంచానపడితే వదిలించేసుకున్నాడు. గోవిందానికి ఆరుగురు పిల్లలు. ముగ్గురు కొడుకులూ పెద్ద పెద్ద

హోదాల్లోనే వున్నారు. ఆ వృద్ధ రోగి ఇంట్లో వుంటే 'న్యూసెన్స్' అ
తరిమేశారు. ఇలా ఎందరో! తమ జీవితమంతా కష్టపడి భార్యా, పిల్ల
పోషించి, వృద్ధిలోకి తెస్తే, చివరికి వాళ్ళు వాళ్ళని రోడ్లపాలు చేస్తే
అటువంటి దిక్కులేని నిర్భాగ్యుల్ని చూశాక కూడా ఇంకా ఈ కుటు
వ్యవస్థనీ, అనుబంధాల్ని నమ్మమంటావా?" అడిగారు తీవ్రంగా.

ఆమె తనకి తెలియని సరికొత్త విషయాల్ని వింటున్నట్లు ఆ
ర్యంగా వింటోంది.

"నిస్వార్థంగా నేను సేవ చేస్తున్నానన్నావు. అది శుద్ధ తప్పు
నేను అలా ఏం చేయడంలేదు. ప్రతి పనీ నాకు ఆనందం ఇచ్చేదే చే
న్నాను. అది నిస్వార్థం ఎలా అవుతుంది? పైపెచ్చు నేనూ దిక్కు, 
ణము లేనివాడ్ని. నేను చేరవలసిందీ అటువంటి గూటికే, అందుకే గు
పటిష్టం చేసుకుంటున్నాను" అన్నారు అదోలా నవ్వుతూ.

ఆయన వాదన నిజమే కావచ్చు. కానీ పూర్తిగా ఆయన 'అనా
వాది' అంటే ఆమె మనసు ఒప్పుకోలేదు.

ఆమె ఆలోచనలని ఆటంకపరుస్తూ "ప్రొద్దుటే ఎవరో సీక్రె
వ్యక్తి పుట్టినరోజన్నావు" అన్నారు.

ధృతికి ఒక్కసారిగా నవీన్ గుర్తుకొచ్చాడు. ఎంత ఆశ్చర్యం! 
విషయమే మరిచిపోయింది ఇంతసేపూ.

"ఈ రోజు నవీన్ పుట్టినరోజు. అతనికి శుభాకాంక్షలు తెలియచే
దానికి వెళ్దామనుకున్నాను ప్రొద్దున" అంది.

"ఇప్పటికైనా మించిపోలేదు కదా! కారు ఎక్కడ ఆపమంటా
డ్రైవర్‌తో చెప్పు" అన్నారు.

ఆమె ఉత్సాహంగా ముందుకి వంగి డ్రైవర్‌తో తమ ఇంటివైపు
వెళ్ళేచోట కారు ఆపమని గుర్తులు చెప్పసాగింది. ఆమె ఆయన
తిరిగేసరికి, ఆయన వెనక్కి వాలి తననే నిశితంగా పరిశీలించడం గమని
కాస్త ఇబ్బందిగా ఫీలయింది.

ధృతి వెళ్ళేసరికి నవీన్ ఇంటిదగ్గర లేడు. దయామణి స
రించి, త్వరత్వరగా నడుచుకుంటూ అతను పనిచేసే 'గ్యారేజ్' 
కెళ్ళింది.



"నవీన్ వున్నాడా?" అడిగింది ఓ కుర్రాడ్ని.

"ఆ! నవీనన్నా ఎవరో వచ్చిన్రు!" అని కేకవేసి వాడి పనిమీద వాడు వెళ్ళిపోయాడు. వాడు చూసి మాట్లాడినవైపు కదిలింది ఆమె. కారు క్రిందనుండి రెండు కాళ్ళు కనిపించాయి బయటికి.

"నవీన్!" అని పిలిచింది.

"హలో! షేక్‌హాండ్ బదులు షేక్‌లెగ్" అన్నాడు పాదాలు అటూ ఇటూ కదుపుతూ.

"చాల్లే బయటికిరా! ఏదీ పుట్టినరోజు బుజ్జిబాబు అవతారం చూడనీ" అంది నవ్వుతూ.

అతను నెమ్మదిగా వీపుతో దేకుతూ వచ్చి లేచి నిలబడ్డాడు. మొహమంతా ఆయిల్ మరకలూ, నల్లని బట్టలూ, జుట్టంతా దుమ్ము కొట్టుకొని పోయి వున్నాడు.

ఆమె అతన్ని తీవ్రంగా చూసింది.

"ఇవాళ బర్త్‌డే అని గుర్తుందా?" అడిగింది.

"ఆఁ అందుకేగా ఈ పాట్లన్నీ, ఆ పుట్టడమేదో గొప్ప పనిగా పని కట్టుకొని వచ్చి మరీ చెప్తున్నావు" అన్నాడు విసుగ్గా.

"సర్లే! నీతో ఇదెప్పుడూ వున్నదేగానీ ముందు ఇంటికి పద.... స్నానంచేసి భోజనం చెయ్యి! మీ అమ్మ ఎదురుచూస్తోంది" అంది.

"ఆ తర్వాత?" అడిగాడు.

"సినిమాకెళదామా?" అడిగింది.

"నవీనన్నా!" అంటూ ఇందాకటబ్బాయి పరుగెత్తుకొచ్చాడు. ఇన్సాల్‌కి ఏక్సిడెంటయింది. ఆటో టర్నోవరయింది" అన్నాడు వగరుస్తూ.

"ఎక్కడ? ముందు పద" అంటూ హడావుడిగా పరిగెడ్తూ ధృతి ధిఃఅంతట్టి చెప్పాడు. "ఎవడికో డబ్బులిచ్చి కుర్చీలో కూర్చుని ఏం చూస్తారూ అని దేవుడు అనునిత్యం కొత్త కొత్త సినిమాలు ఆడిస్తూనే వుంటాడు. నేనది చూసుకుని వస్తా. నువ్వు ఇంటికెళ్ళు" ఇవి నాకు చాలా మామూలే అన్నట్లుందతని స్వరం.

ఒకేరోజు పుట్టిన మనుషులు ఒకే రకంగా ఆలోచిస్తారేమో. అటు

వంటి 'ఇద్దరు' వ్యక్తులు తన జీవితంలో ప్రముఖపాత్ర వహించ యాదృచ్ఛికం అనుకుంది ధృతి.

• • • •

ప్రేమ్ ఏదో పనిమీద వైజాగ్ వెళ్ళాడు. అతనులేని లోటు కొ చ్చినట్లు కనిపిస్తోంది

"బాబుగారికి ప్రేమ్ బాబు వుంటే బాగా పొద్దుపోయేది. లేకపో ఎంతసేపూ ఆ ఆఫీస్ పనులే. అర్ధరాత్రిదాకా ఏవో లెక్కలవీ చూసుకు నిద్రమాత్రలేసుకుని పడుకుంటారు, ఈ రోజు ఇప్పటిదాకా లేవలేదు" అన్నాడు సుబ్బరాజు ధృతితో.

"అరె! తొమ్మిదయిపోయింది ఇంకా లేవలేదా?" అడిగింది కంగారుగా.

'లేదు' అన్నట్లు పెదవి విరిచి అతను వెళ్ళిపోయాడు.

ఆఫీస్‌కి తయారవుతోందే కానీ ఆమె కళ్ళు ఆత్రంగా అయన కోసం కిటికీలోంచి చూస్తూనే వున్నాయి. టైమయిపోతోంది కానీ ఆయ జాడలేదు. ఇంక వుండబట్టలేక ఆమె ఆయన ఇంటివైపు నడిచింది.

"సుబ్బరాజూ!" పిలిచింది.

సుబ్బరాజు ఎక్కడా కనిపించలేదు. నెమ్మదిగా లోపలికి నడిచిం వంటింట్లో కూడా సుబ్బరాజు కనిపించలేదు. గది ముందునుంచి నడిచొ వుండగా ధర్మానందరావుగారు గదిలో మంచంమీద పడుకుని కనిపించా ఒక్క నిమిషం అక్కడ నిలబడి చూసి వెళ్ళిపోదామా అనుకుంటుం "దాహం" అని వినిపించింది. ఆమె వెనక్కి తిరిగింది. మళ్ళీ "దాహ అన్నారు కళ్ళు మూసుకునే. గబగబా నడిచి పక్కనే వున్న జగ్‌లోను నీళ్ళు వంచి గ్లాసులో పోసి అందించింది.

ఆయన కళ్ళు మూసుకునే నోరు తెరిచారు. కొద్దికొద్దిగా నీరు నో పోస్తుండగా ఆయన శరీరం వేడిగా తగిలింది ఆమె చేతికి.

"చాలు సుబ్బరాజూ! ఫ్యాను ఆపెయ్యి" అన్నారు నీరసంగా వ వడుకుంటూ.

ధృతి ఫ్యాను ఆపుచేసి నిండుగా రగ్గు కప్పింది. ముందు గదిలో వచ్చేసరికి సుబ్బరాజు డాక్టర్ని వెంటబెట్టుకొని వస్తూ కనిపించాడు.



"అమ్మాయిగారూ! వచ్చారా? మీకు అప్పజెప్పి రావాల్సిందని తెగ బాధపడిపోయాననుకోండి" అన్నాడు.

ధృతి మళ్ళీ లోపలికి నడిచింది.

డాక్టరుగారు పరీక్షచేసి "గంటగంటకీ టెంపరేచర్ నోట్ చేయండి. ఈ మందులు తెప్పించి వాడండి. అవసరమైతే ఫోను చేయండి" అని చెప్పి వెళ్ళిపోయాడు.

సుబ్బరాజూ! హార్లిక్స్ కలుపుకురా" అని చెప్పి ధృతి ఆయన పక్కనే కూర్చుండిపోయింది.

ఆ ముందురోజే ఆయన చురుకుతనాన్నీ, ఉత్సాహాన్నీ మెచ్చు కున్నందుకు దిష్టి కొట్టిందేమోననిపించిందామెకు. ఆయన ఆ రోజంతా మూలుగుతూనే వున్నాడు. ఒక్కరోజులోనే చాలా వృద్ధాప్యం ముంచు కొచ్చేసినట్లు కనిపించారు. ధృతి టెంపరేచర్ నోట్‌చేస్తూ, టైమ్ ప్రకా రము మందులు వేస్తూ అక్కడే కూర్చుంది. ఆయన మూసిన కన్ను తెరవ లేదు. మధ్యమధ్యలో "కాస్త కబుతలు నొక్కు, మంచినీళ్ళివ్వు" అని అడుగుతున్నారు. సుబ్బరాజు బలవంతంమీద ధృతి మధ్యలో వెళ్ళి భోంచేసి వచ్చి మళ్ళీ అక్కడే కూర్చుంది.

"ఇంత జ్వరం ఎప్పుడూ రాలేదమ్మా! అయ్యగారిని చూస్తుంటే నాకు బెంబేలుగా వుంది. మీరు లేకపోతే ఏమయిపోయేవాడినో" అంటూ సుబ్బరాజు తెగ కంగారుపడిపోయాడు.

రాత్రయిపోయింది. సుబ్బరాజు క్రింద కూర్చుని మాట్లాడుతూనే నిద్రలోకి జారుకున్నాడు.

ధృతి లేచి పుస్తకాల అర దగ్గరకి నడిచింది. వివేకానంద ఉపన్యా సాలూ, జిడ్డు కృష్ణమూర్తిగారి ఉపన్యాసాలూ వరుసగా వున్నాయి. ఎర్రని అట్టతో పెద్ద బౌండు పుస్తకం ఒకటి చివరగా కనిపించింది. ఆమె దాన్ని అందుకుని పేజీలు తిరగెయ్యసాగింది. మొదట్లో అన్నీ తెల్ల కాగితాలే కని పించాయి. తరువాత తరువాత చేతివ్రాతతో రాసిన అక్షరాలు కనిపించాయి. అప్పటికి కానీ ఆమె కర్థంకాలేదు. ఆయన 'డైరీ' అని. ఆ విషయం తెలియగానే ఆమె మూసేసి పెట్టెయ్యబోయింది. కానీ ఒక పేజీలో 'ధృతి' అని తన పేరు కూడా రాసి కనిపించింది. ఒక్కనిమిషం ఆమె

కళ్ళు సహజమైన ఉత్సుకతతో ఆ అక్షరాల్నే చూస్తుండిపోయాయి. వాటి క్రింద ఆయన ఏం రాశారోనని చూడాలనిపించింది. తప్పు వద్దు అంది మనసు. ఫరవాలేదు నా గురించేగా అనిపించింది మళ్ళీ. గొప్ప సంఘర్షణలో పడిపోయింది కాసేపు. చివరికి ఏమయితే అయిందిలే అని చదవడానికే నిశ్చయించుకుంది.

"సుబ్బరాజూ! మంచినీళ్ళు" ఆయన గొంతు వినిపించగానే చటుక్కున డైరీ యథాప్రకారంగా పెట్టేసి, ఒక్కంగలో మంచం దగ్గరకెళ్ళింది. ఆయనకి మంచినీళ్ళు తాగిస్తుండగా ఆయన కళ్ళు తెరిచారు. ధృతిని చూసి ఆశ్చర్యంతో 'నువ్వా' అన్నారు.

"అవును. పొద్దుటినుండీ ఇక్కడే వున్నాను" అంది.

జ్వరం జారిన గుర్తుగా ఆయన మొహంమీద చిరుచెమటలు అలముకున్నాయి. ఆమె అనాలోచితంగా తన కొంగుతో వాటిని తుడిచింది.

"సుబ్బరాజు వున్నాడు, నువ్వెళ్ళి పడుకో" అన్నారు.

"ఫరవాలేదు" అందామె. తిరిగి డైరీ చూడటానికి ఆమె సంస్కారము అంగీకరించలేదు. 'అమ్మయ్యా! ఆ బలహీనక్షణం గడిచిపోయింది కదా' అనుకుంది.

మరుసటిరోజు ఆయనకి జ్వరం జారింది. ధృతిని ఆఫీస్‌కి వెళ్ళిపొమ్మని చెప్పారు."

"అవసరమైతే ఫోను చెయ్యండి" చెప్పిందామె.

ఆయన తలెత్తి ఆమెవైపు ఏదో చెప్పదల్చుకున్నట్లు ఓ నిమిషం చూసి, మళ్ళీ తల వంచేసుకున్నారు. ఆమె కదలబోతుండగా "ధృతీ!" అని పిలిచారు. ఆ గొంతు సౌమ్యంగా, మునుపెన్నడూ విననంత మృదువుగా, మంద్రంగా వినిపించింది.

"ఏమిటీ?" అడిగింది దగ్గరకొచ్చి.

"థాంక్యూ వెరీమచ్" అన్నారు ఆమెని ఆప్యాయంగా చూస్తూ.

"మీరు థాంక్స్ చెప్పనవసరంలేదు. అది నా బాధ్యత" అంది ఆయన ఆప్యాయతకి కరిగిపోతూ.

ఆపైన ఆయన ఏమీ మాట్లాడలేదు. తలవూపి వూరుకున్నారు.

ధృతి ఆఫీసుకి వెళ్ళిపోయింది. లంచ్ టైంలో కారుదిగి లోపలి



వస్తున్న ధర్మానందరావుగారిని చూసి ఆశ్చర్యపోయింది. ఆయన రూమ్‌లోకి వెళ్ళగానే తనూ వెనకాలే వెళ్ళింది.

"ధృతీ! ఆ క్రేన్ మర్చంట్స్ ఫైల్ తీసుకురా! వెంటనే ఈ నెంబరుకి ఫోన్ చెయ్యి" అంటూ ఆమెకి చాలా హడావిడిగా పనులు పురమాయించారు.

ధృతి ఆయనవైపు చూస్తూ "ఈ రోజు రెస్ట్ తీసుకోవచ్చుకదా! అప్పుడే ఆఫీస్‌కి ఎందుకొచ్చారు?" అంది.

ఆయన దిగ్గున తలెత్తి చూసి "చెప్పినపని చెయ్యి! క్విక్" అన్నారు కోపం, చిరాకూ కలగలిసి.

ఆమె మొహం రక్తం లేనట్లు తెల్లగా పాలిపోయింది. చాలా అవమానంగా అనిపించింది. నువ్వు నాకు చెప్పేటంత దానివా? అన్నట్లు ఆయన చూసిన చూపు ఆమె మరిచిపోలేకపోయింది. ఆయన చెప్పిన పనులు మౌనంగా చెయ్యసాగింది. డిక్టేషన్ తీసుకునేటప్పుడు కూడా పరధ్యానంగా వుండి, మళ్ళీ తిట్లు తింది. ఆమెకి చాలా ఏడుపొచ్చేసింది. బలవంతంగా ఆపుకుంది. ప్రొద్దుటే టీచర్ ముద్దు పెట్టుకుందని సంతోషంగా వున్న పాపని, అకారణంగా టీచర్ పిలిచి తిడితే ఎంతబాధగా వుంటుందో అంత బాధగా అనిపించింది. రాత్రి అంతా కంటిమీద కునుకు లేకుండా పక్కన కూర్చుని జాగారంచేస్తే 'థాంక్స్' చెప్పి బదులు తీర్చేసుకున్నారు. ఇంక నీకూ, నాకూ మధ్య ఏంలేదు అనుకుని వుంటాడు ఈ వ్యాపారస్తుడు అనుకుంది.

సాయంత్రం ఇంటికొచ్చి అలాగే పడుకుని పోయింది. నిన్నటి రోజంతా ఎంతటి టెన్షన్ అనుభవించిందీ! ఆయనకి జ్వరంగా వుంటే తను ఎందుకు అంత కంగారు పడినట్టు? బహుశా ఒక దగ్గర వుంటున్న అనుబంధానికేమో! అనుబంధం అన్నమాట అనుకోంగానే నవ్వొచ్చింది. అందుకే ఆయన భయపడుతున్నట్టున్నాడు. బంధాలు అనే పదం వింటేనే ఆ మనిషి ఉలిక్కిపడతాడు కామోసు.

ఆమెకి ఒక్కసారి చాలా నిరుత్సాహం, నిస్సత్తువా ముందుకొచ్చేశాయి. ఆయనకి ఆపేక్షలూ, అనురాగాలూ తెలియజెయ్యటం అంటే చెవిటివాడిముందు శంఖం వూదడంలాంటిదే!

తన పరిధిలోంచి ఆయన బయటికి రాడు. ఒకవేళ ఎవరైనా తన గీసుకున్న గిరిని దాటి లోపలికొస్తుంటే భరించలేడు. వెంటనే తాబేలు తన చిప్పలోకి ముడుచుకుని పోయినట్టు ముడుచుకుపోతాడు. ఆయన తను కావాలని ఏర్పరుచుకున్న 'అహం' అనే అంధకారంలో హాయిగా వున్నానన్న భ్రమలో జీవితం గడుపుతున్నాడు. ఆ అహాన్ని జయిస్తే, ఆత్మ నిద్రలేస్తుందని, అయిన భయం. కోపం బలహీనతనీ, అసహనం అపజయాన్నీ సూచిస్తాయి, బహుశా ఓడిపోతానన్న భయం కలగగానే ఆయన అలా మారిపోయాడేమో!" అనుకుని తనని తాను స్వాంతన పరుచుకుంది.

ఆమె ఆ రాత్రి ఏమీ తినకుండా అలాగే పడుకుంది.

గుండె దడదడలాడింది.

తెల్లవారగట్ల ఉలిక్కిపడుతూ నిద్రలోంచిలేచి కూర్చుంది. నోరంతా తడారిపోయి, దాహంగా అనిపించింది. లేచి మంచినీళ్ళు తాగుతుంటే తన కొచ్చిన పీడకల గుర్తుకొచ్చింది.

తను ఒంటరిగా పెద్ద మహల్‌లో తిరుగుతోంది. ఎటు చూసినా కిటికీలూ, తలుపులూ కనిపిస్తున్నాయి. కానీ దగ్గరకెళ్ళి తీస్తే తియ్యబడటం లేదు. పైన ఎత్తుమీద ధర్మానందరావుగారు కూర్చుని పైప్ తాగుతున్నారు.

ఆయనని అరచి పిలుస్తున్నా ఆయన వినిపించుకోవడం కానీ, తన వైపు చూడటం కానీ చెయ్యడంలేదు. ఆయన దగ్గరికెళ్ళాలని తాను మెట్లు ఎక్కుతున్నకొద్దీ అవి ఎక్కువైపోతున్నాయి.

ఆయన ఇంకా ఇంకా దూరంలో కనిపిస్తున్నారు. సగం మెట్లెక్కి అయాసంతో ఇంక ఎక్కలేక అవస్థలు పడుతుంటే, క్రిందనుండి నవీన్ 'ధృతీ, ధృతీ' అని పిలుస్తున్నాడు. నవీన్‌ని చూసిన ఆనందంతో గబగబ క్రిందకి దిగుతుంటే ఆ మెట్ల సంఖ్య కూడా పెరిగిపోతోంది.

పైనుండి ధర్మానందరావుగారు 'ధృతీ!' అని పిలుస్తున్నారు. పైకి ఎక్కుదామా అని అటు చూస్తుంటే, క్రిందనుండి నవీన్ 'ధృతీ!' అని ప్రేమగా పిలుస్తున్నాడు. ఎటు వెళ్ళాలో తేల్చుకోలేక అక్కడే కూలబడి తను హృదయవిదారకంగా ఏడుస్తోంది. ఏడ్చి, ఏడ్చి నోరు తడారి పోయింది.

కల గుర్తు చేసుకోగానే మళ్ళీ గొంతు తడారిపోయింది. కళ్ళనుండి



నీళ్ళు ఆగకుండా కారుతున్నట్లు గమనించి, కొంగుతో తుడుచుకుంది. ఏమిటీ కలకి అర్థం? ఎందుకిలా బలహీనురాలినైపోతున్నాను? ఎటువంటి పరిస్థితుల్లోనూ కంటతడి పెట్టని తను ఇలా దుఃఖించడమేమిటీ?

అని తనను తాను ప్రశ్నించుకుంది. ఆమెకి ఆ నిమిషంలో పరిగెత్తుకుంటూ నవీన్ దగ్గరికి వెళ్ళిపోవాలని బలంగా అనిపించింది.

* * * *

మహోన్నత శిఖరాలు నిర్మానుష్యాలు. గొప్పవారెప్పుడూ ఒంటరివారే! జ్ఞానం, ధనం పెరుగుతున్నకొద్దీ మామూలు మనుషులనుండి వారు తమకి తెలియకుండానే దూరమవుతారు.

"నవీన్! నాకు వచ్చిన కల...." చెప్పబోయింది ధృతి.

"అదే చెప్పబోతున్నాను. ఆయన ఒంటరితనం అనే తలుపులనీ, కిటికీలనీ ఛేదించుకుని నువ్వు లోపలికి ప్రవేశించ చూస్తున్నావు. కానీ నీ ప్రయత్నం సరిపోవడంలేదు. ఈ పోరాటంలో నా స్నేహితునికి దూరమవుతానేమోననే భయం కూడా నీ మనసులో ఏదో మూల కలుక్కుమంటోంది. అంతేకాకుండా ఇక్కడ ఇంకో విషయం కూడా తెలుస్తోంది...."

"ఆగిపోయావేం? చెప్పు పరవాలేదు."

"నామీద ఎంత ఆపేక్షవుందో, ఆయనమీద కూడా నీకు అంత అభిమానం వుంది. ఇద్దరిలో ఒకరిని వదులుకోలేక సందిగ్ధంలో వున్నావు.

"అవును. అనవసరంగా నాకు తెలియకుండానే ఆయన మీద అభిమానం పెంచుకున్నాను ఆయన నైజం దీనికి పూర్తి విరుద్ధం. ఎవర్నీ 'దగ్గరగా' అనుకోలేరు. అభిమానం, ప్రేమా పంచివ్వలేరు. తనని తప్ప ఇతరులని ప్రేమించలేని ఆత్మారాధకుడు."

"అక్కడే పొరబడుతున్నావు! ప్రేమించడానికి వెంటాడే వ్యక్తి ఒకవేళ ప్రేమిస్తే మాత్రం చాలా గొప్పగా ప్రేమిస్తాడు."

"చూడబోతే నా లక్ష్యాన్ని నేను చేరుకోవడం చాలా కష్టమనిపిస్తోంది" ఎంతో అశక్తత ఆవరించినట్లు అంది.

"లక్ష్యం సాధించడం, సాధించలేకపోవడం మన చేతుల్లోనే వుంది. ప్రయత్నిస్తే అసాధ్యాలనుకున్నవన్నీ సాధ్యాలే. ఇటువంటి నిరుత్సాహం నీ నుండి నేను ఆశించడంలేదు. ధృతి అందరి అమ్మాయిల్లాంటిది కాదు.

అనుకున్నది సాధిస్తావనే నా నమ్మకాన్ని త్రుంచి పారేస్తున్నావు. నీ ప్రయ త్నము నువ్వు ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టకు. అసలు నన్నడిగితే నువ్వు ఇంతవరకు ఆయనకి ప్రేమాభిమానాల గురించి తెలిసేట్లుగా చెయ్యడాని అసలు ప్రయత్నించలేదు. ఇప్పటినుండీ ఒక ఛాలెంజ్‌గా తీసుకుని పద్ధతిలో నువ్వు ప్రయత్నించు. గొప్ప లక్ష్యాన్ని సాధించాలనుకోవడ పెద్ద నేరంకాదు. అసలు జీవితంలో ఏ లక్ష్యం లేకపోవడమే పెద్ద నేర తెలుసా?"

"ఆయనకి నా గురించి, నా కుటుంబ వ్యక్తుల గురించీ పూర్తి తెలుసు. అదే నా బలహీనమైన పాయింట్ అయికూర్చుంది. కానీ నాకు ఆయన జీవితం గురించి ఒక విషయం కూడా తెలియదు. తెలుసుకునే మార్గం కూడా కనిపించడంలేదు" అంటూ వుండగానే యింటి దగ్గరకొచ్చే శారు. అలవాటుగా నవీన్ ఇంటిదాకావచ్చి దింపాడు. గుమ్మందాకా రాగానే ఇంట్లోంచి నవ్వుతూ, గట్టిగా ప్రేమ్ గొంతు వినిపించింది.

"లోపలికి రా నవీన్" అంటూ ధృతి ఇంట్లోకి నడిచింది.

"హలో ధృతీ! వైజాగ్‌నుండి నీకోసం ఏం తెచ్చానో చూడు" అంటూ ఓ ప్యాకెట్‌తో ఎదురొస్తూ, వెనకాలే నవీన్‌ని చూసి ఆగి పోయాడు.

"నవీన్! నా ఆప్తమిత్రుడు" పరిచయం చేసింది ధృతి.

"ప్రేమ్! తెలుసుకదా?"

ఇద్దరూ చేతులు కలుపుకున్నారు.

ధృతి నవ్వుతూ, "మీరు లేకపోతే అక్కడ సందడే లేదు. వెళ్ళి పనులు అయ్యాయా?" అడిగింది.

"ఆ! అన్నీ దివ్యంగా జరిగాయి. చూడు ఈ చీర నీకు చాలా బావుం తుందని అనిపించి కొన్నాను" అంటూ కవర్‌లోంచి చీర తీసి చూపిస్తూ "చీర అయితే అమ్మెయ్యలేవుగా" అన్నాడు అదోలా నవీన్‌ని చూస్తూ.

దెబ్బతిన్నట్టు చూసింది ధృతి ప్రేమ్‌వైపు. నవీన్ పెద్దగా పట్టించు కోలేదు.

రవితో అతని చదువు గురించి మాట్లాడుతున్నాడు.

ప్రేమ్ తన ధోరణిలో తను మాట్లాడేస్తున్నాడు. నాన్నగారికి



వార్తలు వినడానికి ఇది చాలా బావుందని ఈ పాకెట్ ట్రాన్సిస్టర్ తెచ్చాను. అమ్మగారికి చీర...."

సుభద్ర వెంటనే "నాకెందుకు బాబూ!" అందికానీ మొహంలో ఆనందం కనపడుతూనే వుంది.

సీతారామయ్య అప్పుడే ట్రాన్సిస్టర్ పరిశీలిస్తున్నాడు.

ధృతి అందర్నీ చూసి– "మీరు మరోలా భావించకండి. నాకిలా బహుమతులు తీసుకోవడం అంటే ఇష్టం వుండదు" అంటూ చీర ప్యాకెట్లో పెట్టి అతని చేతికి అందించింది.

"ఆమె చేసిన ఆ పనికి నవీన్ తప్ప అందరూ బాధపడిపోతున్నట్లు ఆమెనీ, ప్రేమ్‌నీ మార్చి మార్చి చూశారు.

ప్రేమ్ పెద్దగా బాధపడినట్లు లేదు. "సరే! ఇప్పుడు తెలిసిందిగా నీకు యిష్టం లేదని. ప్రస్తుతానికి తీసుకో. లేకపోతే వేస్ట్ అయిపోతుంది. నేనెటూ చీరలు కట్టుకోను" అన్నాడు.

అతని మాటలకి ధృతి ఫక్కున నవ్వేసింది. సుభద్రా, సీతారామ య్యలు కూడా పెద్దగా నవ్వసాగారు.

పరిస్థితి కాస్త తేలిక పడటంతో నవీన్ కదిలి "ధృతీ! వెళ్ళొస్తాను" అన్నాడు.

"అప్పుడేనా కాసేపుండు" అంది ధృతి.

సుభద్ర ముఖం చిట్లించి కూతురి వైపు చూసింది.

"లేదు! కాస్త పనుంది వస్తా" అంటూ అందరివైపూ చూసి చెప్పి నవీన్ వెళ్ళిపోయాడు

"రవీ! నీ కోచింగ్ గురించి మాట్లాడాను. వెంటనే వెళ్ళు అక్కడ 'కుమార్' అని వుంటాడు. అతనికి నా పేరు చెప్పి జాయిన్ అయిపో" అనగానే రవి ఎగిరి గంతేసినంత పని చేసి, "థాంక్సండీ!" అన్నాడు.

"ఊరికే కృతజ్ఞతలు చెప్పి నన్ను పరాయివాడ్ని చేసేస్తున్నారు" అన్నాడు తెచ్చిపెట్టుకున్న కోపంతో.

"అదేం మాట బాబూ! అసలు నిన్ను చూస్తుంటే మాకు అస్సలు పరాయిగా అనిపించడంలేదు" అన్నాడు సీతారామయ్య.

సుభద్ర కూడా వంతపాడుతూ "ఏజన్మలో బంధమో నాయనా!

ఇంత ప్రేమ కురిపిస్తూ ఇన్ని సహాయాలు చేస్తున్నావు" అంది.

ధృతికి ఆ (దృశ్యం) వాతావరణం పరమ అవాస్తవికంగా, అ
శయంగా అనిపించి లోపలికి వెళ్ళిపోయింది.

ప్రేమ్ రవికి, కృతికీ ఏవో జోక్స్ చెప్పి వినిపిస్తున్నాడు. వాళ్ళు
అవసరానికి మించి నవ్వుతున్నారు. లోపల్నుంచి ఆమె అంతా వింటూ
వుంది. కొంచెం సేపయ్యాక వెళ్ళడానికి ఉద్యుక్తుడైనట్లున్నాడు.

"ధృతీ! అబ్బాయి వెళ్ళిపోతాడుట" అంటూ తల్లి పిలుపు వినిపిం
ఇవతలికి వచ్చింది.

"ధృతీ! నేను లేనప్పుడు అంకుల్‌కి జ్వరం వస్తే కంటికి రెప్పలా
చూసి, సేవలు చేశావుట కదా! థాంక్స్" అన్నాడు.

"ఎవరు చెప్పారు?" కాస్త ఆశగా అడిగింది.

"సుబ్బరాజు చెప్పాడులే!"

ఆమెకి చాలా నిరుత్సాహం అనిపించింది.

"రేపు కలుద్దాం" అంటూ సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు.

భోజనాలు చేస్తుండగా సుభద్ర అడిగింది. "ఆ నవీన్ ఏమంటు
న్నాడూ? మళ్ళీ డబ్బు కావాలంటున్నాడా?"

అన్నం తింటున్నదల్లా ఆగిపోయి, ఆమె ఏం మాట్లాడిందో అర్థం
కానట్లు చూసింది.

మొన్ననే వాచీ అమ్మి అంత డబ్బు ఇచ్చావు. ఇలా అస్తమానం
అలవాటు చెయ్యకు" అంది.

మూర్ఖత్వం ఎదురైనప్పుడే నిజమైన వివేకానికి పరీక్ష!

"అమ్మా! నువ్వు ఏం మాట్లాడుతున్నావో నీకు తెలుస్తోందా?" అడి
గింది ధృతి సౌమ్యంగానే.

"ఆ....విశేషంలా తెలుస్తోంది. ఎప్పుడో పాతికా పరకా సహాయం
చేశాడు కదాని నువ్వు వేలకి వేలు ధారపోయడం కళ్ళారా చూస్తే అంటు
న్నాను. ఆ అబ్బాయి ప్రేమతో తెచ్చిన వాచీ అమ్మేసి, వాళ్ళ ఎదుట
పెట్టావు. చీర తెస్తే అందర్లో తిరగ్గొట్టావా? ఎంత బాధపడతాడో నన్న
ఇంగితం లేదు. మన మతం కాదు, మన కులం కాదు. ఆ నవీన్‌ని పట్టు
కుని తిరుగుతున్నావు. ఆ నవీన్‌కంటే ఈ అబ్బాయి ఎక్కువ సహాయాలే



చేస్తున్నాడు పాపం" రెచ్చిపోయి మాట్లాడుతోంది.

తల్లి మాటలకి అడ్డొస్తూ "ఎవరు ఎక్కువ సహాయం చేస్తే వాళ్ళతో 'ప్రేమలో' పడాలా అమ్మా?" అంది.

సుభద్ర ఈ అనుకోని ప్రశ్నకి ఓ నిమిషం తత్తరపడి, అంతలోనే సర్దుకుని "అటువంటి పిల్లాడు నువ్వంటే యిష్టపడి మనింటి చుట్టూ తిరుగుతున్నాడు కానీ, మీ నాన్నకోసం, నాకోసం కాదు. అదృష్టం, అవకాశం ఒక్కసారే తలుపు తడతాయి. జాగ్రత్తగా అందిపుచ్చుకోవాలి.... అంతేగానీ ఆ నవీన్‌తో ప్రేమా, దోమా అని తిరిగితే ఏం వస్తుందీ? జోగీ జోగీ రాసుకుంటే మిగిలేది బూడిదే!"

నవీన్ పట్ల తల్లి అసహనం గమనించినా, ఇంత త్వరగా బయట పడిపోతుందనుకోలేదు ఆమె.

"అమ్మ నీ మంచికోరే చెబుతోంది ఆలోచించమ్మా! కోపం తెచ్చుకోకు. నువ్వు ఈ ఇంటి మూలస్తంభం లాంటిదానివి! నీ భవిష్యత్ మీదే మిగతావారందరి భవిష్యత్తులూ ఆధారపడి వున్నాయి" అంటున్నాడు సీతా రామయ్య.

"క్షమించండి....! అన్నింటికన్నా హీనమైన విషయం సానుభూతి కోరడం. అటువంటి సానుభూతిపరమైన ప్రేమని నేను అందుకోలేను. మీకూ అందించలేను...." అంటూ చెయ్యి కడిగేసుకుని లేచి వెళ్ళిపోయిందామె.

"చూశారా! ఇన్నాళ్ళూ మీరు నెమ్మదిగా దానికి అన్నీ తెలుసుసూ, చాలా తెలివిగలదీ అంటూ నెత్తికెక్కించుకోబట్టే యిలా తయారయింది. తల్లీ, తండ్రిగా మనకి గడ్డిపోచపాటి గౌరవం ఇవ్వడంలేదు...." అనరుస్తోంది తల్లి.

తల్లికి అంత నోరు ఎలా వచ్చిందో? ధృతికి చాలా ఆశ్చర్యంగా వుంది. నవీన్ "పాతికా పరకా" సాయం చేశాడంతేగా అని ఎంత తేలిగ్గా అనగలిగిందీ? ఆ పాతికా పరకలే ఎన్నోసార్లు అవిడని నరకంలాంటి బాధ నుండి కాపాడాయి. ఇంటి "పరువుని" కాపాడుతూ వచ్చాయి.

"నీ భవిష్యత్తు మీదే మిగతా అందరి భవిష్యత్తులూ ఆధారపడి వున్నాయి" అన్నాడు తండ్రి. అంటే నీ ఇష్టాలూ, అయిష్టాలూ మాకన

వసరం. మా అవసరాలు, ఆనందాలూ మాకు ముఖ్యం అని చెప్పడ
'మనుష్యుల మధ్య రక్త సంబంధాలూ, ప్రేమాభిమానాలూ అంతా
ఎక్కడ చూసినా 'బార్డర్ సిస్టమే అంతే!'' అని ఆ రోజు చెబితే
ఎంతో తప్పుగా అనిపించింది. కానీ అదీ నిజమేనేమో! ఆ విధంగా
చించగానే ఉలిక్కిపడింది. ఏమిటిది? నేను ఇన్నాళ్ళనుండి నమ్ము
సిద్ధాంతాలు తప్పా? కేవలం డబ్బేనా మనుష్యుల మధ్య సంబంధాన్ని
ష్టము చేసేది? నేను ఓటమికి ఇంత త్వరగా, ఇంత దగ్గరగా వచ్చేగా
ఇదివరకు ఎన్నో కష్టాలు పడినప్పుడు అందరూ కలిసి వచ్చడి పెట
తింటూ కూడా ఎంతో తృప్తిగా వుండేవారు. ఈనాడు కంచంలోకి వా
అధరువులూ వచ్చిచేరాయి. కానీ కడుపుతోబాటే మనసులు కూడా స్వార్థ
నిండాయి. మనుష్యుల్ని జయించడానికి ఈ "డబ్బు" అనే ఆయుధా
మొదటగా ఎవరు కనిపెట్టారో వారికి జోహార్లు....!" అనుకుని నిర్లిప్త
నవ్వుకుంది ధృతి.

వంటింట్లో అదిరిపోయేట్లు తల్లి కంచాలు, గరిటెలూ శబ్దం చే
డము వినిపిస్తూనే వుంది.

ఆఫీస్‌కి వెళ్ళేసరికి ప్రేమ్ ఎదురుచూస్తూ కనిపించాడు.
అర్జంట్ కాయితాలు కావాలని ధర్మానందరావుగారు పంపించారట.
అతనొచ్చింది తనని కలవడానికేనని తెలిసిపోతోంది.

"ఎక్కడికి వెళ్ళావు?" అడిగాడు.

ఆమె చెప్పింది.

"నాతో కలిసి లంచ్ చెయ్యడానికి వస్తావనుకున్నాను" అన్నా

ఆమె జవాబుగా నవ్వి వూరుకుంది.

కాసేపు కూర్చుని వెళ్ళిపోయాడు.

లీల దగ్గరికొచ్చి అడిగింది "ఏమంటాడు యువరాజా?"

"యువరాజా....!"

"ఆ....ఆయన యమధర్మరాజయితే, ఇతను యువరాజే..."
అంది.

ధృతి దాచకుండా చెప్పేసింది.

"ఓహో...." కళ్ళు చక్రాల్లా తిప్పి "అదృష్టవంతురాలివే!



సెలక్షన్" అంది.

ధృతి కంగారుగా "అబ్బే! అదేంలేదు, వుట్టి ఫ్రెండ్‌షిప్ అంతే"
అంది.

"ఐతే సారీ! గట్టి ఫ్రెండ్‌షిప్ ఇంకొకచోట వుందన్నమాట...."
అంది అల్లరిగా.

ధృతి తేలిగ్గా తీసుకుంటూ నవ్వేసింది.

ప్రతిరోజూ చేయవలసిన పనులమీద ఆసక్తి ఏర్పరుచుకోవాలన్నా
ఒకేచోటుకి ప్రతిరోజూ వెళ్ళాలన్నా అక్కడ మన మనసులకి నచ్చే విష
యాలుగాని, వ్యక్తులుగానీ వుండాలి. లీల స్నేహంవల్ల ఆమెకి ఆ వెలితి
తీరిపోయింది. సాధారణంగా మనం ఎలా వుండాలని కోరుకుంటామో,
అటువంటి స్నేహితులతోనే ఎక్కువగా దగ్గరవుతాము. లీలని చూస్తుంటే
యీ అమ్మాయి ఇంత సంతోషంగా, ఉత్సాహంగా నిత్యం ఎలా వుండ
గలుగుతుందీ అనిపిస్తుంది ధృతికి.

* * * *

ఆ రోజు ఆదివారం....! ధృతి మొదటిసారిగా ఇంటికి వెళ్ళకుండా
గెస్ట్‌హౌస్‌లోనే వుండిపోవడం.

ధర్మానందరావుగారూ, ప్రేమ్ షటిల్ ఆడుతున్నారు. ఆమె తలుపు
తీసుకుని రావటం చూసి ప్రేమ్ చాలా ఆనందంగా- "అంకుల్! ఎక్స్
క్యూజ్‌మి" అంటూ ఆమెవైపు పరుగెత్తి, "ఏమిటీ ఇంటికి వెళ్ళలేదా?"
అడిగాడు.

"వెళ్ళాలనిపించలేదు" చాలా క్యాజువల్‌గా అంటూ తల ఎత్తిన
ఆమె. అక్కడ ధర్మానందరావుగారు నిలబడి తనకేసి అదోలా కళ్ళు
చిన్నవిచేసి చూడ్డం గమనించగానే మాటలు రానట్లు ఆగిపోయింది.

ఆయన చిన్నగా నవ్వాడు.

"నేను నా వాళ్ళని విడిచి వుండలేను, ఒకవేళ నేనొప్పుకున్నా
వాళ్ళు ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోరు" అన్న అమ్మాయి ఈనాడు "ఇంటికి
వెళ్ళాలనిపించడంలేదు" అంటుందంటే, ఇది ఆయన విజయంగా భావిస్తు
న్నారేమో అనిపించింది ఆ క్షణంలో ధృతికి.

"మా కొలీగ్ లీలని ఇవాళ పిలిచాను...." అంది తనని తాను

సమర్థించుకుంటూ.

"మంచిపని చేశావ్! ఐయామ్ హేపీ" అన్నాడు ప్రేమ్.

లీల పదింటికల్లా వచ్చేసింది. ఆమెతోబాటే లోకంలో వున్న ... దంతా వచ్చేసినట్లుగా అనిపించింది. ఒక్క క్షణం ఊపిరి పీల్చుకో... కూడా ఆగకుండా కబుర్లు చెప్పసాగింది.

ధృతి ఇంటి పరిస్థితులు అడిగి తెలుసుకుంది. తన గురించి ... చెప్పలేదు. కానీ లీల ఉద్యోగం చెయ్యడం ఆమె కుటుంబానికి ఎంతో ... సరం అని మాత్రం ధృతి తెలుసుకుంది. పెద్ద కుటుంబం! ఒక అ... పెళ్ళయింది. ఇంకా లీలా, ఆమె తరువాత ఇద్దరు ఆడపిల్లలు, తమ్ము... తమ్ముడు టెన్త్ తప్పి, ఏదో చేస్తున్నానంటాడట. కానీ ఏం చేస్తున్నా... ఎవరికీ తెలియదంట! ఇవన్నీ కూడా చాలా చమత్కారంగా, హాస్య... చెబుతున్న లీలని ఆశ్చర్యంగా చూసింది ఆమె.

లీలతో మాట్లాడుతూనే వంట పూర్తి చేసింది. ప్రేమ్ కూడా సమ... నికి హాజరయ్యాడు. ఇద్దరూ ఒకేలాంటి మనస్తత్వాలున్న వాళ్ళు కా... వలన ప్రేమ్, లీలా కబుర్లలో పడ్డానికి ఎక్కువ టైం పట్టలేదు. అ... ఇక్కడే భోజనం చెయ్యమని అడగటం, అతను ఒప్పుకోవడం ... వెంటనే జరిగిపోయాయి.

పెరట్లోంచి అరిటాకులు తీసుకొచ్చి అందరికీ వడ్డించింది ఆమె.

చక్కెరపొంగలి చూసి "ఓహ్! ఇదంటే అంకుల్‌కి ఎంతో ఇ... అన్నాడు ప్రేమ్.

"మీరు కానివ్వండి! నేనిప్పుడే వస్తాను" అంటూ డిష్‌లో చక్కె... పొంగలి పెట్టుకుని ఆయన ఇంటివైపు నడిచింది ధృతి.

ఆయనకి జ్వరం వచ్చి తగ్గాక ఆ ఇంటివైపు మళ్ళీ వెళ్ళలేదు.

"సుబ్బరాజూ!" పిలిచింది గుమ్మంలోంచే.

సుబ్బరాజు తొంగిచూసి "మీరా! రండమ్మా!" అంటూ లోప... వెళ్ళిపోయాడు.

ఆమెకి అతన్ని అనుసరించక తప్పలేదు.

లోపల ఆయన భోజనం చేస్తున్నారు. ధృతిని చూడగానే "... తెచ్చినట్లున్నావ్" అన్నాడు నవ్వుతూ.



"చక్కెరపొంగలి! మీకిష్టమని ప్రేమ్ చెప్పాడు" అంది.

ఆయన గబగబా ఓ స్పూన్‌తో తీసుకుని నోట్లో వేసుకుని, కళ్ళు మూసుకుని, ఓ నిమిషం అలాగే వుండిపోయారు.

ఆమె "వెళ్ళొస్తాను" అంటూ కదలబోతుండగా....

"చిన్నప్పుడు మా చెల్లి చేసేది ఇలాగే. మళ్ళీ ఇన్నాళ్ళకి తింటున్నాను. అదే రుచి...." అన్నారు మంద్రంగా.

ఆమె ఆయనవైపు చూసింది సంభ్రమంగా. ఆయన మొహంలో నాటకీయతగానీ, అసహజత్వంగానీ మచ్చుకి కూడా కనిపించలేదు.

'వస్తాను' అని వెనక్కి తిరిగి వచ్చేస్తుంటే మనసంతా తేలికయినట్టూ, కాళ్ళు గాలిలో తేలిపోతున్నట్టూ అనుభూతి కలిగింది.

లీల సాయంత్రందాకా వుండి వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళిపోయాక మనసు గదిలో నిశ్శబ్దపు గోడలమీద ఆలోచనా నీడలు కదలాడసాగాయి. ఇంట్లోవాళ్ళు ఏమనుకున్నారో? తన కోసం బాగా ఎదురుచూస్తుంటారు! తల్లి "నా మాటలవల్లే అది రాలేదు" అని బాధపడిందేమో! తండ్రి అన్నం తినకుండా కూర్చున్నారేమో! "నవీన్....నవీన్ తనకోసం ఎదురుచూసి.... చూసి బహుశా రేపు ఫోన్ చేస్తాడేమో!"

"లేదు. అలా చెయ్యడు" అనుకుంది మళ్ళీ. అతను యిలా చిన్న చిన్న చర్యల ద్వారా తన మనసుని బైటపెట్టడు. అసలు పెద్దగా పట్టించుకునే స్వభావం కాదు. ఈసారి కలిసినప్పుడు 'ఆదివారం ఎందుకు రాలేదూ?' అని అడగను కూడా అడగడు. చెప్తే వింటాడు అంతే!"

సాయంత్రం చెట్లకి నీళ్ళు పెట్టసాగింది ధృతి.

ధర్మానందరావుగారి డ్రైవర్ దగ్గరికి వచ్చి, నమస్కారం పెట్టి- "మా వూరెళ్ళిపోతున్నానమ్మా!" అన్నాడు.

"అదేమిటి! ఎందుకూ?" అడిగింది.

"నా కొడుక్కి మంచి ఉద్యోగమయింది. ఇంకా ఏం కొలువు చేస్తావు! వచ్చెయ్యమని ఒకటే గొడవ" అన్నాడు. అతని మొహంలో ఎంత అవుకోవాలన్నా, దాగని సంతోషం కనిపిస్తోంది. కొడుకు ప్రయోజకుడు అవడాన్ని మించిన సంతోషం ఏముంది కన్నతండ్రికి!

"మంచిదేగా! అయ్యగారు ఏమన్నారూ?" అంది.

అతను తలగోక్కుంటూ "అ....ఏదో అన్నారులెండి. ఆ
రాజంతే, మాట మామిడి అల్లం" అన్నాడు.

ఆమె కుతూహలంగా "ఏమన్నారూ?" అనడిగింది.

అతను కొంచెం తటపటాయించి, నెమ్మదిగా— "ఈ కొడుకు
కూతుళ్ళనీ నమ్ముకుని వున్న ఉద్యోగం వదిలి వెళ్ళడం అంత మం
కాదు. బాగా ఆలోచించుకుని వెళ్ళు అన్నారు" అన్నాడు.

ఆమె నవ్వుతూ "అలా అంటారని నేను ఊహించాన్లే. నువ్వే
మనసులో పెట్టుకోకు వెళ్ళిరా. భగవంతుడు నిన్ను చల్లగా చూస్తా
అంది.

ఆమె మాటలకి అతని కళ్ళు మెరిశాయి. 'వస్తానమ్మా' అం
మరోసారి నమస్కారం పెట్టి వెళ్ళిపోయాడు.

"ధృతీ!" అంటూ పిలుపు వినిపించి అటుకేసి చూసింది.

"ఓసారిటు వస్తావా? చిన్న పనుంది" అన్నారు బాల్కనీలో
బడిన ధర్మానందరావుగారు.

ఆమె పీళ్ళు పెట్టడం ఆపి, అటువైపు నడిచింది.

"చిన్న లెటర్ టైపుచెయ్యాలి" అంటూ అప్పటికప్పుడే 'టైపి
కావాలి' అంటూ అందుకు కావాల్సిన అర్హతలూ, తనిచ్చే జీతం వివరా
అన్నీ డిక్టేట్ చేసి టైపు చేయించారు.

"రేపు పేపర్లో ఎడ్వర్‌టైజ్ చేయిద్దాము" చెప్పారు.

ఏ పనైనా రేపు చేద్దాం. ఎల్లుండి చేద్దాం అని ఆయన అనుకో
'రేపటిదాకా అక్కర్లేదు, ఏ పనైనా కాసేపు అయ్యాక చేద్దాం అనుకుం
చాలు బద్ధకం పెరిగిపోతుంది. ఆయనలోని ఈ చురుకుదనం' ధృతికి చా
నచ్చుతుంది.

• • • •

"పోయిన ఆదివారం రాలేదేం? ప్రేమ్ ఎక్కడికైనా తీసుకెళ్ళా
అడిగింది తల్లి.

ధృతి అసహనంగా చూస్తూ "మీరు ఏమీ కంగారుపడలేదా? కనీ
ఎదురుచూడలేదా?" అంది.

"పోయినసారి వచ్చినప్పుడు 'ధృతి ఆదివారాలు ఇలా వచ్చేస్తుం



చాలా బోర్‌గా వుంది అంకుల్' అన్నాడులేమ్మా" అందుకు అన్నారు సీతా
రామయ్య. అందుకే కంగారుపడలేదన్నట్లు.

"అందుకు కాదు నేను మానేసింది" గట్టిగా అంది.

"పోనీలే! ఎందుకైనా మంచిపనే చేశావు" అంది సుభద్ర.

తల్లి అలా ఎందుకు అందో అర్థంకాక ప్రశ్నార్థకంగా చూస్తుండి
పోయింది ఆమె.

"అక్కా! నవీన్ నీ కోసం...." కృతి ఏదో చెప్పబోతుండగా....
"నీ ట్యూషన్ టైమయింది వెళ్ళు" అని కసురుకుంది సుభద్ర.

"నవీన్ సంగతి ముందు చెప్పి వెళ్ళు" అంది ధృతి.

"నీ కోసం ఆ రోజు చాలాసార్లు వచ్చి వెళ్ళాడు" అని చెప్పి వెళ్ళి
పోయింది కృతి.

"హుం! వస్తాడు, రాక ఏం చేస్తాడూ? పెద్ద కలెక్టరీగిరీ వెలగబెడు
తున్నట్లు భావించుకుని, అతిగా వేషాలు వేసి వున్న ఉద్యోగం కాస్తా
పోగొట్టుకున్నాడు. కుండలు చింకీలు కొడుతుంటే రాక ఏం చేస్తాడు?"
అంది వెటకారంగా సుభద్ర.

ధృతి దిగ్గున లేచి నిలబడుతూ "నవీన్ ఉద్యోగం పోయిందా?"
అంది.

"ఆ....ఆ ఓనర్ని పట్టుకుని చితకతన్నాడు. అసలు పోలీసులు
జైల్లో పెట్టేవారు. సమయానికి మీ నాన్న వెళ్ళి అడ్డుపడ్డారు" అంది ముఖం
అంతా చిట్లించి సుభద్ర.

ఆమె వెంటనే తండ్రి దగ్గరికి "అసలు ఏం జరిగింది నాన్నా?"
అని అడిగింది,

సీతారామయ్య అంతా వింటూనే వున్నాడు— "ఎవరో అబ్బాయికి
పనిలో వుండగా ఏక్సిడెంట్ అయింది కాబట్టి, ఆసుపత్రి ఖర్చులు ఓనర్ని
భరించమని అడిగాడుట. దానికి ఆయన ఏదో తలతిక్కగా అన్నాడుట.
మాటామాటా పెరిగి, నవీన్ ఆయనమీద చెయ్యి చేసుకున్నాడు. నేవెళ్ళి
సర్ది చెప్పాను కాబట్టి సరిపోయింది. లేకపోతే ఆయన పోలీసులకి ఫిర్యాదు
చేసేవాడే" అన్నాడు.

ఆమె ఇంక ఒక్క నిమిషం కూడా అక్కడ నిలబడలేకపో...

వడివడిగా వెళ్ళిపోతున్న కూతుర్ని చూస్తూ "భగవంతుడా! ...బుద్ధి మార్చు" అంటూ తల కొట్టుకుంది సుభద్ర.

ధృతి వెళ్ళేసరికి నవీన్ ఏదో సీరియస్‌గా రిపేర్ చేస్తు... ఆమెని చూసి తలఎత్తి "రా....రా" అన్నాడు నవ్వుతూ.

ఆమె వెళుతూనే "వామనమూర్తిని కొట్టావట" అంది.

అతను కనుబొమలెగరేసి "పేపర్లో పడిందా? అప్పుడే నీకు... సిందీ" అన్నాడు.

"సంతోషించానుగానీ! నిజమేనా నేను విన్నది?" అంది.

"నీతో చెప్పిన వాళ్ళమీద నీకు అంత నమ్మకంలేదా?" అన్... నవ్వుతూ.

"వాళ్ళ సంగతి ఎలా వున్నా, నీమీద మాత్రం గొప్ప నమ్మ... కదా! తొందరపాటు కష్టాల్నే కాదు, నష్టాల్ని తీసుకొస్తుంది అన్న ... తాన్ని నమ్ముతావని."

"నేను తొందరపడ్డానని ఎలా నిశ్చయించుకున్నావు?"

"ఒక వ్యక్తిమీద చెయ్యి చేసుకోవడం తొందరపడటం కా...

"ముందు విదానంగానే చెప్పి చూశాను."

"వినలేదని కొట్టావు కదూ?"

"పూర్తిగా వినకుండా ఖండించడం, రెచ్చిపోవడం తప్పే... మాత్రం సహనం కూడా లేని వ్యక్తితో చర్చించుకోవడం ఇంకా... తప్పు అని తెలుసుకున్నాను. అందుకే....అలా...."

"ఎవరినయినా శారీరకంగా హింసించడం మానసికంగా బల... మయినవాళ్ళు చేసే పని. నువ్వు తొందరపడ్డావనే అనిపిస్తోంది."

"ఫరవాలేదు. నా తొందరపాటు ఒక ప్రాణాన్ని కాపాడగలి... నాకు అంతే చాలు. రెండు తినగానే వెంటనే డబ్బు అందజేశాడు. ... వైద్యసహాయం అంది పిల్లవాడు బ్రతికాడు. లేకపోతే యిచ్చేవాడా"

"సర్లే! ఇప్పుడేం చేస్తున్నావు మరి?"

"చూస్తున్నావుగా! ఇలా దొరికిన ప్రతి పనీ చేస్తున్నాను" అ... స్క్రూ డ్రయివర్‌తో మిక్సీ ఓపెన్ చేస్తూ.



ధృతి అతన్నే గమనించసాగింది. ఇందాకట్నుంచీ తనతో మాట్లాడుతూ కూడా అతను చకచకా తన పని తను చూసుకుంటూనే వున్నాడు. ఏకాగ్రత అనేది గొప్ప వరం. అందరికీ రాదు.

"రఫీ ఆటో ఇప్పిస్తానన్నాడు. రేపు వెళ్ళి అడగాలి.

"ఒద్దు! నువ్వు ఇదివరకటి నవీన్‌ని కాదు. ఇప్పుడు చాలా ఉద్రేకపడుడిలా మారావు. నీ ఈ స్వభావానికి ఆటో నడపడం సరిపడదు" అంది వెంటనే అడ్డుపడుతూ.

"నేను అన్నింటికీ వుద్రేకపడను, ఉద్రేకపడాల్సినచోట శాంతి సూత్రాలూ వల్లించను."

"అంతకంటే ఎవరి దగ్గరయినా డ్రయివర్ వుద్యోగం..." అంటూ ఏదో స్ఫురించినట్లు ఠక్కున ఆగిపోయింది.

నవీన్ ఆమె ఆగిపోయేసరికి "ఊ....చెప్పు...." అన్నాడు.

"చెప్తే ఏమీ అనుకోకూడదు మరి" అంది చాలా సందేహిస్తున్నట్లు మొహం పెట్టి.

అతను తన పనిలో మునిగిపోయి "అనుకోనులే....చెప్పు తొందరగా" అన్నాడు.

"ధర్మానందరావుగారి డ్రయివర్ పని మానేశాడు. ఆయన దగ్గర ఆ పోస్టు ఖాళీగా వుంది. కానీ...."

"కానీ నీకిష్టం లేదా?" అడిగాడు.

ఆమె మాట్లాడలేకపోయింది.

"ఒక డ్రయివర్ నీ ఫ్రెండని చెప్పుకోవడం నామోషీగా అనుకుంటున్నావా?" అడిగాడు ఆమె కళ్ళలోకి చూస్తూ.

"అదికాదు. ఆయన దగ్గర కాస్త కష్టమే."

"చూద్దాం! నువ్వేమీ సిఫార్సు చేయనక్కర్లేదు. నేను రేపు వెళ్ళి ప్రయత్నిస్తాను."

"విష్ యూ బెస్టాఫ్ లక్."

"థాంక్యూ!"

* * * *

ధృతి అంత టెన్షన్ ఎప్పుడూ అనుభవించలేదు. నవీన్ లోపలికి

వెళ్ళి పది నిమిషాలయింది. వెళ్ళేటప్పుడు తన ముందునుంచే వెళ్ళా
కానీ పలకరించలేదు. పేపర్‌లో ప్రకటన చూసి కాబోలు ముగ్గురు నలు
గురు ఇంటర్వ్యూకి వచ్చి వెళ్ళారు.

లీల వచ్చి ఏదో చెప్పింది. ధృతి మనసు అక్కడ లేదు. ఏదో
ఆలోచిస్తోందని తెలుసుకుని వెళ్ళిపోయింది.

నవీన్ గదిలోంచి బయటికి వచ్చాడు. అర సెకనుపాటు ఆమెవైపు
చూసి చిన్న నవ్వు నవ్వి తల వంచుకుని వెళ్ళిపోయాడు.

ఆ నిమిషం నుండీ అతను ఫోన్ చేసి ఇంటర్వ్యూ వివరాలు చెప్తా
డేమోనని ఎదురుచూస్తూనే గడిపింది. కానీ అలాంటిదేమీ రాలేదు.

సాయంత్రం సన్నజాజి పందిరి క్రింద నిలబడి మొగ్గలు కోస్తూ
కూడా ఆ విషయమే ఆలోచించసాగింది.

"ధృతీ!" అని ప్రేమ్ పిలిచాడు.

ఆమె అటు చూసేసరికి అతనూ, ధర్మానందరావుగారూ కట
లాన్‌లో కూర్చుని చెస్ ఆడుతూ కనిపించారు. వారి దగ్గరకి నడిచి "గుడ్
ఈవినింగ్" అని విష్ చేసింది.

"కూర్చో!" అన్నారాయన తల పంకించి.

ఆమె వారి ఆటనే శ్రద్ధగా గమనించసాగింది.

"ఈ రోజు గెలుపు నాదే అంకుల్" ముందుకి వంగి హుషారుగా
చెప్పాడతను.

ఆయన వెనక్కివాలి చిరునవ్వు నవ్వారు.

తన బంటు జరుపుతూ "డ్రయివర్ కుదిరాడా?" అడిగాడు ప్రేమ్.

జవాబుగా ఆయన పెద్దగా నవ్వారు.

ధృతి వూపిరి బిగబట్టి ఎదురుచూడసాగింది ఏం చెప్తారోనని.

"ఇంటర్వ్యూకి ముగ్గురు నలుగురు వచ్చి వెళ్ళారు. నాకు మాత్రం
ఒకతను బాగా నచ్చాడు" అన్నారు.

ఆమె ఆత్రుతగా ఎదురుచూడసాగింది తర్వాత ఆయన చెప్పబోయే
వివరాలకోసం.

"చెక్!" అన్నాడు ప్రేమ్.

ఆయన కనుబొమలు ముడిచి ముందుకి వంగారు తన రాజు



తప్పించడం కోసం.

ఆమెకి ఆ నిమిషంలో ప్రేమ్ మీద పీకలదాకా కోపమొచ్చింది.

ఆయన ఆ తర్వాత ఏమీ మాట్లాడకుండా దృష్టి ఆటమీదే కేంద్రీక
రించి ఆడసాగారు.

ఆయన చెప్తూ ఆపేసిన విషయాన్ని పొడిగించేంత చనువు లేదు
ధృతికి. అందుకే ఓరిమిగా ఎదురుచూసింది కాసేపు. ఆయన ఆ విషయమే
మరిచిపోయినట్లు కనిపించారు.

ప్రేమ్ కూడా పెద్దగా శ్రద్ధ పెట్టలేదు దాని గురించి.

"నీ ఆట కట్టు ఇంక" అన్నారు ప్రేమ్‌తో.

"అంకుల్!" అన్నాడతను చిన్నపిల్లాడిలా గునుస్తూ.

"సుబ్బరాజూ! ఇది తీసెయ్" అన్నారు.

ధృతి లేచి నిలబడి "వెళ్ళొస్తాను సర్!" అని వెనక్కి తిరిగేసరికే
ఇంతకుముందు చేసిన ఉద్యోగం ఎందుకు మానేశావ్? అనడిగితే అతను
ఏం చెప్పాడో తెలుసా?" అన్నారు.

"ఎందుకు మానేశాడటా?" ప్రేమ్ అడిగాడు.

"నేను మానేయలేదు. ఓనర్ని కొట్టాను. అతనే తీసేశాడు" అని
తడబడకుండా చెప్పాడు" అని ఓ నిమిషం ఆగి చిన్నగా నవ్వి చెప్పారు.

"ఆ మాటలు చెప్పేటప్పుడు అతని కంఠంలో ధ్వనించిన నిజా
యితీ, నిర్భయత్వం, నేను తప్పు చేయలేదన్న ఆత్మవిశ్వాసం నాకు
నచ్చాయి."

"ఎందుకు కొట్టాడు?"

"ఏమో! అది నాకనవసరం అనిపించింది. అతను నిజానికి ఏ కార
ణము చెప్పినా పరవాలేదు. అటువంటిది నిజాయితీగా నిజం చెప్పాడు.
అందుకనీ...."

"కొంపదీసి అతనికి ఉద్యోగం ఖాయం చేశారా?" ప్రేమ్ కాస్త
భయంగా అడిగాడు.

ఆయన పెద్దగా నవ్వేస్తూ "మధ్యన నీకెందుకయ్యా భయం? కావ
లిస్తే నువ్వు అతన్ని డ్రైవ్ చేయమని అడగకు. నీకెటూ డ్రైవింగంటే
యిష్టమేగా?"

ధృతి చిన్నగా నవ్వుకుంటూ తన వాటావైపు నడిచింది.

ప్రేమ్ మరుసటిరోజు ప్రొద్దుటే వికారాబాద్ వెళ్ళాడు. వెళ్ళేటప్పుడు ఆమెకి చెప్పి వెళ్ళాడు. "నేను లేనప్పుడు నువ్వు ఎలా గడుపుతావో" అన్నట్లు మాట్లాడాడు. ఆమెకి నవ్వొచ్చింది. ఒకరు అతివృష్టి... మరొకరు అనావృష్టీనూ.

పది గంటలకల్లా ధర్మానందరావుగారి కారు గ్యారేజీలోంచి బయటకొచ్చింది. నవీన్ దిగి డోర్ తెరుస్తూ ఔట్‌హౌస్ వైపు చూశాడు.

ధృతి వెంటనే చిరునవ్వు నవ్వింది.

ప్రతిగా నవ్వి వెంటనే తల తిప్పేసుకున్నాడు. ఇష్టమయిన వాళ్ళు ఎదురుగా వుండీ మాట్లాడకపోవడం ఎంత బాధాకరం.

ఆరోజు మొత్తం ఆమె అతనితో ఒక్కమాటైనా మాట్లాడటానికి ప్రయత్నిస్తూనే వుంది. కానీ అవకాశం దొరకలేదు.

"ఆదివారం నువ్వు మా ఇంటికొస్తున్నావు, కాదనకూడదు. ఎందుకంటే నా పుట్టినరోజు" అంది లీల.

ధృతి నిజానికి నవీన్‌తో కలిసి గడపాలని వుంది. కానీ లీల మాటని కూడా తోసిపారేయాలనిపించలేదు.

"ఒక్క గంటయితే ఓ.కె." అంది.

లీల ఫక్కున నవ్వి "అంతసేపు కూడా మా ఇంట్లో వుండలేవు నువ్వు" అంది.

"అదేం?"

"చూస్తావుగా! తినబోతూ రుచులెందుకు అడగటం?"

"కృష్ణమూర్తిని కూడా పిలిచావా?"

"జిడ్డునా? ఎందుకు తల్లీ! ఆరోజు కూడా నేను సుఖంగా వుండటం నీకు ఇష్టంలేదా?"

ధృతి నవ్వేసింది.

జీవితం అడవిలా కాదు, పూదోటలా వుంచుకోవాలి. ప్రతి చిన్న విషయంలో కూడా ఒక పద్ధతీ, పరిశుభ్రతా వుంటేనే ఒకవిధమైన సొగసూ, అందం మన కళ్ళకి కనపడతాయి. లేకుంటే అంతా వికారం.

లీల ఇల్లు చూసేసరికి ధృతికి కళ్ళు తిరిగినంత పనైంది. ఇల్లు చాలా



పెద్దదే! ఏడు, ఎనిమిది గదులున్నాయి. కానీ ఒక్క గదిలో కూడా జానెడు జాగా కూర్చోడానికి అనువుగా లేదు.

"ఇది ఇంత స్టయిలుగా తయారవుతుంది. ఇల్లు ఎందుకు శుభ్రం చేసుకోదు అనుకుంటున్నావు కదూ! అటు చూడు. వాడు మా తమ్ముడు. మైకేల్ జాక్సన్ శిష్యుడ్ని అంటూ ఇరవైనాలుగు గంటలూ ఆ రికార్డులు పెట్టుకుని ఎగుర్తూనే వుంటాడు. కాళ్ళకీ, చేతులకీ ఏవి అడ్డమొస్తే అవి తన్ని పారేస్తాడు. ఆ పక్కగదిలో కూర్చుని మట్టీ మశానం పెట్టి ఏదో చేస్తోందే అది మా పెద్దచెల్లెలు. దీనికి టీవీలో ఏం చూపిస్తే అవి నేర్చేసుకుని చేసెయ్యాలనే తపన! వంటింట్లో ఇంకో చెల్లెలు వుంది. దానికి పాక శాశం పిచ్చి. అపూర్వమైన ప్రయోగం ఏదో చేస్తూ వుండి వుంటుంది బహుశా! మా అమ్మకి సినిమాల పిచ్చి. భాషాభేదం లేకుండా అన్ని సినిమాలూ చూస్తుంది. ప్రస్తుతం ఏదో మళయాళం సినిమా కెళ్ళిందిట. ఇంటికొచ్చిరాగానే వి.సి.పి.లో ఏదో కేసెట్ పెట్టుకుని బిజీగా అయిపోతుంది. పాపం ఇక చివరగా ఆ మూల గదిలో మా తాతగారు వున్నారు. చూపిస్తా పద. ఆయనకి పరిచయం చేస్తాననుకుంటే మాత్రం నీ ఆశ అడియాసే. ఆయన మన ప్రపంచంలో లేరు."

ధృతి ఆయన్ని చూసింది. సీరియస్‌గా గోళ్ళు కొరికేసుకుంటూ ఏవో చదివేస్తున్నారు.

"ఆయన దగ్గరికెళ్ళి నమస్కారం అని చూడు ఏమవుతుందో."

"ఏమవుతుంది?" భయంగానే అడిగింది ధృతి.

"అమాంతం కీచుగా అరిచి, 'ఏదీ నా రివాల్వర్? యుగంధర్ నిన్ను వెన్నంటే వున్నాడు. నేను ఏజెంట్ 007ని' అంటూ నీమీద పడి కరచినంత పనిచేస్తాడు."

ఆమె హావభావాలు చూసి నవ్వాపుకోలేకపోయింది ధృతి.

"నవ్వకు! ఆపైన మేడమీద కూర్చుని "పెనుచీకటాయెను లోకం" అని పాడ్తోందే అది మా అక్క. దాన్ని, దాని ఇద్దరు పిల్లల్నీ వదిలిపెట్టి మా బావ అలిగి వెళ్ళిపోయాడు- మా తాతయ్యవల్లే."

"ఏం జరిగింది?"

"ఏముందే! ఈయన ఇలా మునివేళ్ళమీద కూర్చుని 'యుగంధర్'

ప్రమాదంలోంచి ఎలా బయటపడ్డాడా అని ఆత్రుతగా చదువుతుండగా బావ వచ్చి నవ్వుతూ 'బాగున్నారా?' అని పలకరించాడట. నేను టపా చస్తుంటే నన్ను కుశలప్రశ్నలు వేస్తావా అని లాగిపెట్టి చెంపమీద అయి వేళ్ళు పడేట్లు కొట్టాడు. ఇంకేముంది.... మా బావ కంచికీ, అ ఇంటికి."

"నిజంగా!" ఆశ్చర్యంగా అడిగింది ధృతి.

"కావాలంటే పలకరించి చూడు."

"వద్దులే" అంది భయంగా ధృతి.

ఇంతలో మెట్లు దిగుతూ "చీకటిలో కారుచీకటిలో" అని పా పాడుతూ వస్తోంది ఒకావిడ.

"అక్కా! మా ఫ్రెండ్" అని లీల పరిచయం చెయ్యబోయింది.

"పోతే పోనీ పోరా! ఈ పాపపు జగతిని...." అంటూ రాగంతీస్తు సాగిపోయిందావిడ.

ఇద్దరు పిల్లలు ఆవిడ కొంగుపట్టి లాగుతూ "అమ్మా....ఆకలీ..." అంటూ రాగయుక్తంగా ఏడుస్తూ వెళుతున్నారు.

గదిలోంచి ఈలోగా ఒక వస్తువు వచ్చి వారి మధ్యలో పడి భళ్ళ పగిలింది.

"ఫ్లవర్‌వాజ్! ఇది మా తమ్ముడి విన్యాసం" అంది లీల.

"కళా, రూపా...." అని గట్టిగా అరిచింది.

మొహం అంతా రంగులు అంటుకునీ, చేతుల్నిండా బంకమట్టితో ఒకమ్మాయి వచ్చి విసుగ్గా "ఏంటే?" అంది.

ఈ అమ్మాయి మా ఫ్రెండ్. ఇది కళ అని నా చెల్లెలు" అంటూ వుండగానే....ఆ అమ్మాయి చేతుల్ని ఒక దగ్గరికి తీసుకురాలేకా, అక్కడ వుంచలేకా, నానా అవస్థలూపడి 'నమస్తే' అంటూనే పరుగులాంటి నడకతో వెళ్ళిపోయింది.

వంటింట్లోంచి రూప కాబోలు వచ్చింది. మొహం అంతా చెమట జిడ్డు. వేసుకున్న నైటీనిండా పసుపు, మూనె మరకలూ! నానా జిడ్డుగా వుందాకారం.

లీల మళ్ళీ పరిచయం చెయ్యబోయేలోగానే 'కెవ్వు'మని అరిచి



"మాడిపోయింది, మసైపోతోంది" అంటూ వంటింట్లోకి పరుగుతీసింది.

"ఆ....ఇప్పుడు చెప్పు! ఏం తీసుకుంటావ్? కాఫీనా, టీనా?" అని లీల అడుగుతుంటే-

"లీలా! ఏమీ అనుకోకపోతే మనం ఇద్దరం వెంటనే బైటికెళ్ళి ఏదయినా తిందాం" అంది ధృతి.

లీల తల వెనక్కివాల్చి నవ్వుతూ "అలాగే! పద. కానీ మా అమ్మగారిని నువ్వు మిస్ అవుతున్నావు అంటూ వుంటే–

"మళ్ళీ యింకోసారి వస్తాలే.... ముందు పద" అంటూ తొందర చేసింది ధృతి

"ఉవ్వ....ఉవ్వా" అంటూ భయంకరమైన చప్పుళ్ళూ, అరుపులూ వాటిని వెన్నంటి ఏవో వస్తువులు పగిలిన చప్పుళ్ళు అయ్యాయి లీల తమ్ముడి గదిలోంచి.

వెంటనే వాళ్ళ తాతయ్య "ఎవరదీ? కాల్చేస్తా, పేల్చేస్తా" అంటూ ఓ చిన్న పిస్టల్‌తో బైటికి రావడం చూసి గబగబా గుమ్మందాటి ఇవతల కొచ్చిపడింది ధృతి.

"భయపడకు! అది దీపావళి పిస్టలేలే" అంటూ తనూ ఆమె ననుసరించింది లీల.

* * * *

"బాబోయ్! ఆ ఇంట్లో మనం అయితే ఒక్కక్షణం కూడా వుండలేము" అని చెప్తూ ఆ సంగతులు గుర్తుతెచ్చుకుని పడిపడీ నవ్వుతున్న ధృతినే కన్నార్పకుండా గమనించసాగాడు నవీన్.

"ఏమిటీ చూస్తున్నావ్?"

"నీకంత నవ్వెలా వస్తోందా అని?"

"నీకు రావడంలేదా? డిటెక్టివ్ పుస్తకాల పిచ్చి తాతనీ, అస్తమానం బ్రేక్‌డాన్స్ చేస్తూ, అన్నింటినీ బ్రేక్ చేస్తున్న వాళ్ళ తమ్ముడినీ తలచుకుంటుంటే...."

"నువ్వు ఒక్క గంటే వున్నావు కాబట్టి ఇలా నవ్వగల్గుతున్నావు. కానీ పాపం ఆ అమ్మాయి పరిస్థితేమిటి? ప్రతిరోజూ ఇంతమంది పిచ్చి వాళ్ళతో వేగుతూ ఎంత నరకం అనుభవిస్తోందో కదా!"

"ఆ అమ్మాయి సంగతి నీకు తెలియదు కాబట్టి అలా అంటున్నావ్. తను అసలు ఏమీ పట్టించుకోదు. అక్కని భర్త వదిలేసిన విషయం, తమ్ముడ్ని పోలీసులు పట్టుకుని జుట్టు కత్తిరించి చితకతన్నిన విషయం ఒకేలా చెపుతూ నవ్వగలదు. ఆమె ఏ విషయం గురించయినా మధనపడము, బాధపడటం అసలు జరగదట."

"నిజంగా! అలాంటివాళ్ళు కూడా వుంటారా? శుభ్రంగా మొగుడు సంపాదించిపెడుతుంటే ఇంట్లో కూర్చుని తిన్నదరగక, నిర్లిప్తంగా జీవితం మీద విరాగక్తత అనే ఆడవాళ్ళని చూశాను. అన్నీ వున్నా ఏదో తక్కువై పోయిందనీ, షారూఖ్ ఖానో, కమలహాసనో వచ్చి తమని వరించలేదని బాధపడే ఆడపిల్లలు నాకు తెలుసు. తల్లి విసుక్కుందనో, తండ్రి మందలించాడనో ఇల్లువదిలి వెళ్ళిపోయేవాళ్ళనీ, ఆత్మహత్యా ప్రయత్నాలు చేసేవాళ్ళ గూర్చి పేపర్లో చూస్తాము. అటువంటిది జీవితంలో కష్టాలు అని ఎవరితోనూ చెప్పుకోలేని ఇటువంటి కష్టాలు వుండి కూడా అంత ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆ అమ్మాయి వుండగలుగుతోంది అంటే చాలా 'గ్రేట్'" అన్నాడు.

ధృతి కూడా నవ్వు మానేసి ఆలోచించింది. "నిజమే! ఇవి చెప్పుకోలేని కష్టాలు. నాలాంటిది అయితే వాళ్ళందర్నీ కాళ్ళు విరగ్గొట్టి ఓమూల కూర్చోబెట్టేది. లేదా పిచ్చెక్కిపోయేది. ఆలోచించి....ఆలోచించీ...."

"ఇప్పటినుంచీ చాలా బాధలలో వున్నామూ అనిపించినప్పుడల్లా లీలా వాళ్ళింటికి వెళ్ళి ఓ గంట గడిపిరా."

"అమ్మో! అంత శిక్ష వద్దు" అని నవ్వేసి "ఇంతకీ ఒట్టి మాటలే లేక పార్టీ యిచ్చేది ఏమైనా వుందా?" అడిగింది.

అతను వెంటనే జేబులు తడుముకుని జేబులోంచి ఓ స్ప్రింగ్ పిప్పర్‌మెంట్ తీసిస్తూ "ఇదే ప్రస్తుతానికి నేనివ్వగలిగే పార్టీ అనుకో" అన్నాడు.

"థాంక్యూ!" అంది ధృతి దానిని అపురూపంగా అందుకుంటూ.

వికారాబాద్ నుండి ప్రేమ్ వచ్చి రాగానే ధృతి కోసం వాళ్ళ ఇంటికొచ్చేశాడు. అతనితోపాటు "ద్రాక్షపళ్ళ బుట్టలు" కూడా తెచ్చాడు.

అతన్ని చూడగానే సుభద్రకీ, సీతారామయ్యకీ మొహాలు చేటంత



అయ్యాయి.

ధృతి కాఫీ తెచ్చింది.

"అమ్మా, నాన్నగారూ కూడా ఈ నెలాఖరుకి వస్తామని రాశారు" అన్నాడు ప్రేమ్ కాఫీ తాగుతూ.

అతను చెప్పాలనే చెప్పాడో, లేక యధాలాపంగా అన్నాడో ధృతికి అర్థంకాలేదు.

అతను వెళ్ళిపోయాక ఇంట్లో తర్జన భర్జనలు జరిగాయి.

"చూశారా! అబ్బాయి చూచాయిగా తల్లీ, తండ్రీ వస్తున్నారని తెలియచేశాడు. అంటే మనసులో ఉద్దేశం అన్నమాటేగా" అంది తల్లి.

"అవును! లేకపోతే యింత అర్జెంటుగా ఎందుకు వస్తారూ?" అన్నాడు తండ్రి.

"ఈ నెల ఏం కొన్నా కొనకపోయినా మంచి కుర్చీలు రెండు కావాలి" అని తేల్చేసింది సుభద్ర.

ధృతి అంతా వింటూనే వుంది. కానీ ఏమీ మాట్లాడదల్చుకోలేదు. తల్లితో వాదించడం, ఆమెని దేనికైనా ఒప్పించడం అంత వ్యర్థమైన పని ఇంకొకటి లేదు. తను గట్టిగా విదిలిస్తే ఆమె వెక్కి వెక్కి ఏడవడమో, ఆయాసం తెచ్చుకోవడమో చేస్తుంది. నవీన్ చెప్పినట్లు ఉద్రేకపడవలసి వచ్చినప్పుడు ఎలాగో తప్పదు. ఇప్పట్నించీ ఎందుకు? అనుకుంది.

* * * *

"ధృతీ! బోర్డ్ డైరెక్టర్స్ మీటింగ్‌కి వెళ్ళాలి మనం" అని చెపుతూనే ధర్మానందరావుగారు బ్రీఫ్‌కేస్‌లో అవసరమైన కాగితాలూ, ఫైల్సూ సర్దసాగారు.

ధృతి, ఆయన బయటికి రాగానే నవీన్ కారు తీసుకొచ్చి సిద్ధంగా వుంచాడు.

ధృతి వెనక సీట్లో ధర్మానందరావుగారి పక్కన కూర్చుని నవీన్ కేసే చూడసాగింది.

నవీన్‌కి కూడా అద్దంలో ఆమె కనిపించసాగింది. అతను కనీ కనిపించకుండా నవ్వాడు.

సాయంత్రందాకా మీటింగ్‌లోనే గడిచిపోయింది. ధృతి 'మినిట్స్'
నోట్ చేయడంలో బిజీ అయిపోయింది. మధ్యలో లంచ్ బ్రేక్‌లో
కోసం చూసింది. అతను కనపడలేదు.

ఇంటికొచ్చేసరికి చీకటి పడిపోతోంది. "అసలేమైనా తిన్నాడో
లేదో!" ఆమె నవీన్ గురించే ఆలోచించసాగింది.

ఇంటి దగ్గర కారు ఆపగానే, నవీన్ వచ్చి డోరు తెరిచి నిలబడ్డాడు.
మొదట ధర్మానందరావుగారు దిగారు. తర్వాత ధృతి దిగుతూ చేతిలో
బ్రీఫ్‌కేస్ తీసుకుంది.

"డ్రైవర్ తెస్తాడులే!" అన్నారాయన.

నవీన్ ఆమె చేతిలోంచి బ్రీఫ్‌కేస్ అందుకుంటుంటే ఆమెకి ఎం
అనిపించింది.

హాల్లోకి రాగానే "సుబ్బరాజూ కాఫీ తీసుకురా!" అన్నారా
అలసటగా. ధృతి వెళ్ళిపోబోతుంటే "ఆగు. కాఫీ రాగి వెళ్ళు" అన్నా

నవీన్ బ్రీఫ్‌కేస్ అక్కడ పెట్టి నిలబడ్డాడు.

"ఇంక నువ్వెళ్ళవచ్చు!" అన్నారు అతన్నే చూసి.

అతను తల ఊపి, ధృతికి కళ్ళతోనే చెప్పి వెనక్కి తిరిగా
అతను గుమ్మం దాటుతూ వుండగా ప్రేమ్ ఎదురొస్తూ కనిపించాడు.

ప్రేమ్ ఓ క్షణం ఆశ్చర్యంగా చూసి, అంతలోనే "హా
అన్నాడు.

నవీన్ మర్యాదపూర్వకంగా విష్‌చేసి వెళ్ళిపోయాడు.

ప్రేమ్ విస్మయంగా చూస్తూ లోపలికి వచ్చి అతను
అంటుంటే—

"కొత్త డ్రైవర్" అన్నారు ధర్మానందరావుగారు.

ప్రేమ్ వెంటనే ధృతి వైపు తిరిగి చూశాడు.

ఆమె ఏమీ మాట్లాడలేదు. చూపులు తిప్పుకుంది.

ఇంతలో సుబ్బరాజు కాఫీ తేవడంతో అందరికీ సర్వ్ చే
సాగింది.

ధర్మానందరావుగారు మీటింగ్ విశేషాలు ప్రేమ్‌కి చెప్తున్నా
ప్రేమ్ వింటూనే మధ్యమధ్యలో ధృతి వైపు చూస్తున్నాడు.



కాఫీ తాగడం పూర్తవగానే ఆమె ధర్మానందరావుగారి వద్ద సెలవు
తీసుకుని వెళ్ళిపోయింది.

ప్రేమ్ ఎలాగో నవీన్ ఎవరో ఆయనకి చెప్పేస్తాడు. కనీసం తన
ముందు ఆ విషయం ఎత్తలేదు. అంతేచాలు అనుకుంది. ఆ విషయం విన
గానే ఆయన ఏమనుకుంటారో? "ఎందుకు చెప్పలేదూ?" అని తననీ,
నవీన్‌నీ పిలిచి అడుగుతారేమో! ఛీ అలా చేయరు. నవీన్ తనంతట తాను
సంపాదించుకున్న ఉద్యోగమిది. ఇందులో తన ప్రమేయం ఏమీలేదు.

* * * *

"అక్కా! మా కాలేజ్ వాళ్ళు 'గోవా ఎక్స్‌కర్షన్స్'కి తీసుకెళు
తున్నారు. నేను కూడా వెళ్దామనుకుంటున్నాను" చెప్పింది కృతి.

వంటగదిలో క్రింద కూర్చుని కూరలు తరుగుతున్న ధృతి ఆశ్చ
ర్యంగా తల ఎత్తి చూసింది.

"వెళ్ళనా అని అడిగే స్థితి నుంచి వెళుతున్నాను" అని చెప్పేంతగా
ఎదిగిపోయావా? శభాష్!" అంది కాస్త హేళనగా.

"అమ్మా, నాన్నగారూ కూడా సరేనన్నారు" నీదేం లెక్క అన్న
ట్లుగా వుంది ఆమె వైఖరి.

ధృతికి సహనం హద్దులు దాటింది. చీరల షాపులో అరువు పెట్టి
తల్లి ఒకేసారి ఐదుచీరలు కొన్నట్లు రాత్రి చెప్పింది. తమ్ముడికి మంచివి
రెండు జతలు తీసుకుందామనుకున్న తను ఆ అప్పు తీరేవరకూ తీసుకో
కూడదని ఆగిపోయింది. ఈలోగా ఇన్‌స్టాల్‌మెంట్స్‌మీద కుర్చీలూ, చిన్న
టీపాయ్ తెచ్చేశాడు తండ్రి. తను 'వద్దు' అంటే "నీకేం తెలియదు. నీ
మొహం" అని తేల్చిపారేశాడు. ఈలోగా చెల్లెలు మరో బాంబు పేల్చింది.
తనేమయినా కుప్పలకొద్దీ సంపాదిస్తోందనుకుంటున్నారా? ఈ విధంగా
సంసారం చేస్తే మళ్ళీ మొదటికొచ్చి పీకలవరకూ అప్పుల్లో కూరుకుపోవ
టము ఖాయం.

"ముందు బుద్ధిగా చదువుకో. వచ్చే సంవత్సరం చూద్దాం విహార
యాత్రల సంగతి" అంది తన పని ఆపకుండా.

రవి అడిగితే మాత్రం ఎంతయినా యిచ్చేస్తావు" నెత్తిన పున్న
కుండ భళ్ళున బద్దలైనట్లు ఏడుస్తూ అంది కృతి.

"వాడు పుస్తకాల కోసం, ట్యూషన్ ఫీజుకోసం అడిగాడు. తిరగడానికి అడగలేదు" తనూ గొంతు పెంచి చెప్పింది.

ఈ గొడవకి పడుకున్న సుభద్ర లేచొస్తూ "ఏం జరిగింది?"

"మనదేమీ రాజభవనం కాదు, జరుగుతున్న గొడవ విని పోవడానికి" అంది ధృతి కోపంగా.

"ఔను, చిన్నపిల్ల సరదాపడుతోందని నేమూ, నాన్నగారూ నన్నాము. దాన్ని అనవసరంగా ఏడిపించకు" అంది తల్లి.

"ఏడుస్తోందికదా అని ఒప్పుకుంటే ఈరోజు దీనికి ఏడుస్తుంది, రేపు మరో దానికి ఏడుస్తుంది. ప్రతిసారీ మనం అది అడిగినవి గలమా?"

"నువ్వు అన్నీ అతిగా ఆలోచిస్తావు."

ఇంతలో 'ధృతి' అన్న నవీన్ గొంతు వినిపించింది. ధృతి పీట గోడవారగా పెడుతూ "వస్తున్నాను" అంటూ ముందు గదిలో చింది.

కృతి ముక్కులు ఎగపీలుస్తూ, చెప్పులు వేసుకుని పెద్దగా చేస్తూ బయటికి వెళ్ళిపోయింది.

వెళుతున్న కృతిని గమనించి "ఏమైంది?" అడిగాడు నవీన్.

"ఈవిడగారు 'గోవా' వెళుతుందిట. పంపించకపోతే ఏడు దట...." ధృతి ఇంకా పూర్తి చేయకుండానే.

కృతి గిరుక్కున వెనక్కి వచ్చి "నువ్వు బయటి వా గురించేమీ చెప్పక్కర్లేదు. పంపిస్తే పంపించు. లేకపోతే లేదు!" ఉక్రోషంగా.

"కృతీ!" అంటూ ధృతి కోపంగా లేచింది.

"ఎందుకే దానిమీద అంతచేటు నోరు చేసుకుంటావు? మనసుపడి మూడొందలు ఖర్చుపెట్టి పిక్నిక్ వెళతానంటే పంప మనసురాదు కానీ, పరాయి వాళ్ళకి గుప్పెళ్ళకొద్దీ డబ్బు పంచిపెట్టగ అంది సుభద్ర కృతికి వత్తాసుగా.

ధృతికి ప్రపంచం గిర్రున తిరిగిపోయినట్లుగా అనిపించింది. కళ్ళలోకి చూడలేకపోయింది.



నవీన్ లేచి కృతి దగ్గరగా వెళ్ళి "ఛీ....అలా ఏడవకూడదు. అక్కని నెమ్మదిగా అడగాలి కానీ అలా అసహ్యంగా ఏడుస్తారా? ఏడ్చేటప్పుడు నీ ముఖం ఎలా వుందో అద్దంలో చూసుకో ..." అన్నాడు చనువుగా.

"మా మొహాలు ఏడ్చినట్లే వుంటాయి బాబూ! దానికి 'పెరటిచెట్టు మందుకి పనికిరాదన్నట్లు' మేము తప్ప అందరూ పనికొస్తారు" ఘాటుగా అంది సుభద్ర.

"నవీన్! కాసేపలా బయటికి వెళ్దామా....?" అడిగింది ధృతి భరించలేనట్లు.

"చీకటి పడుతోంది. ఇప్పుడెక్కడికీ వెళ్ళక్కరలేదు. నువ్వు నీకంటే చిన్నవాళ్ళని ఆంక్షల్లో పెట్టినట్లే, నువ్వూ పెద్దల అదుపుఆజ్ఞల్లో వుండవలసిందే" అంది అధికారపూర్వకంగా సుభద్ర.

ఆమె రోషంగా తలెత్తి ఆవేశంగా ఏదో అనబోయేంతలో-

"ధృతీ! నిన్న ఆఫీస్‌లో ఎడ్వాన్స్ ఇచ్చారు. ఈ వెయ్యి రూపాయలూ వుంచు. అమ్మకోసం ఆ రోజు చాలా ఖర్చుపెట్టావు" అన్నాడు పర్సులోంచి డబ్బులు తీస్తూ.

"నవీన్! బదులు తీర్చుకుంటున్నావా? అలాగైతే అసలు నేను నీ దగ్గర తీసుకున్నవన్నీ కలిపితే ఎంతవుతుందో నాకు లెక్కతెలీదు. నేనసలు నీ ఋణం...." అన్నీ పూర్తిచేయలేక ఏడ్చేసిందామె.

"ఋణం, అప్పని పెద్ద పెద్ద మాటలు వాడకు. మళ్ళీ అవసరమైతే తీసుకుంటాగా" అన్నాడు ఆమెని వూరడిస్తూ.

ఐకమత్యంతో ఎటువంటి కష్టాలనయినా ఎదుర్కోవచ్చు. విభేదాలు వస్తే చిన్నచిన్న సమస్యల్ని కూడా పరిష్కరించుకోలేము.

"నన్ను క్షమించు. నేను ఒకే ఒకసారి నీకు సాయపడి, అందుకు ప్రతిగా ఘోరమైన అవమానం చేశాను" అంది ధృతి.

"ఏయ్ పిచ్చీ! అవమానాలూ, ఆవేదనలూ లాంటి పదాలు స్నేహితుల మధ్యన రాకూడదు. అందరూ మన పద్ధతిలో ఆలోచించాలనీ, మననే అనుసరించాలనుకోకూడదు. ఎవరి దారి వాళ్ళది అని వదిలేస్తూ వుండాలి" అన్నాడు.

సుభద్ర విసవిసా నడుచుకుంటూ లోపలికెళ్ళిపోయింది.

నవీన్ "వస్తా" అంటూ లేచి "స్వార్థం ఒకసారి మనసులోకి వచ్చిందంటే అది ఎవ్వరినీ ప్రశాంతంగా వుండనివ్వదు" అన్నాడు.

ఆమె కళ్ళు తుడుచుకుని అతనికేసి చూసింది.

"మనమీద మనం నమ్మకం ఎట్టి పరిస్థితులలోనూ పోగొట్టుకోకూడదు. ఎదుటివారు రెచ్చిపోయి మాట్లాడుతుంటే, వారిదే నిజమేననుకోకూడదు. బహుశా వారు చెప్పే విషయంమీద వారికే నమ్మకం తక్కువకాబోలు అనుకోవాలి" అన్నాడు నవ్వుతూ.

ఆమెకి కూడా నవ్వొచ్చేసింది. బయటికొచ్చి అతనికి వీడ్కోలు యిచ్చింది. ఆ రాత్రి ధృతి భోజనానికి పిలిస్తే తల్లీ, కృతీ రాలేదు. తండ్రికీ తమ్ముడికీ పెట్టి తను పడుకుంది. "లేనప్పుడు ఎన్నోసార్లు పస్తులున్నాం. ఉండీ ఈ దౌర్భాగ్యమేమిటో" అనుకుంది బాధగా.

ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని ఆమె అనుకోలేదు కానీ మరీ మరుసటిరోజు ఉదయమే మళ్ళీ చర్చలు రేపుతుందని ఆమె ఊహించలేదు.

తల్లి లేవలేకపోయేసరికి ఒంట్లో బాలేదేమోననుకుని వంటపని పూర్తిచేసి గుడికి వెళ్ళొచ్చింది ధృతి.

ఆమె గుడినుంచి వచ్చేసరికి ప్రేమ్ వచ్చి వున్నాడు.

అతను ధృతిని చూస్తూనే "చిన్నపిల్ల ఏదో అడిగితే అలా కోప్పడ్డావెందుకు? చూడు ఎలా ఏడుస్తోందో" అన్నాడు.

"ఒద్దులే నాయనా! మళ్ళీ ఆ విషయం ఎత్తకు ఎగిరిపడుతుంది" అంది సుభద్ర.

"నువ్వెలాగూ ఏదీ అనుభవించలేవు. పరిపూర్ణంగా అనందించలేవు. అనుభవించే వాళ్ళనైనా అనందించనీ" అన్నాడు.

ఆమె మనసులో అనుకుంది "నాకూ మైసూర్‌సిల్క్ చీరలూ గద్వాలు చీరలు కొనుక్కుని కట్టుకు తిరగాలనే వుంటుంది. చేతినిండా డబ్బుంటే ఊటీలు, గోవాలూ చూడాలనే వుంది. ఉందికదాని చేసేస్తే గతి ఏమిటి? ఆ విషయం మీరంతా ఆలోచించరేం?"

ఆమె మౌనాన్ని కోపంగా తలచి "కోపం తెచ్చుకోకు. ఏ



స్నేహితురాలివని చనువుగా అన్నాను" అన్నాడు.

"ఫరవాలేదు" అంది ముక్తసరిగా.

"కృతిని ఈసారికి వెళ్ళరాని....! మళ్ళీ నెక్స్ట్ ఇయర్ అసలే సీరియస్‌గా చదువుకోవాలి కూడానూ" అన్నాడు నచ్చచెబుతున్నట్లు.

ఆమె ముఖం చిట్లించింది.

"నీకిష్టమైతేనే" అన్నాడు.

"నాకిష్టంలేదు."

అతను కాస్త చిన్నబుచ్చుకున్నాడు. ప్రేమ్ వెళ్ళిపోయాక అందర్నీ పరిశీలనగా చూస్తూ చెప్పింది- "ఇంకోసారి ఇంటి విషయాలు అతనివరకు వెళితే వూరుకునేది లేదు."

"నువ్వు నిన్న నవీన్ ముందు చులకన చెయ్యలేదూ....! ఉడుకుమోత్తనంగా అడిగింది కృతి.

ఆమె కృతివైపు నమ్మశక్యం లేనట్లు చూస్తూ "నీకు నవీన్ ముందు అవమానమయిందా? గొన్నలో వున్నప్పటినుంచీ నిన్ను దగ్గరికి తీసుకుని ఆడించినవాడు నీకు పరాయివాడుగానూ, అతని ముందు నిన్ను ఓమాటంటే గొప్ప అవమానంగానూ అనిపిస్తోందా? మరి నిన్నగాక మొన్న పరిచయమైన ఇతని ముందు కూర్చుని 'ఎక్స్‌కర్షన్'కి అక్క పంపలేదని బిడిబిడి రాగాలు తియ్యడానికి సిగ్గు వెయ్యలేదా? అతను డబ్బిచ్చి పంపిస్తానంటే తీసుకోటానికి అవమానం లేదుకదూ?"

అక్క మాటలకు జవాబివ్వలేక చూస్తూండిపోయింది కృతి.

సుభద్ర సణుగుతూ లోపలికి నడిచింది.

ధృతి భోజనం చేయకుండానే బయల్దేరి ధర్మానందరావుగారి ఔట్‌హౌస్‌కి వెళ్ళిపోయింది.

* * * *

"ఏమిటీ? ఏదో చెప్పాలని తీసుకొచ్చావ్?" అడిగింది లీలని ధృతి మాటలలో.

"అదే చెప్పబోతున్నాను. నిన్న కృష్ణమూర్తి ఓ ఉత్తరం రాసి ఫైల్లో పెట్టియిచ్చాడు."

"ప్రేమలేఖా?" నవ్వుతూ అడిగింది ధృతి.

"నా మొహం! బాధ లేఖ" అంది లీల బ్యాగ్‌లోంచి తీసి టేబ్
మీద పెడుతూ.

"నీ ఉత్తరం నేను చదవడం....."

"ఫరవాలేదులే! అందులో రహస్యాలేం లేవు."

ఆమె చదవడం ప్రారంభించింది. దానిలో సారాంశం-అత
ఇంటికి పెద్ద కొడుకు కాబట్టి బోలెడు బాధ్యతలున్నాయి. తమ్ముడి చద
చెల్లెలి పెళ్ళి అతనిమీదే ఆధారపడి వున్నాయి. తల్లీ తండ్రీ రోగిష్టివాళ
అక్కలూ, బావలూ ప్రతి పండక్కి వచ్చి ఇతన్ని పీక్కుతింటూంటా
ఇవి ఇతనికి తప్పనిసరి కష్టాలు! తల్లి యీమధ్య పెళ్ళిచేసుకుని కోడ
తెమ్మని పోరుతోంది, (బహుశా పని చేసుకోలేదేమో) ఎవరో ఒకమ్మా
యిని పెళ్ళిచూపుల్లో చూసి తెచ్చుకోవాలంటే ఇతనికి సుతరామూ ఇష్ట
లేదు. (భయం కావచ్చు) అందుకని లీల ఒప్పుకుంటే పెళ్ళిచేసుకుంటా
ఆర్థికంగా అతనికి లాభసాటిగా వుంటుంది కాబట్టి తల్లి కూడా ఏమీ అన
అందుకని లీల అంగీకారం కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

మొదటి పేరా అంతా లీల అందం, గుణగణాలూ, ఆమెయంటే
ప్రేమ గురించీ, రెండవ పేరా తన ఇంటి పరిస్థితుల గురించీ మూ
పేరా పెళ్ళయ్యాక లీలా, తనూ పంచుకోవాల్సిన బాధ్యతల గురించీ రా
శతను.

అంతా చదివి దీర్ఘంగా నిట్టూర్చింది ధృతి.

"ఉత్తరం చదువుతుంటే నీకేమనిపిస్తోంది?" అడిగింది లీల.

"ప్రేమా, స్పందనా లాంటి మాటల బురఖా వేసుకున్న వ
మెటీరియలిస్టనిపిస్తోంది."

"నాకు ఏమనిపించిందో తెలుసా?" ఓ క్షణం ఆగి, తిరిగి "
కష్టాలుపడటం ఎలాగూ అలవాటేగా, పెళ్ళయ్యాక కొత్తలేకుండా
కష్టాలుపడు. నీ ఖర్మ యింతే! అని రాసినట్లుగా వుందది" అంది.

ధృతి నవ్వేస్తూ "మరి రిప్లయ్ ఇవ్వలేదా?" అనడిగింది.

"ఇస్తాను! అందుకే నిన్ను పిలిచింది" అంటూ పర్సులోంచి మ
కవర్ తీసింది. "ఇది నేను రాసిన జవాబు. ఎలా వుందో చదివి చె



అంది.

ధృతికి ఆ ఉత్తరం చదువుతుంటే నవ్వాగలేదు.

"డియర్ బాధామూర్తిగారూ! సారీ కృష్ణమూర్తిగారూ!

మీ ఉత్తరం చదువుతుంటే బాధతో నా మనసు వేయి ముక్కలై
పోయింది. ఆర్థికంగానూ, అన్ని విధాలుగానూ కూడా మీకు అనేక బాధ
లున్నట్లు రాశారు. తల్లి గయ్యాళి కాబట్టి ఆవిడ మాటకు ఎదురుచెప్పలేరు.
అక్కలూ, బావలూ సతాయిస్తుంటే నోరు మెదపకుండా పాపం భరిస్తున్నా
నన్నారు. మీ అమ్మగారికీ, నాన్నగారికీ నెలనెలా మందుల కెంతవుతుందో
మీ చెల్లెలి షోకులకెంత ఖర్చుపెడుతుందో అన్నీ వివరంగా రాసి మంచి
పని చేశారు. నన్ను ప్రేమిస్తున్నానన్నారు కాబట్టి, ఓ పనిచేద్దాం. మీరు
వెంటనే మీ బట్టలు తీసుకుని మా యింటికి వచ్చెయ్యండి. మనం రిజిస్టర్
మ్యారేజ్ చేసుకుని కష్టాలన్నీ తప్పించుకుని హాయిగా వుందాం. మా
యింట్లో వాళ్ళకి పేయింగ్ గెస్ట్‌లా డబ్బిస్తే చాలు పట్టించుకోరు. నేను
అన్నివిధాలా మిమ్మల్ని చక్కగా చూసుకుంటాను. నా నీడలో మీ జీవి
తము సాఫీగా గడిచిపోతుంది.

లీల.

ఉత్తరం చదవడం పూర్తిచేసి "బాగుంది" అంది ధృతి.

"కృష్ణమూర్తి పాపం మంచివాడే కానీ ధైర్యం లేని మంచితనం
అంగవికలత్వంతో సమానం" అంది లీల.

"ఇతను నిన్ను ప్రేమిస్తున్నానూ అని వ్రాయకుండా వుంటే బాగుం
డేది. ప్రేమ అంటే అసంకల్పితంగా జరిగే చర్య. వీళ్ళని ప్రేమించాలీ,
అందువల్ల ఈ లాభాలున్నాయని బేరీజు వేసుకుని ప్రేమలో పడటం జరిగే
పనికాదు. అప్పుడసలు దాన్ని ప్రేమ అనరు. ముందు వెనకా ఆలోచించు
కుని మంచీ, చెడూ తర్కించుకుని వివాహం చేసుకోవడం మంచి పద్ధతే!
కానీ ప్రేమ విషయంలో అది అసాధ్యం. అనాలోచితంగా, అసంకల్పితంగా
జరిగిపోయేది ప్రేమలో పడటం."

"మంచి అనుభవంతో చెపుతున్నట్లుగా వుంది. ఇంత అవగాహన
వుంది అంటే తప్పకుండా ప్రేమలో పడేవుంటావు" అంది లీల.

ధృతి సీరియస్‌గా మొహం పెట్టి "ప్రేమ మీద గొప్ప అవగాహన

వున్నవాళ్ళు ప్రేమలో పడలేరు. అదేంటో సరిగ్గా తెలియనివాళ్ళే ఒక్కసారిగా ... క్కన అందులో పడిపోతుంటారు" అనేసి ఫక్కున నవ్వింది.

లీల కూడా ధృతితో జత కలిపింది.

• • • •

"నవీన్‌కి ఉద్యోగం కావాలని నాకు చెప్తే ఏ కంపెనీలోనైనా ఏ ఉద్యోగం చూసేవాడివి కదా" అన్నాడు ప్రేమ్.

బియ్యం ఏరుతున్న ధృతి చిన్నగా నవ్వి "ఏం! ఈ ఉద్యోగం మంచిది కాదా?" అంది.

ప్రేమ్ మాట్లాడలేదు. ఆమెవైపు చూస్తూ వుండిపోయాడు.

"ప్రతి కష్టంలోనూ అవకాశాన్ని చూస్తాడు ఆశావాది. ప్రతి అవకాశంలోనూ కష్టాన్నే చూస్తాడు నిరాశావాది. నవీన్ మంచి ఆశావాది" అంది.

"అంకుల్ దగ్గర ఉద్యోగం చెయ్యడం అంటే మాటలు కాదు. ఆయన ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తారో తెలుసుకోవడం చాలా కష్టం. నాకు ఆయన గురించి బాగా తెలుసు కాబట్టి నెట్టుకొస్తున్నాను. చాలా పెద్ద మనిషి ఆయన" అన్నాడు రవ్వంత గర్వంగా.

"తెలుసుకోవడానికీ, అర్థం చేసుకోవడానికీ చాలా వ్యత్యాసముంది ప్రేమ్! ఒక వ్యక్తి గురించి చాలా సంగతులు తెలిసినంత మాత్రాన అతనిని 'అర్థం' చేసుకున్నట్లు కాదు" అది తలెత్తకుండానే.

"ఏమిటీ ఆ వ్యత్యాసం? లక్షలు సంపాదిస్తారు. రేపటి కోసం దాచుకోనక్కరలేదు. తినటానికి ఎవరూలేరు. అటువంటప్పుడు ఈ పైసా పైసా లెక్కలు చూసుకోవడం పీనాసితనం, అందులో కాస్త తేడావస్తే అంత తూర్పారబట్టడం ఎందుకూ? అర్ధరాత్రిదాకా నిద్రపోకుండా లెక్కలు చూసుకోవడం, రూపాయి నష్టం వచ్చినా ఎదుటి మనిషిని క్షమించలేకపోవడం, ఇదంతా తెలిసినవారు ఆ వ్యక్తిని గురించి ఏమనుకోవాలి? లోభి నారి అనా? అజ్ఞాని అనా?"

"వారసత్వంగా సంక్రమించిన డబ్బుకంటే స్వయంకృషితో సంపాదించిన దానిమీద తీపి ఎక్కువ వుంటుంది. ధనాన్ని సంపాదించినవారు అంత తేలిగ్గా ఖర్చుపెట్టలేరు" చిరునవ్వుతో చెపుతున్నా ఆమెని మాట



వాడి అతనికి గుచ్చుకుంది.

"ఆయన గురించి చాలా త్వరగా చాలా అర్థం చేసుకున్నావే" అన్నాడు రవ్వంత శ్లేషగా.

"ఔను! మానవుని సాంఘిక జీవన విధానాలే అతని ఆలోచనా విధానాన్ని నిర్ణయిస్తాయి. ఆయన చాలా కష్టపడి పైకి వచ్చారు కాబట్టి అందరూ తనలాగే కష్టపడి పైకి రావాలని కోరుకుంటారు. అయాచితంగా ఎవరికైనా ధనసహాయం చేస్తే వారికి జన్మలో ధనం విలువ తెలిసిరాదు. ధనం అవసరమయినప్పుడల్లా సహాయం కోసం ఎదురు చూస్తారు. ప్రతి మనిషీ తన అవసరాల గురించి ఆలోచించినంతగా తన సామర్థ్యం గురించి కూడా ఆలోచించాలన్నదే ఆయన అభిప్రాయం కావచ్చు. నియమాలు వున్నప్పుడే శ్రేయస్కరంగా ఆలోచించగలుగుతారు."

ప్రేమ్ లేచి నిలబడి "వసుంది, మళ్ళీ కలుస్తా" అని వెళ్ళిపోయాడు.

ధృతికి నవ్వొచ్చింది. ఏమిటీ మనసు? ఆయన మీద కోపం వచ్చినప్పుడు మనసులో విమర్శించుకున్నా ఎవరైనా ఆయన గురించి చిన్నమాటన్నా భరించలేకపోవడం ఎందుకూ?

బియ్యం పళ్ళెం తీసుకుని వంటింట్లోకి నడిచింది. లైట్ స్విచ్ వేసింది. ఒక్కసారిగా వెలిగి ఆరిపోయింది. ఇల్లంతా చీకటి అలుముకుంది. క్యాండిల్ ఎక్కడా లేదు. ఆమె తడుముకుంటూ బైటకి వచ్చి—

"సుబ్బరాజూ....సుబ్బరాజూ" అని పిలవసాగింది.

"ఏమైంది?" సమీపంగా నవీన్ గొంతు విన్పించింది.

"కరెంట్ పోయింది. ఎంతసేపయింది నువ్వొచ్చి?"

"ఇప్పుడే. ఆయన్ని దింపి వెళ్ళిపోదామనుకుంటూ వుండగా నీ గొంతు విన్పించి యిటు వచ్చాను."

"ఇంట్లో క్యాండిల్ కూడా లేదు."

కరెంట్ వాళ్ళింట్లో వుంది, ఇక్కడలేదు అంటే.

"బహుశా ఫ్యూజ్ పోయి వుంటుంది, పద! చూద్దాం" అన్నాడు. ఆమె పక్కకి జరిగానని అనుకుందికానీ అతనికి సరిగ్గా అడ్డుగా వచ్చి నిలబడింది.

మొహానికి బలంగా ఆమె మొహం కొట్టుకోవడంతో నవీన్‌కి ఒ నిమిషం ఏం జరిగిందో అర్థం కాలేదు. అర్థమయ్యాక అతను కదలే ఆమె మొహాన్ని అలాగే రెండు చేతులతో బంధించి తనకి దగ్గరగా కున్నాడు.

పెదవులు బిగించిన ధృతి నోటినుండి "వూ....వూ...." శబ్దం ఒక్కసారి వెలువడి అంతలోనే ఆగిపోయింది.

అధరాలు రెండూ ఆమనులాయే....

అలరారు వరువమే లహరులు రేపే" అన్నట్లు ఆమె భావంతో అచేతనత్వం పొందింది. ప్రేమించిన వారికి దూరంగా వుం ఎంత బాధాకరమో, ఒక్కసారి దగ్గరయి విడిపోయాక కానీ తెలియదు.

నెమ్మదిగా అతని నుంచి విడివడ్డాక "ఏమిటి నువ్వు చేసిన ప అంది సిగ్గో, కోపమో తెలియని స్థితిలో.

ముందుకు వెళ్ళలేని ప్రతిబంధకం ఎదురయినప్పుడు ఆగి, మిటో పరీక్షించడం నా అలవాటు.

అతను బహూశా మీసాల చాటున నవ్వు దాచుకుని వుం చీకటివల్ల తెలియలేదు.

జేబులోంచి అగ్గిపెట్టె తీసి ఓ పుల్ల వెలిగించి 'మీటర్' బో రకి వెళ్ళి 'ఫ్యూజ్' పరీక్షించసాగాడు. మళ్ళీ ఓ పుల్లగీసి "నా జే చిన్న బాక్స్ వుంటుంది. తీసియ్య" అన్నాడు.

ఆమె అతని ప్యాంట్ జేబులు తడిమి బాక్స్‌లాంటి వస్తు ఇచ్చింది. అతనందులోంచి అతి జాగ్రత్తగా రాగి తీగ తీసి "అగ్గి తీసుకుని ఇంకో పుల్ల వెలిగించు" అన్నాడు.

ఆమె వెలిగించాక అతను ఫ్యూజ్ వేశాడు.

అతను బాక్స్ ఆమె చేతిలో వుంచి "నా జేబులో పెట్టు" అన్నా

ఆమె అలాగే చేసింది.

అతను రెండడుగులు వేసి ఆమె భుజాలని బిగించి పట్టుకుని " ముందుకు వెళ్ళలేని పరిస్థితి ఎదురయింది" అన్నాడు.

ధృతి ఏదో అనేలోపే పెదవులకి వెచ్చనిస్పర్శ లభించింది. వ అదెంతో నచ్చినట్లు యీసారి ఆమె నోటినుండి ఎటువంటి శబ్దాన్నీ



రావియ్యలేదు.

నిమిషం తరువాత ఆమెని నెమ్మదిగా వదిలిపెట్టి "మంచినీళ్ళు తీసుకురా" అన్నాడు.

"అగ్గిపుల్ల గియ్య" అంది చీకట్లో తడుముకుంటూ.

"స్విచ్ ఎక్కడుందో చూసి లైట్ వెయ్య" తాపీగా చెప్పాడు.

"ఫ్యూజ్ వేశావా? మరి నన్నెందుకు ఆ బాక్స్....?" అనబోయి ఆగిపోయింది

ఈలోగా నవీన్ లైట్‌వేసి ఆమె కళ్ళల్లోకి చూసి నవ్వాడు.

అతనికి ఆరోజు మొదటిసారిగా తెలిసింది ధృతి చాలా అందంగా సిగ్గుపడుతుందని.

"గుడ్‌నైట్!" చెప్పి వేగంగా వెళ్ళిపోయాడు.

గుమ్మంలో నిలబడి అతను గేటు దాటేవరకూ చూసి వెనుతిరిగింది ధృతి.

బాల్కనీలో నిలబడి పైప్ తాగుతున్న వ్యక్తి భృకుటి ముడిపడింది ఆ దృశ్యం చూసి.

• • • •

"నేను ఈ రోజు టిఫిన్ బాక్స్ తెచ్చుకోలేదు" అంది లీల.

"ఫరవాలేదు. షేర్ చేసుకుందాం" చెప్పింది ధృతి.

"హా....య్!" అంటూ ప్రేమ్ వచ్చాడు.

లీలా, ధృతి విష్ చేశారు.

"లంచ్ టైం అనుకుంటాను! బయట చేద్దాం వస్తారా?" అడిగాడు.

"ధృతి ఒక్కర్తినీ పిలుస్తున్నారా?" అడిగింది లీల.

"నో....నో....మీరు కూడా జాయిన్ అవచ్చు" చెప్పాడు చిరునవ్వుతో.

"థాంక్స్. పద ధృతీ" అంది లీల వెంటనే.

ఆమెకి తప్పలేదు. లేచి అతన్ని అనుసరించింది.

ముగ్గురూ క్రిందకి వచ్చేసరికి కారుని అనుకుని నిలబడి పేపర్ చదువుతూ నవీన్ కంటబడ్డాడు.

ధృతి ఆనందంగా అటు నడిచి "హాయ్! ఏమిటీ అంత దీక్షగా

చదువుతున్నావు?" అంది.

అతను ఆమెనీ, మిగిలిన ఇద్దర్నీ చూసి చిరునవ్వుతో "ఇన్నాళ్ల వరకూ 'ఎంప్లాయిమెంట్ న్యూస్' చూసేవాడిని. మీ దయవల్ల నాలుగు రోజులనించీ ఆ పేజీ చూడటంలేదు" అన్నాడు.

"ఇప్పుడు 'మెట్రిమోనియల్' కాలమ్ చూస్తున్నారా?" అడిగేసింది లీల

నవీన్ ఏం చెప్తాడోనని ధృతి అతనికేసి చూసింది.

"చూడను! అంతటి భయంకర విషయాల్ని పట్టించుకోను. సీరియల్‌గా ఈ రోజెన్ని హత్యలయ్యాయి? ఎంతమంది పిల్లల్ని ఎత్తుకుపోయారు? ఎన్నిచోట్ల బస్సులూ, రైళ్ళూ తిరగబడ్డాయి? లాంటి సాధారణ విషయాల్ని మాత్రమే చూసి బాధపడి "ప్చ....ప్చ...." అని రెండుసార్లు అనుకునే సామాన్యుడ్ని" అన్నాడు.

లీలా, ధృతీ నవ్వేశారు.

ప్రేమ్ అసహనంగా టైం చూసుకుంటూ "పదండి" అన్నాడు.

"క్యారీఆన్! ఎక్కడికో వెళుతున్నారనుకుంటాను" అన్నాడు నవీన్.

"ఆ....లంచ్ చేయడానికి వెళుతున్నాం. నువ్వూ రాకూడదూ!" అంది ధృతి ఆప్యాయంగా.

ప్రేమ్ అక్కడినుండి కదిలి స్పీడ్‌గా వెళ్ళిపోయాడు.

వెళ్ళిపోతున్న ప్రేమ్‌నే చూస్తూ "నేను రాను. ఆయన ఎక్కడికో మీటింగ్‌కి వెళ్ళాలన్నారు" అన్నాడు.

ధృతి, లీలా ముందుకు నడిచారు.

ప్రేమ్ చాలా ముభావంగా మారిపోయాడు.

లీల కాసేపు ఏవేవో జోక్స్ చెప్పింది.

ధృతి మాత్రమే నవ్వింది. అతను పెద్దగా 'ఇంట్రెస్ట్' చూపించ లేదు.

లీల లేచి టాయ్‌లెట్ వైపు నడవగానే....

"ఏమిటి అదోలా వున్నారు ప్రేమ్?" అనడిగింది ధృతి.

అతను చెప్పాలా, వద్దా? అన్నట్లు ఓ నిమిషం తటపటాయించి...



జుట్టులోకి కుడిచెయ్యి పోనిచ్చి రాసుకుంటూ—

"నవీన్ మన కంపెనీలోనే డ్రయివర్ ఉద్యోగం చేయడం నీకు నిజంగా బావుందా?" అనడిగాడు.

ఆమె సూటిగా అతనివైపు చూసి "మధ్యలో నాకు బావుండటం ఎందుకూ? అతనికి ఉద్యోగమవసరం కాబట్టి చేస్తున్నాడు" అంది.

"ఇందాక చూడు! నువ్వు నన్ను తెగ ఇరకాటంలో పెట్టావు.... లంచ్‌కి అతన్ని నువ్వు 'ఇన్వైట్' చేయగానే అతను సరేనంటాడేమోనని నేను తెగ కంగారుపడ్డాను."

ధృతికి అతను చెపుతున్నది అర్థంకానట్లు అయోమయంగా అతని కేసి చూస్తూ వుండిపోయింది

"అతను వెనకబడిన తరగతులకు చెందినవాడే అనుకుంటాను. ఆ క్వాలిఫికేషన్స్‌తో, సర్టిఫికెట్స్‌తో మరోచోట 'ట్రై' చేయవచ్చుగా!"

అతని మాటలు పూర్తిచేయకుండానే ఆమె వేగంగా "సమాజంలో బలహీనతల్ని వుపయోగించుకుని బలపడటం గొప్ప కాదు. బలహీనంగా వున్న సమాజంలోని బలహీనతలు ఏమిటో తెలుసుకుని, వాటిని పోగొట్టడానికి కృషి చేయడం వుత్తమ లక్షణం. కులం వల్లో, మతం వల్లో ఏదో పొందుదామనే వుద్దేశ్యం అతనికి లేదు. అతనికి తన స్వయంకృషిమీదే పరిపూర్ణ విశ్వాసం. అసలు నవీన్‌లాంటి స్నేహితుడ్ని పొందడం...." అని ఆవేశంగా అనబోతుండగా లీల వచ్చేసింది.

ప్రేమ్ మొహం చాలా ఎర్రగా మారిపోయింది.

"ఏమిటీ ఏదో చెపుతున్నావు?" అంది లీల.

"స్నేహం గురించి."

"అదేమిటో నాకూ కాస్త బోధించు."

"సిరిసంపదలు స్నేహితుల్ని సృష్టిస్తాయేమోకాని దారిద్ర్యం మాత్రం స్నేహితుల్ని పరీక్షిస్తుంది. అటువంటి సమయాలలోనే స్నేహం చేయడానికీ, నిలుపుకోడానికీ తేడా తెలిసివచ్చేది" అంది నవ్వుతూ.

"ఇక బయల్దేరుదాం" ప్రేమ్ లేచి నిలబడి చెప్పాడు.

* * * *

ధర్మానందరావుగారు రెండు రోజులు వరుసగా ఆఫీసుకి రాలేదు.

ఇంట్లో కూడా కనిపించకపోయేసరికి ప్రేమ్‌ని అడిగింది.

అతను భుజాలెగరేసి "ఆయన ఎవరితో ఏమీ చెప్పరు" అని వె

పోయాడు.

సుబ్బరాజుకి కూడా తెలీదన్నాడు.

మూడవ రోజు కనుచీకటి పడుతూ వుండగా ఆయన కారు వ

ఆగింది.

ధృతి ఆత్రుతగా గుమ్మంలోకి వచ్చి నిలబడింది.

"నవీన్! నువ్వు కూడా చాలా అలసిపోయినట్లు కనిపిస్తున్నావ్. రేపు డ్యూటీకి రాకు" అని చెప్పి చకచకా ఇంట్లోకెళ్ళిపోయారు.

అతను "సరే" అని వెనుతిరిగి వెళ్ళిపోయాడు.

ఆమె గట్టిగా చప్పట్లు కొట్టి పిలిచింది.

అతను వెనక్కి తిరగలేదు.

ఆమె కాసేపు సందేహించి చివరకి ఆయన దగ్గరకు వెళ్ళి ప

రించడానికి నిశ్చయించుకుంది.

ఆమె వెళ్ళేసరికి ఆయన స్నానంచేసి నైట్ డ్రస్‌లోకి మారి

న్నారు. వాలుకుర్చీలో పడుకుని పైప్ తాగుతున్నారు.

ఆమె సమీపంగా వెళ్ళి నిలబడింది.

ఆయన ఆమెవైపు చూడలేదు.

వచ్చినంత నిశ్శబ్దంగానూ వెనుతిరిగింది. రెండు అడుగులు వే

సరికి-

"ధృతీ! వెళ్ళిపోతున్నావేం?" అన్నారు.

ఆయన తనని గమనించారని తెలీగానే ఆమె ఆశ్చర్యంగా చూస్తూ

దగ్గరకొచ్చి "ఏదో ఆలోచిస్తున్నారు కదా అని" అంది.

"ఆలోచన అనేది అంతం లేనిది. ఒకదానిలోంచి ఒక దానిలో

గొలుసులుగా సాగుతూ, మనసుని ప్రశాంతంగా వుండనివ్వదు. కానీ

ఆలోచనలు ఆగిపోతే మనిషి జీవితానికి 'ఫుల్‌స్టాప్' పెట్టినట్లే. అంద

'కామా' మాత్రమే పెట్టి కాసేపు ఆపుతూ వుండాలి" అన్నారు.

ఆమె చిరునవ్వు నవ్వి "రెండు రోజులనించీ కనిపించలేదు. ఒంట్లో

బా వుందా?" అనడిగింది.



"ఆయన జవాబు చెప్పలేదు. "కూర్చో" అన్నారు.

ఆమె కూర్చుని ఏదో చెప్తారని చూడసాగింది.

"ఒకసారి మోసపోతే మోసం చేసినవాడి తప్పు. మళ్ళీ మళ్ళీ మోసపోతే మన తప్పు! కాదంటావా?" అడిగారు.

"అవును" అంది వెంటనే.

"మరి ఈ మనుషులెందుకు మళ్ళీ మళ్ళీ మోసపోవడానికి మొగ్గు చూపిస్తారు?"

ఆయన ఏం చెప్తున్నాడో అర్థంకాక మధ్యలో ప్రశ్నించడం ఇష్టం లేక అలాగే వుండిపోయింది.

"మిశ్రాకి నిన్న ఆపరేషన్ జరిగింది" చెప్పాడు.

ధృతికి ఆశ్రమంలో వృద్ధుడు గుర్తుకొచ్చాడు.

"ఎంత ఆశ్చర్యం అనిపించిందో తెలుసా?" అంటూ చాలా ఆశ్చర్యంగా మొహంపెట్టి ఆమెవైపు చూస్తూ "కొడుకులూ, కోడళ్ళూ అందరూ వచ్చారు. అప్పటిదాకా వారిని తిట్టి, వారి మొహాలు చూడనన్న మిశ్రా వారిని చూడగానే ఆనందంతో వేయి ఏనుగుల బలం వచ్చినవాడిలా తయారయ్యాడు. వాళ్ళు ఆయన్ని పట్టుకుని ఇన్నాళ్ళూ ఒక్క క్షణం కూడా వదిలి వుండని వాళ్ళల్లా ఏడ్వడం....ఇతనూ పేరు పేరునా వాళ్ళని పట్టుకుని ఏడ్వడం. నాకయితే అద్భుతమైన నాటకం చూస్తున్నట్లు అనిపించింది" అన్నాడు.

ధృతి ఉత్సుకతతో ఆయన ముఖంలో మారుతున్న భావాలు చదవసాగింది.

"ఆపరేషన్ జరగగానే మా నాన్నగారిని తీసుకెళ్ళిపోతాం" అని వాళ్ళు అనగానే ఇతను కూడా ఆనందంగా వెళ్ళిపోవడానికి సంసిద్ధమయిపోయాడు" వింత వార్త చెప్తున్నట్లు చెప్పారు.

"ఏ మనిషికయినా 'తనూ-తనకి' సంబంధించిన అనే విషయాలు చాలా మనోహరంగానే కనిపిస్తాయి. వాటిల్లో ఎన్ని లోపాలున్నా కూడా ఆ పాశం, తీపి భగవంతుడు పెట్టకపోతే ఈ కుటుంబ వ్యవస్థ ఎప్పుడో కూలిపోయేది. ఎవరికి వారే యమునాతీరే అన్నట్లు సంచరిస్తే ఏముంది బ్రతుక్కి అర్థం" అంది.

"అతను నాతో ఎన్నోసార్లు 'బాబుగారూ! వాళ్ళు వచ్చి అడిగి నన్ను మాత్రం పంపకండి. వాళ్ళు పెట్టిన హింసలు నేను మరువలే వాళ్ళు రాక్షసులు. నన్ను వాళ్ళతో పంపివేసే బదులు నన్ను చంపెయ్యం అని చెప్పేవాడు. అటువంటిది వారిని చూడగానే...."

"అదే ప్రేమ. జీవితం ప్రసాదించే మకరందం ప్రేమ. వా కలిసి వున్నప్పుడూ వారు విసుక్కుంటే తాత్కాలికంగా వారిమీద హ్యము, వెగటు కలిగినా ఇక్కడికి వచ్చాక అస్తమానం వారే గుర్తుకొ తను ఒంటరిని అనే భావనతో నరకం అనుభవించి వుంటాడు. ఎలా అలా సర్దుకుపోయి మిగిలిన బ్రతుకు గడపాలని నిశ్చయించుకుని వా నిందించేవాడు. కానీ తలుచుకుని మురిసిపోయినా, బాధపడినా అత 'గతం'తోనే అనుబంధం కానీ, ఈ రసహీనమైన 'భవిష్యత్తు' ఏముందీ? గతంతో సంబంధాన్ని తెంచేసే భవిష్యత్తు ఎవ్వరికీ ఆనం ఇవ్వదు."

"గతంతో సంబంధాన్ని తెంచివేసే భవిష్యత్తు...." ఆయన మ సులో ఆ మాటలు మననం చేసుకుంటూ ఆమెనే చూడసాగాడు.

ఆమె వెళ్ళిపోయిన తర్వాత కూడా ఆ విషయమే చాలాసేపు ఆలో చిస్తూ గడిపాడు. ఆయన "తన స్వజనం, తనకి సంబంధించిన అనే భా అంత ఆనందాన్నిస్తుందా? ఏదైనా మరిచిపోయేటట్లు చేస్తుందా? అది లే నాడు జీవితం నిరర్థకమేనా?" అన్న ప్రశ్న మనసుని మాటిమాటికీ క వెయ్యసాగింది.

* * * *

కృష్ణమూర్తి నవ్వుతూ "ఈ లెటర్ కొంచెం అర్జెంటుగా టైపు పెడతారూ?" అన్నాడు.

ధృతి నుదురు చిట్లించి "లీలకివ్వండి" అంది. ఆమె ఎం.డి. ప నల్ సెక్రటరీ. ఆయన పర్సనల్ లెటర్స్ బోలెడుంటాయి.

"ఇవాళ ఆవిడ రాలేదు. ఫరవాలేదులెండి! నేనే చేసుకుంటా అసలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం నాకూ ఇష్టంలేదు. ఏదో మేనేజర్‌గా అర్జెంటంటేనూ...." అంటూ నసుగుతూ అదోరకంగా వంగిపోయి వె పోయాడు



ధృతికి అతన్ని చూస్తే ఈమధ్య తెగ చిరాగ్గా అన్పిస్తోంది. లీల ఉత్తరం చదివాక అతను లీలతో మాట్లాడడం మానేశాడు. 'అమ్మయ్య' అనుకున్నారు స్నేహితురాళ్ళిద్దరూ. కానీ అతను ధృతి చుట్టూ అవసరం వున్నా, లేకపోయినా తిరగడం మొదలుపెట్టాడు.

కొందరు వ్యక్తులు ఎప్పుడూ తమ వైపునుంచే ఆలోచిస్తుంటారు. ఇలా చేస్తే మనకెంత లాభం? వీళ్ళవల్ల మనకేమి అవసరం? అని. అంతే కానీ అవతలివాళ్ళు మన ప్రవర్తననెలా తీసుకుంటున్నారూ? ఎలా స్పందిస్తున్నారన్నది వాళ్ళకి శుద్ధ అనవసరం. కృష్ణమూర్తి అలాంటి తరహా మనిషి. లీలకంటే ధృతి అందంగా వుంటుంది. ఇంకా ఎక్కువ జీతం. ఆమె తప్పిపోవడం నా మంచికేనేమో! ఈమెని ప్రయత్నిద్దాం అనుకోవడమే తరువాయి ప్రయత్నం మొదలుపెట్టేశాడు కూడా. అతనీ విధంగా ప్రవర్తించడానికి మరో కారణం– నవీన్! అతను చూస్తూండగా ధృతి నవీన్‌తో చనువుగా మాట్లాడటం, నవ్వడం చూసి అతనికి ఒళ్ళు మండిపోయింది. ఒక డ్రైవర్‌తోనే ఇంత చనువుగా వుండగా లేనిది నన్ను.... నన్నెందుకు ప్రేమించదూ అన్న ధీమా కలిగింది కాబోలు.

అతని ప్రవర్తనలో మార్పు ధృతి గమనించింది. కానీ పైకి తేలలేదు. దేనికైనా సమయం రావాలి కదా!

ఇంతలో లీల లోపలికొస్తూ కనిపించింది.

"హాయ్! ఏమిటింత ఆలస్యం?" అడిగింది ధృతి.

ఆమె ఉస్సూరుమంటూ నిట్టూర్చి కూర్చుని "ఇంట్లో ఒకటే గొడవ. బయటపడేసరికి ఈ టైమయింది" అంది.

"ఏమిటీ? మీ బావ వచ్చి మళ్ళీ గొడవ చేశాడా? లేక మీ నాన్న మళ్ళీ అప్పులు చేసి నీ పీకకి చుట్టాడా?" అంది ధృతి.

"అవన్నీ మామూలేగా! మా చెల్లెలు ఈరోజు ప్రొద్దుటే పెళ్ళిచేసుకుని చక్కా వచ్చింది" అంది లీల.

"పెళ్ళా! ఏ చెల్లెలూ?"

"రూప. ఆ మధ్యనేవో వంటలు నేర్చుకోవడానికెళ్ళింది కదా! అక్కడ పరిచయమయ్యాడట. పేరు జాఫర్. "దాల్చా" అనే వంటకం బ్రహ్మాండంగా చేస్తాడుట" అని నవ్వింది లీల.

ధృతి నోటమాట రానట్లు చూడసాగింది.

"ఏమిటలా చూస్తున్నావ్? మనమూ వున్నాం ఎందుకూ అని" అంది తన సహజ ధోరణిలో.

"మీ అమ్మా, నాన్నా...."

"అమ్మ అలుపొచ్చేవరకూ తెలుగు సినిమాల్లో వుండే డైలాగులు తిట్టింది. మా నాన్నకి నిన్న అనుకోకుండా చివరి నెంబర్లు కలిసి లాటరీ ఇరవై రూపాయలు వచ్చేసరికి ఆనందంతో ఒళ్ళు తెలియని స్థితి వున్నాడు. మిగతావాళ్ళు వాళ్ళ వాళ్ళ ప్రపంచాల్లో బిజీ. నేను కాఫీ అమ్మకి కంపెనీ ఇచ్చి, వాళ్ళకూడా బయల్దేరేసరికి ఓ వంద రూపాయలు పెట్టి "ఎక్కడైనా కడుపునిండా తిండి తినండి" అని చెప్పి వచ్చేశాను"

"అబ్బాయికి ఏం ఉద్యోగం? భార్యకి అన్నం పెట్టుకోగలడా?"

"ఆ....అన్నం వండిపెట్టే ఉద్యోగమేలే. దీనికి పెట్టగలడో లే కాసీ" అంది తేలిగ్గా.

"లీలా! నిన్ను చూస్తుంటే చాలా ఈర్ష్యగా వుంది. ప్రతి విషయాన్ని ఎంత తేలిగ్గా తీసుకోగలవూ" అంది ధృతి సన్నగా కంపిస్తూ.

"తీసుకోక ఏం చెయ్యను? బాధపడుతూ కూర్చుంటే ఎలా? ప్ర విషయానికీ మనసు పాడుచేసుకుని బాధపడుతూ ఇంట్లో కూర్చుంటే ఫల ఉద్యోగం వూడిపోయి ఈ మాత్రం సుఖంగా వుండే అవకాశం కూ పోతుంది" అనేసి "చాలా ఆకలిగా వుందివాళ. ఏం తెచ్చావు?" అని అ గింది.

ధృతి మౌనంగా టిఫిన్ బాక్సు తీసిచ్చింది.

లీల ఆవురావురుమని తింటూంటే రెప్ప ఆర్పకుండా చూస్తు కూర్చుంది.

చాలామంది ప్రతి చిన్న విషయానికీ అన్నం మానేసి ఏదో సాధి చేస్తున్నామనుకుంటారు....ఆమె ఆలోచిస్తూండిపోయింది.

* * * *

ఆరోజు ప్రొద్దుటే సుబ్బరాజు వచ్చి చెప్పాడు. "అయ్యగారు ఎనిమిదింటికల్లా రెడీగా వుండమన్నారమ్మా. ఎక్కడికో వెళ్ళాలట" అ

ధృతి "సరే" అని త్వరత్వరగా పనులు పూర్తిచేసుకుంది. ఎని



దింటికల్లా బంగళా చేరుకుంది. అక్కడ నవీన్ నిలబడి వున్నాడు. ధర్మానందరావుగారు ఏదో చెప్తున్నారు.

ధృతి "గుడ్ మార్నింగ్ సార్!" అనగానే ఆయన ఆమెవైపు క్రింద నుంచి మీదకోసారి చూసి—

"ఇంతకంటే మంచి చీరలు లేవా?" అన్నారు.

అనుకోని ఆ సంఘటనకి ఆమె మ్రాన్పడిపోయింది. అంతలోనే కళ్ళెత్తి నవీన్‌వైపు చూసింది. అతను తల వంచుకుని నిలబడి కనిపించాడు. అతని కళ్ళల్లో కదలాడే భావాలు చదవడం అసాధ్యం.

"వెళ్ళు! వెళ్ళి త్వరగా మార్చుకునిరా" అన్నారు అధికారపూరితంగా.

ఆమె కదలలేదు. "నాకు ఇలాగే ఇష్టం" అంది కాస్త మొండిగా. అప్పటికే ఆమె గొంతు వణికి, కళ్ళు వర్షించటానికి సిద్ధంగా వున్నాయి.

ఆయన ఓ నిమిషం ఆమె కట్టుకున్న సాధారణమైన కాటన్ చీర వైపు చిరాగ్గా చూసి "సరే పద" అన్నారు లేస్తూ.

ఆమె ఆయన్ని అనుసరించింది.

నవీన్ వెనుకగా నడిచాడు.

కారు దగ్గరకి చేరాక ఆయన అసహనంగా గడియారంవైపు చూస్తూ "సుబ్బరాజూ! ప్రేమ్ బాబుని త్వరగా రమ్మనూ" అని కేకేశారు.

ఆయన అలా అన్న మరో ఐదు నిమిషాల తర్వాత ప్రేమ్ ఫుల్ సూట్లో వస్తూ "అంకుల్! మీకు డాక్టర్‌గారు ఫోన్ చేశారు! ఏదో అర్జెంట్ విషయమట" అన్నాడు.

ఆయన కంగారుగా. "అరే! అయితే నేను రాలేను. మీరిద్దరూ వెళ్ళండి. 'టైం' అయిపోతోంది. "నవీన్ స్టార్ట్ చెయ్యి" అంటూ లోపలికి నడిచారు.

నవీన్ కారు స్టార్ట్ చేశాడు. వెనక సీట్లో ప్రేమ్ పక్కన ధృతి కూర్చుంది. కారు గేటులోంచి బయటకి వచ్చాక "ఎక్కడికి వెళుతున్నాం?" అడిగింది ధృతి.

"చూస్తావుగా!" నవ్వాడు ప్రేమ్.

ఆమె ఏమీ జవాబియ్యకుండా బయటికి చూస్తూ కూర్చుంది.

"ధృతీ! ఈ రోజు చాలా అందంగా కనిపిస్తున్నావు...." అన్ ప్రేమ్.

ఆ మాటలు ఆమెని ఎంత ఇబ్బంది పెట్టాయంటే ఆమె పె తప్పుచేసినట్లు నవీన్ వైపు చూసింది. అతని మొహం ఎప్పటిలాగే ప్ర తంగా కన్పించింది.

"నేను ఎలా వున్నాను?" అడిగాడు మళ్ళీ.

ఆమెకి చాలా అసహనంగా అనిపించింది.

"ఏమిటి ఇవ్వాళ అంత ప్రత్యేకత?" అంది.

"చెప్తాను" అని అతను పెద్దగా నవ్వి....

"డ్రైవర్! కొంచెం స్పీడు పెంచు" అన్నాడు.

ధృతికి మనసు కుతకుతలాడిపోయింది.

"ఎస్ సర్!" అని స్పీడ్ పెంచాడు నవీన్.

ఆమెకి కంట నీరు గిర్రున తిరిగింది. ప్రేమ్‌ని ఏదో అనెయ్యా ఆమె నోరు తెరవబోతుండగా-

"వండ్రఫుల్! నీ డ్రైవింగ్ అద్భుతం!" అన్నాడు.

"థాంక్యూ సర్!" అన్నాడు నవీన్ అదే నమ్రతతో.

కొంచెం సేపట్లోనే 'ఏర్‌పోర్ట్'లో అడుగుపెట్టారు.

నవీన్ బయట నిలబడి వెయిట్ చేస్తుండగా, వారిద్దరూ లోప నడిచారు.

అప్పటికే ఏదో ఫ్లయిట్ వచ్చేసిందనడానికి నిదర్శనంగా ప లోపలినుండి వరుసగా వస్తున్నారు. వాళ్ళ వాళ్ళు ఆనందోత్సాహ ఎదురు వెళుతున్నారు.

"ధృతీ! అదిగో మమ్మీ, డాడీ!" అని ఆమె భుజంమీద చెయ్యే నొక్కి ఆనందంగా చెప్పాడు ప్రేమ్.

ఆమె అతను చూపించిన వైపు చూసేలోగానే, అతను ఆమె వదిలి రివ్వుమని వాళ్ళవైపు దూసుకుపోయాడు.

ధృతి అక్కడే నిలబడి అడుగు కదపకుండా వాళ్ళనే గమని సాగింది చాలా స్టయిల్‌గా, విలువైన నగలు ధరించిన ప్రేమ్ తల్లి, ఆ నికి అక్కలా కనిపిస్తోంది. మాటిమాటికీ చీరా, జుట్టూ సవరించుకు



ఏదో అడుగుతోంది. ఫుల్‌సూట్‌లో లావుగా, గుండ్రంగా వున్న తండ్రి అక్కడే ఏవో బిజినెస్ వ్యవహారాలు తిరగేస్తున్నాడు. ప్రేమ్ బుద్ధిగా ఆవులిస్తున్నాడు.

వాళ్ళు ధృతిని పట్టించుకోకుండా బయటకి నడిచారు. ఆమె నిశ్శబ్దంగా వారితోబాటు నడిచింది.

కార్లోకి వారందరూ ఎక్కాక ధృతి చివరగా ఫ్రంట్ డోర్ తెరుచుకుని ఎక్కి నవీన్ ప్రక్కన కూర్చుంది. ఆమెకి ఎందుకో ఒక్కసారిగా ఊపిరి అందినట్లుగా, అప్పటిదాకా తెగ ఉక్కిరి బిక్కిరి అయినట్లుగామూ అన్పించింది.

"ఆ అమ్మాయి ఎవరు?" ప్రేమ్ తల్లి అడిగింది.

ప్రేమ్ అప్పుడే గుర్తొచ్చిన వాడిలాగా "ధృతి" అన్నాడు.

ధృతి వెనక్కితిరిగి వారికి నమస్కరించింది.

వాళ్ళు ఆమెని రెప్పవెయ్యకుండా చూశారే తప్ప ప్రతిస్పందించలేదు.

"మీ నాన్నగారు ఏం చేస్తూ వుంటారు?" అతని తండ్రి అడిగాడు.

"బడిపంతులు ఉద్యోగం చేసి రిటైరైపోయారు" చెప్పింది ధృతి.

"నువ్వు పాటలు పాడతావుట కదా! ప్రోగ్రామ్స్ అవీ ఇస్తూ వుంటావా?" ప్రేమ్ తల్లి అడిగింది ధృతిని ఎగాదిగా పరిశీలనగా చూస్తూ.

ధృతి తెల్లబోయి "లేదు" అంది.

"ఉత్తరంలో ఈ అమ్మాయి గురించి తెగ రాశావుగా!" అంది ఆమె ప్రేమ్‌ని చూస్తూ.

ప్రేమ్ సిగ్గుపడినట్లుగా చిన్నగా నవ్వాడు.

నవీన్ కొనకంట ధృతి వైపు చూశాడు.

అప్పుడే ఆమె కూడా అతనివైపు చూసింది. "నాకేం తెలియదు. నన్ను నమ్ము. ఇంత కుట్ర జరుగుతున్నట్లు నేను ఊహించలేదు" అంటూ ఆ నిమిషంలోనే నవీన్‌కి చెప్పెయ్యాలని ఆమెకి ఎంతగానో అనిపించింది.

ఆ తరువాత వెనక సీట్లో తండ్రీ కొడుకులు వాళ్ళ వ్యాపార గొడవల్లో పడిపోయారు.

* * * *

ఆ రోజంతా ధృతి ఆలోచిస్తూనే వుంది. జరుగుతున్న కథలో ... పాత్ర గురించి ఆమెకేమీ పాలుపోలేదు. ప్రేమ్‌తో ముఖాముఖిగా ... అభిప్రాయం ఏమిటి?" అని అడుగుదామంటే అతను ఎక్కడా ... పడటంలేదు.

"ఏదో స్నేహితురాలివని మా అమ్మానాన్నలకి పరిచయం చేసా... అంతే! పెద్ద పెద్ద వూహలు అల్లుకుంటున్నట్లున్నావే" అంటేనో.

పోనీ నవీన్‌తో ఈ విషయం చర్చిద్దామంటే అతను అస్సలు ... దొరకటంలేదు.

ధర్మానందరావుగారు ఉదయం చీర గురించి అలా మాట్లాడినప్పు... చాలా కోపం వచ్చింది. ఉక్రోషంగా ఏదేదో అనేసెయ్యాలనిపించింది. ... అనలేకపోయింది. ఏదో అశక్తత.

ప్రేమ్ తల్లి గాయత్రీదేవి, తను కారు దిగి వస్తున్నప్పుడు ... దిగా తననీ, తన చీరనీ గమనించడం ఆమె దృష్టిని దాటిపోలేదు. ... నొసలు కాస్త చిట్లించడం కూడా గమనించి, ఎందుకో కాస్త అసం... అనిపించింది.

సరే! ఏం జరగాలో, ఎలా జరగాలో కాలమే నిర్ణయిస్తుంది. ... వ్యక్తం చెయ్యడానికీ, పరిస్థితులని అదుపులోకి తీసుకురావడానికీ ... సమయం రావాలి.

ఆమెకి ఎక్కడో చదివిన వాక్యాలు గుర్తొచ్చాయి.
"ప్రమాదాన్ని ముందుగానే వూహిస్తే అధిగమించినట్టే.
విజయాన్ని ఎలా సాధించాలో ఓటమి నేర్పిస్తుంది."

* * * *

"ఇంట గెలిచి, రచ్చ గెలవమంటారు పెద్దలు. కానీ నా ... ఇంట్లోనే మొదలయింది."

నవీన్ చిన్నగా నవ్వి-"ప్రయత్నంలో అడుగడుగునా ఎదుర... అవరోధాలు మాత్రమే! ఓటమి అనేది ఒకేసారి. అది చివరికి ... అంతా హరించుకుపోయాకే వస్తుంది" అన్నాడు.

ధృతి తల విదిల్చి లేచి నిలబడుతూ-



"అమ్మా, నాన్నగారూ ఎంత సంతోషంగా వున్నారంటే, ప్రేమ్ వచ్చి పిలవగానే, ఇదేదో అపూర్వ అవకాశం అన్నట్లూ, ఇది జారవిడుచు కోవడం అంటే అంతకంటే అజ్ఞానం ఇంకోటి వుండదన్నట్లూ మాట్లాడు కుంటున్నారు."

అతనేమీ అనకుండా విని వూరుకున్నాడు.

ఆ రోజు ధర్మానందరావుగారు ఇంట్లో పెద్ద పార్టీ యిస్తున్నారు. గాయత్రీదేవి హడావిడికి అంతేలేదు. ఆమె భర్త మాత్రం ఏమీ పట్టించు కోకుండా అవకాశం దొరికినప్పుడల్లా ధర్మానందరావుగారితో వ్యాపార సంబంధమైన విషయాలేవో చర్చిస్తున్నారు.

ప్రేమ్ ప్రొద్దుటినుంచీ ఇంట్లోలేడు. ఆ రోజు ఆదివారం సాయంత్రం ధృతి ఇంటికి వెళ్ళి, ఆమె తల్లితండ్రుల్ని పార్టీకి ఆహ్వానించి, ఆమెని కూడా బలవంతం చేసి కార్లో తీసుకొచ్చేశాడు.

నవీన్ కాస్త తీరుబడిగా కనిపించగానే, ధృతి అతని దగ్గరకి వేగంగా వచ్చి "ఓసారి ఇటురా!" అని పిలిచి ఔట్‌హౌస్‌కి తీసుకెళ్ళి మాట్లాడ సాగింది.

ఇంతలోనే ప్రేమ్ హఠాత్తుగా వచ్చి, వాళ్ళిద్దర్నీ అదోరకంగా చూసి. "ధృతీ! అమ్మ పిలుస్తోంది. ఓసారి వెళ్ళిరా" అని ఆజ్ఞాపూరితంగా చెప్పాడు.

ఆమె కాస్త అసహనంగా మొహంపెట్టి నిలబడింది.

ప్రేమ్ నవీన్‌వైపు తిరిగి- "అంకుల్! ఎక్కడికో వెళ్ళాలంట. నీ కోసం ఎదురుచూస్తున్నారు" అన్నాడు.

నవీన్ వెంటనే అక్కడినుంచి కదిలి వెళ్ళిపోయాడు.

ఆ నిమిషంలో ధృతికి ప్రేమ్ చెంపమీద ఈడ్చి కొట్టాలన్నంత కసిగా అనిపించింది.

"కమాన్!" అంటూ అతను వచ్చినంత వేగంగానూ వెళ్ళిపోయాడు.

ధృతి అతనివెంట వెళ్ళలేదు. ఉన్నచోటనుంచి కదలకుండా, కిటికీ లోంచి బయట జరుగుతున్న తతంగాన్ని చూడసాగింది.

పార్టీకి ఆఫీస్ స్టాఫ్‌ని కూడా పిలవడంవలన లీల కూడా వచ్చింది. ఆమె వస్తూనే ప్రేమ్‌తో సరదాగా కబుర్లు చెపుతూ ఆ పనీ, ఈ పనీ అందు

కుని చెయ్యసాగింది.

ధృతి తల్లీ, తండ్రీ కూడా వచ్చారు.

సుభద్ర ధృతి దగ్గరకొచ్చి– "పట్టుచీర కట్టుకో" అంటూ నట్టిం లోంచి తియ్యబోయింది.

"వద్దు" వీలయినంత సౌమ్యంగానే చెప్పాలనుకుంది. కానీ విసుగు మొహంమీద కనబడిపోయింది. దాంతో సుభద్ర మరోసారి చెప్పే ధైర్యం చెయ్యలేకపోయింది.

ప్రేమ్ సుభద్రనీ, సీతారామయ్యనీ తన తల్లితండ్రులకి పరిచయం చేశాడు.

వాళ్ళోసారి వీళ్ళని క్రిందినుంచి మీదిదాకా పరీక్షగా చూసి "నమస్కారము!" అని చెప్పి, తిరిగి వాళ్ళ గొడవలో వాళ్ళు పడిపోయారు.

సీతారామయ్యకి కాస్త చివుక్కుమన్నట్లయింది. కానీ సుభద్ర పెద్దగా పట్టించుకున్నట్లు కనబడలేదు. ఇద్దరూ ఓ మూల టేబుల్ దగ్గ కూర్చుని వచ్చేవాళ్ళ ఆడంబరాన్నీ, గాయత్రీదేవి దర్జానీ కళ్ళు విప్పార్చు కుని చూడసాగారు.

"నమస్తే!"

అది వినిపించి పక్కకి తిరిగిచూశారు.

"నా పేరు ధర్మానందరావు."

ఆ పేరు వినగానే, ఇద్దరు లేచి అప్రయత్నంగా చేతులు జోడిం నిలబడ్డారు.

"కూర్చోండి!" అంటూ ఆయనా ఓ కుర్చీ జరుపుకుని వాళ్ళపక్కనే కూర్చున్నారు.

"ధృతి మీ కూతురవడం మీ అదృష్టం" ఆయన నోటినుండి ఆ మాటలు రాగానే, అందాకా చిన్నబోయిన సీతారామయ్య మొహం చేటం అయింది. కూతురు వున్నవైపు అపురూపంగా చూశాడు.

"ధృతీ! ఈవిడ మిసెస్ చౌదరి, ఈవిడ డాక్టర్ కామాక్షీ కరణ కరన్, ఈవిడ...." అంటూ గబగబా ఒక్కొక్కరినీ ఆమెకి పరిచయం చేయాలన్న ఆలోచనకన్నా, తన స్నేహితులంతా ఎంత గొప్పగొప్పవాళ్ళో చెప్పాలనే ఆరాటమే ఎక్కువగా కన్పిస్తోంది.



అవతలివాళ్ళు కూడా ధృతివైపు ఎక్కువ ఆసక్తిగా చూడకుండా తలలు వూపి వూరుకున్నారు. అందుకు బహుశా ఆమె ఆహార్యమే కారణమేమో!

"ఈ ఏడు ప్రేమ్‌కి పెళ్ళి చేసేస్తారనుకుంటాను" ఎవరో ఆడపిల్ల తల్లి కామోసు ఆరాగా అడుగుతోంది.

"ఔను! చేసేద్దామనే అనుకుంటున్నాను. మంచి సంబంధాలుంటే చూడమని అన్నయ్యకి ఉత్తరం కూడా రాశాను" గాయత్రీదేవి జవాబిచ్చింది. ఆవిడ ధర్మానందరావుగారిని "అన్నయ్యా" అని సంబోధిస్తూ వుంటుంది.

"మంచి సంబంధం అంటే బాగా కట్నం యిచ్చే సంబంధం అనా?" ఇంకో ఆవిడ పరాచికంగా అడిగింది.

"కట్నమా! మాకేం తక్కువని ఇంకోళ్ళని యాచించడం? మా ప్రేమ్ ఇష్టపడటం మాకు ముఖ్యం" ఆ చెప్పడంలో కూడా ఎంతో గర్వం.

"ఇంతకీ మీ ప్రేమ్ ఇష్టపడ్డ అదృష్టవంతురాలెవరైనా వున్నారా? లేకపోతే మా వంతు ప్రయత్నం మమ్మల్ని చెయ్యమంటారా?" ఇందాకటి ఆడపిల్ల తల్లి ఆశగా అడిగింది.

సరిగ్గా అప్పుడే ప్రేమ్ అటుగా వచ్చాడు.

"ప్రేమ్ ఇలారా" పిలిచింది గాయత్రీదేవి.

"వాట్ మమ్మీ?"

"వీళ్ళందరూ నీ పెళ్ళి గురించే అడుగుతున్నారు. సంబంధాలు చూడమంటావా? లేక నీకు నచ్చినమ్మాయి ఎవరైనా వున్నారా?" అంటూ క్రీగంట చూసింది.

ప్రేమ్ చిన్నగా నవ్వి తలతిప్పి పక్కకి చూశాడు.

ధృతి తల వంచుకుని నిలబడ్డది. కాస్త అప్పుడే తలెత్తి దూరంగా ఆరి వెలుగుతున్న రంగురంగుల బల్బులను చూడసాగింది.

"నాకు నచ్చిన అమ్మాయి ఒకరున్నారు" అంటూ ఆగి ఓసారి అందర్నీ చూసి, నెమ్మదిగా ధృతివైపు రెండడుగులు వేసి "ధృతీ!" అంటూ చెయ్యి చాపాడు.

అప్పుడే ధృతి కూడా ముందుకు వచ్చింది. ఎంత వేగంగా అంటే

అమాంతం ప్రేమ్‌ని పక్కకి నెట్టేస్తూ ఎక్కుపెట్టి విడిచిన బాణంలా తిన్నగా పరుగులు తీసింది.

ఆశ్చర్యంగా ఆమె వెళుతున్నవైపు చూస్తుండిపోయాడు ప్రేమ్.

ఆమె తిన్నగా గేటు దగ్గరకెళ్ళి ఆగింది.

నవీన్ క్రింద కూర్చున్నట్లుగా వున్నవాడు నెమ్మదిగా లేస్తున్నాడు. అతని నుదుటికయిన గాయంనుండి రక్తం స్రవిస్తోంది.

"అరె నవీన్! రక్తం" అంటూ మరొక్క క్షణం ఆలోచించకుండా సర్రున కొంగు చింపి అతని గాయానికి కట్టు కట్టసాగింది.

"చిన్న దెబ్బేలే! నువ్వెందుకు వచ్చావు?" ఆమె చేతిని దూరంగా జరుపుతూ అన్నాడతను.

"చెట్టుమీదకెక్కి ఆ లైట్లు వెలగడంలేదని సరిచేశాడు. దిగేటప్పుడు సరిగ్గా అక్కడ రాయి వుండడంతో నుదుటికి బలంగా కొట్టుకుంది" అన్నాడు వాచ్‌మెన్.

ధృతి కట్టుకట్టినా ఆగకుండా నవీన్ నుదుటినుండి ఇంకా రక్తం కారిపోతూనే వుంది.

"నీకు చాలా తొందర! చూసుకోవు" అంటూండగానే ఆమెకంట నీరు గిర్రున తిరిగింది.

"ఏమైంది?" అసహనంగా వినిపించింది ప్రేమ్ గొంతు.

ఎవరో జరిగినదంతా తిరిగి చెబుతున్నారు.

గాయత్రీదేవి ధృతిని కాల్చేసేటట్టు చూడసాగింది.

ధృతి చేతిలో ఇంకా నవీన్ భుజం బంధింపబడే వుంది.

"ఇంతకీ ఎవరండీ అతను?" గాయత్రీదేవిని ఎవరో స్నేహితురాలు అడిగింది.

"కారు డ్రైవర్" తక్కున చెప్పింది ఆవిడ. ఆ వెంటనే వెనక్కి తిరిగి విసవిసా నడుచుకుంటూ వెళ్ళిపోయింది. ఆవిడ వెనకాలే చాలామంది వెళ్ళిపోయారు. ప్రేమ్ కూడా.

నవీన్ కూడా నెమ్మదిగా తన భుజం ధృతి చేతిలోంచి విడిపించుకుని, గేటుదాటి వెళ్ళిపోయాడు.

ఆమె ఒంటరిగా నిలబడిపోయింది.



"బాగ్లే చేసిన నిర్వాకం! ఇంక పద" అని వినిపించి వెనక్కి తిరిగి చూసింది.

సుభద్రా, సీతారామయ్య తీక్షణంగా చూస్తూ ఎదురుగా కనిపించారు.

* * * *

తల్లీ, తండ్రీ వెళ్ళిపోయాక ఒక్కర్తే కూర్చుని ఆలోచించసాగింది ధృతి. "తను చేసిన మహాపరాధం ఏమిటి? తన కళ్ళముందే ఒక మనిషి గాయపడితే, రక్తం ధారగా కారిపోతుంటే చూస్తూ వూర్కోగలదా? అందులోనూ నవీన్‌లాంటి ఆప్తుడు. తను చేసిన చర్య అంతగా గర్హించవలసిందేమీ కాదే! ఎందుకు తలిదండ్రులు అంత నోరు చేసుకున్నారు?"

"వాడితో ఇంకోసారి కలిసి తిరిగినా, మాట్లాడినా నా మీద ఒట్టే తల్లిదండ్రులు లేరు అనుకుంటే ఆ పని చెయ్యి" అంటూ తెగ ఆవేశపడిపోయింది సుభద్ర.

ఆయాసంతో ఊపిరందక నరకం అనుభవిస్తూ, డాక్టరుని వెంటపెట్టుకొచ్చిన నవీన్‌ని కృతజ్ఞతగా చూస్తూ చేతులు జోడించినది ఈవిడేనా? అనిపించిందామెకి.

"కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదినట్లు వాడితో ఏమిటే నీకూ?" అన్న ఈ తండ్రేనా "చిన్నవాడివైనా నీకు చేతులెత్తి నమస్కరించాలనిపిస్తోందయ్యా! నీ ఋణం తీర్చుకోలేను" అని అన్నది.

ఆమెకి చాలా ఆశ్చర్యంగానూ, అపనమ్మకంగానూ అన్పించసాగింది. ఇవన్నీ చూస్తుంటే అసలు ప్రపంచంమీదా, ఈ సమస్త మానవ సంబంధాల మీద నమ్మకం పోయినట్లుగా అన్పించింది. అరణ్య న్యాయమే నయమేమో! పశుపక్ష్యాదులన్నీ తమ ఇష్టానుసారం సంచరిస్తూ హాయిగా వుంటాయి. ఈ బంధాలూ, బంధనాలూ, ఆంక్షలూ, హక్కులూ ఏమీ వుండవు. తమ జీవితధ్యేయం తిండి సంపాదించుకోవడం, తినడమే కాబట్టి ఆ పనిలో దీక్షగా శ్రమిస్తూ, ఎటువంటి 'హిపోక్రసీ' లూ లేకుండా కలిసి సంచరిస్తూ, కోపమొస్తే పోట్లాడుకుంటూ మనశ్శాంతిగా వుంటాయి.

అంతలోనే ఆమె ఉలిక్కిపడింది. ఛీ ఛీ ఏమిటిది? తన సిద్ధాంతాలూ, నమ్మకాలూ, ఆశయాలూ అన్నీ పేకమేడల్లా కూల్చేసుకుని, ఇలా పశువుల్లా బ్రతుకు గడపడం మేలనే ఆలోచన చేస్తోందేమిటి? తనలో ఈ

విధమైన మార్పుకి కారణం, తనచుట్టూ వున్న మనుషులా? లేక పా పోయిన విలువలకు మన నమ్మకాలా?

జ్ఞానం ఎక్కువవుతున్నకొద్దీ ఆందోళన ఎక్కువవుతుంది. ఆ బయాలు వెల్లడి చేసే వాస్తవాల్ని ఆమె తట్టుకోలేకపోతోంది.

* * * *

సంధ్యాకాంత పెట్టిన ముద్దుకి, మార్తాండుడు సిగ్గుతో ఎర్రబడి కొండ మధ్యకి జారిపోతున్నాడు.

నిర్దయ మబ్బు సైనికుల చేతిలో బంధింపబడి బయటికి రాలేక అటు వుండలేకా ఉక్కిరిబిక్కిరవుతున్నాడు శశాంకుడు.

చేతిలో వున్న మల్లెమొగ్గలని చూస్తుంటే పుష్పవిలాపం గుర్తు కొచ్చింది ధృతికి. సూదులతో గుచ్చలేకా, కంఠాలకి ఉరిముడులు వెయ్య లేకా అలాగే నేలమీద పేర్చసాగింది.

ఆమె ప్రమేయం లేకుండానే అవి 'నవీన్' అనే అక్షరాల ఆకృతి దాల్చాయి. నవీన్ని కలిసి నాలుగు రోజులయింది. ఆ రోజు గాయని వెళ్ళిన తర్వాత అతని సంగతులేమీ తెలియలేదు.

ఇంతలో పెద్దగా వీచిన గాలివల్ల మొగ్గలన్నీ చెల్లాచెదురై పోయాయి.

"అయ్యయ్యో!" అప్రయత్నంగా వాటికోసం ముందుకు వంగింది. మొగ్గలమీద కర్కశంగా పడిన బూటు కాలిని చూసి బాధగా తలెత్తి చూసింది.

ప్రేమ్ కనిపించాడు.

"అమ్మ నీతో మాట్లాడాలిట" చెప్పాడు. అతను చాలా గంభీరంగా వున్నాడు. పార్టీలో ఆ సంఘటన జరిగాక అతను యిదే ఆమెని పలకరించడం.

ఆమెకి "రాను" అనాలని ఎంతగానో అనిపించింది. కానీ అంత లోనే అలా అంటే పిరికితనమనుకుంటారన్న ఊహ వచ్చి "ఊ" అంది.

అతను వెనుతిరిగి వెళ్ళిపోయాడు.

ధృతి వెళ్ళేసరికి గాయత్రీదేవితో బాటు ధర్మానందరావుగారు కూడా హాల్లో కూర్చుని కనిపించారు.



"కమాన్, ఊర్చో!" అన్నారాయన.

ధృతి వినయంగా నమస్కరించింది.

గాయత్రీదేవి ఒకసారి ఆపాదమస్తకం అదోలా చూసి, చేతిలోని మేగజైన్లో తల దూర్చేసుకుంది.

ఆ చూపుల వాడిని ధృతి అర్థం చేసుకుంది. "ఎందుకిలా ప్రతి వాళ్ళు తననో అపరాధిని చూసినట్లు చూస్తున్నారు? నేను చేసిన తప్పేమిటి?" అనడిగేయాలనిపించింది.

"రేపు ఆఫీసుకి శలవుపెట్టు. ప్రేమ్ వాళ్ళమ్మగారు మీ ఇంటికి వస్తారట" అన్నారాయన.

"ఎందుకూ?" అని అడగాలని నోటి చివరదాకా వచ్చినా, సంస్కారము ఆ ప్రశ్నని అక్కడే ఆపేసింది.

"పదిగంటలకి బయల్దేరదాం" చెప్పింది తలెత్తకుండానే గాయత్రీదేవి.

ధృతి ఆయనకేసి తీవ్రంగా చూసింది. అటు ఆవిడకీ, ఇటు తనకీ కూడా ఈ విషయంలో అంతగా ఉత్సాహంలేదు. బహుశా ఇదంతా ఈయన నడిపిస్తున్న నాటకంలా వుంది అనుకుంది.

ఆయన చిన్నగా నవ్వుతూ "మొన్న పార్టీలో మీ నాన్నగారు నన్ను కూడా మీ ఇంటికి ఆహ్వానించారు. కానీ అవసరమైన పనులున్నాయి. మరోసారి వస్తాను" అన్నారు.

ఆమె మౌనంగా తలవూపి, అక్కడినుండి వేగంగా బయటపడటానికి ప్రయత్నిస్తూ "వస్తానండీ" అంటూ వెనక్కి తిరిగి గబగబా అడుగులు వేస్తూ బయటికి వచ్చేసింది.

* * *

గాయత్రీదేవి తమ ఇంటికి రావడంలో ఏదో కృత్రిమత్వం దాగున్నట్లూ, అది పరమ అసహజంగానూ అనిపించసాగింది ధృతికి.

సుభద్రా, సీతారామయ్యా ఆవిడని చూడగానే కంగారుపడిపోయారు. ఆ తరువాత సాక్షాత్తూ లక్ష్మీదేవే స్వయంగా తమ ఇంటికినడిచి వచ్చినట్లు పొంగిపోయారు. క్రిందా మీదాపడి మర్యాదలు చేశారు.

ఆవిడ అన్నీ సహజంగా స్వీకరిస్తూ, భక్తుల సేవలు అందు

కుంటున్న అమ్మవారిలా కనిపించింది. మధ్య మధ్యలో వారి స్థితిగతుల
అవతారాలనీ పరికిస్తున్నట్లు సాలోచనగా చూస్తోంది.

ధృతి వరండాలోకివచ్చి, అక్కడ చదువుకుంటున్న తమ్ముడి
"నవీన్ ఏమైనా కనిపిస్తున్నాడా? ఆఫీసులో కూడా కనిపించడంలేద"
అంది.

రవి తలెత్తి ఆశ్చర్యంగా చూస్తూ "నీకు తెలీదా? అంటీకి వా
సీరియస్‌గా వుంది. హాస్పిటల్లో పెట్టారు. నవీన్ నాకు నిన్న కనిపిం
చెప్పాడు" అన్నాడు.

"ఏ హాస్పిటల్లో?" ఆతృతగా అడిగింది ఆమె.

రవి చెపుతూండగానే "నే వెళతాను, ఇంట్లో వాళ్ళు అడిగితే చెప్ప
అంటూ చెప్పులేసుకుని పరుగులాంటి నడకతో వెళ్ళిపోయింది.

* * * *

నవీన్‌ని చూస్తూనే ఆమె అతనిపై విరుచుకుని పడిపోయింది
"అసలు నేను ఒకదాన్ని వున్నాననే విషయం నీకు గుర్తుందా? నేను నిన్
అప్పుడిగా తలచి ప్రతిదానికీ నీ దగ్గరకు పరుగెత్తుకు వస్తాను. నీకు మాత్ర
ఎప్పటికీ పరాయిగానే కన్పిస్తాను...." అంటూ ఆవేశంగా ఇంకా ఏదో
అనబోయి, అతని ముఖాన్ని చూసి ఆగిపోయింది.

అతని కళ్ళల్లో అంతులేని ఆవేదన. దాన్ని బయటికి రానీయకుం
బిగబట్టినట్లు గొంతు క్రింద పడుతున్న గుటక సూచిస్తోంది.

ఆమె వెంటనే తగ్గి "నవీన్....ఎలా వుంది?" అనడిగింది.

అతను పెదవి విరిచి ఏమీ చెప్పలేనట్లు చూశాడు.

ఆమె అయోమయంగా అతని భుజంమీద చెయ్యివేసి "భయపడ
భగవంతుడిని నమ్ముకో, మంచే జరుగుతుంది."

"నో....! భగవంతుడు ఏమీ చేయలేడు!" ఆవేశంగా అన్నా
నవీన్. "డబ్బు-డబ్బు ఒకటే మనుషుల ప్రాణాలు తీయగలదూ, పొయ్య
గలదూ."

ఆమె చాలా ఆశ్చర్యంగా నవీన్‌ని చూడసాగింది. ఆమె ఎ
మధ్యలో అతన్ని అంత ఆవేశంగా చూడలేదు.

"నా దగ్గరే ఓ పాతికవేలున్నట్లయితే అమ్మ ప్రాణం నిలబె



ఉంది. భగవంతుడు తన దయ ప్రసరించడానికి సిద్ధమవుతాడు. కానీ
లేవు...అందుకే ఆవిడ క్షణం క్షణం నరకం అనుభవిస్తూ కూడా మౌనం
గానే ఆ బాధని భరిస్తూ నా నుండి వీడ్కోలు తీసుకుంటుంటే చేతులు కట్టు
కుని నిలబడ్డాను. ఎంత చేతకాని కొడుకుని ధృతీ! డబ్బులేని వాళ్ళకి
పాశాలూ, బంధాలూ, అనుబంధాలూ ఎందుకూ? ప్రేమ ప్రాణం పొయ్య
లేదు. ఆప్యాయత అన్నం పెట్టలేదు. డబ్బు వాటిని చేయగలదు. కాబట్టి
డబ్బున్న వాళ్ళకే దేవుడు ప్రేమలూ, పాశాలూ పెట్టాలి. లేనివాడిని బండ
రాయిలా సృష్టించాలి."

"నవీన్...."

"ధృతీ! విను. డబ్బుకంటే ఆప్యాయతలే ఎక్కువని నువ్వు నమ్మిన
సిద్ధాంతంలో అర్థం లేదు. డబ్బులేనినాడు ఎందుకు ఆ పనికిరాని ఆప్యా
యతలు? నీ దగ్గర డబ్బు లేదని తెలిసిననాడు కేవలం ఆప్యాయత, అను
రాగాల కోసం ఎవరూ నీ దగ్గరికి రారు. అది దొరికే చోటికే పోతారు.
అందులో వారి తప్పు లేదు. ఎందుకంటే ప్రతివాడూ బ్రతకాలిగా! బ్రతకా
లంటే డబ్బు కావాలిగా?"

ఆమె అతని పరిస్థితి అర్థం చేసుకుంటున్నట్లు నిశ్శబ్దంగా అతని
వేపే చూస్తూ నిలబడింది.

దయామణికి ఆపరేషన్ చేయాలంటే పెద్ద మొత్తంలో డబ్బు అవ
సరం అవుతుందని డాక్టరు చెప్పినట్లు ఆమెకి అర్థమైంది. ఏం చేస్తే అంత
డబ్బు సమకూరుతుంది? నవీన్ ఎక్కడినుండి తేగలడు?

* * * *

"బుద్ధి బూరెలు తినమంటే, రాత గాడిదలు కాస్తానందట."

సుభద్ర గొంతు హెచ్చుస్థాయిలో మ్రోగుతోంది. "అంతటి
శ్రీమంతుల తమంతట తాము వచ్చి అందలం ఎక్కమంటుంటే అంది
పుచ్చుకోలేక బొక్కబోర్లా పడ్డట్లు...."

ఆమె ధోరణి అవిశ్రాంతిగా సాగుతూనే వుంది.

"పెళ్ళివాడు యిష్టపడ్డాడు కాబట్టి కానీ, లేకపోతే ఆవిడకేం ఖర్మ
మనలాంటి వాళ్ళ యిళ్ళకి రావడానికి? ఆ రోజు పార్టీలో అందరి ముందు
నాకి భుజం పట్టుకుని నలుగురిలో నవ్వులపాలు చేశావు. ఈరోజు ఆవిడ

ముందే వాడి పేరు వినగానే నాగస్వరం విన్న నాగపాములా పడి తీగావు. అవ్వ! ఎవరైనా వింటే నవ్విపోతారు. మన కులమా? మతమా? కనీసం ఓ మంచి ఉద్యోగమా? ఏం చూసి వెంట పడుతున్నావే?"

వాదనాపటిమ లేనిచోట నుండే హేళన ప్రారంభమవుతుంది.

ధృతికి కొంతవరకూ పరిస్థితి అర్థమైంది. గాయత్రీదేవి ఫోను రాలేదు. తన తల్లిదండ్రులతో పెళ్ళి విషయం మాట్లాడటానికే వచ్చి... ఆమెకి అర్థంకానిదల్లా ఇందులో తన ప్రమేయం ఏమీ లేనట్లు వాళ్ళే వాళ్ళే నిర్ణయాలు తీసుకోవడమేమిటి? ఒక్కరు కూడా "నీకిష్టమేనా" అని అడగరేం?

ఆమెకి ధర్మానందరావుగారు జ్ఞాపకం వచ్చారు. దీని వెనక ఆయన హస్తం వున్నట్లు ఆమెకి అనిపించింది. తనవారే తనని తన ఆదర్శ మార్గం నుండి తప్పించేసి, ఆయన బాటలోకి నడిపించేటట్లు ఆయన అద్భుతంగా పథకం వేశారు. డబ్బుయొక్క మహిమ చూపించి, తనని పక్కకి పడెయ్యలేక తన వాళ్ళని ఈ జాలంలోకి లాగేశాడు. ప్రేమ్‌ని తను పెళ్ళి చేసుకుంటే ఆయనకేమీ ఒరిగేది లేదు. కానీ అలా కాని పక్షంలో తనవాళ్ళకి దూరమవుతుంది. అది చాలు ఆయనకి తన విజయం చాటుకోడానికి.

ఆమె ఆ రాత్రి చాలాసేపు ఆలోచించిన తర్వాత ఓ నిర్ణయానికి వచ్చింది.

* * *

"హలో! ఏమిటి ఇంత ప్రొద్దుటే దయ కలిగిందీ?" నవ్వుతూ అడిగాడు ప్రేమ్.

ధృతి అతనికేసి కాస్త తీవ్రంగా చూస్తూ "మీతో మాట్లాడాలి. ఓసారి బోట్‌హౌస్‌లోకి రండి" అని చెప్పి వచ్చేసింది.

ప్రేమ్‌తో ఎలా మాట్లాడాలో, ఏం మాట్లాడాలో ఆమె ఒకటి రెండు సార్లు మననం చేసుకుని సిద్ధమైంది.

కాస్సేపట్లో ప్రేమ్ వచ్చాడు, చాలా ఫ్రెష్‌గా కనిపిస్తున్నాడు. "ఊఁ! చెప్పు!" అన్నాడు స్టూల్‌మీద కూర్చుంటూ.

ఆమె గొంతు సవరించుకుని "నవీన్‌కీ, నాకూ వున్న అనుబంధం



...తె తెలుసుకుంటాను" అంది.

అతను చాలా మామూలుగా "ఆ.... నువ్వు మొదటిసారి పరిచయం చేసినప్పుడే చాలా అప్పుడని చెప్పావుగా! ఔనూ అతను ఆ రోజు పార్టీ నుంచి వెళ్ళిపోయాక మళ్ళీ కనిపించలేదు. ఉద్యోగం మానేశాడా?" అన్నాడు.

అతని ప్రశ్నకి జవాబుగా "లేదు. అతని తల్లికి సీరియస్‌గా వుంది పాపం! ఆపరేషన్ అవసరం. కానీ...." ఆగిపోయింది.

"కానీ?"

"పాతికవేలదాకా ఖర్చవుతుంది. మాలాంటివాళ్ళం ఎక్కడినుండి తేగలము...." నిరాశగా అంది.

"ఆపరేషన్ చెయ్యకపోతే ప్రాణానికే ప్రమాదం కాదా?"

"ఔను! అయితే ఏం చేయగలం?"

"మరి నవీన్ ఏమంటున్నాడు?"

ఆమె కాస్త చిరాగ్గా "ఏమంటాడూ....బాధపడుతున్నాడు...." అంది.

ప్రేమ్ లేచి ఆమె రెండు భుజాలూ పట్టుకుని "ధృతి! నవీన్ నీ ఫ్రెండయితే నాకూ ఫ్రెండే. అతనంత విపత్తులో వుంటే చూస్తూ వూరుకుంటామా?" అన్నాడు.

ఆమెకేమీ అర్థమవడంలేదన్నట్లు ప్రేమ్ వైపు అయోమయంగా చూస్తుండిపోయింది.

"డబ్బుకి ప్రాణంపోసే శక్తి వుందనుకుంటే, ఆ డబ్బు నేను ఇస్తాను. నవీన్ బాధల్లో వుంటే నువ్వు ప్రశాంతంగా వుండలేవు. నువ్వు బాధపడుతుంటే నేను చూస్తూ వుండలేను" అన్నాడు.

ఆమెకతని మాటలవ్వడే అర్థమయినట్లు "ప్రేమ్...." అంది ఆమె కళ్ళు మెరుస్తుండగా. ఆమెకీ పరిస్థితి చాలా అనూహ్యంగా వుంది. అరగించుకోవడానికి కూడా ఆమెకి చాలా కష్టంగా వుంది. నవీన్‌కి ఎక్కడనుండైనా సహాయమందాలని దేవుణ్ణి పదేపదే ప్రార్థిస్తోందిగానీ, ఎక్కడినుంచో ఆమెకే అర్థంకాని పరిస్థితి! ఈ పరిస్థితుల్లో ప్రేమ్‌నే సహాయం చేస్తానంటూ ముందుకు రావడం నిజంగా భగవత్‌కృప అనిపించింది. ప్రేమ్

రూపంలో సాక్షాత్తూ దేవుడు ఎదురుగా నిలబడినట్లనిపించింది.

"నేను నవీన్‌ని వెంటనే కలిసి మాట్లాడాలి" అన్నాడతను ఆమె భుజాలు వదిలిపెడుతూ.

అంతసేపూ ప్రేమ్ తనని పట్టుకునే వున్నాడని కూడా ఆమె గుర్తించలేదు. ప్రేమ్ వదిలిపెడుతూండగా గమనించి, కాస్త వెనక్కి జరిగి "నవీన్ ఒప్పుకుంటాడా?" అందప్పుడే వచ్చిన అనుమానంలా.

"ఒప్పుకోడా....?" ప్రేమ్ కాసేపు ఆలోచిస్తున్నట్లు నుదుటిని వేలితో రాసుకుని "ఆ....ఓ పని చేద్దాం...." అన్నాడు.

"ఏమిటీ?"

"నా పేరు బయటికి రాకుండా, ఈ సహాయం నువ్వే చేస్తున్నట్లు చెప్పు."

"నేనా? నా పరిస్థితికి ఇంత డబ్బు సహాయం చేయడమా? నవీన్ నమ్మడు."

"అబద్ధం చెప్పు."

"ఏమని?"

"ధర్మానందరావుగారు యిచ్చారని."

"అమ్మో...."

"ఫర్లేదు! ఓ ప్రాణం నిలబడాలంటే ఆ మాత్రం అబద్ధం ఆడటం తప్పులేదుగా!"

ఆమె ఔనన్నట్లు తల వూపింది.

* * * *

ధృతి ఒకేసారి రెండు రెండు మెట్ల చొప్పున ఎక్కి పైకి చేరుకోవాలనుకుంటోంది. ఆమె మనోవేగానికి, కాళ్ళకీ లంకె కుదరటంలేదు. ఎంత త్వరగా నవీన్‌తో యీ విషయం చెబుదామా, అతన్ని సంతోషపెడదామా అని ఆతృతగా వుంది.

ఆమె వెళ్ళేసరికి దయామణి పరిస్థితి ఆందోళనకరంగా వుంది. డాక్టరు, నర్సు ఇద్దరూ బెడ్ దగ్గరే వున్నారు.

నవీన్ చాలా గంభీరంగా బాధని పెదవి క్రింద నొక్కిపెట్టి చేతులు కట్టుకుని ప్రక్కనే నిలబడి వున్నాడు.



ధృతి వెళ్ళి నవీన్ ప్రక్కనే నిలబడింది.

"ఆపరేషన్ వెంటనే జరగకపోతే ప్రమాదం" ఆ పైన మీ యిష్ట మన్నట్లు చెప్పి డాక్టరు ముందుకి కదిలాడు.

"డాక్టర్‌గారూ!"

వెళ్ళబోతున్న డాక్టరు ఆగి, తనని పిలిచిన ఆమెవైపు ఏమిటన్న ట్లుగా చూశాడు.

"ఆపరేషన్‌కి సుమారు ఎంతవుతుంది?" గబగబా అడిగేసింది.

"పాతిక వేలదాకా ఔతుందమ్మా....! స్పెషలిస్టులను పిలిపించాల్సి వస్తుంది. ఆపైన మందులూ, అవీ....ఇవీ...."

"ఇంకో పదివేలవుతాయనుకుంటా! ఫర్వాలేదు. త్వరగా ఆపరేషన్ ఏర్పాట్లు చేయించండి. డబ్బు మూడు రోజులలో సర్దుబాటవుతుంది.

ఆయన అపనమ్మకంగా ఆమెవైపు చూశాడు.

నవీన్ ఆమెని అదోలా చూస్తూ ధృతీ! ఏమంటున్నావో నీకే మైనా తెలుస్తోందా? అంత డబ్బు...."

"ఒక పుణ్యాత్ముడు ఇస్తానన్నాడు. డాక్టరుగారూ....! కాలయాపన చేయకండి. ప్లీజ్ త్వరగా ఏర్పాట్లూ...."

"అలాగే! వెళ్ళేముందు నన్నోసారి కలిసి మాట్లాడి వెళ్ళండి" అని ఆయన వెళ్ళిపోయాడు.

"ధృతీ!" అన్నాడు నవీన్ ఇదంతా ఏమిటన్నట్లు చూస్తూ.

"నవీన్! ఇప్పుడేమీ మాట్లాడి తర్కించుకోడానికి సమయం కాదు. అమ్మ పోతే మళ్ళీ దొరకదు. ఆమెని కాపాడుకోవలసిన బాధ్యత మనిద్దరి మీదా వుంది" అంది.

"కానీ అంత డబ్బు ఎవరు ఇస్తున్నారు? అదైనా చెప్పు?"

"ధర్మానందరావుగారు."

"నేను నమ్మను."

"ఏం ఎందుకు నమ్మవూ?"

"ఇంత డబ్బు ఉట్టి పుణ్యానికి ఆయన యివ్వడు. నాకు తీర్చే స్తోమతలేదని ఆయనకి తెలుసు."

"నమ్ము, నమ్మకపో! నా కనవసరం....పని కావడం ముఖ్యం.

"నేను వెంటనే వెళ్ళాలి. మళ్ళీ రేపు కలుస్తాను" అంటూ ఆమె వచ్చినంత వేగంగానూ వెళ్ళిపోయింది.

అనుకున్నవి అనుకున్నట్లుగా జరిగినా. అనుకోనివి జరగకపోయినా అది జీవితమనిపించుకోదు.

ధృతి ప్రేమ్‌ని నిలదీసి "ఏమిటి నీ ఉద్దేశ్యం? నాకూ నవీన్‌కీ వున్న అనుబంధం తెలిసి కూడా ఇలా నన్ను "ప్రపోజ్" చెయ్యడంలో నీ ఉద్దేశ్యమేమిటి?" అనడిగెయ్యాలని ప్రేమ్‌ని పిలిచింది. కానీ అనుకోని రీతిలో ప్రేమ్ సహాయాన్ని స్వీకరించి అతనికి ఆజన్మాంతం కృతజ్ఞురాలై పోయింది. దీనివల్ల వచ్చే పరిణామాలు ఏమిటోనన్న సందేహం కూడా ఆమెకి రాలేదంటే....ఆమెకి నవీన్ అంటే ఎంత పిచ్చి ప్రేమో తెలుస్తోంది.

ఇదే అమ్మాయి ఓనాడు ప్రేమ్ వీణ ఇస్తే "ఇంత విలువైన బహుమతి తీసుకునే అర్హత నాకు లేదని" తిరస్కరించింది. ఈనాడు ఇంత పెద్ద సహాయం ఆనందంగా స్వీకరిస్తోందంటే కారణం- "నవీన్" ప్రేమ, పిచ్చి ఒకటేనని తేల్చినవాళ్ళు నిజంగా మేధావులే....! ఆ స్థితిలో వున్నవాళ్ళకి వివేకం, విచక్షణా వుండవు. తాత్కాలిక ఆనందానికి ఎక్కువ ప్రాధాన్యత నిస్తూ, తొందరపాటుతో వ్యవహరిస్తారు.

ధృతి నవీన్ కోసం ఏమైనాచేసి అతని బాధని పటాపంచలు చేయాలనుకుంది. ఏం చెయ్యాలో పాలుపోని స్థితిలో వుండగా, ప్రేమ్ పరిష్కారము సూచించాడు. ఆమెకి సృష్టిలో వున్న ఆనందమంతా చేతికందినట్లనిపించింది.

లోకంలో ఇంకా మానవత్వం వుంది. పాటి మనిషిని ఆదుకోవాలనే తపన అంతర్గతంగా అందరిలోనూ వుంటుంది. కానీ అవకాశం వచ్చినప్పుడే బయటపడుతుంది. బంధాలూ, అనుబంధాలూ ఎంత తియ్యనివి! ఇవి మనుషులకి మాత్రమే ఇచ్చిన దేవుడెంత కరుణామయుడు! అనుకుందామె.

ఆమె నమ్మకాలను దెబ్బతీసే సంఘటన ఒకటి మరునాడే ఎదురు కాబోతోందని ఆమెకి ఆ నిమిషంలో తెలీదు.

* * * *



ధృతి హడావిడిగా మెట్లు దిగి వచ్చింది. ఎదురుగుండా కారు ఆగి వుంది.

డ్రైవర్ దగ్గరికొచ్చి "ప్రేమ్ బాబుగారు అర్జెంటుగా తీసుకురమ్మన్నారమ్మా" అన్నాడు.

ఆమెకి తప్పించుకోలేని పరిస్థితి....! ఓ నిమిషం సందిగ్ధంగా చూసింది

"డ్రైవర్! ఏమిటీ ఆలస్యం?" అంటూ కార్లోంచి ధర్మారావుగారి కంఠం వినిపించింది.

"మిమ్మల్ని దిగబెట్టి బాబుగారిని ఆఫీస్‌కి తీసుకెళ్ళాలి. త్వరగా రండమ్మా" అంటూ డ్రైవర్ కంగారుపెట్టాడు.

ఆమెకి కారు ఎక్కక తప్పలేదు.

* * * *

నవీన్ తనకోసం ఎదురుచూస్తూ వుంటాడని ధృతికి తెలుసు. తను తప్ప అతనికి ఈ సమయంలో ఓదార్పు నిచ్చేవారు ఎవరూ లేరు. కనిపించని సంకెళ్ళు తనచుట్టూ బిగుసుకుంటున్నట్లు ఆమెకి అనిపించసాగింది.

ప్రేమ్ సంతోషంతో వున్నాడు. తనచుట్టూ వున్న స్నేహితులతో ఏవో జోక్స్ చెప్తూ మధ్య మధ్యలో స్టయిల్‌గా డ్రింక్ చేస్తూ, అమ్మాయిలతో కులాసాగా కబుర్లు చెప్తున్నాడు. ధృతిని చూసినప్పుడల్లా దగ్గరకొచ్చి పలకరించి "కమాన్! కాసేపు కార్డ్స్ ఆడు" అనో, "ఒక్కదానివీ అలా బిగుసుకు కూర్చున్నావే కమాన్" అనో పిలుస్తున్నాడు.

ఆమె విధిలేక నవ్వేసి వూరుకుంటుంది కానీ, ఆమెకి భోరుమని ఏడవాలనిపిస్తోంది. మనసంతా హాస్పిటల్లోనే వుంది. సమయం పరిగెడుతూనే వుంది.

"ఈపాటికి ఆపరేషన్ అయిపోయి వుంటుంది" అనుకోగానే ఇంక ఒక్క నిమిషం కూడా ఆమెకి అక్కడ కాలు నిలవలేదు. ప్రేమ్ దగ్గరికి వెళ్ళి....

"నే వెళ్ళాలి" అంది.

అతను మొదట అర్థంకానట్లు చూసి ఆ తర్వాత "ఎక్కడికి....?"

అన్నాడు.

"నవీన్ దగ్గరికి, హాస్పిటల్‌కి" అంది.

అతను వెంటనే ఏమీ మాట్లాడలేదు. రెండు నిమిషాలాగి "కారు కూడా లేదు–ఎలా వెళతావు?" అన్నాడు.

"బస్సెక్కి వెళతాను."

"ఊఁ నీ యిష్టం" అన్నాడు కాస్త చిరాగ్గా.

అప్పటికే అందరూ నిశ్శబ్దంగా వారి సంభాషణ వినసాగారు.

వడివడిగా నడుస్తూ వూరి చివరున్న గెస్ట్‌హౌస్‌దాటి బయటపడింది ఆమె.

* * * *

హాస్పిటల్ వరండాలో బెంచిమీద నిస్సత్తువగా కూర్చుని కనిపించాడు నవీన్.

ఆత్రంగా మెట్లెక్కి వచ్చిన ధృతి ఒక్క నిమిషం ఆయాసం తీర్చుకోవడానికన్నట్లు ఆగింది.

ఆమె చాలా కష్టపడి వచ్చింది. సరయిన బస్సు దొరకక రెండు బస్సులు మారి బోలెడు దూరం నడిచి వచ్చింది. ఖాళీ కడుపులో నరాలు మెలిపెడుతున్నాయి. నవీన్‌ని చూడగానే దుఃఖం, నీరసం ముంచుకు వచ్చాయి.

అతికష్టం మీద నడుస్తూ "నవీన్" అని పిలిచింది.

అతను తలెత్తి చూశాడు.

"ఆపరేషన్ అయిందా? అమ్మకెలా వుంది?" ఆతృతగా అడిగేసింది.

జవాబివ్వకుండా ఆమెకేసి తీవ్రంగా చూశాడతను.

ఆ కళ్ళల్లో ఆమె మునుపెన్నడూ చూడని సరికొత్త భావం. అది కోపమో, బాధో, జాలో తెలీడంలేదు.

"ఏమైంది నవీన్? మాట్లాడు." అతని భుజాలు పట్టుకుని కుదిపేస్తూ అడిగింది.

"అమ్మ బాగానే వుంది" చెప్పాడు.

"హమ్మయ్య!" నిశ్చింతగా వూపిరి పీల్చుకుంది. "ఒక్కడివీ చాలా



అవస్థపడుంటావు కదూ? ఏం చేయనూ మరి...."

"ప్రేమ్‌తోబాటు పిక్నిక్‌కి వెళ్ళక తప్పలేదు. లేకుంటే తప్పక వచ్చేదానివి."

"నవీన్!" ఊహించని సంఘటన ఎదురయినట్టు చూసింది.

"అని నాకు ధర్మారావుగారు చెప్పారు.

అయన ఇక్కడికి వచ్చారా?"

"అవును."

అతనిలో మార్పుకి కారణం ఆమెకి బోధపడింది. కానీ ఏం చెప్పడానికీ, అతన్ని సమాధానపరచడానికీ ఆమెకి ఓపికలేదు. నిస్త్రాణగా కూలబడింది.

అతను లేచి నిలబడి "నువ్వు రాలేదనీ, పిక్నిక్ వెళ్ళావని నాకు బాధ లేదు. కానీ పాతిక వేలు ధర్మానందరావుగారు యిచ్చారని అబద్ధం చెప్పి తప్పుచేశావు ధృతీ! నాతో నువ్వు అబద్ధమాడలేవన్న నమ్మకాన్ని వమ్ము చేశావు. అందుకు బాధగా వుంది" అంటూ అక్కడినుండి వెళ్ళిపోయాడు.

"నవీన్!" అని గట్టిగా పిలవాలని ఒంట్లోని శక్తినంతా కూడగట్టుకుంది. కానీ ఆమె వశం కాలేదు. అంతులేని వ్యాకులత, నీరసం వలన ఆమెకి శోష వచ్చింది. నెమ్మదిగా ఆ బెంచీమీదే ఆమె వాలిపోయింది.

* * * *

కాలచక్రం తిరుగుతూనే వుంటుంది. అది ఎవరికోసం ఆగదు.

దయామణి డిశ్చార్జి అయి ఇంటికెళ్ళిపోయింది.

నవీన్‌కి ఆఫీసులో వేరే ఉద్యోగం ఇచ్చారు ధర్మానందరావుగారు.

ధృతి, నవీన్ ఒకరకొకరు ఎదురుపడినా తప్పుకుపోతున్నారు. ధృతి తనంతట తాను పలకరించాలని ప్రయత్నించినా మొదట్లో అతను అస్కారము ఇవ్వలేదు.

నవీన్ ప్రేమ్‌ని కలిసి అతని డబ్బు వడ్డీతో సహా తీర్చేస్తానని అన్నట్లు ప్రేమ్ ద్వారా తెలుసుకుని నిట్టూర్చింది. అతని పట్టుదల ఆమెకి తెలుసు. ఇక దానికోసం రాత్రింబవళ్ళు కష్టపడతాడు.

గాయత్రీదేవి అవసరమున్నప్పుడల్లా తన అభిజాత్యం ప్రదర్శిస్తూనే

వుంది.

ధృతి చాలా శాంతంగా వుండగలుగుతోంది.

సీతారామయ్య, సుభద్రా ఆమె మౌనాన్ని పెళ్ళికి అంగీకారంగా భావించి పొంగిపోతున్నారు.

ధృతికి ఎవరిమీదా కోపం కలగడంలేదుకాని ధర్మానందరావుగారిని తలుచుకుంటూ వుంటే మాత్రం ఎనలేని బాధ కలుగుతోంది. ఈ జరుగుతున్న నాటకమంతా ఆయన విజయంగా భావించుకున్నట్లు వూహించుకుంది ఆమె.

మరునాడే అనుకోని విధంగా ఆమె ఆయన్ని కలవాల్సొచ్చింది. కారులోకి ఎక్కబోతున్న ఆయన దగ్గరకు రయ్యిమని వచ్చి "మీరు నాతో ఒక చోటుకి అర్జెంటుగా రావాలి" అంది.

ఆయన ఎర్రగా కందిపోయిన ఆమె మొహాన్ని, ఆవేశంతో వణుకుతున్న శరీరాన్ని చూసి "ఎక్కడికి?" అన్నారు ఆశ్చర్యంగా.

"లీలని చూడడానికి. ఆమె హాస్పిటల్లో వుంది" అంది.

"లీలకి ఏమైంది?"

"కారులో చెపుతాను" అంది క్లుప్తంగా.

ఆయన ఓ క్షణం ఆలోచించి "పద" అన్నారు.

లీలది ఎవరి గురించీ పట్టించుకోని స్వభావంలా గోచరించేది. ఎవరితోనూ చెప్పకుండా పెళ్ళి చేసుకున్న చెల్లెలి గురించీ, కాడూ– బొంగరం లేకుండా తిరుగుతున్న తమ్ముడి గురించీ, లాటరీ టిక్కెట్ల పిచ్చి నాన్నని గురించీ బాధపడినట్లు ఎప్పుడూ కనిపించలేదు. పైగా నవ్వుతూ వాళ్ళ గురించి వర్ణించి చెప్పేది. అటువంటి అమ్మాయిలోనూ కనిపించని మమకారం దాగి వుందనీ, తన వాళ్ళపట్ల అంతులేని ఆప్యాయతానురాగాలు అజ్ఞాతంగా అణిచిపెట్టబడి వున్నాయనీ తెలిపే సంఘటన జరిగింది.

లీల అక్కకి రెండు కిడ్నీలూ పాడయిపోయాయి అన్న విషయం విన్న వెంటనే నిర్ణయం తీసేసుకుంది, తన కిడ్నీ ఒకటి అక్కకి ఇచ్చేయాలని. అమలు జరిపేసింది కూడా.

ధర్మానందరావుగారిని ధృతి వెంటబెట్టుకురావడం చూసి లీల విపరీతమయిన ఆశ్చర్యానికి లోనయింది. లేవలేని పరిస్థితుల్లో ఆయనకి తలతో



అభివాదం చేయబోయింది.

ఆయన తన రెండు చేతులూ జోడిస్తూ "కనిపించని ఆ భగవంతుని కన్నా ఓ ప్రాణదానంచేసిన నువ్వు నిస్సందేహంగా గొప్పదానివమ్మా" అన్నారు.

ఆమె బలహీనంగా నవ్వి "నా గొప్పతనం ఏమీలేదు సార్! అక్కపోతే ఆ అనాథ పిల్లల్ని కూడా నేనే పెంచవలసి వస్తుందనే స్వార్థమంతే" అంది.

ధృతికి కళ్ళనిండుగా నీళ్ళు చేరాయి. గొప్పతనాన్ని ప్రదర్శించుకోకపోవడమే నిజమయిన గొప్పతనం. సెలయేరులా గలగలా ప్రవహించే ఈ అమ్మాయి మనసు సముద్రమంత లోతన్నమాట అనుకుంది.

లీల బావ భార్యకి పరిచర్యలు చేస్తూ కనిపించాడు.

లీల చెల్లెళ్ళూ, తల్లిదండ్రులూ, తాతగారూ, తమ్ముడూ అందరూ ఆరాటంగా ఆస్పత్రి వరండాలో తిరుగుతూ కనిపించారు. అందరి మొహాలలో ఆమెపట్ల ఆప్యాయతా, ఆందోళనా కొట్టవచ్చినట్లుగా కనిపిస్తున్నాయి.

ధృతి కారు బయల్దేరాక "చూశారా రక్తపాశం ఎంత బలమైందో?" అంది.

ధర్మానందరావుగారు వెంటనే జవాబు చెప్పలేదు. చాలా గంభీరంగా కనిపించారు. నెమ్మదిగా తలతిప్పి ధృతివైపు చూస్తూ "ఋషులంటే అడవుల్లో ముక్కు మూసుకుని తపస్సు చేసేవాళ్ళు కాదు. కాస్త తపోభంగం అవగానే కళ్ళుతెరిచీ, కామించీ, కోపించీ, శపించేవాళ్ళు కానేకాదు. ఋషులంటే ఈ నవనాగరీక జనారణ్యంలో స్వార్థం తమచుట్టూ కరాళ నృత్యం చేస్తున్నా, పట్టించుకోకుండా తమ జీవనవంథా తాము వదిలిపెట్టనివాళ్ళు. జీవితంలో 'అప్ అండ్ డౌన్స్' వచ్చినా దేనికీ అతిగా స్పందించకుండా ఒకేలా బేలన్స్‌డ్‌గా ప్రవర్తించేవాళ్ళు. ఆనందాన్నీ, విషాదాన్ని పగలూ, రాత్రి అంత తేలిగ్గా తీసుకోగలిగేవాళ్ళు" అన్నారు.

ధృతి ఆయన మాటలు అర్థంచేసుకుంటున్నట్లుగా శ్రద్ధగా వింది. ఆమెకి లీల వ్యక్తిత్వం అపురూపంగా అనిపించింది. ఎన్నడూ తనలా ఆమె నాకు కొన్ని సిద్ధాంతాలున్నాయి, ఆశయాలున్నాయి అని చెప్పుకో

లేదు. కానీ హిమాలయాలంత ఎత్తుగా, అవలీలగా ఎదిగిపోయి కనిపిస్తోంది ఇప్పుడు.

'ఋషి అంటే ఏమిటో అద్భుతంగా చెప్పారు' అనుకుంటూ ధర్మానందరావుగారికేసి చూసింది. కళ్ళు మూసుకుని, వెనక్కి జారగిలబడి కూర్చున్న ఆయన కూడా ఆమె కళ్ళకి ఒక ఋషిలా కనిపించారు.

* * * *

సుభద్ర పెద్ద గొంతుతో చెపుతోంది. "గాయత్రీదేవిగారు కబురు చేశారు. వచ్చేనెల మొదటి వారంలోగా ముహూర్తాలు పెట్టేసుకోవాలని. రెండవ వారంలో వాళ్ళు వెళ్ళిపోవాలట."

సీతారామయ్య "ఊ....ఊ...." అంటూ ఆనందంగా తల వూపుతున్నారు.

ఏదో పుస్తకం చదువుతున్న ధృతి చటుక్కున తలెత్తి చూసి "ముహూర్తాలు ఎందుకమ్మా?" అనడిగింది.

తల్లీ తండ్రీ యీ అనుకోని ప్రశ్నకి మొహమొహాలు చూసుకుని "అదేం ప్రశ్న? నీ పెళ్ళికే" అన్నారు.

"నా పెళ్ళా? ఎవరితో?" అంతకన్నా ఆశ్చర్యం వెలిబుచ్చింది ధృతి.

"ఏమిటా తలతిరుగుడు మాటలు? ప్రేమ్‌తో నీ పెళ్ళి నిశ్చయించినట్లు తెలియదా?" అంది సుభద్ర ఆయాసపడిపోతూ.

"ఎప్పుడు నిశ్చయించారూ? నన్ను అడక్కుండా ఎలా నిశ్చయించారూ?" కోపంగా అడిగింది ధృతి.

"విన్నారా? ఇలాంటిదేదో చేస్తుందని నేను అనుకుంటూనే వున్నాను. అది మాట్లాడకుండా ఒప్పేసుకుందని మీరే మురిసిపోయారు. ఇది నా కొంప ముంచుతుందని నేను భయపడుతూనే వున్నాను. అనుకున్నంతా జరిగింది" అంటూ సుభద్ర శోకాలు మొదలుపెట్టింది.

భార్య ఏడుపు చూసి తనూ ఉద్రేకపడిపోతూ సీతారామయ్య "ఏమిటే నీ అహంకారం? ఏం చూసుకుని? అంత గొప్ప సంబంధం కోరి వచ్చిందని నీకు చిన్నచూపా? ఇంతకాలం ఇష్టంలేనిదానివి ఆ అబ్బాయితో ఎందుకు తిరిగావూ?" అనడిగాడు.



ధృతి సూటిగా ఆయనవైపు చూస్తూ "ఏ అబ్బాయితోనైనా తిరిగితే పెళ్ళి చేసుకోవాలా? అయితే చిన్నప్పట్నించీ నవీన్‌తో తిరిగానుగా...." అంది.

అంతే! మరునిమిషంలో ఏం జరిగిందో ఆమెకి తెలిసేలోగా ధృతి చెంప పేలిపోయింది.

ఎక్కడినుంచి వచ్చిందో అంత ఓపిక! సుభద్ర చాలా గట్టిగా కొట్టింది. "నోర్ముయ్! అసలిదంతా వాడివల్లే వచ్చింది. వాడిని చూసుకునే నీకీ మిడిసిపాటు. ఇంకోసారి ఆ పేరెత్తితే నరికిపారేస్తాను" అంటూ ఆపైన మాట్లాడలేక ఆయాసపడిపోసాగింది.

సీతారామయ్య భార్య పక్కకి చేరి వెన్ను నిమురుతూ "తల్లీ, తండ్రీ బతికేవున్నారు అనుకునే పక్షంలో మా మాట విని ప్రేమ్‌ని చేసుకోక తప్పదు. అతను మన కుటుంబానికి ఎంతో సాయం చేస్తున్నాడు. ఇంకా ముందు ముందు చేస్తాడు కూడా! నవీన్ వల్ల ఒరిగేదేమిటీ? మనకంటే దరిద్రుడు" అన్నాడు.

"కృతఘ్నతకు మించిన దారిద్ర్యం లేదు నాన్నా! చేసిన మేలు మరిచిపోవడమంటే మన మనసుని మనమే చంపేసుకోవడమన్నమాట" అందామె

"దాన్ని....ముందు దాని నోరు...." అంటూ భర్తకి సైగచేసి ఆ తరువాత శ్వాస అందక అవస్థపడసాగింది సుభద్ర.

"చూశావా? నీ వల్ల మీ అమ్మ ఎంత అవస్థపడుతోందో! మా చావు చూస్తే కానీ నీ కళ్ళు చల్లబడవటే? ఎందుకే ఇలా కన్నవాళ్ళకి క్షోభ పెడతావు?" అంటూ సీతారామయ్య కూడా కంటతడి పెట్టసాగాడు.

ఈ గొడవకి కృతీ, రవీ తల్లి దగ్గరకి పరిగెత్తుకొచ్చారు.

సుభద్ర ఆగకుండా వూగసాగింది.

ఆమెని పట్టుకోవడం సీతారామయ్య తరం కావడంలేదు. కృతి ఏడుపు మొదలుపెట్టింది. రవి డాక్టర్ కోసం పరుగుపెట్టాడు. ధృతి రెప్ప వాల్చకుండా తల్లివైపే చూస్తోంది.

"అలా దెయ్యం పట్టినట్లుగా చూస్తూ కూర్చుంటావేమే! కన్నతల్లి ఈ పరిస్థితుల్లో వుందని బాధ కూడా లేదా నీకు" అంటూ అరుస్తున్నాడు

తండ్రి.

ఆమె నెమ్మదిగా లేచి మంచం దగ్గరకి వచ్చి "అమ్మా! బాధపడకు. అంతా నీ యిష్టం వచ్చినట్లే జరుగుతుంది. మీ అందరి ఇష్టం కోసము నా ఇష్టాన్ని త్యాగం చేస్తాను. సరేనా?" అంది.

సీతారామయ్య ఆశ్చర్యంగా చూశాడు.

సుభద్ర వూగిపోవడం ఆగిపోయింది. కళ్ళు పెద్దవిచేసి ఆమెని చూస్తూ "నిజమేనా?" అంది.

ధృతి చిరునవ్వు నవ్వింది.

"నా బంగారు తల్లే....!" అంటూ లేచి కూర్చుని ఆమెని దగ్గరకు తీసుకోబోయింది తల్లి.

ఒక్కసారిగా విదిలించుకుని దూరంగా జరిగింది ధృతి. "కన్న బిడ్డతో ఆడుకోవడానికి ఆరోగ్యాన్ని కూడా ఎరుగా వేశావా అమ్మా! నన్ను ఒప్పించడానికి ఇంతకన్నా నీకు మార్గం తోచలేదా? మీరే మోసం చేస్తే, ఇంక ప్రపంచంలో ఎవర్ని నమ్మాలి? అనురాగాలని ఆలంబనగా తీసుకోవాలి కానీ, బలహీనతలుగా వాడుకోకూడదమ్మా! డబ్బుకోసం నాటకాలాడే వాళ్ళని నేను అసహ్యించుకుంటాను అని తెలిసికూడా.... ఇలా...." అంటూ వుండగానే ఆమెకి ఉప్పెనలా దుఃఖం ముంచుకొచ్చేసింది. అది వారి ముందు ప్రదర్శించడం యిష్టంలేక ఆమె అక్కడినుంచి లేచి వెళ్ళిపోయింది.

* * * *

ధర్మానందరావుగారూ!

అజ్ఞానం చాలా ఆనందదాయకం. జ్ఞానం పెరుగుతున్నకొద్దీ అనుమానాలు ఎక్కువవుతాయి. ఒకసారి అనుమానం అనేది మొదలయితే ప్రపంచంలో దేన్నీ ఆస్వాదించలేము. ప్రతి దాంట్లోనూ లోపాలే కనిపిస్తాయి.

మీ దగ్గరకి నేనొచ్చేదాకా చాలా ఆనందంగా వున్నాను, అంటే అజ్ఞానంలో వున్నానన్నమాట! నాకు తెలిసిన చిన్న ప్రపంచంలో మమతలు, మమకారాల మధ్య ఊయలలూగుతూ, డబ్బులేమి వల్ల వచ్చే యిబ్బందులని చిన్న చిన్న త్యాగాలతో అధిగమిస్తూ, జీవితమంటే యిదే



అన్న భ్రాంతితో ఎంతో సుఖంగా వున్నాను.

మీరు నాతో పందెం వేసినప్పుడు నాకు ఓడిపోతానన్న భయం లేదు. పైగా మిమ్మల్ని ఓడించబోతున్నానన్న ఉత్సాహంలో ఒళ్ళు తెలియ లేదు.

నెమ్మది నెమ్మదిగా లోకం తీరూ, మనుష్యుల పోకడలూ తెలిసి వచ్చాయి. 'నా వాళ్ళు' అని చెప్పుకునే వాళ్ళందరూ నా ఇష్టాలకీ, అభిమతాలకీ విలువని యివ్వడం మానేసి, నావల్ల వచ్చే సౌఖ్యాలకే విలువ నిచ్చారు. నావల్ల వాళ్ళు ఏం పొందగలరో ఆలోచించారే తప్ప నేనేం కోల్పోతున్నానో ఆలోచించడం మానేశారు,

నాకు వాళ్ళమీద కోపం రావడంలేదు. కానీ మనిషిచేత సృష్టించబడి మనిషినే ఆటబొమ్మని చేసిన 'డబ్బు' ప్రభావంమీద మాత్రం కినుకగా వుంది. కొద్దిగా వున్నప్పుడు మనిషి చేతిలో యిమిడే యీ డబ్బు ఎక్కువైతే మనిషినే తన గుప్పెట్లో బంధించేసుకుంటుంది కదా!

మీతోబాటు వృద్ధాశ్రమానికి వచ్చి మిత్రాలాంటి వాళ్ళని కలుసుకున్నప్పుడు మీరు చెప్పేది నిజమేమో అనిపించింది. అనుబంధం, ఆత్మీయతా అంతా బూటకం. డబ్బు ఒక్కటే మనిషిని ఆడిస్తున్న సూత్రధారి అనుకున్నాను

వెంకటయ్య తన కొడుకు దగ్గరికి వెళుతున్నప్పుడు ఆ కళ్ళల్లో కన్పించిన మెరుపు చూసి ఆత్మీయతని మించిన పెన్నిధి లేదు. నా వాదనే సత్యమని మురిసిపోయాను.

అతను తిరిగి వచ్చిన పరిస్థితులను చూసి మీ ముందు ఓటమి తప్పదనుకున్నాను.

లీల చేసిన త్యాగం చూసి తిరిగి అనుబంధాలు డబ్బుకన్నా గొప్పవని ఆశపడ్డాను.

తన నమ్మకాన్ని వమ్ము చేశానని అలిగి వెళ్ళిపోయిన నవీన్‌ని చూసి "డబ్బుకన్నా నా మీద వుంచిన నమ్మకానికే ఎక్కువ విలువిచ్చాడు కదా" అని మురిసిపోయాను.

కానీ ఈవేళ నా నమ్మకాలన్నీ పటాపంచలయ్యాయి. తల్లిదండ్రులే నన్ను మోసం చేయడం చూసి కట్రాటే అయ్యాను.

కుటుంబ భవిష్యత్తు కోసమంటూ ఆత్మవంచన చేసుకునే నా తల్లిదండ్రులు డబ్బు కోసం నాతోనే నాటకాలాడ్తారని తెలిసి సిగ్గుతో చితికిపోయాను.

తప్పటడుగులు వేసే పాపాయి బోర్లా పడిపోతే "అరె....రే.... క్రింద పైసలు పడ్డాయి చూడు" అంటూ అప్పట్నించే డబ్బుమీద మోజు పెంచుతారు పెద్దలు. మీరూ అదే చేయబోయారు. నేను వెంటనే ఏడుపు ఆపేసి డబ్బుల కోసం వెతుక్కునే పాపాయిని కాదు. ఇంత పెద్దవాళ్ళు కూడా ఇంత చిన్నగా ఎలా ప్రవర్తిస్తారో కదా అని నాకు పగలబడి నవ్వాలనిపిస్తోంది.

ప్రేమ్ ఆగమనం వెనుకనున్న మీ హస్తం గురించి తెలిసి నేను అలాగే నవ్వుకున్నాను.

ఏదేమైనా మీ వాదన నెగ్గింది. డబ్బుకిచ్చే ప్రాధాన్యత ఈనాడు మనుషుల బంధాలకి యివ్వటంలేదు. జీవితమనే సుమహారంలో మధ్యనున్నవి డబ్బు ముడులేకానీ ఆప్యాయతానుబంధాలు కావు.

నా ఓటమి ఒప్పుకోవడానికి నేను సిగ్గుపడటంలేదు. కానీ ఈ ఓటమికి కారణం మీ గొప్పతనమా? లేక నా వాళ్ళ బలహీనతా అన్నదే నాకింకా అర్థంకాలేదు.

పొట్టేలు కొండతో ఢీకొన్నట్లుగా నేను మీతో పోటీకి సిద్ధపడ్డాను. అందుకు ఫలితం అనుభవించటానికి నేను సిద్ధమే. పందెంగా మీరు కోరుకునేది నేనిస్తాను. (అది నా జీవితమైనా సరే!)

శతకోటి నమస్కారాలతో
ధృతి

ఉత్తరాన్ని మరోసారి చదవకుండానే కవర్లో పెట్టి అంటించింది. ఇప్పుడు ఎంతో ప్రశాంతంగా వుంది ఆమె మనసు. యుద్ధం తర్వాత వచ్చే ప్రశాంతతది. యుద్ధంలో ఓడిపోయి బందీ అయి, ప్రత్యర్థి దగ్గర నుంచి వచ్చే వర్తమానం మీద తన బ్రతుకు ఆధారపడినట్లుగా వుంది ఆమె స్థితి.

పోస్ట్ డబ్బాలో ఉత్తరం జారవిడుస్తుండగా ఆమె కంటినుంచి నీటి బిందువులూ, ఆమె పెదవులమీదకి చిరునవ్వూ ఒకేసారి వచ్చాయి.

ఆమె ఇల్లు చేరుకునేసరికి రేడియోలో వార్తలు అప్పుడే ముగిశాయి.



"రేపటినుంచీ తపాలాశాఖోద్యోగుల నిరవధిక సమ్మె" అన్న వార్త ఆమె వినలేదు.

* * * *

"అదేమిటే అప్పుడే వచ్చేశావు? అలా వున్నావేం? చెప్పు....చెప్పమంటే ఏడుస్తావేమే?" సుభద్ర అంతకంతకూ గొంతు పెంచుతూ అరుస్తుంటే, ధృతి చదువుతున్న పుస్తకంలోంచి తలెత్తి చూసింది.

కృతి చేతిలో పుస్తకాలు టేబుల్‌మీద గిరాటుకొట్టి, మంచంమీద బోర్లా పడుకుని ఏడుపు మొదలెట్టింది.

"నిన్నేనే....అడుగుతుంటే పెదవి కదపవేం?" సుభద్ర కంగారుపడుతూ కూతురిమీద చెయ్యేసి అడుగుతోంది.

కృతి ఒక్క విదిలింపుతో తల్లిని వదిలించుకుని ఇంకా తీవ్రస్వరం పెంచి ఏడుపు మొదలెట్టింది.

చూస్తున్న ధృతి ఇంక ఊరుకోలేకపోయింది. "కృతీ! ఏమైంది? చెప్పకపోతే ఎలా తెలుస్తుంది?" అంటూ గద్దించింది.

కృతి రోషంగా తలెత్తి అక్కవైపు చూసి "నిన్ను చూసుకునే వాడికంత పొగరు" అంది.

"ఎవరికి?" కనుబొమలు చిట్లించింది ధృతి.

"వాడికే....నీ నవీన్‌కి...." అని ఇంకా ఏదో అనబోతూ, ధృతి అప్పటికే లాగిపెట్టి కొట్టడంతో "అ....మ్మా" అంటూ అరిచింది.

సుభద్ర చప్పున అడ్డంవచ్చి ధృతిని దూరంగా తోస్తూ "ఏం జరిగిందో వినకుండానే కొడతావేం?" అంది కోపంగా.

"ఏం జరిగిందో తర్వాత విషయం. ముందు నోరు అదుపులో పెట్టుకుని చిన్నా, పెద్దా చూసి మాట్లాడమను" అంది ధృతి అంతకంటే ఆవేశంగా.

"ఆ....చిన్నా, పెద్దా చూపి మాట్లాడటం గురించి నువ్వే చెప్పాలి" వ్యంగ్యంగా అని సుభద్ర "ఏం జరిగింది తల్లీ? నిన్నేమైనా అన్నాడా?" అడిగింది చిన్నకూతుర్ని లాలనగా.

కృతి చెంప పట్టుకుని నాటకీయంగా ఏడుస్తూ "నన్ను చాలా అవమానం చేశాడు. ఇంక రేపట్నించీ నేను కాలేజీకి వెళ్ళను. లోకానికి నా

మొహం చూపించను....నేను చచ్చిపోతాను" అంది.

"అయ్యో! అంతమాట అనకమ్మా! ఏం చేశాడే?" సుభద్ర కూ ఏడ్చినంత పనిచేస్తూ అడిగింది.

ధృతి పెదవిని మునిపంటితో బిగబట్టి అసహనంగా చూస్తూ ని బడింది.

"నేను నా ఫ్రెండ్స్‌తో వస్తుంటే నవీన్ కనిపించాడు. నా ఫ్రెండ్! చిల్లర కావల్సి హోటల్లోకి వెళితే నేను వెయిట్ చేస్తూ నిలబడ్డాను. ఇంత లోకి ఈయనగారు పెద్ద హీరోలాగా నా దగ్గరకొచ్చి "ఏం కాలేజీ లేదా?" అని అడిగాడు. నేనేదో చెప్పబోయేలోగానే నా జబ్బ పట్టుకుని "పద... నాతో ఇంటికి నడు" అంటూ అసహ్యంగా ప్రవర్తించాడు. అందరిముందూ నాకు ఎంత సిగ్గేసిందో తెలుసా? చుట్టూ వున్నవాళ్ళు ఆగి మరీ చూశారు. నాకు చచ్చిపోవాలనిపించింది" అంటూ మళ్ళీ వెక్కిళ్ళుపెట్టి ఏడుపు మొద లెట్టింది.

ధృతి ఏడుస్తున్న చెల్లెల్ని కన్నార్పకుండా చూసింది. ఆమెకి ఏమీ అడగాలనిపించలేదు.

సుభద్ర నవీన్‌ని శాపనార్థాలు పెడుతూ, మెటికెలు విరుస్తూ "అసలి దంతా ఇది చేసిన అలుసే" అంటూ ధృతిని ఆడిపోసుకుంటోంది.

ధృతికి తెలుసు అక్కడలా జరిగుండదని. చెల్లెలు చెప్తున్న వర్షన్ లోనే కొన్ని పాయింట్లు క్లియర్‌గా లేవు. కృతికి తనకి తెలియని స్నేహితులు ఎవరు? ఆడా, మగా? కాలేజీ దగ్గర్లో హోటల్సేమీలేవు. ఏ హోటల్ దగ్గరకెళ్ళి చిల్లర తీసుకున్నారూ? నవీన్‌కి అంత కోపం ఎందుకొచ్చిందీ? ఇవన్నీ కృతిని అడిగి ఆమె చెప్పే అబద్ధాలు వినే ఓపిక అసలు లేనట్లుగా అనిపించింది. ఆమె వెనక్కి తిరిగి పెరట్లోకి వెళుతూంటే వెనకనుంచి వినిపించింది తల్లి స్వరం- "అక్క చేతికి దొరికినట్టే దొరికి తప్పించుకు పోయిందీ, పోనీ చెల్లెలికయినా ఎరవేద్దాం అనుకుంటున్నాడేమో పాపం."

ధృతికి అసహ్యం, వేదనా మించిన స్థితి కలిగింది. అది నిర్వేదం! ఈ తల్లి ఆరోగ్యం కోసమే అతను రోడ్లమ్మట పడి పరుగులెత్తాడు. ఈ రోజున "వాడు....వీడూ" అంటూ మాట్లాడుతున్న ఈ చెల్లెలి ట్యూషన్ ఫీజులకోసం రాత్రింబగళ్ళు కష్టపడి సంపాదించిన డబ్బు అలవోకగా తీసి



చ్చేవాడు. ఎంత చులకనగా మాట్లాడుతున్నారూ....ఆమెకి వారిమూర్ఖత్వం ట్టకన్నా, దానిని వారు ప్రదర్శించుకుంటున్న తీరు పట్ల బాధ కలిగింది. ఆమెకి మళ్ళీ వెనక్కి తిరిగి వారి మొహాల్లోకి చూడాలనిపించలేదు. ఆ కళ్ళ లోని తీక్షణతని బహుశా వారు భరించలేరనిపించింది.

రాత్రి తండ్రి ఇంటికొచ్చాక సాయంత్రం జరిగిన సంఘటనకి కొత్తగా చిలవలూ, పలవలూ పుట్టుకొచ్చాయి.

"కృతిని నడిరోడ్డులో చెయ్యి పట్టుకుని లాగాడట ఆ వెధవ" అంటోంది తల్లి.

"ఏమిటీ?" ఆయన గాబరాగా అడిగాడు "ఏ వెధవ?"

"అదే....ఆ కిరస్తానీవాడు" సుభద్ర మునిసిపాలిటీ వ్యాను పక్కనుంచి వెళ్ళేటప్పుడు కూడా బహుశా అంత అసహ్యంగా మొహం పెట్టి వుండదు.

ధృతి తన చేతిలో వున్న శరత్‌చంద్ర పుస్తకంవైపు జాలిగా చూసుకుంది. ఆప్యాయతల్నీ, అనురాగాల్నీ అనుభూతించి, సహాయపడ టాని అధికారపూరితంగా స్వీకరించి, "నువ్వు మా మతం కాదు. నీది బ్రహ్మసమాజం. మనకి కుదరదు" అనే స్త్రీ పాత్రల్ని ఎంత ఉదాత్తంగా, స్వరూపంగా సృష్టించాడు శరత్! ఇన్ని దశాబ్దాలు గడిచినా స్త్రీ అంటే అజ్ఞానంలోనే వుండాలా?

"రేపు నేనెలా తలెత్తుకు తిరగాలి?"

"అందుకే వయసొచ్చాక కాస్త జాగ్రత్తగా మసలమనేది. ఎవడి మనసులో ఏముంటుందో ఎవరికి తెలుసూ?" తండ్రి కోప్పడుతున్నట్టే చెల్లెలికి వత్తాసిస్తున్నాడు.

ఆఖరి ఆశ కూడా ఎగిరిపోయినట్లయింది ధృతికి. ఈ తండ్రే ఒక ప్పుడు "నీ ఋణం తీర్చుకోలేనయ్యా!" అంటూ చేతులు పట్టుకుని ఏడ్చాడు. ఇంతలోనే ఎంత మార్పు? వీళ్ళు మనుషుల్ని అర్థం చేసుకోలేరా? లేక తెలిస్తూ తమని తాము వంచించుకుంటారా?

"ఇప్పట్నించీ వాడొస్తే కాస్త జాగ్రత్తగా వుండండి....రోజులు బాగాలేవు. ఆ తర్వాత ఏమనుకునీ ప్రయోజనంలేదు." ఆయన ధృతివైపు రకంగా చూస్తూ అన్నాడు.

తనకి ఇంత సహనం ఎలా వచ్చిందబ్బా! అని ఆశ్చర్యం కలిగింది ధృతికి. నోరు తెరిచి ఒక్కమాట కూడా అనకుండా ఈ జరుగుతున్న అనవసరపు ఆర్భాటపు నాటకాన్ని తనెలా సహించగలుగుతుంది? ఇదంతా పరిణతా? లేక విరక్తా? ఇదివరకయితే ఈపాటికే వాళ్ళమీద ఎగిరిపడి, నాలుగూ దులిపేసి, తనో నాలుగు మాటలు పడి, ఏడుస్తూ పడుకునేదేమో! కానీ ఇప్పుడు అలా చెయ్యాలనిపించడంలేదు. వాళ్ళ అజ్ఞానం చూసి నవ్వాలనిపిస్తోంది.

ఈ సంఘటనవల్ల వాళ్ళందరూ తమ విచారాన్ని వ్యక్తం చేస్తూ, తాము ఎంత బాధపడుతున్నారో ధృతికి అర్థం అవడానికి ఆమె ముందు తచ్చాడుతూ, పెద్ద గొంతుకలతో నవీన్ని తిడుతున్నారు.

కృతి మాత్రం పెద్దగా మాట్లాడటంలేదు. అక్క ఇలా మౌనంగా వూర్కోవడం ఆమెకు తుఫాను ముందు ప్రశాంతతలా అనిపిస్తోంది.

రవి ట్యుటోరియల్స్ నుండి చాలా ప్రొద్దుపోయాక వచ్చాడు.

"ఏరా! ఇంతసేపు ఎక్కడ తిరిగొచ్చావు? జబ్బుమనిషిని ఇంతసేపు నీ కోసం కనిపెట్టుకుని వుండలేను" సుభద్ర విసుక్కుంటూ కంచం పెట్టసాగింది.

రవి కాస్త గట్టిగా- "ఇదే ప్రశ్న నీ కూతుర్ని కూడా వేస్తే సంతోషిస్తాను" అన్నాడు.

"ఎవరి గురించిరా నువ్వు మాట్లాడేది?" ఆమె ఆశ్చర్యంగా కొడుకుని అడిగింది.

"నీ ముద్దుల చిన్నకూతురు గురించి" రవి వెక్కిరింతగా అన్నాడు.

"అదేం చేసిందిరా? పాపం ఇప్పటిదాకా అసలే ఏడ్చి ఏడ్చి పడుకుంది" అంది.

"అదెందుకూ ఏడవటం? అది చేస్తున్న పనులకి మనందరం ఏడవాలి కానీ...." రవి కృతివైపు కోపంగా అడుగులు వేస్తూ అన్నాడు.

ఈ గొడవకి సీతారామయ్య లేచి- "ఏమిటి గొడవ?" అన్నాడు విసుగ్గా.

ధృతి నాటకంలోని రెండవ ఘట్టాన్ని వీక్షిస్తున్నదాన్లా నిర్వికారంగా పడుకునే చూస్తోంది.



కృతి లేచి కూర్చుని- "చూశావా అమ్మా! ఎంతలేసి మాటలంటున్నాడో?" అంటూ మళ్ళీ ఏడుపు మొదలుపెట్టింది.

"నీ ఏడుపు తగలడా.... కాసేపు ఆపి ఏడు" సీతారామయ్య అరిచాడు

రవి ధృతి దగ్గరకొచ్చి- "ఈ రోజు యిదేం చేసిందో తెలుసా అక్కా!" అన్నాడు ఆవేశంగా.

తెలియదన్నట్లు ఆమె తల ఆడించింది.

"ఆ బట్టలకొట్టతని కొడుకు గోపీగాడితో హోటల్కి వెళ్ళింది. నేనూ, నవీన్ అటునుంచి వస్తూ చూశాము. నాకు అక్కడే పట్టుకుని ఆ చెంపా, ఈ చెంపా వాయించెయ్యాలని అనిపించింది. కానీ నవీన్ ఆపి, తను వెళ్ళి నచ్చచెప్పబోయాడు. ఇది వినకుండా నీకెందుకు? నీ దారిన నువ్వెళ్ళు అని పెంకి సమాధానాలు యిస్తుంటే, నవీన్ చెయ్యి పట్టుకుని ఆటోలో వేసి యింటికి తీసుకొచ్చాడు. నాకు వెంటనే ఇంటికి రావాలనిపించక, అక్కడా, ఇక్కడా తిరిగి, కాస్త కోపం తగ్గాక ఇప్పుడొచ్చాను" రవికి ఇంకా ఆవేశం తగ్గలేదు.

ధృతి నెమ్మదిగా తలతిప్పి చెల్లెలివైపు చూసింది.

"అతనూ, నేనూ ట్యూషన్స్లో క్లాస్మేట్స్మి. పిలిస్తే వెళ్ళాను. అక్క మాత్రం నవీన్తో వెళ్ళదూ! ప్రేమ్గారితో హోటల్కి వెళ్ళలేదూ?" ఉక్రోషంగా అంది కృతి.

సుభద్ర ఏమీ అనలేనట్లు ఆ ఘట్టాన్ని చూస్తూ నిలబడింది.

"ఆ గోపీగాడు ఒట్టి జులాయి. డబ్బు వుంది కదా అని రోజుకో ఆడపిల్లతో తిరుగుతుంటాడు తెలుసా?" రవి కోపంగా అరిచాడు.

"తెలుసు! బాగా డబ్బుంది అని కూడా తెలుసు" కృతి గొంతులో హేళన లేదు అమాయకత్వమే ధ్వనించింది.

ఆ మాట సూటిగా వెళ్ళి ధృతికి తాకింది.. పెనుగాలికి అల్లల్లాడిపోయే దీపంలా ఆమె రెపరెపలాడే హృదయంతో తల్లితండ్రులవంక చూసింది. వారిలో పెద్ద స్పందన కనిపించలేదు.

"సిగ్గులేకపోతే సరి! చేసినదానికి ఇంకా నోరు తెరిచి మాట్లాడటం కూడానూ" సీతారామయ్య కళ్ళు పెద్దవిచేసి అరిచాడు.

"ఓసి దిక్కుమాలినదానా! అసలు సంగతి ఇది అని చెప్పి చావలేద కదే!" సుభద్ర కూడా కృతి నెత్తిమీద మొట్టి అరిచింది.

కృతి వెంటనే మొహం చేతులతో కప్పుకుని భోరుమని ఏడుపు మొదలుపెట్టింది.

"ఇంకోసారి వాడితో కానీ, ఇంకెవరితోనైనా కానీ కనిపించావా తాట వలుస్తాను. పైగా అక్కతో పోలికా నీకు?" రవి వేలు ఆడించి బెదిరించాడు.

"నేను అప్పుడే అనుకున్నాను. నవీన్ అనవసరంగా అలా చేసే వాడు కాదే అని...." అంటూ ధృతి సూటిగా చూసేసరికి ఆపేశాడు సీతారామయ్య.

"అయినా అలా చెయ్యి పట్టుకుని నడిబజారులో ఈడ్చుకురావాలా? చూసిన నలుగురూ ఏమనుకుంటారూ?" సుభద్ర సణిగింది.

"ఏమనుకుంటారో నే చెప్పనా?" మొదటిసారిగా నోరు తెరుస్తూ అంది ధృతి.

అందరూ ఆమెవైపే చూడసాగారు.

"చిన్నప్పుడు ఎత్తుకుని తిప్పేవాడు, ఇంకాస్త పెద్దయ్యాక సైకిల్ మీద ఎక్కించుకుని తిప్పేవాడు. ఇప్పుడు చెయ్యి పట్టుకుని ఆటో ఎక్కించి తీసికెళుతున్నాడు అని. అంతే! తేడా అల్లా మన మనసుల్లోనే కానీ, అతను చేస్తున్న పనిలో కాదు అనుకుంటారు. ఔనా అమ్మా కృతీ. లేక వేరే భావముతో నిన్ను పట్టుకోగానే పులకించిపోయాడా?" ఆమె ఎంత నెమ్మదిగా అంటున్నా ఆ మాటలు కత్తికంటే పదునుగా కృతి గుండెలనిండా దూసుకు వెళ్ళాయి. ఈసారి ఆమె నిజంగా ఏడ్చింది. అక్క ముందు పట్టుబడిపోయినందుకో, లేక నవీన్‌మీద రుద్ది అతని గురించి అలా మాట్లాడినందుకు పశ్చాత్తాపం కలిగో!

"ఇంకా ఏడుపు కూడానా!" రవి తీవ్రంగా అన్నాడు.

"రవీ! నువ్వు అన్నంతిని పడుకో" కటువుగా అంది ఆమె.

"పద! అన్నం పెట్టు" అతను తల్లిని ఉద్దేశించి చెప్పి వంటగదిలోకి నడిచాడు.

"ఆడపిల్లలు పగవాడికి కూడా వద్దురా భగవాన్...." గొణుక్కుంటూ మళ్ళీ పడుకున్నాడు సీతారామయ్య.



"ఇంట్లో వుండేదాన్ని నాకేం తెలుస్తుంది? ఏది చెప్తే అదే నమ్ము స్తాను" రవితో అంటోంది సుభద్ర.

ధృతికి వళ్ళు మండింది. కూతురు ఏడుస్తూ రాగానే ఆవిడ ప్రవర్తన కొచ్చి. ఒక్క ప్రశ్న అయినా వేసిందా ఆ తల్లి? నవీన్‌ని అనడానికి ప్ దొరికింది కదా అని మండిపడిపోయింది. ఇప్పుడు వచ్చి అసలు గతి చెప్పగానే సమయానుకూలంగా కంచం తిప్పి కూతుర్ని తిడుతోంది. ట్టడంలో కూడా కోపం లేదు. నా తప్పులేదు. తల్లిగా తిట్టి నా బాధ్యత వేరుస్తున్నాను అనే ప్రదర్శన తప్పా! కృతివైపు చూసింది ధృతి. ఆమె కా ఏడుస్తోంది. ధృతికి జాలేసింది. చెల్లెలి మానసికస్థితి తెలిసిపోయింది. గా వేస్తున్న ఓణీలు స్త్రీగా గుర్తింపబడాలంటున్నాయి. అటువంటి సంచలనంలో వుండగా, అక్క ఒక గొప్పింటి కుర్రాడితో కార్లో తిరుగ , దానికి తల్లితండ్రులు వత్తాసు ఇవ్వడం ఇవన్నీ ఆ పిల్లలో లేనిపోని రికల్ని రెచ్చగొట్టాయి. మాటిమాటికీ తల్లి ఇరుగుపొరుగు వాళ్ళతో 'మా మ్మాయికోసం ప్రేమపడి చచ్చిపోతున్నాడనీ, ధృతి అంత అదృష్టవంతు లు లేదు' అనీ అనడం కృతి వింటూనే వుంది. దాంతో కష్టపడి వడం, ఆ తర్వాత ఉద్యోగం సంపాదించి, డబ్బు కూడబెట్టడంకన్నా ప్పింటి కుర్రాడికి వల వేయడం తేలిక అన్న అభిప్రాయం ఆమెలో లకెత్తింది. ఆ మొలక రోజురోజుకీ మహావృక్షంగా పెరగడానికి ద్ర అజ్ఞానం దోహదం చేసింది. తీరా తను ఆ ప్రయత్నంలో వుండగా ను తిడుతున్నారో కూడా ఆ పసి మనసుకి అర్థం అవడంలేదు! క్క చేస్తే ఒప్పు, తను చేస్తే తప్పా అని అడగలేకపోతోంది. ఆమె నోభావాల ధృతి అకళింపు చేసుకున్నట్లు నెమ్మదిగా చెల్లెల్ని ఒళ్ళోకి సుకుని, ఆమె తల నిమిరింది. అక్క ప్రేమపూరితమయిన స్పర్శకి మె నిలువెల్లా కరిగిపోయింది.

"అక్కా.....నేను....." అంటూ ఏదో చెప్పబోయింది.

ధృతి వారిస్తూ "కార్లల్లో తిప్పినవాడూ, హోటల్స్‌కి తీసుకెళ్ళిన వాడూ పెళ్ళిచేసుకోరమ్మా! అయినా ఈ వయసులో ఆలోచించాల్సింది వు గురించి. కాబట్టి శ్రద్ధగా చదువుకో....! నవీన్‌ని అన్నారని బాధ

పడకు. పండ్లున్న చెట్టుకే రాళ్ళు అన్నట్లు చేసేవాడు మాటలు పడటానికి కూడా సిద్ధపడే వుండాలి" అంది.

ఆమెకి ఆ సమయంలో నవీన్‌ని చూడాలని ఎంతగానో అనిపించింది కానీ మనసుని కట్టేసింది.

*    *    *    *

'జీవితం విజ్ఞానం చేత నడపబడాలి. ప్రేమ చేత ప్రకోపించబడాలి' అని ఒకప్పుడు మనస్ఫూర్తిగా నమ్మేది ధృతి. కానీ ఇప్పుడు మాత్రం డబ్బు చేత నడపబడుతుంది. అవసరం చేత ప్రకోపించబడుతుంది' అని తెలుసుకుంది. జ్ఞానం పెరిగేకొద్దీ అభిప్రాయాలూ మారుతుంటాయి.

ధర్మానందరావుగారు తనని పిలిపించి మాట్లాడతారని లంచ్ టైం వరకూ ఎదురుచూస్తూ గడిపింది. ఆమె చేతిలో ఆయనకి ఇవ్వడానికి సిద్ధముగా వుంది రిజిగ్నేషన్ లెటర్. ఆమెకి పనిమీద మనసు నిలవడంలేదు. తన ఉత్తరం అందిందో లేదో తెలియడంలేదు. కానీ అందగానే విజయోత్సాహంతో తనని పిలిచి ఆయన యిచ్చే ఉపన్యాసం ఆమెకు వినాలని లేదు.

లంచ్ టైం గడిచాక ఆమెకి కబురు వచ్చింది. చేతిలోని లెటర్ గట్టిగా పట్టుకుని లోపలికి నడిచింది.

ధర్మానందరావుగారు ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతున్నారు. ఆమెను చూడగానే రిసీవర్ కొద్దిగా పక్కకి తప్పించి, "సాయంత్రం ఎక్కడికో వెళ్ళాలట. గాయత్రి నిన్ను త్వరగా రమ్మంటోంది...." అని చెప్పి, తిరిగి మళ్ళీ ఫోన్‌లో సంభాషణ కొనసాగించారు.

ఆమె ఓ నిమిషం నిలబడి చేతిలోని ఉత్తరం అందివ్వాలా, వద్దా అని ఆలోచించింది. ఆయన చాలా సీరియస్‌గా మాట్లాడుతుండడంతో వెనక్కి తిరిగి వచ్చేసింది. తన ఉత్తరం అందలేదేమోనని కాసేపనుకుంది. మళ్ళీ అంతలోనే ఉత్తరం అందినందువలనే ఇంత ఆజ్ఞాపూరితంగా ఇంటికి వెళ్ళమని చెపుతున్నారేమోనని కూడా అనిపించింది.

మూడు అవుతుండగా ఇంటికి బయల్దేరింది.

మొదట్లో ఆ ఇంట్లోకి బెరుకు బెరుకుగా అడుగిడేది. ధర్మానందరావుగారితో కాస్త పరిచయం పెరిగాక చనువుగా వెళుతుండేది. ప్రేమ్



వచ్చాక అరమరికలు లేకుండా ఆనందంగా వెళ్ళేది. గాయత్రీదేవి వచ్చాక ఎందుకో మనసుకి ఇబ్బందైన భావన! ఆ పెద్ద భవంతిలో వూపిరి ఆడనట్టు చురుగ్గా అనిపిస్తోంది. అడుగులో అడుగులేసుకుంటూ చాలా మెల్లిగా లోనికి ప్రవేశించింది ఆమె.

గాయత్రీదేవి ఆయాసపడుతూ "రా....రా....ఇంత ఆలస్యమైందే? ...వాళ్ళింట్లో ఇవాళ గెట్ టు గెదర్ వుంది. ప్రేమ్ నిన్ను తీసుకురమ్మన్నాడు. అందుకే సుకుమారితో వెళ్ళి తయారయి రా" అంది.

సుకుమారి ఆవిడ స్నేహితురాలి ఆడబిడ్డ. ఇంకా పెళ్ళి కాలేదు. స్వంతంగా ఒక బ్యూటీపార్లర్ నడుపుతోంది. ధృతికి ఆవిడ అభిప్రాయం అర్థమవగానే మొహం కాస్త అప్రసన్నంగా మారింది.

సుకుమారి మేడపైనుంచి వచ్చి, "పదండి త్వరగా...." అంటూ తొందరపెట్టింది.

"ఎక్కడికి?" ఆ మాటడగటానికి ధృతి తన శరీరంలోని శక్తులన్నీ కూడదీసుకోవాల్సి వచ్చింది.

"నా పార్లర్‌కి" చెప్పింది సుకుమారి.

"ఎందుకు? నాకు ఇలాగే బాగుంది" ఆమె కాస్త గట్టిగా అంది.

గాయత్రీదేవి ఇంక భరించలేనట్లు లేచి "నీకు బాగుంటే సరిపోతుందా? నాకు బాలేదు. అక్కడికి అందరూ పెద్ద పెద్దవాళ్ళు వస్తారు. ఇలాగే ముతకచీరలో అమ్మమ్మ అవతారంతో వస్తావా?" అనడిగింది.

ఆమెకి అభిమానంతో మొహం జేవురించింది. తన చీరని, అలంకరణనీ వెక్కిరించడానికి ఈవిడెవరు? ఈ వయసులో కూడా కనుబొమలు కత్తిరించుకుని, ముఖానికి రంగులద్దుకుని అనవసరపు హొయలు పోవడం తనకి నచ్చలేదంటే ఆవిడ మానేస్తుందా? తను ఎవరికోసమో తనకి ఇష్టంలేని పనులు ఎందుకు చెయ్యాలి....? ఊరుకుంటున్నకొద్దీ తను పూర్తిగా వ్యక్తిత్వం లేని పిండిబొమ్మనుకుంటున్నారీ తల్లీ కొడుకులు!

"నాకలవాటులేదు. ఇలాగే వస్తాను. బాగుండదంటే రావటం మానేస్తాను" ...చ్చితంగా చెప్పేసిందామె.

"ఏమిటా గీర్వాణం! నేను చెప్పినట్లు విని తయారయితే నీ గొప్పతనమేమన్నా రాలి క్రింద పడిపోతుందా? అందుకే అన్నారు దేనికయినా

సమవుజ్జీ చూసుకోవాలని....ఏదో అన్నయ్య చెప్పాడు కదానీ...."

ఆవిడ వాగ్ధాటికి ఆనకట్ట వేస్తూ "మీరు వుండండి ఆంటీ....! ధృతీ! పదండి నేను మీకు అన్నివిధాలా నప్పే మేకప్ చేస్తాను. చేశాక మీరే అంటారు. నిజంగా ఎంత బాగుందో అని" అంది సుకుమారి.

ఆమెకి అప్పటికే కళ్ళనిండా నీళ్ళుచేరి రాలిపడటానికి సిద్ధమయ్యాయి. "నో....మీరు బాగా చెయ్యరని కాదు! ఇది నా వ్యక్తిగతమైన విషయం. ప్లీజ్....నన్ను బలవంతం చేయకండి...." అంది దృఢమైన గొంతుతో.

"వ్యక్తిత్వాలూ, వ్యక్తిగతాలూనూ. మాకే దిక్కులేక ఈ సంబంధం కోరుకుంటున్నట్లు వుంది...." ముఖం అష్టవంకర్లు తిప్పుతూ అంది గాయత్రీదేవి.

ఆమె అక్కడ నిలవలేనట్లు వెనక్కి తిరిగి తన బోట్‌హౌస్‌వైపు వచ్చేసింది. వస్తూనే చాపమీద కూర్చుని ముఖం దోసిట్లో దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది. అలాగే ఎంతసేపు కూర్చుండిపోయిందో ఆమెకే తెలియదు.

"అమ్మాయిగోరూ.... అమ్మాయిగోరూ!" అంటూ సుబ్బరాజు పిలుస్తుండగా తెప్పరిల్లి, కళ్ళు తుడుచుకుని "ఏమిటీ?" అనడిగింది.

"పెద్దబాబుగారు మిమ్మల్ని తయారయి అర్జెంటుగా రమ్మంటున్నారు. అందరూ పార్టీకి వెళ్ళిపోయారు. మీరెందుకు వెళ్ళలేదని కోప్పడుతున్నారు". అన్నాడు హడావుడి పడుతూ.

ఆమె లేచి ముఖం కడుక్కుని అద్దంలో చూసుకుంది. ఏడ్చి కడుక్కున్న ముఖం తెలిసిపోతూనే వుంది. జడ అల్లుకుని కుంకుమతో పెద్ద బొట్టు పెట్టుకుంది. కసిగా పెట్టెలోంచి తల్లి కలనేత చీర తీసి కట్టుకుంది. వరండా మెట్లు దిగుతుండగా ఎర్రగా విచ్చిన పంచముగ్ధ మందారం కనిపించింది. దాన్ని కోసి జడలో పెట్టుకుంది. రబ్బర్ స్లిప్పర్స్ టకటకా చప్పుడు చేస్తూ ధర్మానందరావుగారింట్లోకి వెళ్ళింది.

ఎరుపు, ఆకుపచ్చ కలనేసిన చీరలో, పెద్ద కుంకుమ బొట్టుతో, అదోలాంటి తీక్షణతతో వస్తున్న ఆమె, పంటచేల మీదుగా ఉదయిస్తున్న సూర్యబింబంలా గోచరించింది ఆయనకు.



ధర్మానందరావుగారు త్రాగుతున్న టీ మాట కూడా మరిచిపోయి ...తే చూస్తుండిపోయారు.

బిగించి వేసిన జడలోంచి చిరు వెంట్రుకలు ఇవతలికి వచ్చి ఆమె ...కతో పోటీపడి నుదుటిమీద అల్లల్లాడుతున్నాయి. ముద్దమందారం ఆమె ...ద్ధ మొహంతో పోటీపడలేక చిన్నబోయినట్లయింది. కంటి కాటుక ...వ్వులో కందిపోయిన గుర్తుగా, కేవలం కళ్ళక్రింద నల్లటి చారిక మిగి...ంది. ముక్కుకొన ఎర్రగా మారి విగారింపు సంతరించుకుంది.

"మెళ్ళో పూసలపేరు
తలలో పూవుల సేరు
కళ్ళెత్తితే సాలు
కనకాబి సేకాలు!"

ఆయన పెదవులమీద చిన్న చిరునవ్వు మొలకెత్తింది. "ఏమిటీ ...ందూరి వారి ఎంకి ఇలా వేంచేసిందీ?" అన్నారు.

ఆమె ఆయన కళ్ళల్లోకి ఆశ్చర్యంగా చూసింది. అవి ప్రశాంతమైన ...టాకాల్లా స్వచ్ఛంగా వున్నాయి. ఎక్కడా మచ్చుకైనా హేళన లేదు.

"నేను ఇలాగే వస్తాను" పంతంగా అంది.

"పద! ఇప్పటికే ఆలస్యం అయిపోయింది" లేస్తూ అన్నాడాయన.

ఆమె గాయత్రీదేవిగారితో తనకి జరిగిన గొడవ గురించి చెపుదామనుకుంది కానీ ఆయన అక్కడ్నించి వేగంగా కదిలి మేడపైకి వెళ్ళారు.

సుబ్బరాజు టీ తీసుకొచ్చి ఇచ్చాడు. అతని కళ్ళల్లో బెదురు స్పష్టంగా కనిపిస్తోంది. ఇందాక జరిగిన గొడవ అతనికి కూడా తెలుసు.

"సుబ్బరాజూ! బాగున్నావా?" అదోలాంటి అల్లరి ధ్వనించిందామె గొంతులో.

సుబ్బరాజు జవాబివ్వలేదు. భయం భయంగా చూశాడు. అతనికి ...యత్రీదేవి అంటే భయం.

ఇంతలో ధర్మానందరావుగారు మేడదిగి వచ్చారు.

ఆయన్ని అలా చూడగానే ధృతికి విపరీతమయిన ఆనందం కలి...ంది. చక్కగా లాల్చీ, పంచెకట్టులో, భుజంమీద అత్తాకోడళ్ళ అంచు ...త్తరీయంలో హుందాగా, తెలుగుతనం వుట్టిపడుతూ వున్నారు.

"పద" అన్నారు.

ఆమె ఆయన్ని అనుసరించింది.

* * * *

అక్కడంతా కోలాహలంగా వుంది. ధృతిని ధర్మానందరావుగారి వెంట చూడగానే అందరి కళ్ళలో కుతూహలం కనిపించింది. ఒక్క గాయత్రీదేవి మనసులో మాత్రం హాలాహలం ఉద్భవించింది. ఆ జన సందోహంలోంచి ఆమె వీరికి దగ్గరగా వచ్చి ధృతిని ఎగాదిగా చూసింది.

ధృతి ఆవిడవైపు అదోలాంటి గర్వంగా చూసింది.

ఆ చూపు ఆవిడ్ని పరిహసించినట్లు అనిపించిందేమో ఆవిడ గిరుక్కున తలతిప్పుకుని "అన్నయ్యా! రండి....మీ కోసమే అంతా ఎదురు చూస్తున్నాం" అంది. అంతలోనే ఆవిడ గొంతులో తెచ్చిపెట్టుకున్న మార్దవానికీ, మొహంమీద పూసుకున్న కృత్రిమపు నవ్వుకీ ధృతి ఆశ్చర్యపోయింది.

ధర్మానందరావుగారు కనిపించగానే చాలామంది వచ్చి ఆయన్ని చుట్టుముట్టి పలకరించసాగారు.

"ఈవిడేనా ధృతి?" ఒక మధ్యవయస్కురాలు గాయత్రీదేవిని అడుగుతోంది.

"ఆ....ఈవిడే!" గాయత్రీదేవి గొంతులో ఆపుకోలేని నిరసన.

"ఏం ఇంత ఆలస్యం చేశారూ? నేను మిసెస్ చారిని" ఆవిడ పరిచయం చేసుకుంది.

ధృతి నవ్వి నమస్కరించింది.

"మేకప్ అవడానికి టైమ్ సరిపోయి వుండదు."

ఆ గొంతువిని తలతిప్పి చూసింది ధృతి. ఓ ఇరవయ్యేళ్ళమ్మాయి పరమ అధునాతనంగా అలంకరించుకుని గాయత్రీదేవి పక్కన నిలబడి వుంది మిడీలో.

ధృతి పెదవిని పంటితో బిగబట్టి కోపం నిగ్రహించుకుంది.

"అవును! ఆ అలంకరణ మామూలుదా మరి! పీకలదాకా పిన్నీసూ, జబ్బలదాకా జాకెట్టూ.... అన్నట్లూ...." అని గాయత్రీదేవి అనగానే అందరూ పడీ పడీ నవ్వసాగారు.



...షగా, ఫ్యాషనల్‌గా వున్నవాళ్ళ లోపల మనసు ఎంతగా కుళ్ళి ...యిందో కదా? అనిపించింది ధృతికి.

"ఈ చీర ఏ శతాబ్దం నాటిదండీ?" ఇందాకటి అమ్మాయి నాటకీయంగా అడిగింది.

ఈసారి నవ్వులో ఇంకా కొన్ని గొంతులు కలిశాయి.

ధృతి గుప్పెట బిగించి తలెత్తి సూటిగా చూసి, ధాటిగా జవాబివ్వడానికి సిద్ధమయింది.

"కృష్ణాతరంగ పంక్తిన్ ద్రొక్కి త్రుళ్ళింత
నాంధ్ర నౌకలు నాట్యమాడునెడు....
ఇంటింట దేశ సాహిత్య దీపములతో
నాంధ్ర తేజస్సు గాపాడునాడు....
సుకుమార శిల్ప వస్తు ప్రపంచమందు
నాంధ్ర నైపుణి పంత మాడునాడు....
సమర సేనా వ్యూహ పతాకాల క్రింద
నాంధ్ర పౌరుషము చెండాడునాడు...."

అంటూ రాయప్రోలు కలలు కన్న తెలుగుదేశంలో ఆంధ్ర యువతి చేనేత చీర కట్టి పరిహసింపబడడంకన్నా దౌర్భాగ్యం ఏవుందీ? ఖంగ్‌మని మోగింది ధర్మారావుగారి కంఠం.

ధృతి తెరిచిన నోరు తెరిచినట్టే వుండిపోయింది ఆశ్చర్యంతో.

గాయత్రీదేవి ముఖం మ్లానమైంది.

మిడీ అమ్మాయి తలవంచుకుని తన మోకాళ్ళవైపు చూసుకుని తనే సిగ్గుపడింది.

ధృతికి అది సంతోషమో, సంభ్రమమో, పరవశమో, ఉద్వేగమో తెలియని స్థితిలో కనులలో నీరు వుబికింది.

ఆయన ధృతి భుజంమీద చెయ్యివేసి-

"నేను నీవలె పూర్వజన్మానురాగ
కిన్నరీ కంఠముల మృదుగీతి పాడి
మోసులెత్తిన యానందముల లయించి
మరచిపోతిని లోకుల మాటలెల్ల!"

అన్నాదమ్మా ఒక కవి. అలాగే మనమూ లోకుల మాటలు పట్టి పోవాలి. కానీ మనసీ, మన వ్యక్తిత్వాన్నీ ఎటువంటి పరిస్థితిలోనూ పట్టి పోకూడదు" అన్నారు.

"మీలో ఇంత భావుకత కూడా వుందా? ఆశ్చర్యం!" బారీగాడు కళ్ళు పెద్దవిచేసి అన్నారు.

గాయత్రీదేవి తనకు పరిచయంలేని కొత్త వ్యక్తిని చూస్తున్నట్లు ఆయనకేసి చూడసాగింది.

ధర్మానందరావుగారు నవ్వి "పూర్వజన్మ వాసనలేవో తట్టి నిదుర లేపుతుంటేనూ...." అన్నారు.

"పూర్వజన్మలో కృష్ణదేవరాయలు మీరే అయ్యుంటారండీ!" ఎవరో తమ పాండిత్య ప్రకర్ష చూపించి ఆయనని పొగడాలని ప్రయత్నించారు.

"కరెక్ట్. బహుశా ఆముక్తమాల్యద నేనే వ్రాసి వుంటాను" అని ధర్మానందరావుగారు ఒకసారి గట్టిగా నవ్వి "అర్థరాత్రి సమయంలో పక్షి కూత వినబడి, తెల్లవారిందని భ్రమపడి దోవ తప్పిన అమాయకపు దాసరిని పట్టుకున్న బ్రహ్మరాక్షసుడి కేరెక్టర్ నేనే సృష్టించి వుంటాను.... అవునా ధృతీ?" అన్నారు.

ఆమెకి ఆయన మాటల్లోని భావం బోధపడినట్లుగా చూసింది.

ఆయన కళ్ళతో మెత్తగా నవ్వారు.

ఇంతలో ప్రేమ్ అక్కడికి హడావుడిగా వచ్చి "ఇక్కడేదో సాహిత్యగోష్టి జరుగుతోందిట? నేను లేకుండానా?" అన్నాడు.

"నీ కవిత్వం మాత్రం నామీద ప్రయోగించకు దయచేసి" అన్నారు ధర్మానందరావుగారు.

ప్రేమ్ బుంగమూతి పెట్టి "అంకుల్! నా తీయని కవిత్వాన్ని ఇన్సల్ట్ చేస్తున్నారు" అన్నాడు.

"లేదు! నేను డయాబెటిక్‌ని. అందుకే వద్దన్నాను" అన్నారతని వీపుమీద చెయ్యివేస్తూ.

ఆయన సెన్సాఫ్ హ్యూమర్‌కి అందరూ నవ్వేశారు.

వాతావరణం తేలికవడంతో అందరూ భోజనాల మీదకి దండెత్తారు.

ప్రేమ్ ధృతివి చూస్తూ "ఎప్పుడొచ్చావు? నేను నిన్ను గమనించనే



లేదు" అన్నాడు.

ఆమెకి అప్రయత్నంగా నవీన్ గుర్తొచ్చాడు. నవీన్‌కి తనుంటే లోకం అక్కర్లేదన్నట్లు వుంటాడు. ప్రేమ్‌కి తన లోకం తనకి తప్ప ఎదుటి వాళ్ళ గురించి పట్టదు.

ఆమెకి నవీన్ దగ్గరకు పరిగెత్తి వెళ్ళిపోవాలని మరోసారి బలంగా అనిపించింది.

ఎంత ఆహ్లాదకరమయిన వాతావరణంలో వున్నా, ఎంతమంది మధ్యలో వున్నా ఒంటరిగా ఫీలయి అతని సమక్షం కోసం ఆరాపడటమేగా ప్రేమంటే!

"అమ్మ నిన్ను పూర్తిగా మార్చేస్తుందీవేళ అని వూహించానే" అన్నాడు ప్రేమ్ ధృతిని పరీక్షగా చూస్తూ.

"పాపం! చాలా ప్రయత్నించారు" శ్లేషగా అందామె.

ప్రేమ్ ఆ శ్లేషని పట్టించుకోలేదు. "విభిన్నంగా వుండాలి ధృతీ! ఇంతమంది నీ వయసువాళ్ళు మోడ్రన్ డ్రెస్సులలో వున్నప్పుడు నువ్వు చీరలో భిన్నంగా కనిపిస్తున్నావు. అలాగే నీ తలలో ఆ పెద్ద ఫ్లవర్.... దాని పేరేంటి?"

"ముద్దమందారం."

వెనకనుండి వినిపించిన ఆ స్వరానికి తక్కున తిరిగి చూసింది ధృతి.

నవీన్ ట్రేలో డ్రింక్స్ పట్టుకుని నిలబడి కనిపించాడు.

ప్రేమ్ కూడా విస్మయంగా చూస్తూ "నువ్వు....ఇక్కడ...." అన్నాడు.

"పని చేస్తున్నాను. తీసుకుంటారా?" వినయంగా ట్రే ముందుకు జరుపుతూ అడిగాడు.

"నో థాంక్స్!" గంభీరంగా మారాడు ప్రేమ్.

నవీన్ అక్కడ్నించి కదిలిపోతుంటే ధృతి అతన్ని పిలవబోయింది.

"ధృతీ! ప్లీజ్! నాతోరా....అక్కడ కూర్చుందాం" ఆమె చేతిని పట్టుకుంటూ అన్నాడు ప్రేమ్.

ఆమె అతన్ని అనుసరించింది.

ఆమె కళ్ళు న్యారం నవీన్ కోసం వెదుకుతున్నాయి.

అతను బిజీగా సర్వ్ చేస్తున్నాడు.

"ఈ నవీన్ ఎక్కడికి వెళ్ళినా కనిపిస్తాడు ఇందుగలడు అందు లేడను సందేహం లేదు" అన్నాడు ప్రేమ్ విసుగ్గా.

"అప్పు తీర్చాలంటే రాత్రింబవళ్ళు కష్టపడాలిగా" కటుగ్గా అంది ధృతి.

"అఫ్‌కోర్స్!" భుజాలు ఎగరేస్తూ నిర్దయగా అన్నాడు ప్రేమ్.

"ప్రేమ్! మిమ్మల్ని ఓ కోరిక కోరుతాను తీరుస్తారా?" ప్రతిమాలుతున్నట్లుగా అడిగింది ధృతి.

"చెప్పు" కాస్త ఆశ్చర్యంగా అడిగాడు.

"నన్ను యిక్కడ్నుంచి తీసుకెళ్ళిపొండి. నాకు ఊపిరి ఆడటం లేదు....ప్లీజ్!" అర్థించింది.

ప్రేమ్ ఏదో అనబోయి అటువైపు వస్తున్న నవీన్‌ని ఎవరో "బోయ్...." అని పిలవడం చూసి ఆగిపోయాడు. ఓ నిమిషం ఆలోచించి పద" అంటూ లేచాడు.

ధృతి కూడా లేచి అతనివెంట నడిచింది. వెళ్ళేముందు ఆమె తల లోని మందారం తీసి టేబుల్‌మీద పెట్టింది.

వాళ్ళు వెళ్ళిపోగానే నవీన్ ఆ టేబుల్ దగ్గరకొచ్చి మందారాన్ని చేతిలోకి తీసుకున్నాడు. ఒకసారి దానిని పెదవులకి అన్చుకుని తల ఎత్తే సరికి ఎదురుగుండా ధర్మానందరావుగారు నిలబడి కనిపించారు.

"చూడడానికి ముద్దగా కనిపించే దీనిలో ఐదు ముఖాలు దాగున్నాయి చూశావా?" అన్నారు.

"అన్ని ముఖాలూ ముగ్ధంగానే వున్నాయి" జవాబిచ్చాడు నవీన్.

ఆయన సాలోచనగా తల పంకించి అక్కడ్నించి కదిలారు.

* * * *

కారు దిగి లోపలికి వెళుతున్న ధర్మానందరావుగారు ముందు ముగ్గూ, లోపల దీపం లేక వెలవెలబోతున్న అవుట్‌హౌస్‌ని గమనించి చిన్నగా నిట్టూర్చారు.



ఆయన హాల్లోకి రాగానే "సుబ్బరాజూ...." అని పిలుస్తూ సోఫాలో వెనక్కివాలి నిస్త్రాణగా కూర్చున్నారు.

సుబ్బరాజు బదులు గాయత్రీదేవి మంచినీళ్ళ గ్లాసుతో వచ్చింది. "మీతో కాస్త మాట్లాడాలి అన్నయ్యా....!" అందిగ్లాసు టేబుల్‌మీద పెడుతూ.

ఆయన అది అందుకుని 'ఊ....' అన్నారు చెప్పమన్నట్లు.

"నాకు ఒక్కగానొక్క కొడుకు....వాడి ముద్దుముచ్చట్లకంటే మాకేదీ ఎక్కువకాదు. అందుకే వాడు కోరిన పిల్లనే ఇచ్చిచేద్దామని నిశ్చయించుకున్నాం—అదీకాక మీరు చెప్పిన సంబంధం కూడానూ...." అంటూ ఆవిడ ఆయన ముఖంలోని భావాలు గమనించడానికి ప్రయత్నించింది.

ఆయన నిర్భావంగా కనిపించారు.

ప్రతిదానికీ మతి అంటే ప్రాణం అంటుంది. చెప్పినమాట ఒక్క విషయంలో కూడా ఆ అమ్మాయి వినేటట్లు కనిపించడంలేదు. రేపు పెళ్ళయ్యాక వాడితో కూడా ఇలాగే వుంటే ఎలా?" ఎంతో సౌమ్యత తెచ్చి పెట్టుకుని మాట్లాడుతున్నట్లుగా వుందా స్వరం.

ఆయన సాలోచనగా తల పంకించారు.

దాంతో ఆవిడకి వుత్సాహం వచ్చేసింది. "మొన్న పార్టీకి కాస్త లైటుగా మేకప్ అవమన్నాను. దానికి పెద్దా చిన్నా లేకుండా నన్ను ఎదిరించి అనరాని మాటలు అంది. అదీ సుకుమారి ముందే....నాకెంతో చిన్నతనమయింది...." అంటూ ఆయనవైపు కాస్త కినుకగా చూసింది.

"నాకు తెలుసు" గంభీరంగా చెప్పాడాయన.

ఆవిడ రెచ్చిపోయి "తెలుసా! ఇకనేం మరి....నేను వచ్చినప్పటి నుండి గమనిస్తున్నాను. మనమే ఇంతోటి సంబంధం కోసం తన వెంట కోరికోరి పడుతున్నట్లుగా బిహేవ్ చేస్తోంది. చామనఛాయలో అతి సామాన్యంగా వున్న ఆ అమ్మాయిలో మీ వాడు ఏం చూసి వరించాడో నాకు అర్థంగావడంలేదు. పోనీ అంటే ఒక్క విషయంలోనూ మనకి సమానం కాదు."

"ఔను!" అన్నారాయన.

"వియ్యానికైనా, కయ్యానికైనా సమవుజ్జీ వుండాలి అన్నయ్యా!"

"రెండవదానికి తప్పకుండా వుండాలి. లేకపోతే అన్యాయం జరుగుతుంది" మధ్యలోనే అందుకుని చెప్పారాయన.

"అయ్యో! మొదటిదానికి కూడా సమవుజ్జీ వుండాలి. లేకపోతే మన స్టేటస్, మర్యాదలూ, అలవాట్లూ ఎలా తెలుస్తాయి చెప్పండి? ఇదిగో.... ఇలాగే వుంటుంది. అంత గొప్పవాళ్ళు వచ్చే పార్టీకి వెలిసిపోయిన పాత నేతచీర కట్టుకుని వచ్చినట్లు."

"ఈ అమ్మాయి పాత చీర కట్టుకొని వచ్చింది నయమే. ఆ కృష్ణమూర్తి భార్య చిరిగిపోయిన జాకెట్టు వేసుకొచ్చింది పాపం."

ఆ మాటలకి గాయత్రీదేవి ఫక్కున నవ్వుతూ "అయ్యయ్యో! అది చిరిగిపోవడం కాదు, ఫ్యాషన్. చేతుల మీద అలా ఆఠిన్ షేప్‌లో ఖాళీ వదలడం లేటెస్ట్ ఫ్యాషన్" అంది.

ఆయన కనుబొమలెత్తి "ఓహో" అన్నట్లు చూశారు.

"మీకు మీ బిజినెస్ తప్ప వేరొక విషయం తెలీదుకదా! ఈ అమ్మాయి ఈడువారే మిగతా పిల్లలు ఎలా తయారయి వచ్చారో చూశారా? అసలు ఎంత చురుగ్గా వుంటారో తెలుసా?"

జబ్బల్లేని జాకెట్టూ, గజ్జల్లోకి గౌన్లూ వేసుకున్న అమ్మాయిల మధ్య ఒద్దికగా చీర కట్టుకుని, బిగుతుగా జడేసుకుని, పెద్ద బొట్టుతో ఊరేగింపులోని దేవతా విగ్రహంలా నిలబడ్డ ధృతి ఆయనకి కళ్ళముందు కనబడి నవ్వొచ్చింది.

ఆయన పెదవులు చిరునవ్వుతో విచ్చుకోవడం చూసి "రేపు అమెరికాలో కూడా ఇలాగే సందె గొబ్బెమ్మలా తయారయి కూర్చుంటుందేమో! అసలు ఈ పిల్ల అక్కడ ఎడ్జెస్ట్ అవుతుందా....?" అంది అనుమానంగా చూస్తూ.

"అవదు" అన్నట్లు ఆయన తల అడ్డంగా వూపారు.

ఆవిడకు చిర్రెత్తుకొచ్చింది. మరి అన్నీ తెలిసీ ఈ సంబంధం ఎందుకు చూసినట్లూ?

ఆయన చిద్విలాసంగా పైకప్పుకేసి చూస్తూ కళ్ళుమూసుకున్నారు. ఆవిడ సహనంగా కాసేపు ఏమైనా చెప్తారేమోనని ఎదురుచూసింది.



ఆయనలో చలనంలేదు. ఇంక పలకరించి మాట్లాడటానికి ధైర్యం చాలక సణుక్కుంటూ లోపలికి వెళ్ళిపోయింది.

ఆయన ధృతిని అమెరికాలో పేడనీళ్ళు చల్లి, గొబ్బెమ్మలు పెడుతూ వూహించుకున్నారు. పకపకా నవ్వొచ్చింది. ఆ విషయం గాయత్రీదేవితో చెప్దామని కళ్ళు తెరిచేసరికి ఆవిడ అక్కడ లేదు.

* * * *

ఇంట్లో పెళ్ళి హడావిడి కొట్టవచ్చినట్లుగా కనిపిస్తోంది. సుభద్రకీ, సీతారామయ్యకీ అసలు నిమిషం ఖాళీ వుండనట్లుగా కన్పిస్తున్నారు.

"ఇంట్లో మొదటి శుభకార్యం కదా!" అంటూ తెలిసిన వాళ్ళందరికీ వాళ్ళు పెళ్ళి ఎంత గ్రాండ్‌గా చెయ్యబోతున్నారో, ఎంతగొప్ప సంబంధం తమని వెతుక్కుంటూ వచ్చిందో చెపుతున్నారు.

"ఉభయ ఖర్చులూ వాళ్ళే పెట్టుకుంటున్నారు. మా ధృతికి అత్తగారు దేవత. ఒంటెడు నగలతో, పెద్ద పట్టుచీరలో ఆవిడ నడిచి వస్తుంటే చూడటానికి రెండు కళ్ళూ చాలవనుకో!" అంటూ సుభద్ర పక్కింటి ఆవిడతో చెపుతోంది.

పడుకుని వింటున్న ధృతి చిన్నగా నవ్వుకుంది. దేవత అంటే కేలండర్‌లోలా ఒంటెడు నగలతో పెద్ద పట్టుచీరలో వుండడమన్న మాట. తల్లి అజ్ఞానం చూసి బాధపడాలో, నవ్వుకోవాలో తెలియడంలేదు.

"మా వియ్యంకుడు జపాన్ వెళ్ళాడు. ముహూర్తం వేళకి వస్తాడట. వాళ్ళకేం? ఆ దేశంలో టీ తాగి ఈ దేశంలో భోజనానికి రాగలరు" సీతారామయ్య గొంతులో అపుకోలేని అతిశయం వింటున్న దూరపుచుట్టం నోట్లోకి ఈగలు వెళ్ళిపోతాయేమో అనిపించేటంతగా నోరు తెరిచి వింటున్నాడు.

నాకూ చిన్నప్పుడు ఓ జ్యోతిష్కుడు చెయ్యిచూసి విదేశాలు చూసి, ప్రపంచం చుట్టివస్తావోయ్ అన్నాడు. అదే నిజమౌతుందేమో!" ఆయన గొంతులో ఆశకన్నా అమాయకత్వమే ఎక్కువగా ధ్వనిస్తోంది.

తను ఓ నిచ్చెనలా నిలబడితే తనమీద నుంచి ఆకాశానికి ఎగబాకాలనే వాళ్ళ ప్రయత్నం ధృతికి వింతగా కనిపించింది. తల్లి కాని, తండ్రి కాని "అమ్మా! అమెరికా వెళ్ళిపోతావా? అంతదూరం మమ్మల్ని వదిలివెళ్ళి

వుండగలవా? అసలు నీకు ఈ పెళ్ళి ఇష్టమేనా? పెళ్ళయ్యాక సుఖంగా వుండగలవా? నీ మనసులో ఏమనుకుంటున్నావ్?" అని అడిగిన పాపాన పోలేదు. అమెరికా అల్లుడు దొరుకుతున్నాడనగానే వాళ్ళకి ఒళ్ళు తెలియడం, చెవులు వినబడడం, కళ్ళు కనబడడం మానేశాయి. కూతురుతో బాటు తమనీ అమెరికా తీసుకెళ్ళిపోతే బావుణ్ను అని వీరి ఆశ! అలా డైరెక్ట్‌గా అనకుండా "మన రవి ఇంజనీరింగ్ చదివితే, అక్కడ మంచి అవకాశాలు వుంటాయటలే. అప్పుడు మేమూ రావలసి వస్తుందేమో" అంటున్నాడు తండ్రి. వాళ్ళ కళ్ళకి ప్రేమ్ ఒక కామధేనువూ, గాయత్రీ దేవి ఒక కల్పతరువుగా కనబడుతున్నారు.

రవీ, ధృతీ కూడా చాలా ఆనందంగా కనబడుతున్నారు.

ధృతి చిన్నగా నిట్టూర్చింది. వారి ఆనందమే తన ఆనందమనుకుంది. కానీ వారు అలా అనుకోలేదే!

"నీ స్నేహితులందరికీ శుభలేఖలు పంచావుటే?" సుభద్ర అడిగింది.

"నాకు స్నేహితులు....ఎవరమ్మా? నీకు తెలుసుగా. అలా నేను చెప్పుకునేది ఒక్కడి గురించే అనీ...." అందామె.

ఆ మాటకి సుభద్ర మొహం చిరమర్లాడించుకుంటూ వెళ్ళిపోయింది.

రవి అక్క దగ్గరకొచ్చి "నవీన్‌ని పిలవలేదా?" అనడిగాడు.

ధృతి తల అడ్డంగా ఊపింది.

"నేను పిలిచాను. ఎడ్వాన్స్ కూడా ఇచ్చాను" అన్నాడు.

"ఎడ్వాన్సా? ఎందుకూ? ధృతి అర్థంకానట్లు మొహం పెట్టి అడిగింది.

"రంగులైట్లు పెట్టడానికి" మామూలుగా చెప్పాడు రవి.

ఆమెకి గుండెల్లో మెలితిప్పినట్లయింది. "ఎవరు పిలవమన్నారు?" అంది కోపంగా.

"పని లేకుండా పిలిస్తే రాడనీ అలా పిలిచాను. నవీన్ రాకుండా ఎలా?" అన్నాడు రవి తల క్రిందికి వాల్చుకుని.

'పోనీలే! నీకైనా అతను గుర్తున్నాడు' అనుకుంది ఆమె. ఆ సమిషంలో వాడొక్కడే తన మనసుని అర్థంచేసుకునే శక్తి కలవాడుగా అనిపించాడు. వాడిని దగ్గరకు తీసుకుని బావురుమని ఏడవాలనిపించింది. అతి



కష్టంమీద నిగ్రహించుకుని "ఏమైనా చెప్పాడా?" అడిగింది.

"అతనేం చెప్పలేదు. నేనే చెప్పాను పెళ్ళి సంగతులన్నీ. నేను వచ్చేస్తుంటే మాత్రం ఒక్క ప్రశ్న అడిగాడు.

"ఏమనీ?" ధృతి ఆతృతగా అడిగింది.

"మీ అక్క అమెరికా వెంటనే వెళ్ళిపోతుందా?" అని.

"నువ్వేం చెప్పావు?"

"అ....రెండు మూడు నెలల్లో వెళ్ళిపోతుందని చెప్పాను. కాసేపు మౌనంగా ఊరుకుని తర్వాత నవ్వుతూ 'పాపం మిరపకాయ బజ్జీలూ పిడతకింద పప్పు దొరకదు' అన్నాడు అని రవి కూడా నవ్వాడు.

ఆమెకి నవ్వు రాలేదు. పరిగెత్తుకుంటూ వెళ్ళి అతని రెండు చెంపలూ పగలగొట్టాలనిపించింది. అతని కాలర్ పట్టుకుని నిలదీసి "అక్కడ నాకు కోపంవస్తే ఎవరి దగ్గర నోరు పారేసుకోవాలి? ఏడుపొస్తే నిస్సంకోచంగా ఎవరి దగ్గర ఏడవాలి? బాధ కలిగితే ఎవరితో పంచుకోవాలి? ఆ సంగతి చెప్పవేం?" అని అడగాలనిపించింది.

అక్క ఆలోచనలో మునిగిపోవడంతో రవి అక్కడ్నించి లేచి ఇవతలకి వచ్చేశాడు.

• • • •

సాయంత్రం ధృతి ఇంటికి ప్రేమ్ వచ్చాడు. సుభద్ర అతి మర్యాదలు చేసేసింది. ధృతిని తనతో బైటికి తీసుకెళతానన్నాడు. 'అంతకంటేనా' అన్నారు ఆమె తల్లిదండ్రులు.

ఆమె మరబొమ్మలా అతన్ననుసరించింది.

ప్రేమ్ యూనివర్శిటీ పార్క్‌కి తీసుకెళ్ళాడు.

ధృతి క్రింద కూర్చుని గడ్డిపరకలు తుంపులు చెయ్యసాగింది.

ప్రేమ్ గంభీరంగా కనిపించాడు. కాసేపు ఇద్దరిలో ఎవరూ నోరు మెదపలేదు. మొదట అతనే నిశ్శబ్దాన్ని భంగం చేస్తూ "ధృతీ! నవీన్ నువ్వూ ప్రేమించుకున్నారుకదూ?" అనడిగాడు.

ఆమె అతని కళ్ళలోకి సూటిగా చూస్తూ "ప్రేమిస్తు....న్నాను" అంది.

అతని ముఖం ఎర్రబడింది. "మరి పెళ్ళి ఎలా చేసుకుంటున్నావు?"

అనడిగాడు.

ఆమె శాంతంగా "అదే ప్రశ్న నేనూ మిమ్మల్ని వేస్తున్నాను. జవాబు చెప్పండి" అంది.

అతను అర్థంకానట్లు చూశాడు.

"మీరు మాత్రం నన్ను ప్రేమిస్తున్నారా? ప్రేమ్! నిజం చెప్పండి" అంది.

అతను ఆమె చూపులనుండి తన చూపులని తప్పించుకుని "ఆ.... ప్రేమించాను" అన్నాడు.

"నేను నవీన్‌ని ప్రేమిస్తున్నట్టు మీకు మొదట్నించీ తెలీదా? ఇప్పుడే తెలిసిందా?" ఆమె తీవ్రంగా అడిగింది.

"కాదు! ముందే తెలుసు" అని అతను ఓ నిమిషం మౌనంగా వుండిపోయాడు. ఆ తర్వాత గొంతు సవరించుకుని "ఏదో థ్రిల్‌లో నువ్వు బైటపడ్తావనుకున్నాను. నవీన్ మీద ప్రేమ డబ్బు వ్యామోహాన్ని జయిస్తుందనుకున్నాను. నన్ను నిరాశపరిచావు ధృతీ! అందరు ఆడపిల్లలాంటి దానివీ కాదనుకున్న నా అంచనా తల్లక్రిందులు చేశావు" కాస్త బాధగా అన్నాడు.

ఆమె గట్టిగా అరిచింది. "డబ్బు వ్యామోహమా? నాకా? ప్రేమ్! మీకు తెలియదా? నేను ఎవరికోసం డబ్బు అడిగానో?"

"ఔను! అప్పుడు నేనెంతో సంతోషించాను. కానీ నువ్వు పెళ్ళి అనేసరికి మౌనంగా వూరుకోవడం నా మనసుని బాధించింది. అంటే నవీన్ మీదున్న ప్రేమ.... అంత తేలిగ్గా వదులుకున్నావా? నా దగ్గర డబ్బు తీసుకున్నందుకు కృతజ్ఞతతో అనుకుందామంటే. ఆ సంగతి నాతో చెప్పెయ్యచ్చుగా! నేను సినిమాల్లో విలన్‌లా ఇష్టం లేకపోయినా బలవంతంగా తాళి కట్టేస్తాననలేదే" అతని గొంతులో వ్యంగ్యం ధ్వనించింది.

ఆమె ఆ అభాండాలని భరించలేనట్లు మోకాళ్ళమీద తన గడ్డాన్ని ఆన్చుకుని "ప్రేమ్! మీకు అసలు సంగతి తెలీదు. అందుకే అలా మాట్లాడుతున్నారు" అంది

"నాకు అంతా తెలుసు" అన్నాడతను.

ఆమె దిగ్భ్రాంతిగా తలెత్తి చూసింది. అతను చిరునవ్వు నవ్వు



తున్నాడు.

* * * *

"ఉద్యోగం పూర్తిగా మానేసినట్లేనా?" అడిగాడు ధర్మానందరావు.

నవీన్ ఆయనవైపు చూడకుండా, ఎటో చూస్తూ చెప్పాడు. "ఆ.... ఈ వూళ్ళో ఇక వుండలేను."

తన విశాలమైన భవంతిలో ఆ యువకుడు ఇరుకుగా పంజరంలో వున్నట్లుగా ఫీలవడం ఆయన గమనించాడు. సోఫాలో వెనక్కి జార్లగిలబడి కూర్చున్న ఆయన చిన్నగా నవ్వి "ఏం? ధృతి ప్రేమ్‌ని పెళ్ళిచేసుకోబోతోందని తెలిసి భరించలేకపోతున్నావా?" అడిగారు.

పెంపుడు చిలకని పంజరంలో బంధించి, దాని నోటికి జామపండు ముక్కలు అందిస్తూ ఆడుకునే ఆయన మనస్తత్వం గోచరించినట్లయింది నవీన్‌కి. ఆయన ముఖంవైపు సూటిగా చూశాడు.

"పెళ్ళి....ధృతి ఎవర్ని చేసుకున్నా అది నాకు అనవసరం. మా స్నేహం ముందు ఈ పెళ్ళి....ప్రేమలూ అన్నీ చాలా అల్పంగా కనిపిస్తాయి నాకు. అలా అని మాది అలౌకికమైన ప్రేమనీ, అతీతమైన బంధం అనీ ఆత్మవంచన చేసుకోను. కానీ ఆమె ఎవరినో చేసుకుంటోంది కాబట్టి నా జీవితం ఎండ్ అయిపోయిందనీ, తనూ అక్కడ పార్వతిలాగా గడపాలనీ నేను భావించను. నిన్నటిదాకా ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన అమ్మాయికానీ, అబ్బాయి కానీ యీరోజు తప్పని పరిస్థితుల్లో వేరొకర్ని వివాహమాడవలసి వస్తే, అందుకవసరమైన పరిస్థితుల గురించి విచారించకుండా, వారిని ద్వేషించడం ప్రారంభించి, శత్రువుల్లా మారిపోవడం నాకు విచిత్రంగా తోస్తుంది. బహుశా! ఆ ఆలోచనా ధోరణిలో ఏదైనా లోపమేమో! ఎదుటి వారిని మనం గ్రిప్‌లో జీవితాంతం పెట్టుకోవడానికి వివాహ చట్టంతో బిగించి, 'అప్పుడే నిన్ను ఇష్టపడతాను' అనే కండీషన్‌తో ప్రేమమీద నాకు నమ్మకంలేదు. శారీరక అవసరాలు ఎలాగైనా తీర్చుకోవచ్చు! ఆత్మకు కావలసిన ఆహారం స్నేహం! అది ఎక్కడైనా, ఎవరితోనైనా, ఎలాగైనా తీరదు. అందుకు అవతలి వాళ్ళల్లో కొన్ని అర్హ

తలుండాలి. వారు మనకి అత్యంత ఆప్తులై వుండాలి. అటువంటి స్నేహితులని 'నీకు వేరే వ్యక్తితో సంబంధం వుంది కాబట్టి నేను దూరం చేసుకుంటున్నాననే ఇరుకు మనస్తత్వం ఎందుకుండాలి? నీ శరీరంకన్నా నాకు నీ వ్యక్తిత్వం అంటేనే ఇష్టం. అందుకు నీతో స్నేహం జీవితాంతం చేస్తాను, అంటే ఆ అమ్మాయి ఎంతో సంతోషించి, మరొకరితో ఆనందంగా కాలం గడుపగలుగుతుందికదా! అటువంటి ఆనందాన్ని వారికి అందించి....మనమూ ఆనందంగా మన పరిధిలో మనం జీవించాలన్నదే నా తత్వం. కాబట్టి ధృతి ప్రేమ్‌ని పెళ్ళి చేసుకుంటోంది. అందుకు నేను విరాగినిగా మారి కాషాయం కట్టుకుని, దూరంగా వెళ్ళిపోతున్నానని అనుకోకండి" అన్నాడు.

ధర్మానందరావుగారు ముందుకి వంగి ఆ యువకుడు చెప్పినదంతా శ్రద్ధగా విన్నాడు. ఆయనకి అప్పటిదాకా నవీన్ మీద పెద్ద అభిప్రాయం లేదు. కానీ అతని మాటలు విన్నాక తను మాట్లాడుతున్నది అల్లాటప్పా కుర్రాడితో కాదనీ, ఆ వయసులో వుండే సామాన్యమైన కుర్రకారుకి భిన్నంగా వున్న వ్యక్తితో అనీ అర్థమైంది. అన్నింటినీమించి ధృతి 'అతనికోసం' ఎందుకు తన వ్యక్తిత్వాన్ని సైతం వదులుకుని, సహాయం అర్థించిందో బోధపడింది. అటువంటి అద్భుతమైన స్నేహితుడ్ని పొందిన ఆమెమీద కాస్త ఈర్ష్యగా కూడా కలిగింది. ఇంతకాలం ఆయన ధృతిలాంటి స్నేహితురాలిని పొందిన నవీన్ చాలా అదృష్టవంతుడు అనుకుంటూ వచ్చాడు. ఆయన మనసులో అనుకున్నాడు. 'నీ ప్రేమకంటే ధృతి ప్రేమే నిస్వార్థమైనదయ్యా! నీ వ్యక్తిత్వం నిలుపుకుంటూ నువ్వు ఆమె ప్రేమను పొందుతున్నావు. ఆమె నీకోసం తన సర్వస్వం అయిన వ్యక్తిత్వాన్ని కూడా చంపుకుందుకు సిద్ధమైంది. అయినా ఇదివరకటికంటే ఎక్కువగా తేజోరేఖలు ప్రసరితమవుతున్నాయి ఆమె నుండి' అని.

"మరి....మరి ఎందుకు వెళ్ళిపోవాలనుకుంటున్నావ్?" ఆయన మాటలు కూడబలుక్కుని ప్రశ్నించారు.

"అదే నేనూ చెప్పి వెళదామని వచ్చాను" అతను గంభీరంగా అన్న తీరుకి ఆయన ఆశ్చర్యంగా చూశాడు.



"ధృతికి జరుగుతున్న అన్యాయం ఒక స్నేహితుడుగా చూస్తూ భరించలేకా, ఏమీ చేయలేకా దూరంగా వెళ్ళిపోతున్నాను" అన్నాడు.

"అన్యాయమా?" ఆయన అర్థంకానట్లు చూశారు.

"ధృతి మోసపోతోందనా నీ అభిప్రాయం! ప్రేమ్ కోటీశ్వరుల ముద్దు బిడ్డ. పెళ్ళయ్యాక కూడా ధృతి ఎంతటి ఐశ్వర్యంలో తులతూగుతుందో తెలుసా?" కాస్త గర్వంగా, ఆ భాగ్యాన్ని ఆమెకి కల్పిస్తున్నది నేనే అన్నట్లుగా చెప్పాడాయన.

నవీన్ చిన్నగా నవ్వి "ఆ డబ్బు ధృతికి ఎన్నడూ ఆనందాన్ని ఇవ్వలేదు. ఆ సంగతి మీకు తెలియదు. కానీ ఆమె గురించి క్షుణ్ణంగా తెలిసిన నాకు తెలుసు" అన్నాడు.

"ఆనందమంటే ఏమిటి నీ దృష్టిలో?" ఆయన సీరియస్‌గా అడిగాడు.

"మీలాంటి చాలామంది దగ్గర లేనిది!" తక్కున చెప్పాడు నవీన్

ఆయన వూహించని ఆ సమాధానానికి కాస్త త్రుళ్ళిపడ్డారు.

"లేనిది అనేకంటే అర్థం తెలీనిదీ అంటే బావుంటుందేమో!"

నవీన్ కొనసాగించాడు. "ధృతి తన చిన్న ప్రపంచంలో చాలా హాయిగా వుండేది తెలుసా? పావురం ధాన్యం గింజలు వెతుక్కుని తినడంలో పొందే తృప్తి పంజరంలో పెట్టి బంధించి అమృతఫలాలు అందించినా పొందలేదు. మీతో పోటీ పడవద్దు అని ఆరోజే చెప్పాను. వినలేదు. ఫలితంగా తన మనశ్శాంతినీ, సంతోషాన్నీ కోల్పోయింది. అన్నింటికన్నా మీవల్ల పెద్ద నేరం ఏం జరిగిందో గుర్తించారా?" గట్టిగా అడిగాడు.

"నేరమా?" ఆయన విస్మయంగా అడిగాడు.

"ఔను! నేరమే" ఆ యువకుడి కంఠస్వరం ఆ ప్రశాంతమైన వాతావరణంలో ప్రతిధ్వనించింది.

"ఆమె మానవ సంబంధాల పట్ల విశ్వాసాన్ని కోల్పోయింది. తన చిన్న ప్రపంచంలో తల్లీ, తండ్రీ, చెల్లెలూ, తమ్ముడితో పెనవేసుకున్న అనుబంధాలని ఆస్వాదిస్తూ, చిన్న చిన్న త్యాగాలతో తృప్తి చెందుతూ, కేరింతలు కొడుతూ, నెమలిలా నాట్యం చేసే పిల్లమీద మీ కర్కశమైన

'డబ్బు' అనే ఆయుధం ప్రయోగించి ఆ రెక్కలు తుంపేశారు. ఆమె ఇప్పుడు ఎగరలేదు! నవ్వలేదు! తుళ్ళలేదు! ఎవర్నీ నమ్మలేదు. తనకి తాళికట్టిన భర్తనీ, రేపు తన కడుపునపుట్టే బిడ్డలని కూడా! ఇంతకన్నా అన్యాయం ఏం జరగాలి? మీరు మీ జీవిత చరమాకంలో వున్నారు. అన్నీ అనుభవించేసి, మీ రాత బాగాలేక ఎదురుదెబ్బలు తినీ, అందుకు ఫలితాన్ని ఆమెమీద రుద్దారు మీరు. ఒకవేళ ఓడిపోయినా, ప్రేమా-ఆప్యాయతలపట్ల నమ్మకం పెంచుకున్నా మీరు పెద్దగా నష్టపోయేదేంలేదు. కానీ ఆమె ఓడిపోయి, వాటిమీద నమ్మకం కోల్పోవడం వలన జీవితమే పోగొట్టుకుంది" ఆవేశంతో అతని గొంతు అంతవరకూ తీవ్రమయింది. కన్నీటి తెర కళ్ళల్లో తేజోవంతంగా మెరిసింది.

ధర్మానందరావుగారికి ఒక్కక్షణం సోఫాలోంచి లేచి నిలబడి అతని రెండు చేతులూ పట్టుకుని, సోఫాలో కూర్చోబెట్టాలన్న కోరిక కలిగింది. ఎంతో పశ్చాత్తాపం, మరెంతో బాధ, బయల్పరచలేని ఇబ్బందికరమైన భావన! గాలి ఆడక ఉక్కిరిబిక్కిరవుతున్నట్లుగా అనిపించింది.

బలిచక్రవర్తి ముందు నిలబడ్డ వామనుడిలా అతను ఆ గదంతా ఆక్రమించేసిన ఫీలింగ్! కానీ తను దానం బదులు వారి జీవితాల్ని 'బలి' కోరాడే!

నవీన్ తన చెంపల మీదుగా జారిపడుతున్న స్వచ్ఛమైన కన్నీటి బిందువుల్ని దాచాలని ప్రయత్నించలేదు. వాటిని తుడుచుకుంటూ "చిన్న పిల్లలతో ఆడి గెలవడం గొప్పకాదని మిమ్మల్ని ఎద్దేవా చేయను ధర్మానందరావుగారూ! కానీ దొంగాటాడి మోసం చేయడం మాత్రం పెద్దవాళ్ళు చేయతగ్గ పనికాదు అంటాను" అన్నాడు.

ఆయన తనలో కలుగుతున్న భావ సంచలనాన్ని తట్టుకోలేక పోయారు. "నవీన్....మీరు కోరుకున్నట్లే.... నేను...." అంటూ ఏదో చెప్పడానికి ప్రయత్నించాడు.

"వద్దు!" నవీన్ తన చెయ్యి చూపించి వారించాడు. "మీరు దయతలచి మాకేమీ సహాయాలు చేయక్కరలేదు. చేసింది చాలు. ఐనో టూ ఫైట్ అవర్ ఓన్ బ్యాటిల్స్" అన్నాడు కటువుగా.



"అదికాదు నవీన్...."

"ఇంకేం చెప్పద్దు సార్! భగవంతుడు మాకిచ్చిన వరమల్లా ఆత్మాభిమానం ఒక్కటే! అది కూడా కొల్లగొట్టాలని చూడకండి! అది వుంటే చివరిదాకా ఎలాగో బతికేస్తాము" అని గేటువైపు నడిచాడు.

అతను వెళ్ళిపోతుంటే ఆపాలనీ....ఎంతో చెప్పాలనీ....ఆయనకి ఎంతగానో అనిపించింది. కానీ ఏమీ చేయలేనట్లు నిస్సత్తువగా కూలబడి పోయారు. తన సామ్రాజ్యంలోకి వచ్చి తనని గెలిచి కూడా, 'స్థానబలిమి కాబట్టి మా గెలుపుని ఓటమిగా ఒప్పుకుని, మీకు గెలుపుని దయచేస్తున్నాం' అన్నట్లుగా ప్రవర్తిస్తున్న ఆ పిల్లల వ్యక్తిత్వాలు ఆయనకు అబ్బురాన్ని కలిగించాయి. నిజంగా డబ్బు ఇంతటి ఆత్మస్థయిర్యాన్నీ, ఆనందాన్నీ కలిగించగలదా? అని మొదటిసారిగా అనుమానం కలిగింది.

అనుమానానికి బీజం పడితే అది మహా వృక్షమౌతుంది. అది ఆయన్ని ఆ రాత్రంతా నిద్రపోనివ్వలేదు. ఆ ఆలోచనలతోనే డైరీ వ్రాయడానికి వుపక్రమించారు.

తెల్లవారేదాకా వ్రాస్తూనే వున్నారు.

• • • •

'గడిచిన స్మృతులని నెమరువేసుకోవడం అంటే గత జీవితాన్ని తిరిగి అనుభవించడమే' అన్న మార్షల్ మాట నూటికి నూరుపాళ్ళు నిజం! ధర్మానందరావుగారి ముందు గతం తిరిగి వర్తమానమై నర్తించ సాగింది.

"ప్రతివాళ్ళూ తాము ఇతరుల కంటే ఖచ్చితంగా బాగా చేయగల పని ఒకటుంది. అది....తమని తాము విశ్లేషించుకోవడం! కానీ చేయడానికి ఇష్టపడరు. అన్నింటికన్నా బాధాకరమైనది 'గిల్టీ కాన్షస్‌నెస్' దానిని అణిచి వుంచడానికి ప్రతి వ్యక్తీ ప్రయత్నిస్తాడు. అందుకు అవసరమైన వాదనల బురఖా ప్రతివారి దగ్గరా సిద్ధంగానే వుంటుంది.

'నేను చిన్నతనంలో చాలా కష్టపడ్డాను' అనే మాట చాలామంది నోటమ్మట వింటూనే వుంటాం. ప్రతి వ్యక్తికీ బాల్యం అపురూపం. గతంలో అనుభవించిన ప్రతిదీ కష్టం క్రింద జమకట్టి వర్తమానాన్ని అను

భవించడంలో సంతృప్తి పొందుతుంటాడు. చిన్నప్పుడు తీరని అపురూపమైన కోరికలు పెద్దయ్యాక తీర్చుకోవాలనుకుంటాడు. అందుకు నేనూ భిన్నం కాదు!

నాకు చిన్నప్పటి నుంచీ లభించని ఒకే ఒక వరం ప్రేమ! అందుకే నాకు అదంటే పగ!

మాది జమీందారీ వంశం. డబ్బులేమి అంటే మా ఇంట్లో పనిచేసే దాసదాసీలకి కూడా బహుశా తెలిసుండదు. నన్ను చాలా గారాబంగా, అపురూపంగా పెంచారుట. మా అమ్మగారు నన్ను ఎత్తుకు తిప్పడం, అన్నం పెట్టడంలాంటి పనులు చేసిన గుర్తు నాకులేదు. మా నాన్నగారు నాకు కనిపించే సందర్భాలే తక్కువగా వుండేవి. మా పనివాళ్ళు నన్ను చాలా ముద్దుగా పెంచి వుంటారు. జ్ఞాపకం లేదు.

నాకు జ్ఞాపకం రావడం మొదలయ్యాక....నేను ఎన్నున్నా ఏదో కావాలనే తీరని అసంతృప్తితో వేగిపోవడం మొదలుపెట్టాను. దాన్ని 'ప్రేమా, ఆప్యాయతా' అంటారని చాలా ఆలస్యంగా తెలిసింది. ఆ కొరత నాకు నా చెల్లెలి రూపంలో తీరింది.

విశాలి పుట్టినప్పుడు నేను పొందినంతటి సంతోషం బహుశా ఏ అన్నా పొంది వుండడు. విశాలి నాకు దేవుడిచ్చిన వరంగా కనిపించేది. నా పంచ ప్రాణాలూ విశాలి మీదే. నా తల్లిదండ్రులు కారు ఏక్సిడెంటులో మరణించడంతో విశాలి బాధ్యత నామీద పూర్తిగా పడింది. దాయాదులు అప్పులు తప్ప మీకేం ఆస్తులు మిగలలేదన్నారు. ఉన్న ఇల్లు కూడా అప్పులాళ్ళు పంచుకున్నారు. జమీందారీ వంశం అన్న పేరేగానీ లోపలంతా నేతి బీరకాయలో నెయ్యి చందమే అన్న సంగతి తెలిసొచ్చింది. చెల్లెల్ని తీసుకుని రోడ్డున పడ్డాను. కాఫీ హోటళ్ళలో కప్పులు కడిగి, రాత్రిపూట న్యూస్ పేపర్లు పరుచుకుని పేవ్‌మెంటుమీద పడుకున్నప్పుడు ఒక కల కంటూ వుండేవాడ్ని. 'చెల్లెలికి ఘనంగా పెళ్ళిచేసి కార్లో ఊరేగిస్తున్నట్టు.'

"అన్నయ్యా! చలి!" అంటూ వంటినిండా కప్పుకోవడానికి సరిపడా గోను కూడా లేని నా చెల్లెలు ఏడుస్తుంటే ఇహలోకంలోకి వచ్చేవాడ్ని.



గుడిసె వేసుకోవడానికి కూడా ఎంత స్తోమత వుండాలో నాకు స్వానుభవం మీద తెలుసు. అందుకు నేను పగలూ రాత్రీ ఏ పని దొరికితే ఆ పని చేసే వాడిని. బూట్ పాలిష్ మొదలుకుని, కూరల మార్కెట్‌లో గంపలు మోసే పనివరకూ, ఏనాడూ అదో గొప్ప కష్టంగా భావించలేదు. నా చెల్లెలు నన్ను నీడలా వెన్నంటే వుండేది. నేను ఒంటరిని కాను, నామీద ఆధారపడిన పరో ప్రాణి వుందనే భావన నాకు శ్రమ తెలియకుండా చేసేది.

('గొప్ప ఆశయాలు వుండి సాధించలేకపోవడం నేరంకాదు-అసలు ఆశయమే లేకపోవడం క్షమించరాని నేరం' అన్నాడు లోవెల్.)

అప్పట్లో నా ఆశయం కోట్లు సంపాదించాలని కాదు. నా చెల్లెలికి దేనికీ లోటులేని జీవితం ఇవ్వాలని. అందుకు ఎంత కష్టపడి పనిచేసినా చాలదు. చదువు కూడా అవసరమని నాకు తెలిసింది. రాత్రిపూట వీధి దీపం దగ్గర కూర్చుని చదువుకునే నన్ను చూసి మా హోటల్ ప్రొప్రయిటర్ "వీధి లైట్ల దగ్గర కూర్చుని చదువుకున్న వాళ్ళందరూ పెద్ద పెద్ద నాయకులయిపోయారట. చూడబోతే నీకూ ఆ లక్షణాలు కనిపిస్తున్నాయిరోయ్!" అంటూ నవ్వేవాడు. తర్వాత్తరువాత నా పట్టుదల గమనించి తనింట్లో ఓ మూల పడుకోవడానికి అనుమతిచ్చాడు. నా చెల్లెలు వారింట్లో అంట్లు తోమడము, పాచిపని చేయడం చూసినప్పుడల్లా నా మనసు మౌనంగా కన్నీరు కార్చేది.

నా చెల్లెలికి వయసొచ్చేనాటికి ఆమెకి వుండడానికి నీడా, ఒంటిని కప్పుకోను బట్టా లోటు రాకుండా ఏర్పాటు చేయగలిగాను. నా చదువుకన్నీ అటంకాలుగానే వుండేవి. అయినా పట్టుదల విడవలేదు. నా పట్టుదల పక్కింటి గురవయ్య గమనించి అప్పుడప్పుడూ ఇబ్బందొస్తే సాయపడ్తూ వుండేవాడు.

"అన్నయ్యా! గురవయ్యగారు దేవుడు కదూ?" అనేది భక్తిగా నా చెల్లెలు. అదేమాట నేను ఆయనతో అంటే ఆయన పెద్దగా నవ్వేసి "మొక్కులు లంచం పెడితేగానీ దేవుడు కూడా కరుణించడురా పిచ్చి సన్యాసీ! నేనిదంతా వూరికే చేయడంలేదు. నా ఆశ నాది. అసలే నలుగురు ఆడపిల్లల తండ్రిని" అన్నాడు.

ఆయన అభిమతం నాకర్థమయింది. అందులో తప్పేం కనిపించలేదు. నాకు డిగ్రీ వచ్చాక కమల నా భార్య అయింది. అప్పటిదాకా నా సమస్య నా చదువు, చెల్లెలి అవసరాలు మాత్రమే. కమల వచ్చాక సమస్య పిల్లల్ని పెట్టినట్లు ఏ విషయం గురించి ఆలోచించినా సమస్యగానే కనిపించేది. 'పేరంటానికి వెళ్ళడానికి కొత్త చీరలేదు' అన్న విషయం దగ్గర్నుంచీ 'మీ చెల్లెలు అందంగా వుంటుందని పొగరు' అన్న విషయంవరకూ లేనిపోని సమస్యలు సృష్టించడంలో ఆమెకి ఆమే సాటి.

కమల తనకి ప్రైవసీ లేదని, పెద్ద ఇంట్లోకి మారదామని గొడవ చేసింది. నేను సాధ్యమయినంతవరకూ ఆమె మాటకే విలువనిచ్చేవాడిని. నాకు కరువైన ఆప్యాయతానురాగాలు ఆమె దగ్గర పొందాలనుకునేవాడిని.

అప్పట్లో నాకో స్నేహితుడు పరిచయమయ్యాడు. అతనికో కారుండేది. ఆస్తిపరుడు. అస్తమానం నాకోసం ఇంటికొచ్చేవాడు. నేను షాపులో వున్నప్పుడు కూడా ఇంటికీ రావడం నాకు మొదట్లో అనుమానం తెప్పించకపోయినా కొంతకాలం అయ్యాక లేనిపోని ఆలోచనలు కల్పించింది. విశాలి చాలా అందమైన పిల్ల. విశాలి కోసం వస్తున్నాడేమో అన్న ఆలోచన రాగానే నాకు చాలా సంతోషం కూడా కలిగింది. ఎందుకంటే చిన్నప్పటినుండీ నా కోరికదే. నా చెల్లెలికి గొప్ప సంబంధం చేసి, దాన్ని దర్జాగా చూడాలని. ఆ ఆలోచన రాగానే నేను ఆ విషయం నా భార్యతో పంచుకున్నాను. అతనెప్పుడు వచ్చినా చాలా మర్యాదగా చూడమని కూడా చెప్పాను.

"మీ చెల్లెలికి అంత గొప్ప సంబంధం కుదురుతుందనే?" అంది కమల అసూయగా. ఆమె సంగతి తెలిసిన నేను పెద్దగా పట్టించుకోలేదు. ఈలోగా నేను వ్యాపారంలో పూర్తిగా చితికిపోవడంతో అతని సాయం ఎక్కువైంది. పరాయివాడు కాదు, అయినవాడుగా మారబోతున్నాడన్న ఫీలింగ్‌తో నేనూ పెద్దగా ఆలోచించలేదు. చివరికి షాపు అతని పేరుమీద మార్చేసి నేను అదే షాపులో పనికి కుదిరాను.

కష్టాలు నాకూ, నా చెల్లెలికీ కొత్తకావు. కానీ కమల భరించలేకపోయింది. చేతకానివాడివంటూ అస్తమానం తిట్టి, ఏడుస్తూ కూర్చునేది. నా



ల్లెల్ని ఇంట్లోంచి పొమ్మని గోలచేసేది. ఆమె మనస్తత్వం తెలుసు కాబట్టి న్నీ భరించాను.

ఓరోజు నా చెల్లెలు నాతో "అన్నయ్యా! అతని తీరు బాలేదు.... ంటికి రావొద్దని చెప్పు" అంది.

పెళ్ళి చేసుకోబోయే ఉద్దేశం వుందికదా చనువు తీసుకున్నాడేమో నుకున్నాను. అందుకే పెద్దగా పట్టించుకోలేదు. కమలకి నెల తప్పింది. ేను నా కలలన్నీ ఫలిస్తున్నంతగా సంబరపడ్డాను. ఆమెని చాలా అపురూపము చేసి నా కృతజ్ఞతలు తెలుపుకున్నాను. తండ్రిని కాబోతున్నానన్న లింగ్ నా అపజయాల్ని వెనక్కి నెట్టి, నన్ను ఏనుగు అంబారీ ఎక్కించి ంతగా సంతోషపడ్డాను. కమల ఏమంత సంతోషపడలేదు. పైగా నా తల ీద పిడుగు పడినంతగా అదిరిపోయే పనిచేసి కూర్చుంది. ఓనాడు నేను ంటికి వెళ్ళేసరికి నా చెల్లెలు ఏడుస్తూ "వదిన గర్భస్రావం చేయించుకుని చ్చింది" అని చెప్పింది. అంతే! నేను ఆవేశంతో విచక్షణ మరిచిపోయి క్కమీద వున్న కమలని బాది కొట్టాను. ఇంకా ఏం చేసేవాడినో కానీ ా చెల్లెలు అడ్డుపడి విడిపించింది.

"నీ ఆవేశం తగ్గేవరకూ ఇంటికి రాకు....వెళ్ళు" అని నన్ను బయటికి పంపించేసింది విశాలి.

నేను ఊరంతా పిచ్చివాడిలాగా తిరిగి, నిర్జనంగా వున్న ఓచోట ూర్చుని ఏడ్చాను. తర్వాత నాకు నేను సర్దిచెప్పుకున్నాను. ఈ స్థితిలో ిల్లల్ని కంటే వాళ్ళు కష్టాలు పడవలసి వస్తుందని ఆలోచించి ఈ పని ేసిందేమో కమల. నిజమే! నా బిడ్డని రాజాలా పెంచాలి. ఇలా దరిద్రంలో ుగ్గిపోయేటట్లు పెంచకూడదు. మాకు వయసేం మించిపోయిందనీ.... అని ఆలోచించి మనసు కుదుటపరుచుకుని ఇంట్లోకి అడుగుపెట్టాను. అక్కడ నాకోసం మనసు ముక్కలైపోయే వార్త ఎదురుచూస్తోందని ూహించలేకపోయాను.

కమల వెళ్ళిపోయింది....అదే లేచిపోయింది.... నా స్నేహితుడని ేననుకున్నవాడితో, వాడి ప్రోద్బలంతో కడుపు తీయించేసుకుందిట. న్నాళ్ళూ వాడు కార్లో వచ్చేది నా చెల్లెలికోసం అనుకున్నాను. కానీ నా

భార్య కోసమని వూహించలేకపోయాను. కమల వెళ్ళిపోతూ వెళ్ళిపోతూ నాకో ఉత్తరం రాసిపెట్టి వెళ్ళింది. 'ఈ దరిద్రాన్ని తను భరించలేకపోతున్నాననీ (ఏదో మొదట్నించీ ఆగర్భ శ్రీమంతురాలయినట్లు) తన కోరికలు నావల్ల తీరేవి కాదనీ, అందుకే అతనితో వెళ్ళిపోతున్నాననీ.'

ఆ ఉత్తరం చదివాక నన్ను పూర్తిగా నిర్వేదం ఆవరించింది. భార్యాభర్తల అనుబంధం గురించి ఎవరైనా పుస్తకాల్లో వ్రాసినా, సినిమాలో చూపించినా కాల్చి పారేసెయ్యాలన్పించింది. అదీ కొన్నాళ్ళే! ఆ సమయంలో నేను పూర్తిగా వైరాగ్యంలో పడిపోయి, జీవితాన్ని చెయ్యిజార్చుకోకుండా నా చెల్లెలు కాపాడింది. విశాలి నాకు తోబుట్టువుగానేకాక గురువుగా మారి, నా జీవితాశయాలని సాధించమని ప్రోత్సహించేది. నేను మళ్ళీ చిన్న షాపు పెట్టుకునే స్థితికి తొందరలోనే వచ్చాను. ఆ తర్వాత నాకు ఆ రంగంలో వున్న ఉత్సాహంతో ఒక పెద్దాయనతో కలిసి పార్టనర్‌గా ఒక ఫ్యాక్టరీ పెట్టాను. పెట్టుబడి ఆయనదీ! కృషి నాదీ! ఆ తర్వాత నెమ్మది నెమ్మదిగా లాభాలు పుంజుకుని ఫ్యాక్టరీ పెద్దదైంది. ఆయన అకస్మాత్తుగా మరణించడంతో, ఆయన కొడుకు ఫ్యాక్టరీ నాకు తక్కువకే అమ్మివేసి, పెళ్ళిచేసుకుని అమెరికా వెళ్ళిపోయాడు. నాకు వ్యాపారంలో బాగా కలిసి వచ్చింది. పట్టిందల్లా బంగారం అయింది.

నేను కలలు కన్నవన్నీ నిజమయ్యాయి. పెద్ద మేడా, కారూ, హోదా, పరపతి అన్నీ! ఇంక మిగిలిన ఒక్క కోరికా తీర్చుకోవలసిన సమయం ఆసన్నమైంది. అది నా చెల్లెలి పెళ్ళి. చాలా గొప్ప సంబంధం చెయ్యాలనుకున్నాను. ఏదీ నాకు ఒకంతట నచ్చేదికాదు. చివరికి నాకు అన్ని విధాలా సంతృప్తిగా అనిపించిన సంబంధం ఒకటి వచ్చింది. వరుడి చదువూ, అందం, ఆస్థీ అన్నీ మాకంటే ఎక్కువే! వాళ్ళు ఎంత కట్నం అడిగినా నేను వెనక్కి తగ్గలేదు. నేను చిన్నప్పుడు పేవ్‌మెంట్‌మీద పడుకుని కలలుకన్న కోరిక తీరే తరుణం ఆసన్నమైంది. నాకు ఒళ్ళు తెలియలేదు. ఆ ఆనందంలో భూమి, ఆకాశం ఏకమవుతుండగా నాకు అనిపించసాగింది. ఏ మనిషికైనా తన జీవితాశయం తీరడానికి మించిన ఆనందం ఇంకేం వుంటుంది?



ఆ ఆనందానికి ఒక్కసారిగా సడెన్‌బ్రేక్ పడింది. అది ఎవరివల్లో ...తే వారి అంతం చూసి వుండేవాడిని. కానీ ఆ పని చేసింది నా ప్రాణా... ప్రాణమైన నా చెల్లెలు!

"నన్ను క్షమించు అన్నయ్యా! ఈ విషయంలో నీ మాట వినలేను. ...మ పాల్‌ని ప్రేమించాను" అంది.

నా తలమీద ఈసారి పిడుగు పూర్తిగా పడిపోయినట్లే అనిపించింది. ...ల్ నా ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుడు. కార్మికుల సమస్యల గురించి ...ట్లాడటానికి తరచూ ఇంటికి వచ్చేవాడు. విశాలి అతన్ని సాదరంగా ...హ్వానించి మాట్లాడటం చూసినా, ఇలా జరుగుతుందని నేను వూహించ...దు.

నేను మొదట తిట్టాను. తర్వాత సముదాయించి నచ్చచెప్పబోయాను. ...మె వినలేదు. చివరగా బతిమాలాను. జీవితంలో అటువంటి పరిస్థితి ...స్తుందనీ, నా చిన్నారి చెల్లెలు కష్టంలో, సుఖంలో నా వెన్నంటి అనుస...రించిన నా చెల్లెలు ఇలా ఓ వ్యక్తికోసం నన్ను తృణప్రాయంగా త్యజిస్తుం...దనీ నేను నమ్మలేకపోయాను.

"నిన్ను అందలం ఎక్కించాలనుకున్నానే! రాత నిన్ను అగాధం ...కి తోసేస్తోంది. వాడి దగ్గర ఏం వుంది? నేను రేపొద్దున్న ఉద్యోగం ...ంచి తీసేస్తే అడుక్కుతింటాడు" అని అక్కసుగా అరచాను.

"ప్రేమ" స్థిరంగా అంది విశాలి. "మాకు ఒకరిమీద ఒకరికి వున్న ...నురాగాలు చాలు అన్నయ్యా బతికెయ్యటానికి."

"డబ్బు అక్కర్లేదా?" నేను కోపంగా అడిగాను.

"కావాలి. అవసరాలు తీర్చగలిగేటంత డబ్బుంటే చాలు" అంది.

"కాదు! తొలిప్రేమ మైకంలో అలా అనిపించినా, రాను రాను డబ్బు ...మి నిన్ను బాధిస్తుంది. ఎంతటి అద్భుతమయిన జీవితాన్ని పోగొట్టు...న్నావో తెలిసి విచారిస్తావు. 'దేహీ' అంటూ ఓనాడు నా దగ్గరకు చెయ్యి ...చి వస్తావు" అంటూ తిట్టాను.

ఆమె అంతే నిశ్చలంగా చెప్పింది. "అందరూ వదినలాగా వుంటా...రని అనుకోకు. నిజమైన ప్రేమ ముందు ఈ ఆస్థీ, అంతస్తూ అన్నీ దిగ

దుడుపే. ఎన్ని వున్నా, ప్రేమించిన వ్యక్తి సాన్నిధ్యం లేకపోతే ఆ బ్రతుకు వృథా! దయచేసి ఈ విషయంలో నా ఇష్టప్రకారం జరగనీ" అంది

చిన్నప్పటినుండీ నేను అనుకున్నది సాధించే సమయానికి, అడ్డు పడుతున్న ఆమెని క్షమించలేకపోయాను. అది నా అహం మీద కొట్టి నట్లు భావించాను.

"నా మాట వినకుండా ఆ దరిద్రుడిన్ని చేసుకునే పక్షంలో ఇక జీవితములో ఎన్నడూ నాకు కనబడకు పో! నాకు భార్య పోయిందనుకుంటున్నాను. అసలు చెల్లెలు లేనే లేదనుకుంటాను" అన్నాను.

విశాలి నా మాటకు ఏడ్చింది. "డబ్బు వద్దు అన్నయ్యా! నాకు నువ్వు కావాలి. నీతో అనుబంధం కావాలి" అంది.

"అనుబంధాలూ, అనురాగాలూ అన్నీ బూటకాలేనే! నేనే కావాలనుకుంటే నువ్వు ఇలాంటి నిర్ణయమే తీసుకునేదానివి కావు. ఇప్పుడు నన్ను బతిమాలుతున్నది కూడా స్వార్థంతోనే. నీకు నా ఆస్తిలో చిల్లిగవ్వ కూడా ఇవ్వను. కట్టుబట్టలతో బయటికి నడు" అన్నాను.

"అన్నయ్యా!" అని విశాలి మొదటిసారిగా గట్టిగా అరిచింది. "పట్టుదలలో నేనూ నీ చెల్లెల్నే. వెళుతున్నాను-తిండిలేక మాడి చచ్చినా, ప్రాణం పోతున్నా నీ దగ్గరకు మాత్రం రాము. చెయ్యిచాచి యాచించం" అని ఆరాత్రే కట్టుబట్టలతో ఇల్లు విడిచి వెళ్ళిపోయింది.

నేను ఒంటరిగా అంత పెద్ద ఇంట్లో మిగిలిపోయాను. ఇంకా ఇచ్ఛగా డబ్బు సంపాదించడం మొదలుపెట్టాను. అనతి కాలంలోనే కోటీశ్వరుల జాబితాలో చేరిపోయాను.

అప్పట్లోనే కమల దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. తను క్యాన్సర్ హాస్పిటల్లో వున్నట్లూ, ఒక్కసారి వచ్చి చూడవలసిందనీ....ఆ ఉత్తరం నాలో ఎటువంటి కదలికా కలిగించలేదు. విశాలి వెళ్ళిపోక ముందు అయితే ఏం చేసేవాడినో మరి! పదివేలకి చెక్ రాసి పంపిస్తూ, నా పేరు జన్మలో తలచవద్దనీ నా ముందుకు రావద్దనీ ఉత్తరము వ్రాశాను. ఆ తర్వాత నేను విన్న ఆమె మరణవార్త కూడా నన్ను అంతగా కృంగదీయలేదు. ఆమెని మరిచిపోయాను. విశాలిని కూడా జ్ఞాపకాల అరల లోపలికి తోసేశాను.



...వర్నీ నా జీవితంలోకి రానివ్వలేదు. నాకు మనుషులంటేనే అసహ్యం...
..., కాదు భయం! అలా నా చుట్టూ గిరి గీసుకుని, నన్ను నేనే కారాగా
...లాంటి ఒంటరితనంలో బంధించుకుని పాతిక సంవత్సరాలుగా బ్రతుకు
...న్నాను. దాదాపుగా అనుబంధం....అనురాగం....ప్రేమ అన్న పదాలు
...చిపోయాననే చెప్పుకోవచ్చు. అటువంటి పరిస్థితిలో వున్న నాకు అను
...కుండా తటస్థపడిన అమ్మాయి....అచ్చు నా విశాలిలాగా కన్పించింది.
...తకంటే విచిత్రంగా అచ్చు విశాలిలా నాతో నిర్భయంగా వాదించింది.
...మ్మాయి పేరు 'ధృతి' అని తెలుసుకున్నాను. ధృతి అంటే సంతోషము.
...అమ్మాయి అతి బీద స్థితిలో కూడా పేరుకి న్యాయం చేస్తున్నట్లుగా
...పించింది. విశాలి నన్ను వదిలి వెళ్ళేనాటికి ఈ వయసే. నాకు ఆమె
...రిచిపోయిన నా విశాలిని పదే పదే జ్ఞాపకం చేసింది. ముఖ్యంగా ఆ
...త్మస్థైర్యం, నేను నమ్మిన సిద్ధాంతం నూటికి నూరుపాళ్ళూ నిజం అన్న
...క్తిత్వం, నన్ను ఆకర్షించాయి. అమాయకంగా నా ముందర కూర్చుని
...న కుటుంబ వ్యక్తుల గురించి గర్వంగా చెప్పుకుంటూ, డబ్బు విలువల
...రించి పెద్దగా పట్టించుకోకపోవడం నాకు నవ్వు తెప్పించింది.

నా వయసు వాడికి చిన్నపిల్లతో ఏమిటి పంతం....? అనుకుంటూ
...డగానే ఆ అమ్మాయి నన్ను రెచ్చగొట్టింది. నిండా ఇరవైమూడేళ్ళులేని
...ల్ల, గుడ్డొచ్చి వెక్కిరించినట్లు మాట్లాడేసరికి నాలోని మొండితనం,
...హం బుసకొట్టాయి.

"నువ్వు నమ్మిన సిద్ధాంతాలు తప్పని ఋజువు చేస్తాను. పందెంలో
...ను ఓడిపోతే....నా ఆస్తి అంతా రాసిస్తాను. నువ్వు ఓడిపోతే నేనడిగింది
...వ్వాలి అని షరతు పెట్టాను. ఆ అమ్మాయి కూడా వెనక్కి తగ్గలేదు.
...ను పందెం కట్టడానికి ఇంకో కారణం కూడా వుంది. విశాలిని ఆమెలో
...సుకుంటూ గడిపెయ్యాలనే స్వార్థం! పందెంలో ఆ అమ్మాయి ఓడిపోతే
...త తీసుకుని నా దగ్గరే వుంచుకోవాలని అనాడే బలంగా అనిపించింది.
...ందర్నీ చూసిన వేళావిశేషాలు అలాంటివేమో!

ప్రేమ్‌ని పిలిపించాను. మా పందెం సంగతి చెప్పాను. ఆ అమ్మా
...ని వలలో వేసుకుని డబ్బు విలువ తెలిసేటట్లు చేయమన్నాను. ఆ

కుటుంబం నా మాట కాదనరు. వాళ్ళని నేను కష్టంలో చాలా ఆదుకున్నాను. ప్రేమ్ అందుకు అంగీకరించాడు. కానీ తొందర్లోనే వచ్చి చెప్పాడతను- ఆ అమ్మాయికి డబ్బు యిచ్చే సుఖం నేర్పడం తన తరం కాదని. నాలో పట్టుదల పెరిగింది- ఆ అమ్మాయి ముందు నేను ఓడిపోవడమా? అని.

ఆ అమ్మాయి పెద్దగా ప్రయత్నం చెయ్యకుండానే, అమాయకంగా నన్ను పడగొట్టేస్తోంది. నా పుట్టినరోజునాడు మైసూర్‌పాక్ చేసి పెట్టింది. ఓనాడు చక్కెరపొంగలి చేసి "మీకిష్టంకదా" అని తీసుకొస్తే, దగ్గరకు తీసుకుని నా అభిమానాన్ని వ్యక్తం చేయాలని ఎంతగానో అనిపించింది. కానీ ప్రతిసారీ నా అహం అడ్డు వస్తూనే వుంది.

నవీన్‌కీ, ఆమెకి వున్న స్నేహం సంగతి తెలిశాక, ఇక ప్రేమ్ వలన కాదని నేను డైరెక్ట్‌గా రంగంలోకి దిగుదామనుకున్నాను. గాయత్రీదేవిని పిలిపించాను.

గాయత్రి ప్రవర్తన ధృతికేకాదు- నాకూ నచ్చలేదు. ఆమె అతిశయం నేను యింత సహనంగా ఎలా భరిస్తున్నానో నాకే అర్థంకావడంలేదు. ధృతి ఎట్టి పరిస్థితుల్లోనూ యీ పెళ్ళికి ఒప్పుకోదని నేననుకుంటూ వుండగా....నవీన్ తల్లి జబ్బు సంగతి తెలిసింది. ఈ అవకాశాన్ని నేను తెలివిగా ఉపయోగించుకున్నాను. ధృతికి డబ్బు విలువ తెలిసేటట్లు చేశాను. నా డబ్బు ప్రేమ్‌చేత యిప్పించి ఆ అమ్మాయిని తెలివిగా పంజరంలోకి లాగాను. నవీన్‌కోసం ఆమె తన యిష్టాల్ని సైతం త్యాగంచేసి, ఆ డబ్బు స్వీకరించింది. నవీన్ తల్లి బ్రతికింది. ఆమె ప్రేమ్‌తో పెళ్ళికి ఒప్పుకుంది. "హమ్మయ్యా" గెలిచానన్న సంతోషం నాకు ఎక్కువకాలం నిలువలేదు.

గాయత్రీదేవి ధృతిని అవమానం చేయడానికి ప్రయత్నించినప్పుడల్లా నాకు తెలీకుండానే నా రక్తం ఉడికిపోసాగింది. వజ్రంలాంటి పిల్లని తీసుకెళ్ళి గొంతు కోస్తున్నానేమోనన్న ఊహ నిద్ర పట్టకుండా చేస్తోంది. ఆ రోజు....పార్టీలో....తెలుగువారి ఆడపడుచు ఎంకిలా వున్న ధృతిని చూస్తుంటే నా రెండు కళ్ళూ చాలలేదు! ఆ కృత్రిమ వాతావరణంలో ఆమె సహజ సుగంధాలు అందిస్తూ అప్పుడే విరిసిన పువ్వులా అనిపించింది. ఆమెను వారంతా ఆట పట్టిస్తుంటే భరించలేకపోయాను. నేను వారిని అందించినప్పుడు ఆమె కళ్ళు వెలుగుతో మెరవడం చూస్తే నాకు చాలా తృప్తిగా అనిపించింది. ఆమె కోరుకున్న అందమైన జీవితాన్ని కొల్లగొడుతున్న దొంగలా నాకు నేనే ఫీలయ్యాను. ఆ రోజే నవీన్‌తో మాట్లాడి, అతను ఆమెకి తగ్గవాడయితే....ఆమె ఇష్టప్రకారం అతనితోనే ఆమె వివాహం జరిపిద్దామని నిశ్చయించుకున్నాను.



ఈ రోజు నవీన్ కలిశాక నా నిశ్చయం బలపడింది. నవీన్ ధృతికి తగ్గవాడు. డబ్బు లేకపోయినా వారిద్దరూ చాలా ఉన్నతులే! విశాలి విషయంలో చేసిన తప్పు నన్ను కాల్చేస్తోంది. అదే తప్పు మరోసారి చెయ్యను.

రేపు తెల్లవారగానే....ధృతిని పిలిచి నా ఓటమి ఒప్పుకుంటాను. నా ఆస్తి అంతా ఆమె పేరుమీద వ్రాసి నవీన్‌తో పెళ్ళి జరిపిస్తాను.

ఆఖరి వాక్యం చివర స్వేదబిందువు అలుముకుంది. ఆయన తృప్తిగా నిట్టూర్చారు.

* * * *

తెల్లవారుతుండగా నిద్రకి ఒరిగిన ధర్మానందరావుగారిని ఫోన్ మోత నిద్ర లేపింది. "ఇంత ప్రొద్దుటే ఎవరు చేసి వుంటారూ?...." అనుకుంటూ ఫోన్ ఎత్తిన ఆయనకు గాయత్రీదేవి గొంతు ఖంగారుగా వినిపించింది. ఆమె అంతకు ముందురోజే వాళ్ళ మేనత్తగారింటికి వెళ్ళింది.

"అన్నయ్యా! ఆ అమ్మాయి కనిపించడంలేదు" అంది.

ఆయనకి ఒక్కనిమిషం ఏ అమ్మాయో అర్థంకాలేదు.

"ఏ అమ్మాయి?" అనడిగాడు.

"అదే....ధృతి....ధృతి కనిపించడంలేదుట. వాళ్ళ నాన్నగారొచ్చి ఇంత పేచీ గగ్గోలుపెట్టి వెళ్ళారు" అంది.

ఆమె అవతలనుండి చెపుతూనే వుంది. "ఈ గొడవంతా చూస్తూ వుంటే నాకు కంగారుగా వుంది అన్నయ్యా! మొదట్నుంచీ ఆ పిల్ల తీరు

కుటుంబం నా మాట కాదనరు. వాళ్ళని నేను కష్టంలో చాలా ఆదుకున్నాను. ప్రేమ్ అందుకు అంగీకరించాడు. కానీ తొందర్లోనే వచ్చి చెప్పాడతను- ఆ అమ్మాయికి డబ్బు యిచ్చే సుఖం నేర్పడం తన తరం కాదని. నాలో పట్టుదల పెరిగింది- ఆ అమ్మాయి ముందు నేను ఓడిపోవడమా! అని.

ఆ అమ్మాయి పెద్దగా ప్రయత్నం చెయ్యకుండానే, అమాయకంగా నన్ను పడగొట్టేస్తోంది. నా పుట్టినరోజునాడు మైసూర్‌పాక్ చేసి పెట్టింది. ఓనాడు చక్కెరపొంగలి చేసి "మీకిష్టంకదా" అని తీసుకొస్తే, దగ్గరకి తీసుకుని నా అభిమానాన్ని వ్యక్తం చేయాలని ఎంతగానో అనిపించింది. కానీ ప్రతిసారీ నా అహం అడ్డు వస్తూనే వుంది.

నవీన్‌కీ, ఆమెకీ వున్న స్నేహం సంగతి తెలిశాక, ఇక ప్రేమ్ వలన కాదని నేను డైరెక్ట్‌గా రంగంలోకి దిగుదామనుకున్నాను. గాయత్రీదేవిని పిలిపించాను.

గాయత్రి ప్రవర్తన ధృతికేకాదు- నాకూ నచ్చలేదు. ఆమె అతిశయం నేను యింత సహనంగా ఎలా భరిస్తున్నానో నాకే అర్థంకావడం లేదు. ధృతి ఎట్టి పరిస్థితుల్లోనూ యీ పెళ్ళికి ఒప్పుకోదని నేననుకుంటూ వుండగా....నవీన్ తల్లి జబ్బు సంగతి తెలిసింది. ఈ అవకాశాన్ని నేను తెలివిగా ఉపయోగించుకున్నాను. ధృతికి డబ్బు విలువ తెలిసేటట్లు చేశాను. నా డబ్బు ప్రేమ్‌చేత యిప్పించి ఆ అమ్మాయిని తెలివిగా పంజరంలోకి లాగాను. నవీన్‌కోసం ఆమె తన యిష్టాల్ని సైతం త్యాగంచేసి, ఆ డబ్బు స్వీకరించింది. నవీన్ తల్లి బ్రతికింది. ఆమె ప్రేమ్‌తో పెళ్ళికి ఒప్పుకుంది. "హమ్మయ్యా" గెలిచానన్న సంతోషం నాకు ఎక్కువకాలం నిలువలేదు.

గాయత్రీదేవి ధృతిని అవమానం చేయడానికి ప్రయత్నించినప్పుడల్లా నాకు తెలీకుండానే నా రక్తం ఉడికిపోసాగింది. వజ్రంలాంటి పిల్లని తీసుకెళ్ళి గొంతు కోస్తున్నానేమోనన్న ఊహ నిద్ర పట్టకుండా చేస్తోంది. ఆ రోజు....పార్టీలో....తెలుగువారి ఆడపడుచు ఎంకిలా వున్న ధృతిని చూస్తుంటే నా రెండు కళ్ళూ చాలలేదు! ఆ కృత్రిమ వాతావరణంలో ఆమె



సహజ సుగంధాలు అందిస్తూ అప్పుడే విరిసిన పువ్వులా అనిపించింది. ఆమెను వారంతా ఆట పట్టిస్తుంటే భరించలేకపోయాను. నేను వారిని అదిలించినప్పుడు ఆమె కళ్ళు వెలుగుతో మెరవడం చూస్తే నాకు చాలా సిగ్గుగా అనిపించింది. ఆమె కోరుకున్న అందమైన జీవితాన్ని కొల్లగొడుతున్న దొంగలా నాకు నేనే ఫీలయ్యాను. ఆ రోజే నవీన్‌తో మాట్లాడి, అతను ఆమెకి తగ్గవాడయితే....ఆమె ఇష్టప్రకారం అతనితోనే ఆమె వివాహం జరిపిద్దామని నిశ్చయించుకున్నాను.

ఈ రోజు నవీన్ కలిశాక నా నిశ్చయం బలపడింది. నవీన్ ధృతికి తగ్గవాడు. డబ్బు లేకపోయినా వారిద్దరూ చాలా ఉన్నతులే! విశాలి విషయంలో చేసిన తప్పు నన్ను కాల్చేస్తోంది. అదే తప్పు మరోసారి చెయ్యను.

రేపు తెల్లవారగానే....ధృతిని పిలిచి నా ఓటమి ఒప్పుకుంటాను. నా ఆస్తి అంతా ఆమె పేరుమీద వ్రాసి నవీన్‌తో పెళ్ళి జరిపిస్తాను.

ఆఖరి వాక్యం చివర స్వేదబిందువు అలుముకుంది. ఆయన తృప్తిగా నిట్టూర్చారు.

* * * *

తెల్లవారుతుండగా నిద్రకి ఒరిగిన ధర్మానందరావుగారిని ఫోన్ మోత నిద్ర లేపింది. "ఇంత ప్రొద్దుటే ఎవరు చేసి వుంటారూ?...." అనుకుంటూ ఫోన్ ఎత్తిన ఆయనకు గాయత్రీదేవి గొంతు ఖంగారుగా వినిపించింది. ఆమె అంతకు ముందురోజే వాళ్ళ మేనత్తగారింటికి వెళ్ళింది.

"అన్నయ్యా! ఆ అమ్మాయి కనిపించడంలేదు" అంది.

ఆయనకి ఒక్క నిమిషం ఏ అమ్మాయో అర్థంకాలేదు.

"ఏ అమ్మాయి?" అనడిగాడు.

"అదే....ధృతి....ధృతి కనిపించడంలేదుట. వాళ్ళ నాన్నగారొచ్చి ఇంతసేపూ గగ్గోలుపెట్టి వెళ్ళారు" అంది.

ఆమె అవతలనుండి చెపుతూనే వుంది. "ఈ గొడవంతా చూస్తూ వుంటే నాకు కంగారుగా వుంది అన్నయ్యా! మొదట్నుంచీ ఆ పిల్ల తీరు

నాకు మాలో ఇక్కడ యిమడలేదనే అనిపించింది. ఏదో మీరు చెప్పారనీ...."

"తర్వాత మాట్లాడుతుందాం. ముందు ధృతి జాడ తెలుసుకోవాలి" ఆయన ఫోను పెట్టేసి నుదుట పట్టిన స్వేదం తుడుచుకున్నారు. నవీన్‌తో వెళ్ళిందా? అనుకుంటే అతని మాటల్నిబట్టి అతనలాంటి పనులకి అంగీకరించేవాడిగా కనిపించలేదు.

ఆయన తనకి తెలిసిన ఇన్స్‌పెక్టర్‌కి ఫోన్‌చేసి ధృతి వివరాలుచెప్పి వెతికించమన్నారు.

ఆయన కారులో ధృతి ఇంటికెళ్ళారు. సుభద్రా, సీతారామయ్యా ఏడ్చి ఏడ్చి సొక్కి సోలిపోయి వున్నారు.

"అది మొండిది బాబుగారూ! ఇష్టంలేని పని ఛస్తే చేయదు. మా బలవంతంమీద ఈ పెళ్ళికి ఒప్పుకుంది. తీరా అది ఆఖరి సమయంలో మనసుకి విరుద్ధంగా చేయలేక...." అంటూ ఏడ్చేశాడు సీతారామయ్య.

సుభద్ర ఆయనకి చేతులు జోడించి "అది సుఖపడుతుందనే యీ పెళ్ళికి ఒప్పించాను. నాకు మేడలొద్దు....కార్లువద్దు....ఏమీ వద్దు....నాబిడ్డ దక్కితే చాలు" అంటూ ఏడ్చింది.

"అది ఏ అఘాయిత్యమయినా చేసుకుంటేనో...." ఆపైన మాట పూర్తి చేయలేకపోయాడు సీతారామయ్య.

ధర్మానందరావు ఆయన భుజం మీద చెయ్యివేస్తూ "ధృతి అలాంటి పిరికి పని ఎన్నడూ చేయదు" అన్నారు.

ఆ తర్వాత ఆయన ఎక్కువసేపు అక్కడ వుండలేకపోయారు. అలాగని ఇంటికి రాలేకపోయాడు. కారులో వూరంతా తిరిగాడు. ఎవరైనా ధృతి ఈడు పిల్లలు కనిపిస్తే ఆగిచూడడం....కాదని తెలిశాక నిరుత్సాహపడడం....ఇలా సాయంత్రందాకా గడిచిపోయింది.

చీకటి పడుతుండగా ఇల్లు చేరాడు.

* * * *

ధృతి కనిపించి వారం రోజులయింది.

ఆమె ఇంట్లో అదో రకమయిన స్మశాన నిశ్శబ్దం తాండవిస్తోంది.



గాయత్రీదేవి తిరుగుప్రయాణానికి ఏర్పాట్లు చేసుకుంటోంది. ప్రేమ్ కోసం మంచి పిల్లని చూడమని తెలిసిన వాళ్ళందరితోటీ చెపుతున్నట్లు ధర్మారావుగారికి తెలిసింది.

ఆయన ఆఫీసుకి వెళ్ళి వారం రోజులయింది. భోజనం చేసికూడా. సుబ్బరాజు బలవంతంగా ఆయనచేత పండ్లరసం త్రాగిస్తున్నాడు. ఆయిన ఓ మనిషిని హత్యచేసిన వాడిలా బాధపడుతున్నాడు.

ప్రేమ్ దగ్గర్నుంచి ఫోన్ వచ్చింది. "అంకుల్! నవీన్ ఈ వూరిలోనే వున్నాడు తెలుసా? నాకు నిన్న కనిపించాడు" అన్నాడు.

ఆయనలో మళ్ళీ ఆశ చిగురించింది. "అడ్రెస్ చెప్పు" అని నోట్ చేసుకున్నారు.

* * * *

ధర్మానందరావుగారిని చూడగానే నవీన్ మొహం చిట్లించుకున్నాడు. స్కూటర్ రిపేర్ చేస్తున్న అతను చేస్తున్న పని ఆపకుండానే "ఏం పని మీద వచ్చారూ? మీకు కనీస మర్యాదలు కూడా చేయలేని అల్పులం ధర్మానందరావుగారూ" అన్నాడు.

ఆయన అతని వ్యంగ్యం పట్టించుకోదలుచుకోలేదు. "నాకు తెలుసు నవీన్! నా వలన నువ్వు జీవితంలో ఏం కోల్పోయావో" అన్నారు.

"జీవితంలోనా?!....జీవితాన్నే కోల్పోయాను" గట్టిగా అంటూ చేతిలోని కట్టింగ్ ప్లేయర్ విసిరికొట్టాడు కసిగా.

కొడుకు అంత పెద్దగా అరవడం చూసి "ఏమైందిరా?" అంటూ దయామణి బయటికొచ్చింది.

ఏదో అనటానికి నోరు తెరవబోయిన ధర్మానందరావుగారు ఆమెని చూస్తూ అట్టే నిలబడిపోయారు.

దయామణి ఒక్క అంగలో ఆయన దగ్గరకొచ్చి కన్నీళ్ళతో "అన్నయ్యా!" అంది.

"విశాలీ....నువ్వు....నువ్వేనా....ఈ ఊళ్ళోనే వున్నావా తల్లీ?" ఆయన అపనమ్మకంగా అడుగుతూ ఆమె దగ్గరకొచ్చాడు.

నవీన్‌కి జరుగుతున్నదేమిటో అర్థంగాక శిలలా నిలబడి ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"నీ కోసం ఎంత కాలం నుంచీ ఎదురుచూస్తున్నానో తెలుసా? ప్రాణాలన్నీ నీమీదే పెట్టుకుని పెంచి పెద్దచేస్తే ఎంత తేలిగ్గా వదిలిపోగలిగావమ్మా ఈ అన్నని?" ఆయన కళ్ళలోంచి నీళ్ళు జలజలా రాలిపడుతుండగా ఆమెని దగ్గరికి తీసుకుంటూ అన్నారు.

ఆమె ఆపుకోలేక భోరుమని ఏడ్చేస్తూ ఆయన గుండెలమీద వాలిపోయింది. "నిన్ను బాధపెట్టినందుకు నన్ను క్షమించు అన్నయ్యా! కానీ పట్టుదల విషయంలో నేను నీ చెల్లెల్నే కదా! ఆయన పోయాక కూడా అందుకే రాలేకపోయాను. ప్రేమించిన వాడికోసం నిన్ను ఎదిరించినందుకు నేను ఎన్నడూ బాధపడలేదు కానీ, నువ్వు ఏకాకిగా మిగిలిపోయావని తెలిసినప్పుడు ఎంత బాధపడ్డానో ఆ దేవుడికే తెలుసు" అంటూ ఆపైన మాట్లాడలేక నోట్లో పైటకొంగు కుక్కుకుని దుఃఖం ఆపుకోవడానికి ప్రయత్నిస్తూ వుండిపోయింది.

"డబ్బులేక దారిద్ర్యం అనుభవిస్తున్నప్పుడు, డబ్బుకోసం నన్ను విడిచి వెళ్ళిపోయింది నా భార్య, నాకు డబ్బు వచ్చాక 'ప్రేమ' కోసం నన్ను విడిచి మతం కాని వ్యక్తితో నువ్వు వెళ్ళిపోయావు. ఈ డబ్బూ, ప్రేమా రెండూ కూడా నాకు శాపాలుగానే పరిణమించాయమ్మా! మొదటిది పుష్కలంగా అంది, రెండవది అందకపోయేసరికి అందని ద్రాక్షపళ్ళు పుల్లన అన్న రీతిలో రెండవదాన్ని ద్వేషించడం మొదలుపెట్టాను. అప్పటికి ప్రశాంతత లభించినట్లయింది. అలా ప్రశాంతంగా, నిశ్చల తటాకంలా వున్న నా మనసులోకి ఓ చిన్నపిల్ల వచ్చి రాయి విసిరింది....మనసుని చిన్నాభిన్నం చేసిపారేసింది. ఎవరూ నా అనేవాళ్ళు లేని నీదీ ఓ బ్రతుకేనా! ఎందుకీ డబ్బంతా పూడ్చడానికా? కాల్చడానికా? అని సవాల్ చేసిందమ్మా!"

"ధృతి గురించేనా....?" విశాల కళ్ళు తుడుచుకుంటూ అడిగింది.

"ఔను! ఆ అమ్మాయి నాకేమీ కాకపోయినా ఆ అమ్మాయితోపాటే



నాకన్నీ పోయాయి" ఆయన విరక్తిగా అనేసి నవీన్‌వైపు చూస్తూ, "నవీన్ నీ కొడుకా? అంటే నాకు...." అన్నారు కాస్త ఆనందంగా.

"నీకు మేనల్లుడు అన్నయ్యా! నవీన్ ఈయన నీకు స్వంత మేనమామరా!" ఉద్వేగంగా అందామె.

నవీన్ చాలా నిరాసక్తంగా అయితే ఏంటట? అన్నట్లు చూసి చెప్పాడు. "నేను ఈ మానవసంబంధాలని, చుట్టరికాలనీ నమ్మను. ఒక్క స్నేహాన్ని నమ్మేవాడిని. అదీ పోయింది" అన్నాడు.

ఆయన గాయపడినట్లుగా చూసి "ధృతి విషయంలో తొందరపడి ఓ నిర్ణయానికి రాకు. ఆమె డబ్బు తీసుకున్నదీ అందుకు ప్రేమ్‌తో పెళ్ళికి సిద్ధమైనదీ కూడా నీమీద ప్రేమతోనే! నిజానికి ఆ డబ్బు ప్రేమ్‌ది కాదు. నేనే ఇచ్చాను. అందుకు నాకిప్పుడు పరమానందంగా వుంది. చెల్లెలి ప్రాణం నా డబ్బు కాపాడగలిగింది అన్న నిజం నాకు గొప్ప ఆత్మ సంతృప్తిని మించిన పెన్నిధి లేదు. ఆ ఆనందాన్ని కేవలం ఆప్యాయతలూ, రక్త సంబంధాలే ఇవ్వగలవు" అన్నారు.

"ఆ డబ్బు లేకపోతే ఆ ఆనందం లభించేది కాదుగా! మీ చెల్లెలి ప్రాణాలు కాపాడుకోలేకపోయేవారుగా" నవీన్ తక్కున అడిగాడు.

ఆయన తల అడ్డంగా ఊపి, "డబ్బు ముఖ్యమే కానీ సర్వస్వం కాదు. ఆప్యాయతల్ని డబ్బుతో కొనలేము. ఎంత డబ్బుపోసినా, 'నా' అనే మనిషి దొరకరు" స్థిరంగా అన్నారు.

వెనుకనుంచి గట్టిగా చప్పట్లు వినిపించి అందరూ తలలు తిప్పి అటు చూశారు.

ప్రేమ్ నిలబడి చప్పట్లు కొడ్తున్నాడు "అయితే ధృతే గెలిచిందన్నమాట ఈ పోటీలో" అన్నాడు.

ధర్మానందరావుగారు వెంటనే "ఈ విషయం చెప్పి ఆ అమ్మాయి ముఖంలో కనిపించే విజయగర్వం చూడాలనుకున్న నా కోరిక తీరితే ఎంత బావుండు?" నిర్వేదంగా అన్నారు.

తప్పకుండా తీరుతుంది. నాతోబాటు రండి" అన్నాడు ప్రేమ్.

"ధృతి ఎక్కడవుందో తెలిసిందా?" దయామణి, ధర్మానందరావుగారు ఒకేసారిగా అడిగారు.

"ఆ! ముందు పదండి...." ప్రేమ్ అప్పటికే కారు దగ్గరికి చేరుకున్నాడు.

* * * *

ఆమె ముఖంలో అంతులేని సంతృప్తి! ఆమె అణువు అణువులో ఆత్మవిశ్వాసం, అన్నిటినీ మించి ఏదో సాధించానన్న తపన! ఆమె పలుకు అమృతం. ఆమె ఒక అద్వితీయం, ఒక అనిర్వచనీయం!

వృద్ధులందరూ పసిపిల్లల్లా ఆమెను చుట్టుముట్టి, ఆమె వార్తాపత్రిక చదువుతుంటే అతిశ్రద్ధగా వింటున్నారు.

ఆమె వార్తలు చదువుతూ మధ్యమధ్యలో వాటిని విపులీకరిస్తోంది. అంతలోనే గబుక్కున లేచి "గుండీ పెట్టమని నన్ను అడగొచ్చుగా!" అంటూ గుండీ పెట్టుకోలేక అవస్థపడుతున్న ఓ వృద్ధుడికి సాయంచేసింది.

"ధృతమ్మా! మమ్మల్ని విడిచి వెళ్ళిపోవుగా?" అతను దీనంగా అడిగాడు.

ఆమె చల్లని వెన్నెల గుమ్మరించినట్లుగా నవ్వింది. "ఎక్కడికి వెళతాను! నేనూ అనాధనేగా...."

"ధృతీ...." ఇంక వినలేనట్లు ఆమె దగ్గరకు వెళ్ళారు ధర్మానందరావుగారు.

"మీరా!" అంది ధృతి సంభ్రమంగా.

"బాబుగారూ! బాబుగారూ!" అంటూ అందరూ ఆయన్ని చుట్టుముట్టారు.

ఆయన ఆమె చేతుల్లో తన డైరీ వుంచుతూ "చదువుకో! నేను ఎప్పుడు ఎన్నెన్ని మెట్లు క్రిందికి దిగుతూ వచ్చానో! ఆఖరికి అపజయపు అంచుకి ఎలా చేరుకున్నానో అంతా వివరంగా ఇందులో వ్రాశాను" అన్నాడు.

ఆమె విస్మయంగా "నా ఉత్తరం అందిందా?" అని అడిగింది.



"లేదు. నన్ను చెప్పనియ్యి....నేను ఓడిపోయాను. నీ నమ్మకాల ముందూ, పట్టుదల ముందూ నేను పూర్తిగా ఓడిపోయాను" అన్నారు.

"కాదు....కాదు" అని అడ్డుపడి, నేను ఓడిపోయినట్లుగా మీకు ఉత్తరం వ్రాశానే ..." అంది.

ప్రేమ్ అక్కడికి వస్తూ "ఇంతకీ ఎవరు ముందు ఓడిపోయినట్టూ?" అన్నాడు గంభీరంగా మొహంపెట్టి.

"ఓడిపోయానన్న విషయం నేనే ముందు బయటపెట్టాను" అన్నారు ధర్మానందరావుగారు క్రిందపడినా మీద వాడినన్నట్లు.

"నేను పదిరోజుల క్రితమే నా ఓటమి గురించి ఉత్తరంలో వ్రాశాను" అంతకంటే గట్టిగా అంది ధృతి.

"కానీ అది నేను అందుకోలేదు" చిన్నపిల్లాడిలా మొండిగా అన్నాడాయన.

"అందుకు నేను బాధ్యురాలిని కాదు!" ఆమె ఇంకా పంతంగా అంది.

చుట్టూ చేరిన జనం అర్థంకాక ఇద్దర్నీ మార్చిమార్చి చూస్తున్నారు.

"పోనీ ఇద్దరూ ఓడిపోయారు అనుకోండి" అంటూ వచ్చి దయామణిని ధృతి ఆశ్చర్యంగా చూసింది.

"కాదు చెల్లాయ్! ధృతే గెలిచింది. డబ్బుని మించిన ఆనందం నాకు నీ సమక్షం ఇస్తుంది. ధృతీ! నీకు నేను చాలా ఋణపడ్డానమ్మా! నీ వల్ల నాకు ఇన్నేళ్ళుగా దూరం అయిన నా చెల్లెలు తిరిగి దొరికింది" అన్నారు డగ్గుత్తికతో.

"అనుబంధాలూ, ఆప్యాయతలూ అన్నీ డబ్బు చేతిలో కీలుబొమ్మలు సార్! డబ్బు పెద్ద మంత్రదండం. అది ఆడించినట్లు మనిషి ఆడతాడు. మీ వాదనే నెగ్గింది, మీరే గెలిచారు" ధృతి బాధగా అంది.

"పోనీ ఇద్దరూ గెలిచారు. సరేనా!" ప్రేమ్ సంధి చేస్తున్నట్లు అన్నాడు.

"ధృతీ! ఈయన మా స్వంత అన్నయ్య" అని దయామణి ఆనం

దంగా చెపుతుంటే ధర్మానందరావుగారి కళ్ళు మిలమిలా జ్యోతుల్లా వెలగడము గమనించి ధృతి తృప్తిగా నిట్టూర్చింది.

"మనం అనుకున్న ప్రకారం ఆస్తి మొత్తం నీదే ధృతీ...." అన్నారాయన.

ధృతి వారిస్తూ "నాకు మీ ఆస్తి మొత్తం వద్దు. ఈ వృద్ధాశ్రమం చాలు" అంది.

ఆయన నవ్వేసి "అందుకు నేను ఖాళీగా వున్నాను. కానీ....నువ్వు చేయవలసిన పనులు ఇంకా చాలా చాలా మిగిలి వున్నాయి నీ జీవితములో....పద" అన్నారు.

ఆమె ఏదో అనబోయి, ఆయన కళ్ళలోని కొంటె నవ్వుని గమనించి, కాస్త సిగ్గుపడి తల దించేసుకుంది.

"మా ధృతి కోటీశ్వరురాలయిపోయిందోచ్!" అన్నాడు ప్రేమ్ నిష్కల్మషంగా నవ్వుతూ.

ధర్మానందరావుగారు తృప్తిగా అందర్నీ చూస్తూ "నేను ఓడిపోయినందుకు ఆనందంగా ఫీలవుతున్నాను. ఎందుకంటే ఈ ఓటమి నా జీవితంలో నేను కోల్పోయిన మధురిమని తిరిగి తెచ్చి ఇచ్చింది" అన్నారు.

"త్వరగా ఇంటికి పద! నీ కోసం ఏడ్చిఏడ్చి మీ ఇంటిల్లిపాదీ మంచం పట్టడానికి సిద్ధంగా వున్నారు" అన్నాడు ప్రేమ్.

ధృతి కళ్ళు బాధతో రెపరెపలాడాయి. తను అనాలోచితంగా ప్రవర్తించి అయిన వాళ్ళని బాధపెట్టిందేమో అన్న పశ్చాత్తాపం కలిగింది. తన వాళ్ళని వెంటనే చూడడానికి పరుగులాంటి నడక మొదలెట్టింది.

"మేమ్‌సాబ్! మీరిప్పుడు కార్లోనే ప్రయాణం చెయ్యాల్సుంటుంది. అందుకు ఈ రథసారధి సిద్దంగా వున్నాడు. ఎక్కండి" అన్నాడు కారు డోర్ తెరుస్తూ నవీన్.

"నువ్వు...." అని ఆమె సంభ్రమంగా చూస్తుంటే—

"మీ డ్రైవర్ని" అన్నాడతను సీరియస్‌గా.

• • • •



"నవీన్ ధర్మానందరావుగారి స్వంత మేనల్లుడా? ఎంతటి శుభ వార్త!" అంటూ ఆనందంతో పొంగిపోతూ సుభద్ర దయామణి దగ్గరకొచ్చి "వదినగారూ! ఇంక ఆలస్యం చేయ్యొద్దు. ముహూర్తాలు పెట్టుకుందాం" అంది.

ధృతి గదిలోంచి విసురుగా ఇవతలకి వచ్చి "అమ్మా! నాకు ధర్మానందరావుగారి మేనల్లుడు వద్దు" అంది.

సుభద్రా, సీతారామయ్యగార్లు ప్రమాన్పడిపోయినట్లు చూశారు.

ధృతి తలెత్తి తలుపు దగ్గరగా నిలబడ్డ నవీన్‌వైపు అడుగులు వేస్తూ "నాకు నా నవీన్ కావాలి. ఈ అంతస్తులూ, ఆస్తులూ వద్దుగాక వద్దు, పద నవీన్! పల్లీలు తింటూ, అలా అలా తిరుగుతూ, సినిమా వాల్‌పోస్టర్లు చూసి వద్దాం" అంది.

నవీన్ నవ్వుతూ అపురూపంగా చూసుకున్నాడు. తనవైపు వస్తున్న తన నెచ్చెలిని....ప్రియబాంధవిని....జీవన సహచరిని!!

—: శుభం :—